# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

01-01-2025 సంపుటి -2 సంక్రాంతి (జనవరి ) సంచిక-11 రూ.25/-



సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి 'సాహితీ సామ్రాట్-2024' పోటీల విజేతలు

## "సాహితీ సామ్రాట్ (కథలు, కవితలు)-2024 పోటీల వివరాలు"

2024 జనవరి మాసం నుండి2024 డిసెంబర్ మాసం వరకు 12 నెలల పాటు" సాహితీ సామ్రాట్ (కథలు, కవితలు )పోటీలు "నిర్వహించటం జరిగింది . తెలుగు సాహితి జగత్తులో ఇంత సుదీర్ఘంగా పోటీలు జరగటం ఇదే ప్రధమం . ఈ ఘనత సాధించటం ఒక్క "సుమతి " మాస పత్రికకే చెల్లింది .

మొత్తం 126 మంది రచయతలు తమ తమ రచనలను క్రమం తప్పకుండా ప్రతినెల ఎంతో ఓర్పుతో పంపటం నిజంగా అభినందనీయం. మొత్తం 1024 రచనలు సాహితి సామ్రాట్ పోటిలకు వచ్చాయి అంటే సరాసరి నెలకు 85 రచనలు వచ్చాయి అంటే రచయతలను ఈ పోటీలు ఎంతగా ఆకట్టు కున్నాయో అర్ధం అవుతోంది . ఈ పోటీలలో మొత్తం 96 నగదు బహుమతులు , మరియు మరో 96 కన్సొలేషన్ బహుమతులు అందించటం జరిగింది .67 మంది రచయతలు అంటే ,50 % కన్నా ఎక్కువ మంది ఎక్కువమంది బహుమతులు సాధించారు .

ఈ ఏడాది కుడా (2025 )కుడా పోటీలను నిర్వహించమని రచయతల నుండి అబ్యర్ధనలు రావటం తో , సాహితీ సామ్రాట్ (కథలు, కవితలు,సాహితి వ్యాసాలు ,వఁఇమర్సలు )పోటీలు–2025 ఉగాది నుండి కొనసాగించటం జరుగుతుంది . అంటే 2025 ఉగాది నుండి 20 26 ఉగాది వరకు వచ్చిన **కథలు ,కవిత;ఉ,సాహిత్య వ్యాసాలు ,విమర్శల కు ప్రతి నెల బహుమతులు అందించబడును**

# సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి 'సాహితీ సామ్రాట్-2024' పోటీల విజేతలు

"సాహితీ సామ్రాట్ (కథలు, కవితలు)-2024 పోటీల విజేతలు

**ప్రధమ స్థానం**

* **శింగిరాజు శ్రీనివాసరావు(37 )**

**ద్వితీయ స్థానం**

మళ్ళకారుణ్య కుమార్(28)

**తృతీయ స్థానం**

డా .ఎం .సుగుణా రావు(24 )

తరువాతి పది స్థానాలు :

4.వి .పూర్ణ కామేశ్వరి (21)

5.ఎం .వీరేస్వరరావు(17)

6.డా సి .ఎస్ .జి .కృష్ణమాచార్యులు(14)

7.తాటి హరీష్ (13)

8. ఎన్ .లహరి(13)

9.యసోదకైలాష్ (13)

10. శ్రీ పతి లలిత(13 )



# సుమతి

## (సమగ్ర సకుటుంబ మాసపత్రిక)

## తెలుగు సాహితీ జగత్తులో
## అనతి కాలంలోనే ధ్రువతారగా సుమతి ని నిలిపినందుకు
## ధన్యవాదాలు తెలుపుతూ

- ఎడిటోరియల్ బోర్డ్

## సుమతిలో ప్రకటనలు ఇవ్వండి

అనతి కాలంలోనే అశేష పాఠకలోకానికి చేరువైన

సుమతి సకుటంబ మాసపత్రికలో ప్రకటనలు ఇవ్వండి

కవర్ పేజి కలర్ :రూ.5000/-

కవర్ పేజి బ్లాక్ అండ్ వైట్ :రూ. 3000/-

లోపలి పేజీల్లో కలర్ :రూ2000 /-

లోపలి పేజీల్లో బ్లాక్ అండ్ వైట్ :రూ.1000 /-

ఆరోగ్యకరమైన సాహిత్యాన్ని కుటుంబం మొత్తానికి అందించాలని తెలుగు భాషకు

మరింత ఉన్నత స్థానాన్ని కల్పించాలని మీ ముందుకు ప్రతి నెల ఒకటవ తారికునే వస్తుంది.



# సుమతి

మాసపత్రిక

సంపుటి :2 సంచిక:11

జనవరి 2025

సంపాదకురాలు

అవుతు శ్రీవిద్య

సహ సంపాదకురాలు

జి .జ్ఞానిక

ముఖచిత్రం

మోక్ష

గ్రాఫిక్స్

జ్ఞానిక

చందా వివరాలు

సంవత్సర చందా రూ 250

ఐదేళ్ళ చందా రూ 1200

ప్రకటనలు , చందాలకు మరియు

రచనలు ,అభిప్రాయాలు

పంపవలసిన చిరునామా

SUMATHI.POTILU@GMAIL.COM

ప్రచురణ

సుమతి పబ్లికేషన్స్

(RC NO.:538/2006)

హౌస్ నం :26 -46 -79

వేణుగోపాల నగర్ ,గుంటూరు

ఆంధ్రప్రదేశ్


## సంపాదకీయం

రచయితలకు,రచయిత్రులకు
కవులకు, కవి మిత్రులకు,
కార్టూనిస్టులకు , చిత్రకారులకు
పాఠకదేవుళ్లకు
నూతన సంవత్సర మరియు
సంక్రాంతి శుభాకాంక్షలు
మీ
సుమతి

### సుమతి – సుభాషితాలు

ధ్యానమంటే ముక్కు మూసుకుని కూర్చోవటం కాదు
ఓ పనిమీదమన ఇంద్రియాలను లగ్నం గావించటం

## లోపలి పేజీలలో....



# ఈ నెల సాహితి సుమాలు...

### ఫీచర్స్ అందరి కోసం


7 ముఖచిత్ర కథ
11 ఈ నెల కవిత
12 నడుస్తున్న చరిత్ర
16 అంతర్నేత్రం
66 జీవన చిత్రాలు
70 వైరల్
71 నాలుగో కోతి
74 సెటైర్
79 యాత్ర
87 కార్టూన్స్ పేజి
96 శ్రీసుక్తం
106 నమ్మకాలూ -నిజాలు
108 కరెంట్ అఫైర్స్
110 అవగాహన
112 ఫోటోగ్రఫి పాఠాలు
115 యువతా తెలుసుకో
119 భేతాళ భారతం
122 మన కథానాయకులు
124 కార్టూన్స్ పేజి
125 వార్తల్లో వ్యక్తి
128 చదవాల్సిన పుస్తకం
137 చూడాల్సిన సినిమా
139 వినాల్సిన పాట
141 క్రాస్ రోడ్స్ కబుర్లు
169 మన పురాణాలు
172 సప్తపది
185 ధర్మసందేహాలు
186 తాతయ్య కథలు
188 సృజన
189 పిల్లలు పిడుగులు
190 రాశి ఫలాలు
192 వాల్ పోస్టర్


### సీరియల్స్


19 పంచవటి( కామెడి సీరియల్ )
45 యమపాశం (క్రైం సీరియల్ )
51 బాబా బాబా బ్లాక్ షీప్ ( సీరియల్ )
56 యూనివర్సిటీ
61 రాణ ప్రతాప్ (చరిత్రాత్మక సీరియల్ )
67 గర్భ శ్లోకం (క్రైం సీరియల్)
130 ఆమె ఎవరు (క్రైం సీరియల్ )
174 నయన ( సీరియల్ )


### కథలు


23 తరాలు అంతరాలు
34 అంతర్వాహిని
37 చేరిన గమ్యం
81 మానవత్వపు సౌరభాలు
88 వర్షం రాత్రి
91 హరివిల్లు
99 వెల్ డన్ షబ్బీర్
102 కాపలా
145 సెల్యూట్ టూ శ్రావణి
149 చక్రం
153 మనవ జీవితమో శాపం
159 కోటీశ్వరుడు
164 దేవుడున్నాడు
181 ఎవరు ఈకువ ఎవరు తక్కువ


### కవితలు


23 క్యాలండర్ కొత్తది
65 ఇదేనా జీవితం

# సంక్రాంతి



పంచ మకర సంక్రాంతి యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే ఈ రోజు 'గ్రహ రాశి'లో, అంటే సూర్యుడి చుట్టూ భూమి తిరిగే కక్ష్యలో ఒక ముఖ్యమైన కదలిక, అంటే మార్పు ఉంటుంది. ఈ మార్పు మనం ఈ గ్రహాన్ని అనుభూతి చెందే విధానంలో ఒక కొత్త మార్పుని తీసుకువస్తుంది. ఒక సంవత్సరంలో ఎన్నో సంక్రాంతులు ఉంటాయి; వీటిలోని రెండు ముఖ్యమైనవి. వాటిలో ఒకటి మకర సంక్రాంతి, రెండవది దీనికి సరిగ్గా ఆరు నెలల కాలంలో, వేసవి కాలపు ఆయనం తర్వాత వచ్చే కర్క సంక్రాంతి. ఈ రెంటి మధ్యా చాలా సంక్రాంతులు ఉన్నాయి – రాశి మారిన ప్రతిసారి దాన్ని సంక్రాంతి అనే అంటారు. ఎందుకంటే అది గ్రహగమనంలో మార్పుని సూచిస్తుంది. ఈ మార్పు కారణంగానే మన జీవితాల పాలన, పోషణలు జరుగుతున్నాయని అర్థం చేసుకోవాలని సంక్రాంతి తెలియజేస్తుంది. ఈ కదలిక లేదా మార్పు ఆగిపోతే

# ముఖచిత్ర కథ



'మనం' అనేది కూడా

ఆగిపోతుంది. ఈ రోజు నుంచి ఉత్తర గమనం చాలా బలంగా ఉంటుంది. భూమి మీద అన్నీ మారటం మొదలు పెడతాయి. మకర సంక్రాంతి నుంచి శీతాకాలం కొద్ది కొద్దిగా తగ్గుముఖం పడుతుంది.

మకర సంక్రాంతి 'పంటకోతల లేదా పంట నూర్పిడుల' పండుగగా కూడా పిలువబడుతుంది. ఎందుకంటే ఈ సమయానికల్లా పంట నూర్పిడులు అయిపోయి, ప్రజలు పెద్ద ఉత్సవాలు జరుపుకుంటారు. ఈ రోజున, పంటలలో వారికి సహాయపడిన వారికి కృతజ్ఞత తెలుపుతారు. పంటలలో పశువులు చాలా పెద్ద పాత్ర పోషిస్తాయి. అందువల్ల పండుగ తరువాతి రోజు వాటి కోసమే, అదే 'కనుమ' పండుగ అని పిలువబడుతుంది. మొదటి రోజు భూమికి, రెండొవ రోజు మనకు, మూడవ రోజు పాడి పశువులకు. అవి మనకంటే ఉన్నత స్థాయిలో ఉంచబడ్డాయి. ఎందుకంటే వాటివల్లే మనం జీవిస్తూ ఉన్నాము, మన వల్ల అవి జీవిస్తూ లేవు. మనము ఇక్కడ లేకపోతే అవన్నీ స్వతంత్రంగా, సంతోషంగా ఉంటాయి. కానీ అవి లేకపోతే మనము జీవించలేము.

ఈ పండుగలనేవి మన వర్తమాన, భవిష్యత్తులను స్పృహతో మలచుకోవాలి అనే దాన్ని గుర్తుచేస్తాయి. ఇప్పుడు మనం గత సంవత్సరపు పంటను కోసుకున్నాము. తరువాత పంటను సృష్టించడానికి కావలిసిన ప్రణాళికను స్పృహతో, జంతువులను కూడా పరిగణనలోకి తీసుకుని సిద్ధం చేయాలి. అందువల్ల ఈ మకర సంక్రాంతి పండుగ 'పంటల పండుగ' అయ్యింది. కానీ దీనికి ఖగోళ పరమైన, ఆధ్యాత్మిక పరమైన అర్థాలు కూడా ఉన్నాయి. ఒక నిర్దిష్ట యోగ ప్రక్రియ నుంచి ఈ పండగ ఆవిర్భవించింది, కానీ సాధారణ ప్రజలు వారికి అనువైన పద్ధతుల్లో దీనిని జరుపుకుంటున్నారు. యోగులు కొత్తగా, నూతనోత్తేజంతో తమ ఆధ్యాత్మిక ప్రక్రియను కొనసాగించడానికి ఈ సమయం చాలా ముఖ్యమైనది. అలాగే సంసారిక జీవనంలో ఉన్నవారు కూడా తాము అనుకున్నవి సాధించడానికి ఒక సరికొత్త ప్రయత్నం చేస్తారు. భూమి సూర్యుని చుట్టూ 27 నక్షత్రాల లేదా 108పాదాల పరిభ్రమణ పూర్తిచేసి, కొత్త ఆవృతాన్ని మొదలు పెట్టటాన్ని ఈ సంక్రాంతి తెలియజేస్తుంది.

మకర సంక్రాంతి అనేది భారతదేశంలో చాలా ముఖ్యమైన పండుగ. సంక్రాంతికి మూలపదమైన 'శంకర' అనే పదం యొక్క అర్థం "కదలిక". ప్రాణం అంటే కదలికే. గ్రహం కదులుతుంది కనుకే ఇది ప్రాణాన్ని పుట్టిస్తుంది. గ్రహచలనం లేకుండా ఉంటే దానికి ప్రాణాన్ని ఇచ్చే సామర్ధ్యం ఉండదు. అందువల్ల ఈ కదలికలో అన్ని జీవులకూ పాత్ర ఉంది. మరి ఈ కదలిక అనేది ఒకటి ఉంటే, అది ఏదో ఒక నిశ్చలత్వం ఒడిలోనే జరుగగలదు. తమ జీవితంలోని నిశ్చలత్వాన్ని తాకలేని వారు– అంటే బాహ్యంగా, అంతర్గతంగా నిశ్చలత్వం తెలియని, చవిచూడని వారు – ఈ కదలికలో ఎక్కడో పడిపోతారు.

ఈ కదలికను గుర్తుచేసుకుంటూ, కదలికే ఉత్సవం, కదలికే జీవితం, కదలికే జీవన ప్రక్రియ, కదలికే జీవితపు ఆద్యంతం అని తెలుసుకునే పండుగే మకర సంక్రాంతి. అదే సమయంలో, 'శంకర' అనే పదం వెనుక ఉన్నవాడు, శివుడు. ఆయన నిశ్చలుడు. నిశ్చలతత్వమే ఈ కదలికకు మూలం. అన్ని గ్రహాలు తిరుగుతున్నా, వాటి పరంగా చూస్తే అతి ముఖ్యుడైన సూర్యుడు తిరగటం లేదు. సూర్యుడు కూడా అలా కదిలితే మనము ఇబ్బందుల్లో పడతాము. అతడు అక్కడే కదలకుండా ఉంటాడు. అందువల్లనే మిగిలిన వాటి గమనం జరుగుతుంది. కానీ అతని నిశ్చలతత్వం కూడా సాపేక్షమైనది. ఎందుకంటే ఈ మొత్తం సౌరమండలం కదులుతూ ఉంది, మొత్తం పాలపుంత కదులుతూ ఉంది. కాని వీట్టనిటినీ పట్టి ఉంచే ఆకాశము సంపూర్ణ నిశ్చలమైనది.



# ఓల్డ్ ఈస్ గోల్డ్

ఒక మనిషి తనలోని ఈ నిశ్చలత్వాన్ని తాకటానికి తగినంత ప్రయత్నం చేసినప్పుడు మాత్రమే, ఈ కదలిక యొక్క ఆనందాన్ని తెలుసుకోగలడు. లేకపోతే అందరూ ఈ జీవితంలోని కదలికను చూసి భయపడేవారే. వారి జీవితంలో వచ్చే ప్రతి చిన్న మార్పుకు, అంటే కదలికకు వారు బాధపడతారు. ఈ రోజుల్లో, మన అనుకునే ఈ ఆధునిక జీవితంలో పరిస్థితి ఇలానే ఉంది – ఏ మార్పు వచ్చినా, మనం బాధపడడమే జరుగుతుంది. బాల్యమంతా ఆందోళన, యవ్వనమంతా పెద్ద అవస్థ, నడివయస్సు భరించలేనిది, వృద్ధాప్యం అంటే భయం, మరి మరణమంటే ఒక పండుగా?– కానే కాదు! అదొక భీతి. జీవితంలోని ప్రతీ దశ ఒక ఇబ్బందే. ఈ జీవితపు స్వభావమే కదలికని అర్ధం చేసుకోలేని వారికే కదలికతో, అంటే మార్పుతో ఇబ్బంది. మీరు ఈ కదలికని ఆనందించగలిగేది మీరు నిశ్చలంగా ఉన్నప్పుడే. మీకు నిశ్చలత్వం అంటే ఏమిటో తెలిస్తే, అప్పుడు కదలిక అనేది ఆహ్లాదభరితం అవుతుంది. మీకు నిశ్చలత్వం అంటే ఏమిటో తెలియకపోతే, కదలిక అనేది నిశ్చేష్టతకు కారణమవుతుంది

మార్పును, అంటే కదలికను పండుగగా జరుపుకోవటం మీరు మీ నిశ్చలతత్వాన్ని చవిచూసినప్పుడు మాత్రమే వీలవుతుంది అని గుర్తుచేసుకోవటమే ఈ మకర సంక్రాతి యొక్క ప్రాముఖ్యత.

గతంలో పల్లెల్లో కానీ ,పట్టణాల్లో కానీ నులక మంచాలు, నవారు మంచాలు, ఆ తర్వాత పేముతో అల్లిన మంచాలు.. ఇవే ఉండేవి. కాలక్రమేణా డబుల్ కాట్లు ,రంగ ప్రవేశం చేశాయి. పరుపులు వేలల్లో ధర పలుకుతొంది. వాటిని కొనుగోలు చేసే పరిస్థితి వచ్చింది.. చివరకు ఒళ్ళు నొప్పులు నడుము నొప్పులు కాళ్ళు నొప్పులు అంటూ డాక్టర్ దగ్గరికి పోయే పేషెంట్లకు వేరే రకం పరుపులు మెడికేటెడ్ బెడ్ అని చెప్పి అవి కూడా లక్షల్లో ధరలు పెట్టి ఇచ్చేస్తున్నారు. ఇప్పుడు పరిస్థితి అది కాదు . మళ్ళీ నులక మంచాలు వైభవం తిరిగి వస్తుందా అని అనిపిస్తోంది . అయితే అది ఇక్కడ కాదు, అమెరికాలో .. ఆ దేశంలో ఒక్కో నులక మంచం ధర ఒకటిన్నర లక్ష నుంచి మూడున్నర లక్షల వరకు పలుకుతుంది. మీరు నమ్మలేని నిజం . అమెరికాలో ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఎత్సి తన వెబ్సైట్లో నులకమంచాలు ధరలు పెట్టింది. 50,000 నుంచి ప్రారంభమయ్యే నులకమంచం ధర మూడున్నర లక్షల రూపాయల వరకు ప్రస్తుతానికి ఆఫర్ చేస్తున్నారు . నులక మంచం సర్వకాల సర్వావవస్థల యందు ఆరోగ్యానికి శ్రేయస్కరం అన్నది ఎవరు కాదనలేని సత్యం. ప్రకృతి వడిలో హాయిగా పవళించే అనుభవం నులక మంచం మీద నిద్రపోతే తెలుస్తుంది. ఒళ్ళు నొప్పులు దూరం అవుతాయి. నరాలు ఉత్తేజమై రక్తప్రసరణ సరిగా జరుగుతుంది.. ఆ రక్తప్రసరణ సక్రమంగా జరగడం వల్ల మెదడు ,గుండె ,నరాల జబ్బులు . వీటన్నింటికి కూడా సాధ్యమైనంత వరకు పల్లె ప్రజలు దూరంగా ఉండేవారు. నేటి నాగరిక యుగంలో లక్షల పెట్టి పరుపులు కొనే బదులు నులక మంచం మీద దుప్పటేసుకుని లేదా దుప్పట్లు లేకుండానే హాయిగా నిద్రలోకి జారిపోయే అనుభవం నేటి తరం యువకులకు లేదు , కానీ నిన్నటి తరం పెద్దలు ఎవరైనా ఉంటే అది వాళ్ళ సొంతం. ఇప్పటికీ మనదేశంలోని పల్లె ప్రాంతాల్లో నులక మంచాల సంస్కృతి కనుమరుగైపోతున్నప్పటికీ అక్కడక్కడ కొనసాగుతూనే ఉన్నాయి. మరో విచిత్రం ఏమిటంటే చిన్న స్థాయి నుండి కోటీశ్వరులు అయినవారు పల్లెల నుండి పట్టణాలకు ఎదిగిన వారు నేటికి కూడా నిన్నటి తరం పెద్దలు రాజభవనాల లాంటి ఇల్లు కట్టుకున్నప్పటికీ వాటిల్లో నులక మంచం వేసుకొని పడుకుంటారనేది సత్యం. కొంతమందికి నులక మంచం లేకపోతే నిద్ర పట్టదు అదే వారి జీవితం . ఆర్ధికంగా ఎదిగినా , అధునాతన భవంతులు కట్టుకున్నప్పటికీ బెడ్ రూమ్ ల్లో నులక మంచం మీద పడుకోవడమే ఇష్టం. అలాంటి వాళ్ళు ఇంకా కొందరు ఉన్నారు . ఇప్పుడు నులక మంచం వాడడం మనకి నా మోషీగా అనిపించినప్పటికీ విదేశాల్లో నులకమంచాల సంస్కృతి బాగానే పెరిగిపోతుంది. మనం వదిలేసిన నులకమంచం ఇప్పుడు లక్షల్లో ధరపలుకుతొంది.. అందుకే ఓల్డ్ ఈజ్ గోల్డ్ అనేది..

# సాహితి భోజులకు ఆహ్వానం



## సాహితి భోజులకు... మహారాజ పోషకులకు ఇదే మా ఆహ్వానం .

## మీరు తెలుగు భాషా ప్రేమికులా..?సాహితీ ప్రియులా ..? తెలుగు సాహిత్యాన్ని బతికించుకోవాలని మీలో బలమైన కోరిక ఉందా ..?ఐతే సుమతికి అండగా నిలవండి

మహామహులు సాహితీ పత్రికలు నడపడం మావల్ల కాదు అని చేతులెత్తేసిన నేపథ్యంలో పురుడు పోసుకున్న సుమతి సకుటుంబ మాస పత్రికకు మీరు అందించే తోడ్పాటు కొండంత బలాన్ని ఇస్తుంది. మానసిక ఉల్లాసంతో పాటు, ఆలోచన రేకెత్తించే కథలు, కవితలు సీరియల్స్ అదే విధంగా నాలుగో కోతి , సెటైర్ ,కబుర్లు , భేతాళ భారతం,కార్టూన్లు ,అంతర్నేత్రం వంటి ఎన్నో ఫీచర్స్ తో పాఠక లోకాన్ని అలరిస్తున్న విషయం మీకు విదితమే. కేవలం చందాల తో పత్రిక నడపడం అంటే సాధ్యమయ్యే పని కాదు .తెలుగు భాషను బ్రతికిన్చుకోవాలి అనే ఒకే ఒక్క మహా సంకల్పంతో సుమతి పత్రికను సుమతి ఫౌండేషన్ ద్వారా ప్రారంబించటం జరిగింది .

ఈ సంకల్పానికి మీ సహకారం తోడైతే నిర్విఘ్నంగా ఈ మహా ప్రస్థానం సాగుతుంది. ఇందుకు గాను సుమతి అకౌంట్ కు గానీ మేము ఇచ్చే ఫోన్ పే / గూగుల్ పే నంబరు 10/– రూ నుండి మీ అవకాశాన్ని. బట్టి ఎంతైనా డోనేషన్ ఇవ్వవచ్చు. మీ చందా / డొనేషన్ ఆన అయిన అదే రోజు వాట్సాప్ లేదా పోస్ట్ ద్వారా రసీదు అందుతుంది. మనస్సు పెట్టి మన తెలుగు భాష పరివ్యాప్తి చెందడానికి సాహిత్య సంపద సృష్టించడం తప్ప మరొక మార్గం లేదు. ఇప్పటికే వివిధ పోటిల ద్వారా రచయతలను ప్రోత్సహిస్తూ వస్తున్నాము . ప్రతి నెల రచయతలకు ఎంతో కొంత బహుమతి రూపం లో సహాయం చేస్తూ వస్తున్నాము . ఈ ఏడాది ఉగాది రోజున 50 మంది కరచయతల్ను సన్మానించాము . సుమతి ఫౌండేషన్ ఇప్పటికే అనేక సేవ కార్యక్రామాలలో సమాజానికి ఇతోధిక సేవలందిస్తోంది .మనవ సేవే మాధవ సేవ అని నమ్మి ఎన్నో అనాధ , వృద్ధ ఆశ్రమాలకు సహాయం చేస్తూ వస్తోంది .భవిష్యత్తులో ఫౌండేషన్ ద్వారా దిగువ కార్యక్రమాలు చెయ్యాలనే సంకల్పం తో ఉన్నాము

1. ప్రతి పాఠశాలలో తెలుగ భాష పై పోటీలు నిర్వహించి చిన్నారులలో సాహిత్యం పట్ల అభిమానం పెంపొందించేటట్లు చూడటం
2.సాహిత్య రంగంలో కృషి చేసే వారికి ఆరోగ్య భీమా /అవసరమయ్యే మందులకైన ఇతోధిక సహాయం
3.ఔత్సాహిక పేద రచయితల పుస్తకాలు ముద్రించటం
4. పేద వృద్ధ రచయతలకు ఎంతోకొంత ఆర్థిక సహాయం

దీనికి మీ తోడ్పాటు అనివార్యం.
ఎంత చిన్న సహాయం చేసినా , మీ పేర్లు ఫోటో తో సహా సుమతి పత్రికలో ప్రచురింప బడును . పోషకులకు పత్రిక ఉచితంగా పంపబడును. సుమతి నిర్వహించే అన్ని కార్యక్రమాలలో మీకు ఉచిత ప్రవేశం కల్పించబడును
వివరాలకు సంప్రదించాల్సిన నంబర్: 7893111985
సుమతి అకౌంట్ నంబర్ :150810100022726

# "స్మశానవాటిక"

## జాషువా (రచన) కవితల సంకలనం నుండి

ఎన్నో యేండ్లు గతించిపోయినవి గానీ, యీ శ్మశానస్థలిన్
గన్నుల్ మోడ్చిన మందభాగ్యు డొకఁడైనన్ లేచిరాఁ, డక్కటా!
యెన్నాళ్ళీచలనంబు లేని శయనం? బేతల్లు లల్లాడిరో!
కన్నీటంబడి క్రాఁగిపోయినవి నిక్కంబిందు పాషాణముల్!
ఆకాశంబును కాఱుమబ్బుగము లాహారించె; దయ్యాలతో
ఘూకంబుల్ చెరలాడసాఁగినవి; వ్యాఘోషించె నల్దిక్కులన్
గాకోలంబులు; గుండె ఝల్లుమనుచున్నంగాని యిక్కాటియం
దా కల్లాడిన జాడ లే; దిచట సౌఖ్యం బెంత క్రీడించునో!
ఇచ్చోట; నేసత్కవీంద్రుని కమ్మని–కలము, నిప్పులలోనఁగఱఁగిపోయె!
యిచ్చోట; నేభూము లేలు రాజన్యుని–యధికారముద్రిక లంతరించె!
యిచ్చోట; నే లేఁత యిల్లాలి నల్లపూ–సలసౌరు, గంగలోఁగలసిపోయె!
యిచ్చోట; నెట్టిపే రెన్నికం గనుఁగొన్న–చిత్రలేఖకుని కుంచియ, నశించె!
ఇది పిశాచులతో నిటాలేక్షణుండు–గజ్జె గదలించి యాడు రంగస్థలంబు;
ఇది మరణదూత తీక్ష్ణమౌ దృష్టు లొలయ–నవనిఁ బాలించు భస్మసింహాసనంబు
ముదురుతమస్సులో మునిగిఁపోయిన క్రొత్త సమాధిమీదఁ బై
బొదలు మిణుంగురుంబురువు పోలిక వెల్గుచునున్న దివ్వె, ఆ
ముద ముడివోయినన్ సమసిపోవుట లేదది దీప మందుమా?
హృదయముసుమ్మి, నిల్పిచనియె న్గతపుత్రిక, యే యభాగ్యయో!
కవుల కలాలు, గాయకుల కమ్మని కంఠము లీ శ్మశానపుం
గవనులఁ ద్రొక్కి చూచెడి; నొకానొకనాఁ డల కాళిదాస భా
రవు ల శరీరముల్ ప్రకృతిరంగమునం దిపు డెంత లేసి రే
ణువు లయి మృత్తికం కలిసెనో కదా! కుమ్మరివాని సారెపై
ఆలోకించిన గుండియ ల్గరంగు; నాయా పిల్లగోరీలలో
నే లేబుగ్గల సౌరు రూపఱియెనో! యేముద్దు నిద్రించెనో!
యే లీలావతి గర్భగోళమున వహ్నిజ్వాల జీవించునో?
యీలోకంబున వృద్ధిగాదగిన యేయే విద్య లల్లాడునో?
ఇట నస్పృశ్యత సంచరించుటకు దావేలేదు; విశ్వంభరా
నటనంబున్ గబళించి గర్భమున విన్యస్తంబు గావించి, యు
త్కటపుం బెబ్బులితోడ మేకఁ నొకప్రక్కన్‌జేర్చి జోకొట్టి యీ
అట గల్పించు నభేదభావమును, ధర్మం బిందుఁగారాడెడిన్
వాకొనరాని గొప్ప ధనవంతుని నిద్దపుఁ బాలఱాతిగో
రీకడఁ బారవేయఁబడి ప్రేలికలం బొరలాడు ప్రేత మే
యాకటిచిచ్చునన్ గుమిలి, యార్చి, గతించిన పేదవాని దౌ
నోకద! వానికై వగవఁ డొక్కండు; దాఁచదు కాటినేలయున్

# 145 కోట్ల జనాభా......



ఐక్యరాజ్య సమితి విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం ప్రపంచ జనాభా 820 కోట్ల నుంచి దాదాపు 1003 కోట్లకు పెరుగుతుందని అంచనా.ప్రపంచ జనాభా దినోత్సవం (జులై 11) నాడు విడుదలైన 'వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్' ప్రకారం, ఈ భూమిపై మనుషుల సంఖ్య '2080ల మధ్యలో గరిష్ట స్థాయికి చేరుకుని, ఆపై క్రమంగా క్షీణించడం ప్రారంభిస్తుంది.'
ఇప్పుడు జన్మించే వ్యక్తులు సగటున 73.3 సంవత్సరాలు జీవిస్తారని, 1995 నుంచి సగటు జీవిత కాలం 8.4 సంవత్సరాలు పెరిగిందని ఈ నివేదిక అంచనా వేసింది.
అర్ధ శతాబ్దానికి పైగా, ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల జనగణన గణాంకాలు, జనన మరణాల రేట్లు, ఇతర డెమోగ్రఫిక్ సర్వేల సహాయంతో ప్రపంచ జనాభా అంచనాలను రూపొందిస్తున్నాయి.

## డెమోగ్రఫీ అనేది మానవ జనాభాలో మార్పులను సూచించే గణాంకాల అధ్యయనం.



ప్రపంచవ్యాప్తంగా నలుగురిలో ఒకరు, జనాభా ఇప్పటికే గరిష్ట స్థాయికి చేరుకున్న దేశంలో నివసిస్తున్నారని 2024 వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ చెబుతోంది.

126 దేశాలు, ప్రాంతాలలోని జనాభా మరో మూడు దశాబ్దాల పాటు పెరుగుతుంది. వీటిలో భారతదేశం, ఇండోనేషియా, నైజీరియా, పాకిస్తాన్, అమెరికా వంటి ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశాలు కొన్ని ఉన్నాయి. భారత్ గత ఏడాది చైనాను దాటి అత్యధిక జనాభా గల దేశమైందని ఐక్యరాజ్య సమితి అంచనాలు చెబుతున్నాయి. 145 కోట్ల జనాభా మార్కును చేరుకున్నాక, ఇక జనాభా పెరుగుదలకు ఈ దేశం ప్రాధాన్యం ఇవ్వదని అనుకోవడం సహజం. కానీ ఇప్పుడు జనాభా పెంపుపై చర్చ మరింత పెరిగింది.

భారత్‌లో సంతానోత్పత్తి రేటు కొన్ని దశాబ్దాలుగా తగ్గుతూ వస్తోంది. 1950లో సగటున ఒక మహిళ 5.7 మంది పిల్లలను కంటే, ప్రస్తుతం ఆ సగటు రెండుకు పడిపోయింది. 17 రాష్ట్రాలలో ఈ సగటు జనాభా స్థిరీకరణ స్థాయి కంటే తక్కువగా ఉంది. స్థిరీకరణ స్థాయి అంటే జనాభా సంఖ్యలో భారీ పతనం లేకుండా ఉండేందుకు అవసరమైన జననాల రేటు.

ప్రస్తుతం దక్షిణాదిలోని 5 రాష్ట్రాల సగటు సంతానోత్పత్తి రేటు 1.6 కన్నా తక్కువగా ఉంది. కర్ణాటకలో సంతానోత్పత్తి రేటు 1.6, తమిళనాడులో 1.4గా ఉంది.

అంటే ఈ రాష్ట్రాలలో సంతానోత్పత్తి రేట్లు అనేక యూరప్ దేశాలతో సమానంగా కానీ అంతకంటే తక్కువ కానీ ఉన్నాయి.

# నడుస్తున్న చరిత్ర



అయితే దేశంలో మారుతున్న జనాభా గణాంకాలు ఎన్నికల ప్రాతినిధ్యం, రాష్ట్రాలవారీ పార్లమెంట్ స్థానాలు, కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయి.

ఆర్థికంగా కొన్ని ఇతర రాష్ట్రాల కంటే మెరుగ్గా ఉంటూ దేశ ఆదాయం పెంపులో తమ వంతు పాత్ర పోషిస్తున్నా జనాభా నియంత్రణ విధానాల వల్ల తాము మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోందని దక్షిణ రాష్ట్రాలు భావిస్తున్నాయి. జనాభా ఆధారంగా కేంద్రం నుంచి వచ్చే నిధుల వాటాలో నష్టపోతున్నామని ఈ రాష్ట్రాలు భావిస్తున్నాయని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న శ్రీనివాస్ గోలి 'తెలిపారు

పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ ప్రణాళికపైనా దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

ఈ విధానంలో జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల విభజన చేపడతారు. అప్పుడు ఆర్థికంగా సంపన్నంగా ఉన్నప్పటికీ దక్షిణాది రాష్ట్రాలకు పార్లమెంట్ సీట్లు తగ్గే అవకాశాలుంటాయి.

కేంద్రం ఇచ్చే నిధులను జనాభా పరంగా కేటాయిస్తే అప్పుడు ఆర్థిక ఇబ్బందులు రెట్టింపవడంతో పాటు విధానాల రూపకల్పన కష్టతరం అవుతుందని దక్షిణాది రాష్ట్రాలు భావిస్తున్నాయి.

నగరీకరణ, వలసలు, మారుతున్న లేబర్ మార్కెట్స్ ఈ విపత్తుకు మరింత ఆజ్యం పోస్తున్నాయి.

అధిక జనాభా ఉన్న రాష్ట్రాల నుంచి తక్కువ జనాభా ఉన్న రాష్ట్రాలకు వలసలు పెరగడం



వల్ల యువకులు, వృద్ధుల సంఖ్య మధ్య అంతరాన్ని తగ్గించడం సులభమే అయినా ఆయా రాష్ట్రాలలో వలస వచ్చినవారి పట్ల వ్యతిరేకతను ప్రేరేపించే అవకాశం ఉంది.

వృద్ధుల ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలపై భారీ పెట్టుబడులు పెట్టడం ఇప్పుడు అత్యవసరం అని శ్రీనివాస్ అన్నారు.

గత నెలలో ఆర్ఎస్ఎస్ నాయకుడు మోహన్ భాగవత్ దేశ భవిష్యత్తు కోసం కనీసం ముగ్గురు పిల్లల్ని కనాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

జనాభా శాస్త్రం ప్రకారం ఒక దేశ జనాభా పెరుగుదల రేటు 2.1 కంటే తగ్గితే ఆ సమాజం దానంతటదే కూలిపోతుంది అని మోహన్ భాగవత్ ఇటీవలే ఒక సభలో అన్నారని మీడియా కథనాలు చెబుతున్నాయి.

మోహన్ భాగవత్ వ్యాఖ్యల్లో కొంత వాస్తవమున్నా అవి పూర్తి నిజాన్ని వెల్లడించలేదు అని నిపుణులు అంటున్నారు.

సంతానోత్పత్తి రేట్లు ఇలానే కొనసాగితే రాబోయే సంవత్సరాలలో దేశ జనాభా అత్యంత వేగంగా పడిపోతుందని లండన్ స్కూల్ అఫ్ ఎకనామిక్స్‌లో జనాభా శాస్త్రవేత్తగా పనిచేస్తున్న టిమ్ డైసన్ తెలిపారు .

జననాల రేటు 1.8గా ఉంటే జనాభా తగ్గుదల మెల్లగా జరుగుతుంది. దానిని నియంత్రించే అవకాశం ఉంటుంది.

అదే ఆ రేటు 1.6 కన్నా తగ్గితే జనాభా వేగంగా పడిపోతుంది. ఆ పరిస్థితిని నియంత్రించడం

కష్టమవుతుంది.

సంతానోత్పత్తి, పని చేసే వయసులో ఉన్న జనాభా తగ్గుతుంటే దేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై తీవ్ర దుష్ప్రభావం పడుతుందని టిమ్ అన్నారు. ఇలాంటి పరిణామం ఇప్పటికే కొన్ని దేశాల్లో చోటు చేసుకుంటుంది.

మే నెలలో, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ ఆ దేశంలో రికార్డు స్థాయిలో జననాల రేటు పడిపోవడంతో 'నేషనల్ ఎమర్జెన్సీ' ప్రకటించారు. ఈ సమస్యను ఎదుర్కోవడానికి ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.

గ్రీస్‌లో సంతానోత్పత్తి రేటు 1.3కు పడిపోయింది. 1950లో ఉన్న సంతానోత్పత్తి రేటుతో పోలిస్తే దాదాపు 50 శాతం తగ్గింది. ఆ దేశ ప్రధాని ఈ మార్పు జనాభా సంక్షోభంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. కానీ దీనికి పరిష్కారంగా ఎక్కువ మంది పిల్లలను కనాలని ప్రజలను ప్రోత్సాహించడం వల్ల ప్రయోజనం లేదని నిపుణులు అంటున్నారు.

ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకుంటున్న సామాజిక మార్పులను పరిశీలిస్తే ఈ జనాభా తగ్గుదల ధోరణిలో మార్పు వచ్చే అవకాశం లేదని డైసన్ అన్నారు.

కాగా భారత్‌లోని తమిళనాడు, కేరళ వంటి రాష్ట్రాలు ఇప్పటికే శ్రామికశక్తిలో తగ్గుదలను ఎదుర్కొంటున్నాయి. దీనికి పరిష్కారం ఎలా అనేది ఇప్పుడు ఆయా రాష్ట్రాల ముందున్న ప్రశ్న.


మరోవైపు ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అభివృద్ధి చెందిన దేశాలు తమ వృద్ధ జనాభాకు మెరుగైన ఆరోగ్య సంక్షేమాన్ని అందించే ప్రయత్నం చేస్తున్నాయి.

'ఇప్పుడు భారత్ కూడా తమ వృద్ధుల ఆరోగ్యంపై దృష్టి సారించాలి. రిటైర్మెంట్ వయసును మరింత పెంచడంతో పాటు, మెరుగైన వైద్య సదుపాయాలు, ఆర్థిక సహాయాన్ని అందించాలి. చురుకైన, ఆరోగ్యవంతమైన వృద్ధాప్య జనాభాని సృష్టించుకోవాలి' అని నిపుణులు చెబుతున్నారు.

ప్రస్తుతం ఉన్న యువ జనాభా సహాయంతో ఆర్థిక వ్యవస్థను వేగంగా అభివృద్ధి చేసుకోవాలి.

ఈ దిశగా చర్యలు తీసుకునేందుకు భారత్ కు 2047 వరకు అవకాశం ఉంది. ఆలోపు ఉద్యోగాలు సృష్టిస్తూ, వృద్ధ జనాభాకు మరింత వనరులను కేటాయించగలగాలి.

★★★★



# అంతర్నేత్రం



## జీవితం లో వెలుగును చూడండి

మనిషి తనకై తాను జీవితం నుండి విడిపోయినప్పుడు, తనలో సృజనాత్మకత నశిస్తుంది. సృజనాత్మకత ఎప్పుడు జీవితంలో కలిసే వుంటుంది. జీవితంలోని ప్రతి అంశంలో, ప్రతి అడుగులో, ప్రతి నిమిషం సృజనాత్మకతతో సృజించినప్పుడు దైవత్వాన్ని వీక్షించగలం. అప్పుడు మాత్రమే జీవితేచ్ఛ కలుగుతుంది. జీవితంలో ఎన్నో రంగు లుంటాయి, రకరకాల కోణాలుంటాయి, మంచి మనుషులు వుంటారు. మంచి మాటలు ఉంటాయి. వీటివైపు చూసినప్పుడు జీవితంలో వెలుగు కనపడుతుంది. అయితే వెలుగు ఎక్కడ కనబడుతుంది అనే ప్రశ్న వస్తుంది. ఎప్పుడైతే మనం ఇతరులను కూడా మనవైపు నుంచి చూస్తామో అప్పుడే నిజమైన వెలుగు చూసినట్లే. కాని ఎక్కువమంది వెలుగు వైపు కాకుండా, దీపం వైపు చూస్తున్నారు. దీపం ఎంత అందంగా వున్నా లేకున్నా దాని నుంచి వెలువడే వెలుగు ముఖ్యంగాని, అది

ఏ లోహంతో చేశాం. అది ఖరీదైందా కాదా అనేవి అప్రస్తుతం. బంగారంతో చేసినా సరైన వెలుగు నివ్వలేనప్పుడు ఆ దీపానికి విలువుండదు.

కాని నేటి సమాజంలో ఎంత ఉన్నతమైన లక్షణాలున్నా వాడు తమ కులంవాడు కాదని, తమ వర్గంవాడు కాదని త్రోసిపుచ్చుతున్నాం. ఎటువంటి పరిమాణాల వల్ల జీవితంలో మంచిని గుర్తించలేకున్నాం. అప్పటిదాకా మిట్ట మధ్యాహ్నపు ఎండవెలుగైనా సరే నిశిరాత్రి చీకటే. జీవితం అని మనం అనుకుంటున్న దాంట్లో ఉండిపోయి, అందులోంచి, జీవితాన్ని చూస్తుంటాం. అందుకే మనకు వెలుగు కనపడదు. ఎప్పుడైతే మనం గీసుకున్న గిరిలోనుంచి బయటపడి విశాల హృదయంతో అందరికీ ఆదరించడం మొదలుపెడతామో అప్పుడు జీవితం కొత్తగా కపబడుతుంది. జీవితాన్ని ఆస్వాదించడం నేర్చుకోవాలి. రాళ్ళు కొట్టుకొని జీవించే ఒక అతను ఒకరోజు పనిచేసుకుంటుండగా ఒక రాయి ఎంతో ఆకర్షణీయంగా కనబడింది. దాన్ని ఇంటికి తీసుకెళ్ళి

తన భార్యకిచ్చాడు. ఆమె దాన్ని కుంకుడుకాయలు కొట్టడానికి చక్కగా ఉందని ఆ రాయిని అదేపనిగా కుంకుడు కాయలు కొట్టడానికి వాడటం వల్ల మరింత నునుపెక్కి అందంగా తయారైంది.

కాబట్టి మన జీవితంలో ప్రతిక్షణం మార్పును ఆహ్వానించాలి. మార్పును ఆహ్వానించే ప్రక్రియలో జయాపజయాలు సహజం. ఒకోసారి ఓడిపోయినా మార్పు అనివార్యం. మార్పును అంగీకరించని విజయం సంతోషాన్నివ్వదు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సంతోషంగా ఉండగలిగే శక్తిని సొంతం చేసుకోవాలి. సంతోషమే విజయానికి మూలం.

ఒకరోజు వాళ్ళ పిల్లవాడు ఆటలు ఆడుకోవడానికి ఆ రాయిని తీసుకెళ్ళి ఆరుబయట ఆటలాడుతుండగా ఒక మిఠాయి అమ్మేవాడికి ఈ రాయి కంటపడింది. ఆకర్షణీయంగా ఉండడంతో పిల్లవాడికి మిఠాయి యిచ్చి ఆ రాయిని కొనుక్కున్నాడు. మిఠాయి వర్తకుడు ఒకరోజు డబ్బు అవసరమై కుదువ వ్యాపారి దగ్గరకు వెళ్ళడంతో అతను ఆ రాయిని చూసి అది రాయి కాదని వజ్రమని తెలుసుకొని ఎక్కువ పైకమిచ్చి దాన్ని సొంతం చేసుకున్నాడు. కాబట్టి ఎవరెవరి ఆలోచనలు, అవసరాలను బట్టి ఆ రాయి విలువ పెరిగింది.

మిమ్మల్ని మీరు ప్రతిక్షణం కొత్తగా ఆవిష్కరించుకోవటానికి ప్రయత్నించినప్పుడు జీవితం మీద ప్రేమ పెరుగుతుంది. వాల్టిస్నీని ఉద్యోగంలో నుంచి తొలగించడానికి యాజమాన్యం చూపిన కారణం, ఆయన్లో సృజనాత్మకత లేకపోవడమే. కాని అదే డిస్నీ కసితో ప్రపంచమే నివ్వెరపోయే ఓ క్రొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించాడు. మనల్ని మనం ప్రతిక్షణం మార్చుకుంటూ పోతేనే గొప్పవాళ్ళం కాగలుగుతాం. మార్పు లేకపోతే అభివృద్ధి లేదు. ఆనందం అంతకంటే లేదు. "నరకంలో నాలుగు రోజులుంటే అక్కడి వాతావరణానికి అలవాటు పడిపోయే వాళ్ళు ఉంటారు. అలాంటి వారికి స్వర్గం గురించి చెప్పినా పట్టించుకోరు".

కాబట్టి మన జీవితంలో ప్రతిక్షణం మార్పును ఆహ్వానించాలి. మార్పును ఆహ్వానించే ప్రక్రియలో జయాపజయాలు సహజం. ఒకోసారి ఓడిపోయినా మార్పు అనివార్యం. మార్పును అంగీకరించని విజయం సంతోషాన్నివ్వదు. గెలుపు ఓటములతో సంబంధం లేకుండా సంతోషంగా ఉండగలిగే శక్తిని సొంతం చేసుకోవాలి. సంతోషమే విజయానికి మూలం.

★★★





# పాయింట్లు గెలుచుకొండి –బహుమతులు పొందండి

## ఎన్ని పాయింట్లు గెలుచుకుంటే అన్ని రూపాయలు

ఈ పోటిలో పాల్గొనటానికి సంవత్సర చందా కట్టిన వారు ఎవరైనా అర్హులే .అర్హులైన ప్రతి ఒక్కరికి , సుమతి ఒక కోడ్ నెంబరు తో ఖాతా తెరవబడుతుంది

1. మీరు పత్రిక చందా కట్టగానే 10 పాయింట్లు మీ ఖాతా లో జమ అవుతాయి
2. మీరు మీ స్నేహితులను , మిత్రులను చందా దారులుగా చేర్పించినట్లైతే , ప్రతి చందాకు 10 పాయింట్లు జమ చెయ్యబడుతుంది .
3. మీరు రాసి పంపిన కధ /కవిత /కార్టూన్ పత్రికలో ప్రచురించినట్లయితే 10 పాయింట్లు జమ చెయ్యబడతాయి .(ఉగాది , దసరా,దీపావళి తదితర పోటిలలో గెలుపొందినవి కాకుండా. ఎందుకంటే వాటికి ఎటు బహుమతులు ఉంటాయి కాబట్టి )
4. పాయింట్లను బట్టి మిమమల్ని
★డైమెండ్ (5000 పాయింట్లు )మెంబర్ /
★ప్లాటినం (1000 పాయింట్లు ) మెంబర్/
★గోల్డ్ (500.. పాయింట్లు )మెంబర్ /
★సిల్వర్ (300.. పాయింట్లు )మెంబర్ /
★కాపర్ (100 ..పాయింట్లు )మెంబర్ గా గుర్తించ బడుతుంది .
5.ప్రతి నెల మీ పాయింట్లు తెలియచెయ్యటం జరుగుతుంది.
6. ఎన్ని పాయింట్లు సాధిస్తే అన్ని రూపాయలు గెలుచుకునే అవకాశము మీదే
7. పోటీలు 01-01-2025 నుండి 30 -12 -2025 వరకు
8. మీరు టార్గెట్ పాయింట్లు చేరుకోగానే ఎప్పుడు కోరుకుంటే అప్పుడు మీ బహుమతి మీకు అంద జేయ బడుతుంది.
9.జనవరి సంచికలో మీ ఖాతా నెంబరు ప్రచురిస్తాము .

కామెడి సీరియల్

# పంచవటి

## ఓ పదిళ్ళ లోగిలి



అలేఖ్య

"సార్ రవిశంకర్ ప్రభుజీ  గారి , పి.ఎ ని  మాట్లాడుతున్నా, స్వామిజి సి .ఎం గారితో మాట్లాడాలట , సి .ఎం గారికి ఒక సారి ఫోన్ ఇస్తారా" సి.ఎమ్ –పి.ఏకి కాల్ చేసి అడిగాడు ప్రభుజీ పి.ఏ

"సారే మీటింగ్ లో వున్నారు , అవ్వగానే నేనే చేయిస్తాను" అంటూ పెట్టెసాడు సి ఎం –పి.ఏ

"ఎవరు..." అంటూ అడిగాడు సి.ఎమ్ .మహేంద్ర

"రవి శంకర్ ప్రభుజీ  సార్, మీతో మాట్లాడాలట, వాళ్ళ పి.ఏ కాల్ చేసాడు"

# కామెడి సీరియల్

**జరిగిన కథ**

ఉమా ,శంకరం భార్య భర్తలు. ఉమా ఉళ్ళోని పోలీస్ స్టేషన్ లొ ఎస్ ఐ గా పనిచేస్తూ ఉంటె , శంకరం చెట్టు కింద ప్లీడరు గా పేరుపడి వాదించటానికి కేసులు లేక ఇంటిదగ్గరే ఉండి ఇంటిపనులు చుసు కుంటూ ఉంటాడు . వర్లుగారి స్నేహితుడు తాతారావు వంటపని ఇంటిపని చేస్తూ భార్య చాటు భర్తగా గడుపుతుంటాడు . కాలనీ చుట్టూ అపార్ట్మెంట్లు రావటం తో నీటి ఎద్దడి రావటంతో మినిష్టర్ని కలవల్నుకుంటారు వర్లు గారు . మునిసిపల్ కమిషనర్ ణి కలిసిన ఫలితం ఉండదు .హెడ్ కానిస్టేబులు రంగనాథం శంకరం దగ్గరకు చిన్న చిన్న కేసులు తీసుకువస్తుంటాడు .తాతారావు కొడుకు పద్మనాభం అందరిని పార్టీకి పిలుస్తాడు.పార్టీలో రియల్ ఎస్టేట్ కింగ్ హరీష్ ని అందరికి పరిచయం చేస్తా డు పద్మనాభం . కొంత మంది రౌడీలు తమ ఇల్లు ఆక్రమించారని శంకరాన్ని సంప్రదిస్తాడు ఆ ఉరి పోస్టు మాస్టర్ .ఉమ శంకరం కలిసి వాళ్ళ ఆట కట్టిస్తారు .కోబ్రా పేరుతో కోసి నది పరివాహక ప్రాంతంలో కట్టిన ఇళ్ళను కులగాడతారు మాహనగర్ మునిసిపాలిటి వాళ్ళు .పేదవాళ్ళు శంకరం దగ్గరకోస్తారు కేసు వాదించమని . సి .ఎం స్వామిజి గురించి ఆరా తీస్తాడు

**ఇక చదవండి**

"స్వామిజీకి మనతో పనేమిటి, కొంప తీసి ఈ భాస్కర రావు గాడి వెనకాల ఈ స్వామిజీ గానీ వున్నాడా ఏమిటి. "

"కొంప తియ్యకుండానే, వాడే దానికి సూత్రధారి సార్, మన పొలిటికల్ సర్కిలలో తెగ చెప్పుకుంటున్నారు "

" అయితే ముందు మనం భాస్కర రావు, కంటే ఈ స్వామిజీ గాడి సంగతి తేల్చాలి"

' "సార్ ఆల్రెడీ ఎంక్వరి చేసాను సార్, సెంటర్ లో హోం మినిష్టర్ అండ దండలు పుష్కలంగావున్నాయట సార్. స్వామిజీకి అత్యంత ప్రితి పాత్రమైన భక్తుడట హోం మినిష్టర్"

"అంటే, మూసి నది కూల్చివేతలు లో కేవలం రాష్ట్రానికి చెందిన వాళ్ళే కాదు, కేంద్రానికి చెందిన వాళ్ల హస్తం కూడా వుండి వుండాలి"

""అందులో అనుమానం దేనికి సార్, వాళ్ళ అండదండలతోనే, ఇవి జరుగుతున్నాయి. లేక పోతే భాస్కరరావుకి మిమ్మల్ని ఎదిరించే ధైర్యం ఎక్కడ నుంచి వస్తుంది సార్"

"చెబుతా ,అందరి సంగతి చెపుతా,ఒకసారి డి.జి.పి. కి ఫోన్ కలుపు" అంటూ ఏదో ఆలోచించసాగాడు మహేంద్ర

"ఒక్క నిమిషం లో డి.జి. పికి ఫోన్ కలిపి, "సార్ డి. జి.పి గారు లైనులో ఉన్నారు "అంటూ ఫోను మహేంద్రకు ఇచ్చాడు.

"ఇదిగో డి.జి.పి, రవిశంకర్ ప్రభు జీ తెలుసా" "డి.జి . పిని అడిగాడు సి.ఎం

"తెలుసుసార్... ఏంసార్ "అర్ధంకాకఅడిగాడు డి. జి .పి

"అస్వామిజి మీద ఓ కన్నేసి వుంచు .. "

"అది సాధ్యంకాదు సార్, అతని ఆశ్రమం మన రాష్ట్రంలో లేదు "..

" ఓ అలాగా పోని అతనికి వచ్చే ఫోన్ల మీద నిఘా పెట్టు. అదేటాపింగ్"

"సార్. అదీ సాధ్యపడదు సార్, దానికి చాలా పెర్మిష న్లుకావాలి ... " "ఏమిటయ్యా అన్నిటికి కాదంటావు . . ఇంక నువ్వు దేనికి " విసుక్కున్నాడు మహేంద్ర
"కొప్పడకండి సార్.. ఇంతకి విషయం ఏమిటి?"

# గిలిగింతలు పెట్టె హాస్య వల్లరి కడుపుబ్బా నవ్వించే

"అంటే విషయం చెబితే కాని చెయ్యవా. అంతేలే ఎంతైనా నువ్వు భాస్కర రావు మనిషి వే కదా?" చిరాకు పడ్డాడు

"అంత  మాట అనకండి సార్, ఎవరైనా మీతరువాతే, మీరేకదా నన్ను డి.జి .పిని చేసింది.. '"
" అలా అన్నావు బాగుంది ,మరి ప్రతి



దానికి ఏదో ఒకటి చెపుతావెందుకు "

" 'అది కాదు సార్, ఆస్వామికి సెంటర్ తో మంచి సంబంధాలు వున్నాయి..

" "తెలుసు లే.. "

" మన ప్రతి కదలిక వాళ్ళు పసిగడుతున్నారు . మీకు భాస్కరరావుకి జరిగిన గొడవ కూడా వాళ్ళకు చేరిపోయింది "

" అందుకేననుకుంటా.. ఫోన్ చేసాడు.. "

"నాసలహా అయితే వాళ్ళతో రాజీ చేసుకుంటే మేలు  .. "

"లేకపోతే .."

ఓ క్షణం డి. జి .పి వైపునుంచి మాటలు లేవు

" ఉన్నావా లేదా ?"

"వున్నాను సారే మీకు చెప్పేటంత వాడిని కాదు  ఓ సారి అలోచించండి.."

## డి.జి.పి మాటలతో ఆలోచనలో పడ్డాడు మహేంద్ర

★★★

'ఇంత మంది ఇళ్ళు నేల మట్టం చేస్తుందటే  మంత్రులు ఏమి చేస్తునట్టు, ముఖ్య మంత్రి ఏంచేస్తున్నట్టు "తన దగ్గరకువచ్చిన మూసి నిర్వాసితులను అడిగాడు శంకరం.

"వాళ్ళకు తెలియకుండా ఇదంతా జరుగుతుందదా సార్ ?" వాళ్ళల్లో పెద్దాయన అన్నాడు

" అదీ నిజమే, సరే ఒక పని చేయండి. మీ అందరి పేర్లు తో నేను కేసువేయబోతున్నాను, అయితే మీ అందరూ ఒక సారి కోర్టుకు రావలి.. అలా వస్తేనే, న్యాయమూర్తి

గారికి ఎంత మందికి అన్యాయం జరుగుతుందో తెలుస్తుంది"

"అలాగే సార్, మీరు ఎప్పుడు చెబితే అప్పుడు వస్తాం... కాకపోతే అందరిని పోగు చెయ్యాటానికి టైమ్ పడుతుందేమో"

"అలా అయితే అలస్యం అవుతుంది. సరే ముందు కేసుఫైల్ చేస్తాను. కోర్టు పిలిచి నప్పుడు వద్దురుగాని, ఆ ఈ విషయం అందరికీ చెప్పండి"

"అలాగే సార్.. "అంటూ శంకర్ ని కలవటానికి వచ్చిన వాళ్లందరూ వెను తిరిగారు

వాళ్ళ వెళ్లేదాకా ఆగి "సార్ మనకివన్నీ అవసరమా? అంటు శంకరం వంక చూస్తూ అడిగాడు రంగనాధం

శంకరం ఏం మాట్లాడక పోయేటప్పటికి

"మనకెందుకు సార్ ఈ పెద్ద వాళ్ళతో గొడవలు ,ఏవో చిన్నచిన్న కేసులు చూసుకుంటే కాలం వెళ్ళిపోతుంది ' శంకరం మంచి కోరుతున్నట్లు సలహా ఇచ్చాడు

"లేదు రంగనాధం గారు , అన్నీ ఆలోచించుకునే దిగాను, ఇంత మందికి అన్యాయం జరుగుతుంటే చూస్తూ ఊరుకోలేను

"మేడం గారికి ఈ విషయం తెలుసా '

'తెలుసు, అందరిని ఒప్పించే ముందుకువెళు తున్నాను, మీ కంతగా భయంగా వుంటే రేపటి నుండి నన్ను కలవకండి " శంకరం రంగనాధం వంక చూస్తూ అన్నాడు

'భయం కాదు సార , వాళ్ళ వాళ్ళ గొడవ మన కెందుకని.. , మానక పిల్ల పా కుటుంబాలు ఉన్నాయి .. ఆ దుర్మార్గులు ఏదైనా చేస్తారు .. అందుకని "

" అందరం మనకెందుకని తప్పుకోబట్టె , వీళ్ళ ఆటలు సాగుతున్నాయి, ఎక్కడోకక్కడ అడ్డు కట్ట వేయాలిగా.. " తన నిర్ణయం మారదన్నట్లు చెప్పాడు

" సరే సార్ మీరంతగా పట్టుదలతోవుంటే , నాకేనా లేనిదీ,నా నెట్టి మీద మడు సింహాలు ఉన్నాయి సార , నేనూ మీవెంటే ... వుంటాను , వుద్నని టి చెప్తుతాను " అంటూ అక్కడి నుంచి నడిచాడు

రంగనాధం వెళుతున్న వైపే చూస్తూ, రేపు తను ఎదుర్కవాల్సిన పరిణామాల గురించి అలోచిన్నాత్మ ప్రారంభించాడు శంకరం

(ఇంకా ఉంది )



# క్యాలెండర్ కొత్త దే...

ఈదర శ్రీనివాస రెడ్డి

కొత్త సీసాలో పాత సారా పోసినట్టు
సంవత్సరం మారగానే జీవితం మారిపోతుందా
అవే కేకులు అవే కోతలు అవే పోతలు
అర్ధరాత్రి దాకా అవే కేకలు అవే మోతలు

క్యాలెండర్ కొత్త దే కానీ గోడ మాత్రం పాతదే
అవే మరకలు అవే లెక్కలు అవే అప్పులు
కాలం కొత్త దే కానీ గడియారం పాతదే
అవే జీతాలు అవే బాధ్యతలు అవే భయాలు

పాత పుస్తకానికి అట్ట వేసినట్లు
మరుగునపడిన ఆశలకు కొత్త ఊపిరులు ఊదుతున్నాం
పాత చొక్కాకు కొత్త అత్తరు అద్దినట్లు
నెరవేరని కోరికలకు కొత్త రెక్కలు తొడుగుతున్నాం

తెల్లవారితే పెదాలపై ప్లాస్టిక్ నవ్వులు పులుముకుని
రోజు మారితే ముఖానికి ముసుగులు వేసుకుని
మళ్లీ అవే సర్దుకు పోవటాలు  అవే సమర్థింపులు
అవే అడుగులు అవే అడ్డంకులు అవే ఆలోచనలు

ఏడాదికో ఉగాది సాలుకో  సంక్రాంతి అన్నట్టు
ఒక్కరోజైనా సంతోషంగా గడచిందా అని
కాలండర్ ఎంత వెతికినా కనిపించలేదు
అవే జ్ఞాపకాలు అవే కష్టాలు అవే కన్నీళ్లు



కథ

## తరాలు అంతరాలు

యశోదా కైలాష్

అప్పుడే పెళ్లిళ్ల పేరయ్యగారు కబురు చేస్తే ఆయనను కలసి వచ్చారు చలపతిరావుగారు.

ఆయన రావడం చూసిన అన్నపూర్ణమ్మగారు, వచ్చారా అంటూ వంటింట్లోకి వెళ్లి మంచినీళ్ల గ్లాసు ఆయన చేతికి అందిస్తూ అక్కడే సావడిలో ఆయనకెదురుగా కూలబడి సంగతేమిటో ఆయనే చెబుతారు కదా అని ఆయనకేసే చూస్తూ ఉండిపోయారు.

పంతులుగారు ఒక సంబంధం గురించి చెప్పారు పూర్ణా. చాలా బాగుంది.. అబ్బాయి బి..ఏ పాస్ అయి విజయనగరం లో ట్రజరీ ఆఫీసి లో పనిచేస్తున్నాడు.. అతనిపైన ఇద్దరు అక్కలు.

వారికీ వివాహమైపోయిందని చెప్పారు .. అఖరన మరో తమ్ముడు, పీయూసీ చదువుతున్నాడుట.. తండ్రి స్కూల్ మాస్టర్ గా చేసి రిటైర్ అయ్యారుట. విజయనగరంలో సొంత ఇల్లు, కాస్తంత పొలం పుట్రా కూడా ఉన్నాయని చెప్పారు.

అయితే పదివేలు కట్నం ,
ఇద్దరాడపడుచులకీ తలో అర్ధ
వేయినూటపదహార్లూ లాంఛనాలు,
వెండి కంచం, గ్లాసు, అబ్బాయికి
ఉంగరం పెట్టాలిట.. మన
అమ్మాయికి ఆరుకాసుల బంగారం
పెట్టి పంపాలిట, ఇదీ వారి కోరిక.
సాంప్రదాయమైన కుటుంబం
అని చెప్పారాపంతులుగారు..
పైగా ఆ అబ్బాయికి బామ్మా
తాతగారూ కూడా ఉన్నారని,
వాళ్లమూలానే అన్ని
పద్ధతులనూ తూచాతప్పకుండా
పాటించవలసివస్తోందని
పంతులుగారన్నారు. ఈ
షరతులకు ఒప్పుకుంటే
పెళ్లిచూపులకు కబురు పెడ్తాడుట
పంతులు.. మన అమ్మాయి
రాధమ్మ జాతకం, ఆ అబ్బాయిదీ
బాగా కలిసాయని చెప్పారాయన.

పదివేలు కట్నమా, గుండెలమీద
చేయి వేసుకున్నారావిడ . ఆవిడ
పెళ్లికి అర్ధ వెయ్యినూటపదహారాలు
కట్నంగా ఇచ్చిన సంఘటన ,
అప్పటిరోజుల్లో అదే ఎక్కువని
చెప్పుకోవడం గుర్తుకొచ్చింది.
తనకు పన్నెండో ఏటే పెళ్లవడం,
పధ్నాల్గవ ఏటనే పెద్దాడు
భాస్కరం తన కడుపున పడడం
జరిగిపోయింది.. నిజమే అప్పటికీ
ఇప్పటికీ నలభైసంవత్సరాల
వ్యత్యాసం.

అదే ఆలోచిస్తున్నాను పూర్ణా.

ఉన్న ఎకరం పొలం బేరం
పెడదామా అని ఆలోచిస్తున్నానని
ఆయన అనగానే, సాయంత్రం
పెద్దాడిని రానీయండి వాడితోకూడా
కలసి ఆలోచిద్దామన్నారావిడ.

భాస్కరం వారి పెద్దబ్బాయి,
అతను కాకుండా వారికి పెళ్లీడు
కొచ్చిన మరో ఇద్దరు ఆడపిల్లలు,
బి..కామ్.. మొదటి సంవత్సరం
చదువుతున్న మరో అబ్బాయి
ఉన్నారు.

ఇప్పుడు పెళ్లి సంబంధం మాట్లాడి
వస్తున్నది పెద్దమ్మాయి రాధకు.

భాస్కరానికి పెళ్లై మూడు
సంవత్సరాలు అయింది..
భాస్కరం భార్య అరుంధతి మహా
గుణవంతురాలు .. అత్తవారింట్లో
బాగా కలిసిపోయి, అందరికీ అన్ని
విషయాలలో చేదోడువాదోడుగా
ఉంటూ బాధ్యతలను
పంచుకుంటూ, భాస్కరానికి తగిన
భార్యగా, అణుకువకల్గిన కోడలుగా
పేరు తెచ్చుకుంది.. అత్తవారింట
కష్ట సుఖాలు తనవిగా భావిస్తూ,
భాస్కరానికి చక్కని సలహాలిస్తూ,
అన్నింటా తానై మెసిలే
అరుంధతి అంటే భాస్కరానికి
తగని ప్రేమ. భార్యభర్తలంటే
అరుంధతీ భాస్కరమే అన్నట్లుగా
చూడముచ్చటగా, అన్యోన్యంగా
ఉంటారిద్దరూ. ఇంట్లో ప్రతీ
చిన్న విషయానికి సలహాలు
అడుగుతూ, మాటి మాటికీ
అరుంధతీ అని పిలుస్తూ తన
మనసులోని భావాలను కోడలితో
పంచుకోవడం అన్నపూర్ణకు ఒక
ధైర్యాన్ని, ఆలంబననూ ఇస్తుంది..

సాయంత్రం భాస్కరం ఆఫీస్
నుండి వచ్చాడు.. భాస్కరం
తాలూకాఫీసులో క్లర్క్ గా
పనిచేస్తున్నాడు.
భార్య అరుంధతి ఇచ్చిన
కాఫీ తాగి రిలాక్స్ అవుతూ,
ఏమిటీ సంగతులు, ఈరోజు
నాన్నగారు పెళ్లిళ్ల పేరయ్యగారిని
కలుస్తానన్నారు, ఏమైందోనంటూ
భార్యకేసి సాలోచనగా చూసాడు.

ఆ కలసి వచ్చారు,
మామయ్యగారు, శుభవార్తే......
కానీ కాస్తంత ఆందోళనగా
ఉన్నారు మామయ్యగారు అని
చెబుతుండగా, తల్లీ తండ్రీ భాస్కరం
కూర్చున్న చోటికి వచ్చి పెళ్లి
సంబంధం వివరాలు చెప్పసాగారు.

చూద్దాం నాన్నగారూ,
రెండురోజులు ఆగాకా ఏ
విషయమూ చెపుతామని చెప్పండి
పంతులుగారికి.. మీరు ఆందోళన
పడకండి.. చెల్లాయి పెళ్లి జరిపించే
పూచీ నాది. కట్నం, పెళ్లిఖర్చులూ
అవీ ఆలోచించాలి.. నాకు ఆఫీస్
లో ఏదైనా లోన్ వస్తుందేమో
ప్రయత్నిస్తాను.. ఏ మార్గమూ
లేకపోతే అప్పుడు మీ పొలం
విషయం ఆలోచిద్దామని తండ్రికి
ధైర్యం చెప్పి బెడ్ రూమ్ లోకి
వచ్చాడు.

బెడ్ రూమ్లోకి వచ్చి ఏదో ఆలోచిస్తూ
అన్యమనస్కంగా బట్టలు
మార్చుకుంటున్న భాస్కరాన్ని
చూసింది అరుంధతి.

" చెల్లాయి పెళ్లి కుదరబోతోందన్న సంతోషం శ్రీవారిలో ఎక్కడా వెతికినా కనబడడం లేదేమిటా అని చూస్తున్నాను " అంటూ అరుంధతే సంభాషణ మొదలు పెట్టింది.

సంతోషం ఎందుకు ఉండదు అరుంధా ? కాని ప్రతీ చిన్న సంతోషాన్నీ ' డబ్బు ' అనే రెండు అక్షరాలు అణగదొక్కేస్తోంది. నా దగ్గరే ఈ పాటికి డబ్బుంటే మా చెల్లి రాధ పెళ్లికి అంగీకారం చెప్పేసి ఉండేవాడినేమో కదా అని అనుకుంటున్నాను.

పాపం నాన్నగారు ఉన్న ఎకరం పొలం అమ్మేద్దాం అంటున్నారు.. నాన్నగారి ఆస్తి అది, ఆయనకు ఆ పొలం ఇన్నాళ్లూ ఒక ధైర్యాన్నిస్తూ రక్షణ కవచంలా ఉంది. ఎంత క్లుప్తం గా చేసినా ఒక నలభై, ఏభై వేలేనా ఉండద్దా....నెమ్మదిగా గొణుగుతున్నట్లుగా అన్నాడు భాస్కరం.

ఓస్...... ఇదో పెద్ద సమస్యాండీ? కల్యాణం వచ్చినా కక్కొచ్చినా ఆగదంటారు, ఇది కూడా అంతే. అలా చూస్తూండగానే మన రాధ పెళ్లి అయిపోవడం, తనని అత్తారింటికి సాగనంపడం కూడా జరిగిపోతుంది, చూడండి.

అబ్బా...... ఎంత తేలికగా అనేస్తున్నావు అరుంధా ? నీదగ్గరేమైనా అల్లాఉద్దీన్ అద్భుతదీపం ఉందా ఏమిటే అంటు హాస్యంగా పరిహసించాడు భాస్కరం.

అదేమీ లేదు గానీ, నాకు నా పుట్టింటివారు పసుపుకుంకుమల కింద ఇచ్చిన అరెకరం పొలంమీద అప్పుతెచ్చుకుందాం, సంవత్సరానికి వచ్చే పంట డబ్బులను అలా అప్పు భాగంగా కోసేసుకోమందాం. మేము కౌలుకిచ్చిన రైతు మంచివాడే, మా నాన్న ఆయన పొలంమీద అడపాదడపా అప్పుతీసుకోవడం నాకు తెలుసు.

అరుంధతి మాటలకు ఒక్క క్షణం అప్రభితుడైనాడు భాస్కరం.

ఏమిటీ అరుంధ ? ఎంతో అమాయకంగా నాదీ అనే స్వార్థం లేకుండా ఇంతగా ఆలోచిస్తూ,
ఏ సమస్యనైనా చిటికలో పరిష్కరిస్తుంది కదా అనుకుంటూ...... బాగానే ఉంది కానీ, మీ అమ్మనాన్నగారూ ఏమైనా అనుకోరా అరుంధా?

ఓ..సోస్ ........పిచ్చి మారాజా , ఎవరూ అనుకునేది ? అది నా పొలం, నా ఇష్టం, నా కుటుంబం కోసం అప్పుతీసుకుంటున్నాను. అదీ నా ఇంట్లోని ఆడపిల్ల పెళ్లి కోసం.

ఆ...... ఇంకోసంగతి శ్రీవారూ, నాకు నా పుట్టింటివాళ్లు పెట్టిన పాతిక కాసుల బంగారం ఉందికదా, అందులో ఆరు కాసులు బంగారంతో మన రాధమ్మకు నానుతాడు, రెండు బంగారు గాజులు, నల్లపూసల గొలుసు చేయిద్దామనుకుంటున్నాను.

అప్పుడే నీకన్ని ఆలోచనలు ఎలా వచ్చేసాయి భార్యవైపు మురిపంగా చూస్తూ అడిగాడు భాస్కరం.

పాపం మధ్యాహ్నం మామయ్యగారు అత్తయ్యగారితో చెప్పడం, మామయ్యగారు ఆ ఆలోచనతో సరిగా భోజనం కూడా చేయలేదు.. అదంతా చూసిన నేను పరిష్కారం గురించి ఆలోచిస్తే ఈ మార్గం కనిపించిందండీ.

ఊ........చెప్పండి, మిమ్మలని సంప్రదించకుండా ఈ నిర్ణయం తీసుకున్నానని నన్ను తప్పుగా అర్థం చేసుకోవడంలేదు కదా, మీకు నచ్చకపోతే చెప్పండి, నేను ఏమీ బాధపడను.

లేదు అరుంధా, నేనేమీ అనుకోవడంలేదు, నా బదులుకూడా నువ్వే ఆలోచించి నాకు శ్రమని తగ్గించావు.

సంసారంలో 'భర్త అధికుడు, భార్య అతనికన్నా తక్కువ' అని భావించేవారికి దాంపత్యం అంటే ఏమిటో తెలియదు. దాంపత్యమంటే కలసి ఎదగటం. కలిసి కష్ట సుఖాలను అనుభవించటం. పరస్పర అవగాహనతో సహజీవనం

సాగించటం.

కానీ ......నీ నగలు మార్చడం భావ్యంకాదనిపిస్తోంది నాకు.

అలా అనుకుంటే మన రాధమ్మకు పెళ్లి ఎలా చేస్తామండీ ?

చూడండి, ఆ నగలన్నీ నేను దిగేసుకుని తిరగడం నాకు బాగుండడం లేదు.. ఇంట్లో పాపం ఇద్దరాడపడుచులు బోసి మెడలతో ఏమీ వేసుకోకుండా, నేను వాటిని సింగారించుకుని ఆర్భాటంగా తిరగడం నాకు నచ్చదండీ. వాళ్లకూడా ఆనందంగా ఉంటేనే నాకూ ఆనందం.

ఇంకేమీ మాటలాడకండి అంటూ భాస్కరాన్ని మరేమీ మాట్లాడనీయకుండా మరుసటిరోజు వారు ఉంటున్న పెద్దాపురానికి కాస్త దూరంలోని సూరంపూడి గ్రామానికి బయలదేరింది. అరుంధతి పుట్టిల్లు సూరంపూడి. రెండురోజుల్లో రైతు దగ్గరనుండి ఒక నలభైవేలు అప్పు తెచ్చింది. భాస్కరం ఆఫీస్ నుండి పదివేలు లోన్ కు దరఖాస్తు పెట్టుకున్నాడు.

ఆ తరువాత పెళ్లిచూపులూ, నిశ్చితార్థం, పెళ్లి అవీ టక టకా జరిగిపోయాయి.

రాధ అత్తవారింటికి వెడ్తూ వదినను అభిమానంగా కౌగలించుకుని ఏడ్చింది.

అరుంధతి అత్తగారు అన్నపూర్ణమ్మగారు, ఇదంతా నీమూలానే అయిందమ్మా అరుంధతీ అంటూ అరుంధతి ని ప్రేమగా గుండెలకు హత్తుకున్నారు
.
మరో రెండు సంవత్సరాలకు రెండో ఆడపిల్ల వసంత పెళ్లికి కూడా అలాగే చేసి అత్తారింటికి పంపారు.

రెండో ఆడపడుచుకి కూడా తన నగల్లోని ఒక నగను చెరిపించి ఆరుకాసుల్లో పెద్దాడపడుచుకు చేయించినట్లుగానే చేయించింది అరుంధతి.
ఈ రెండు సంవత్సరాలలో అరుంధతికి మగ పిల్లాడు పుట్టడం, అలాగే పెద్దాడపడుచుకూడా డెలివరీకు పుట్టింటికి రావడం జరిగింది.
మొదటిసారి పురిటి ఖర్చులూ, బాలసారె ఖర్చులూ అన్నీ భాస్కరం దంపతులే చూసుకున్నారు.
అరుంధతి తన పుట్టింటివారిచ్చిన వెండి చెంబును కరిగించి ఆడబిడ్డ కూతురికి ఒక చిన్న వెండి కంచం, వెండి కడియాలు అవీ చేయించడమే కాకుండా తన రెండు కాసుల గాజు ఒకటి మార్పించి పిల్లకు చిన్నగొలుసు, ఉంగరం, కాస్తంత పెద్దయ్యాకా చెవులు కుట్టించి పెట్టమని చిన్న బుట్టలు కూడా చేయించి ఇచ్చింది.

ఇలా ఆడపడుచులు పండుగలూ, పబ్బాలకూ పుట్టింటికి రావడం, ఉన్నంతలో వారికి ఏలోటూ లేకుండా, ముద్దు ముచ్చటలూ తీర్చడం, ఈలోగా మరల అరుంధతి భాస్కర్ దంపతులకు కూతురు పుట్టడం అవీ

జరిగిపోయాయి కాలప్రవాహంలో.

ఆడబొడుచుల పిల్లల అచ్చటా ముచ్చటా తీర్చే నెపంలో మరో నాలుగు కాసుల బంగారపు నగ తీసి మార్చివేసింది అరుంధతి.

భాస్కరం తమ్ముడు వేణూ చదువు పూర్తి అవడం, గవర్నెమెంట్ జాబ్ రావడంతో వారి ఆర్థిక పరిస్తితి కొంచెం కుదుటపడింది.

ఒకరోజు చలపతిరావుగారు కొడుకులిద్దరనీ పిలిచి తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన ఇంటిని , మిగిలి ఉన్న ఎకరం పొలం ఇద్దరికీ చెరిసమానంగా వ్రాసిస్తానంటే, చిన్నవాడు వేణు తనకు ఏదీ వద్దని అన్నయ్యకే ఇచ్చేయమన్నాడు.. అన్నయ్యా వదినా మొదటినుండి అన్ని బాధ్యతలూ దగ్గరుండి నిర్వర్తించారు, అన్నయ్య కే ఇవ్వడ్మ సమంజసం అంటూ సున్నితంగా చెప్పాడు.

చిన్నకొడుకు మంచితనానికి ఆ తండ్రి కళ్లు చెమర్చాయి.

ఆ తరువాత రెండుసంవత్సరాలకు చిన్నకొడుక్కి కూడా పెళ్లిచేయడం, అతను వైజాగ్ లో కాపురం పెట్టడం జరిగిపోయింది.

వేగవంతమైన కాలప్రవాహంలో

ఎన్నో మార్పులు.

ఒక రెండేళ్ల వ్యత్యాసంలో భాస్కరం తల్లీ తండ్రీ  ఇరువురూ కాలధర్మం చెందారు.   తన కన్నతల్లి తండ్రీ దూరమైనట్లుగా ఏడ్చింది అరుంధతి.. అన్నేళ్ల సాహచర్యంలో ఏనాడూ తనని పల్లెత్తు మాట అనలేదిరువురూ.
ప్రతీ చిన్న విషయానికీ అమ్మా అరుంధతీ అంటూ ఆప్యాయంగా పిలుస్తూ తనని సలహాలడిగే ఆ ఇద్దరినీ పదే పదే తలచుకునేది అరుంధతి

భాస్కరం పిల్లలు కాలేజ్ చదువులకు వచ్చారు.

పిల్లలిద్దరూ తెలివైన వాళ్లు.

భాస్కరం కొడుకు రఘురాం మెడిసన్ చదువుతానన్నాడు, నేను చదివించలేనురా అబ్బాయి, మరో కోర్సు ఏమైనా చేయమంటే కాదు కూడదంటే, తండ్రిపరంగా తనకు మిగిలిన ఆ ఉన్న ఎకరం పొలం అమ్మేసి కొడుకుని మెడిసన్ చదివించాడు.

కూతురు శిరీషను  బి..ఎస్..సి చదివించి, బీ..ఈడీ చేయిస్తున్నాడు. కొడుకు పి..జీ..కూడా చేసి హైద్రాబాద్ లో ఒక కార్పొరేట్ హాస్పటల్ లో ఉద్యోగం చేస్తున్నాడు. సాయంత్రాలు సొంతంగా క్లినిక్ చూసుకుంటున్నాడు.

రఘురాం తన స్నేహితుని చెల్లెలు ఉష అనే అమ్మాయిని ప్రేమించానని, ఆ అమ్మాయి కాలేజ్ లో లెక్చరర్ గా పనిచేస్తోందని , ఇద్దరం పెళ్లిచేసుకుందామనుకున్నాను నాన్నా  అనగానే ఆనందంగా దగ్గర ఉండీ శాస్త్రోక్తంగా పెళ్లి జరిపించారు భాస్కరం దంపతులు.

నిజానికి కొడుకు పెళ్లి శిరీషకు జరిపించాకా చేద్దామనుకున్నాడు.

ఉద్యోగస్తుడైనాడు, కూతురి పెళ్లి కి రఘురాం  నుండి ఆర్థికంగా సహాయముంటుందని, శిరీష పెళ్లి సమస్యలేకుండా జరిపించచ్చు అనుకున్నాడు భాస్కరం.

ఉద్యోగం వచ్చింది నాన్నా అని రఘురాం చెప్పగానే, శిరీష పెళ్లి బాధ్యత గురించి రఘుకి చెప్పాడుకూడా.
దానిదేముంది నాన్నా, చెల్లాయ్ కు పెళ్లి సంబంధం  చూడండి, చేసేద్దాం అన్నాడు.

రఘు అంత భరోసా ఇచ్చేసరికి కాస్త రిలీఫ్ అనిపించింది భాస్కరానికి.

ఒకరోజు పెద్దచెల్లి రాధ నుండి ఫోన్.

అన్నయ్యా, శిరీ కు ఒక సంబంధం ఉంది ఇక్కడ. మీ బావగారికి బంధువులు. మంచి కుటుంబం, ఆ అబ్బాయి ఇంజనీరింగ్ చేసి పూనేలో మంచి ఉద్యోగంలో ఉన్నాడు.. నెలకు రెండులక్షలవరకు వస్తుందిట జీతం.  మీ గోత్రం వాళ్లదీ ఒకటి కాదు, శిరీ నక్షత్రం తెలుసుకాబట్టి చెప్పాను.  ప్రస్తుతం ఆ అబ్బాయి శెలవు పెట్టి ఇక్కడే తల్లీతండ్రీ దగ్గర ఉన్నాడు.. మీరు వస్తే శిరీ ను చూపించవచ్చు అంటూ మాట్లాడింది.

చూడడంలో తప్పేముందీ, మనకు అన్నీ నచ్చాకనే కదా ఒప్పుకునేదంటూ అరుంధతి కూడా ప్రోత్సహించేసరికి సరేనని అందరూ బయలదేరారు.  రాధ ఇంట్లోనే పెళ్లిచూపుల ఏర్పాట్లు జరగడం, కుందనపుబొమ్మలాంటి శిరీష అందరికీ నచ్చేయడంతో, అబ్బాయి కూడా శెలవులో అక్కడే ఉన్నాడు కాబట్టి సింపిల్ గా నిశ్చితార్థం చేసేసుకోవడం జరిగింది. రఘుని కోడలని నిశ్చితార్థానికి రమ్మనమని భాస్కరం ఫోన్ చేస్తే , అంత అర్జంట్ గా రావడం సాధ్యం కాదని, కేసులు ఎక్కువగా ఉన్నమూలాన శెలవు దొరకదని, ఉషకు కూడా స్టూడెంట్స్ కు పరీక్షలు మూలాన లీవ్ దొరకడం కష్టం అంటూ , మీరే సింపుల్ గా కానిచ్చేయమని చెప్పేసాడు.. కొంచెం సేపు బాధ పడ్డాడు.. వైజాగ్ నుండి తమ్ముని కుటుంబం, చిన్న చెల్లెలి కుటుంబం అంతా వచ్చారు.. తమ్ముడు తన వెన్నంటే ఉండి సహాయం చేసాడు.



పెళ్లికి కట్నకానుకలేమీ వద్దని, పెళ్లిమాత్రం ఘనంగా చేయాలని నెలరోజుల గేప్ లో పెళ్లి మహూర్తం పెట్టేసుకున్నారు. విఘ్నేశ్వరుని ముడుపుకూడా కట్టేసుకుని పెళ్లి పనుల ఏర్పాటు చేసేసుకోవాలని అందరూ తలబోసారు.

ఆరోజు రాత్రి భోజనాలైనతరువాత భాస్కరం , వేణూ పెళ్లి కి ఎంత అవుతుందో ఉజ్జాయింపుగా లెక్కవేసారు.. కట్నం లేకపోయినా మంచి ఫంక్షన్ హాల్, డెకరేషన్స్, కేటరింగ్ కే మూడు లక్షలు అవుతుంది.. పెళ్లికొడుకు బట్టలు, బంగారపుగొలుసు, ఉంగరం, మిగతా లాంఛనాలతో కలిపి మరో మూడులక్షలు, అవిగాకా ఇక్కడ ఆడపెళ్లివారి ఖర్చులు, అన్నీ కలపి మొత్తం ఒక ఎనిమిది లక్షల దాకా అవుతుందని అనుకున్నారు..

వేణూ వెంటనే, అన్నయ్యా నీవేమీ అన్యదా భావించనంటే ఒకటి చెబుతాను విను. నాకు ఇద్దరూ మగపిల్లలే.. శిరీ నాకు కూతురులాంటిది, దానిపెళ్లికి నా వంతు సాయం అన్నయ్యా అంటూ రెండు లక్షలరూపాయలకు చెక్ అన్నగారి చేతిలో పెట్టాడు.. వేణు చిన్నతనంనుండి అన్నగారిని చూస్తూనే ఉన్నాడు.. స్వార్థం లేకుండా అక్కలకు, తనకూ ఎంత చేసాడో తనకు తెలుసు.. వదిన కూడా అంతే.. పెద్ద చెల్లి రాధ చిన్న చెల్లెలు వసంత మేనకోడలికి తలో ఇరవై వేలు ఇస్తూ పెళ్లిచీరలు కొనుక్కోమన్నారు.

వాళ్లందర దగ్గర వీడ్కోలు తీసుకుని, పెళ్లికి ముందరే రావాలని చెబుతూ తిరుగుముఖం పట్టారు భాస్కరం దంపతులు, శిరీష.

ఇంటికి రాగానే కొడుక్కి వివరాలన్నీ ఫోనులో చెప్పాడు.

నాన్నా, బాగానే ఉంది గానీ, ఇలా ఆఘమేఘాలమీద చెల్లాయ్ పెళ్లి జరిపించేస్తానంటే ఎలా ?

మిగతా డబ్బు ఎలా సమకూర్చాలనుకుంటున్నారు ?

నిన్ననే నేనూ మీకోడలూ ఇక్కడ హైటెక్ సిటీలో కడ్తున్న విల్లాలను చూసాం.. చాలా బాగున్నాయి.. హాట్ కేకుల్లా అయిపోతున్నాయి.. ప్రస్తుత ధర కోటిన్నర ఉంది. మరికొంతకాలం ఆగితే రేట్లు డబల్ అయిపోతే అప్పుడసలు కొనలేం.. అందుకనే ధైర్యం చేసి, మా ఇద్దరి సేవింగ్స్ అన్నీ ఊడ్చేసి ఎడ్వాన్స్ పేమెంట్ కి ఇరవై లక్షలు పే చేసి విల్లా బుక్ చేసాం.. మిగతా ఎమౌంట్ కు బేంక్ లోన్ తీసుకోబోతున్నాం.

అయినా మన తాహతుకి మించిన పెళ్లి సంబంధాలు చూసుకోవడమేమిటి నాన్నా ? ఎలా చేద్దామనుకున్నారు ?

సరే, ఫిక్స్ చేసేసుకుని నాకు చెపుతున్నారు. ప్రస్తుతం నా పరిస్తితి

చెప్పానుకదా.

అమ్మ పేరున అమ్మ పుట్టింటివారిచ్చిన అరెకరం పొలం ఉందిగా.

అప్పుడెప్పుడో అమ్మ దాని ధర పదిహేను లక్షలవరకు ఉందన్నట్లు చెప్పగా విన్నాను.

ఇంకా ఆ పొలం ఎందుకు, ఇటువంటి అవసరాలకే కదా, అమ్మేయండి నా న్నా, వింటున్నారా ?

భాస్కరానికి నోటమాటరావడం లేదు.. గొంతుకు దుఖంతో పూడుకుపోతోంది.

చెల్లాయి పెళ్లివార్త విని, రఘు ఆనంద పడ్తూ, నాన్నా శిరీ పెళ్లి బాధ్యత నాది , మీరు ఆందోళన పడకండని ధైర్యం చెబుతూ తనకి ఆసరాగా ఉంటాడనుకున్నాడు.

## కానీ తనకే ఎదురు వస్తూ...... తాహతుకు మించిన సంబంధం చేయడేమిటీ అంటూ ప్రశ్న ?

అవును తమ పిల్లలు ఆనందంగా సుఖంగా ఉండాలనే తల్లితండ్రులు తమ తాహతుకి మించిన ఆలోచనలు చేస్తారు.
ఆరోజు మెడిసన్ నేను చదివించలేనురా రఘూ అంటే అదే



చదువుతానని మొండికేసాడు..
రేపు డాక్టర్ నైతే బోలెడు డబ్బు నీ చేతిలో పోస్తాను నాన్నా అన్నాడు.
ఉన్న ఒక ఎకరం పొలం తనచేత అమ్మించేసాడు.

రఘు ఉద్యోగస్తుడైనాడు, వాడి జీతంలో సగం శిరీష పెళ్లికి సేవ్ చేస్తాడని, శిరీష పెళ్లికి కొడుకుగా తనకు చేయూతనిస్తాడనుకున్న రఘు తనకు నచ్చిన అమ్మాయిని ప్రేమించి , చెల్లెలు పెళ్లి అయేదాకా వేచిచూడకుండా తాను ముందరే పెళ్లిపీటలకెక్కేసాడు.

ఏమిటో విరక్తిగా అనిపించింది..
తను అరుంధతి పొలం అమ్మడు ఎన్నటికీ.

ఇంకో ఆర్నెలలో రిటైర్ అవబోతున్నాడు భాస్కరం.

పి..ఎఫ్..లోన్ మూడు లక్షలకు అప్లైచేసాడు.. తన స్నేహితుని నుండి ఒక ఏభై వేలు అప్పుగా తెచ్చుకున్నాడు. అరుంధతి పుట్టింటి పొలంపై ఏమీ అప్పులేని మూలాన ఆ పొలంపై మరో రెండులక్షలు అప్పుగా తెచ్చింది ..అరుంధతి అన్నగారు మేనకోడలి పెళ్లికి ఒక ఏభైవేలిచ్చాడు తన కానుకగా.

ఇవేమీ మనసులో పెట్టుకోకుండా రఘూనీ కోడలినీ పెళ్లికి పదిరోజులు ముందరే వచ్చి అన్ని ఏర్పాట్లూ చూడమని ఫోన్ చేసి చెప్పాడు భాస్కరం.

అరుంధతి కూడా ప్రత్యేకంగా కోడలికి ఫోన్ చేసింది.
అరుంధతితో ఆ అమ్మాయి అసలు మాట్లాడడమే తక్కువ.
శిరీష పెళ్లి కుదిరిందన్న వార్త విని ఉష ఫోన్ చేసి సంబరపడుతూ మాట్లాడుతుందేమో అనుకుంది.
కానీ అటువంటి మాటలు లేవు.. కొడుకు కోడలు పెళ్లి అయ్యి రెండు సంవత్సరాలు దాటినా ఆమె అత్తవారింటికి ఇంతవరకూ ఒకేసారి వచ్చి రెండురోజులు మాత్రమే ఉంది.

ఎప్పుడు ఫోన్ చేసి రమ్మనమన్నా, బిజీ బిజీ అంటారు, శెలవు కుదరదంటారు.
వాళ్లు రారు, తమని రమ్మనమని పొరపాటున కూడా అనరు.

ఏది ఏమైనా ఇవేమీ మనసులో పెట్టుకోకుండా పెళ్లికి నాలుగురోజుల ముందర వచ్చిన కొడుకూ కోడలినీ ఆప్యాయంగా గుండెలకు హత్తుకుంటూ సాదరంగా గా ఆహ్వానించింది..
కోడలిని మురిపెంగా చూసుకుంది.
అన్నిటా తామై, ప్రతీ పనిలోనూ చేదోడువాదోడుగా ఉంటూ ఎంతో సహాయపడ్డారు ఆడపడుచులు.

శిరీషకు ఒక పదివేలు ఇస్తూ పెళ్లి చీరలు కొనుక్కోమన్నారు రఘూ, ఉషా.

అప్పటికే చీరలన్నీ కొనుక్కున్న శిరీష వద్దన్నయ్యా, చీరలు కొనేసుకున్నానంటూ తిరస్కరించింది.

ఆ డబ్బు తల్లికివ్వబోతే, మీ నాన్నగారికియ్యి రఘూ, పెళ్లిఖర్చులూ, సర్దుబాటులూ అన్నీ నాన్నే చూసుకుంటున్నారని చెప్పింది.

భాస్కరం వెన్నంటే ఉంటూ, ఎక్కువ అలసిపోనీయకుండా పెళ్లి అంతా తనే దగ్గరుండి జరిపించాడు వేణు.

పాతికవేలు ఖరీదు చేసే పట్టుచీరలో, కొత్తగా చేయించుకున్న ఒడ్డాణంతో ఒంటినిండా నగలతో హడావుడిగా తిరుగుతున్న ఉష వైపే అందరి దృష్టీ ! నిజానికి ఉష అందమైనది, దానికితోడు ఒంటినిండామెరుస్తున్న బంగారపు నగలు.

అందరూ ఉష చుట్టూ చేరి ఆమె పెట్టుకున్న బంగారపు ఒడ్డాణం డిజైన్ బాగుందని ఎక్కడ కొన్నారని, ఎన్నితులాలు అని అడగడం, ఉష సమాధానం చెప్పడం అన్నీ అరుధతి చెవులను సోకుతున్నాయి.

అరుంధతి పెద్దాడపడుచు వదినను పట్టుకుని “ వదినా మీకోడలు ఉష పెట్టుకున్న బంగారపు ఒడ్డాణం తనకు

బాగా నప్పింది కదూ అని అనేసరికి, అరుంధతి " అవును రాధా, కొనుక్కున్నానని ఉష నాకు చూపించిందిలే , అవును నీవన్నట్లు ఉషకు బాగా నప్పిందని సమాధానమిచ్చింది". కొన్ని బంధాలు నిలవాలంటే అప్పుడప్పుడు అబద్ధాలాడక తప్పదు .. "లేదు, ఉష నాకు తను కొనుక్కున్న ఒడ్డాణం నాకు చూపించనేలేదంటే", అత్తాకోడలిమధ్య సమైక్యతాభావం ఎంతుందో అవతలవ్యక్తికి అర్ధమైపోతుంది.. రాధ కి తనంటే ఎంతో ఇష్టం , గౌరవం, ఉన్నా, రాధ తనమీద జాలిపడడం తనకిష్టం లేదు.

తనకి అర్ధం కానిది ఒకటే, అత్తయ్య బ్రతికి ఉండగా తనూ అత్తయ్యా ఎంతో సన్నిహితంగా ఉండేవారు. తను ఏమి చేసినా, కొనుక్కున్నా వెంటనే అత్తగారికి చూపించేది. చివరకు వాయిలు చీర కొనుక్కున్నా. ఆవిడనేవారు, "ఏమ్మా ఇంకాస్త ఎక్కువ వేసి మంచిది కొనుక్కోలేకపోయావా అని." అరమరికలు లేని తమ బంధం అలా అల్లుకుంటూ ఆవిడ చనిపోయేవరకు సాగిపోయింది. ఆవిడలేని లోటుని అరుంధతి ఎంతగానో అనుభవించింది.

అరుంధతి దగ్గర మిగిలి ఉన్న ఎనిమిదికాసుల బంగారానికి మరో రెండుకాసుల బంగారం కలిపి శిరీషకు పెళ్లి నగలు చేయించింది.. అరుంధతి కి ప్రస్తుతం మెడలో నిలచి ఉన్నది కేవలం మంగళసూత్రం గొలుసుమాత్రమే.

ఉన్నంతలో పెళ్లి ఘనంగా జరిపించారు.. పెళ్లికొడుకు బాగున్నాడు, సౌమ్యుడు.. ఏ గొడవలూ లేకుండా పెళ్లి జరిగిపోవడం బంధువులందరూ ఎక్కడివాళ్లు అక్కడకు వెళ్లిపోయారు.. మూడు నిద్రలకు శిరీషతో రెండో ఆడపడుచు, భర్త వెళ్లారు.

తెల్లారితే భాస్కరం తమ్ముడు వేణు, పెద్దాడపడుచు వాళ్లూ, అలాగే రఘూ ఉషాల ప్రయాణం. వాళ్లూ వెళ్లిపోతే ఇల్లు చిన్నబోతుంది.

ఆరోజు మధ్యాహ్నం భోజనాలైనాకా అందరూ ఒక్కచోట సమావేశమై ఉండగా వేణు అన్నాడు " అన్నయ్యా నీవు తొందరలో రిటైర్ అయిపోతున్నావుకదా, నీవూ వదినా ఇద్దరూ ఒంటరిగా ఇక్కడెందుకు, వైజాగ్ వచ్చేయండి నా దగ్గరకు అంటూ"!

ఈమాటలు విన్న వేణు అక్క రాధ " నీ పిచ్చి గానీ వేణూ, అన్నయ్య, వదిన నీదగ్గరకు ఎందుకొస్తారు, హాయిగా కొడుకూ కోడలు దగ్గర ఉంటారు గానీ" అనేసరికి రఘు, ఉషల నుండీ ఏ సమాధానమూ లేదు.. మౌనంగా అటూ ఇటూ చూస్తూ ఉండేసరికి అరుంధతి వెంటనే కలగచేసుకుంటూ, " తప్పకుండా వేణూ, నీవు పిలిస్తేనే రావాలని లేదుగా, నీవు మమ్మలని పిలవకపోయినా చనువుగా వచ్చేసి ఉండిపోయే అధికారం మాకు ఉంది!" చూద్దాంలే, మరో ఆరునెలలు టైమ్ ఉందిగా, ఈలోగా ఎన్ని మార్పులు వస్తాయోనంటూ మాటమార్చింది.

అందరూ వెళ్లిపోయారు.. రఘు ఉషా కూడా బయలదేరుతున్నారు..

కొడుక్కి ఇష్టమైన పిండివంటలన్నీ చేసి నీట్ గా పేక్ చేసింది.. అలాగే నాలుగురకాల నిల్వపచ్చళ్లూ, పొడులూ చేసి కోడలికి ఇచ్చింది.

వియ్యపురాలు తనకు పెట్టిన చీరల్లోంచి మంచి చీరొకటి తీసి ఉషకు బొట్టుపెట్టి ఇస్తూ, ఉషను దగ్గరకు తీసుకుని నుదుటిమీద ముద్దు పెట్టుకుంది.

కనీసం తండ్రిని పెళ్లి ఖర్చులు ఎలా పెట్టారు, అమ్మ పొలం అమ్మారా లేదా అనిగాని, రిటైర్ అయ్యాకా నా దగ్గరకు వచ్చేయమనిగానీ అనలేదు రఘు.

అరుంధతే కోడలితో పదే పదే చెప్పింది, " వస్తూ ఉండండమ్మా, ఇద్దరమే ఉన్నాం, మీరు తరచుగా వస్తూ ఉంటే ఆనందంగా ఉంటుంది!" సరేనంటూ తలూపింది ఉష.

వెళ్లొస్తాం నాన్నా, అమ్మా అని రఘూ, వస్తాం అండీ అంటూ ఉషా వీడ్కోలు తీసుకున్నారు. ఇద్దరూ వెళ్లిపోతుంటే కళ్లు చెమ్మగిల్లాయి.



ఇల్లంతా చినబోయింది. ఆ ఇంట్లో దంపతులిరువురూ మిగిలారు.

రాత్రి ఎనిమిది గంటల సమయం.. అప్పుడే కరెంట్ పోయింది.. ఇంట్లో కొవ్వొత్తి వెలిగించింది అరుంధతి.. ఇన్వర్టర్ కొనుక్కోవాలని అనుకోవడం, దానికంటే ముఖ్య అవసరాలు రావడంతో ఆ ఆలోచనకాస్తా వెనక్కి వెళ్లిపోతోందని మనసులో అనుకోసాగింది. వరండాలో కుర్చీలో కూర్చుని ఏదో ఆలోచిస్తున్నాడు భాస్కరం. బైట పుచ్చపూవులా వెన్నెల ప్రకాశిస్తోంది..చల్లని గాలి మనసుకు సేదతీరుస్తున్నట్లుగా ఉంది.

"ఏమి ఆలోచిస్తున్నారండీ అంటూ" అరుంధతి కూడా అక్కడే ఉన్న మరో కుర్చీలో కూర్చుంది.
"ఏమి లేదు అరుంధా, బాధ్యతలను పూర్తి చేసాను, నీ సహకారం లేనిదే నేను ఇవన్నీ నెరవార్చేవాడిని కాదుకదా అనుకుంటున్నాను."

"భలేవారే, మీ బాధ్యతలన్నింటినే చక్కగా నిర్వర్తించేరని వేరే చెప్పాలా?"

"మన చేతుల మీదుగా జరిపించిన మీ చెల్లాయిల పెళ్లిళ్లు, తమ్ముడు పెళ్లి, మన అబ్బాయి, అమ్మాయి పెళ్లిళ్లు అన్నీ శుభప్రదంగా జరిగాయి.. అందరూ పచ్చగా కళ కళలాడుతూ ఎవరికి వారు సంసారాలు చేసుకుంటున్నారు. అది చాలదా మనకు?"

"కానీ అరుంధా, శిరీ పెళ్లికి మన రఘూ ఏమాత్రం బాధ్యత తీసుకోకపోవడం నీకు బాధగా అన్పించడం లేదా ?
నేను ఎప్పుడూ అనుకుంటాను. మనకంటూ ఏమీ దాచుకొకుండా పిల్లల ఆప్యాయతానురాగాలమీద ఆధారపడి అదే పెన్నిధిగా భావించే హిందూ ధర్మంలో నమ్మకం పునాది. మా నాన్న గారి జీవితం ప్రకారం పూర్వం ఉమ్మడి కుటుంబాలకు పెద్ద కొడుకు పునాది. అతణ్ణి చూసుకుని ఇంటి యజమాని నిశ్చింతగా ఉండేవాడు. మరి అపనమ్మకం పునాదిగా ఉన్న విదేశీ సంస్కృతికి అలవాటు పడిన ఈ తరం వారు బాధ్యత నెత్తిన వెసుకోకుండా తప్పుకుంటున్నారు. అలాగే మన అనే సాంప్రదాయం పోయి నాది అన్న సంప్రదాయం ఎరువు తెచ్చుకుంటున్నారు. అది చెప్పడానికే ఈ వ్యక్తిత్వపు నిజ జీవితం గూర్చిన వ్యధ."

మనల్ని పైకి తీసుకురావడానికి మన తల్లితండ్రులు చేసిన త్యాగం అనితర సాధ్యం. మా అమ్మ ఏనాడూ ఆ రొజుల్లో పది రూపాయలు మించిన చీర కట్టలేదు. మా నాన్న కూడా చాలా నిరాడంబరంగా ఉండేవారు. మా నాన్న ఉద్యోగం చేసే రోజుల్లో, ఒకటొ తారీఖున ఖచ్చితంగా మా తాతగారు ఊరునుండి వచ్చి మా నాన్న గారి జీతంలో కుటుంబానికి పన్నెండు రూపాయలు వుంచి ఇరవై మూడు రూపాయలు పట్టుకుపోయేవారు. ఎందుకు చెబుతున్నానంటే అదే ఈ రోజుల్లో జరిగితే నీకెందుకు ఇవ్వాలి? కాన్వెంటులో చదివించావా, పెద్ద చదువులు చదివించావా, నేను కష్టపడి చదువుకున్నాను కాబట్టే ఈ ఉద్యోగం వచ్చింది అని మా ఆవిడ చెప్పమందంటారు. నీకు మాకు ఏ సంబంధం లేదు అని చెబుతారు. అంతే కాదు అరుంధా .... అప్పటిరోజుల్లో ఏమీ లేకపోయినా సాటి వారిలా గొప్పలు పోవడానికి మా తాత గారి ఇంట్లో బారసాల, నామకరణం , ఏ ఖర్చులు , అవసరాలూ వచ్చినా ఓ పసుపు కొమ్ము తెచ్చి మా అమ్మకిచ్చి ఆవిడ మంగళసూత్రాలు పట్టుకుపోయేవారుట తాకట్టు పెట్టడానికి. మా నాన్న గారు ఏమి మాట్లడడానికి వీల్లేదు.

అలాగే మనం కూడా మనకు చేతనైంతలో నాన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ' అమ్మో ఇన్ని బాధ్యతలా, చెల్లాయిల పెళ్లిళ్లు నేనెందుకు చేయాలనిగాని, నీ పుట్టింటివారు పెట్టిన నగలను మార్పించి నీ ఆడపడుచులకు పెళ్లినగలు చేయించావు, అలాగే మీ పుట్టింటి వారు నీకు పసుపుకుంకుమల కింద ఇచ్చిన పొలంమీద అప్పుతెచ్చి కుటుంబ అవసరాలను ఎన్నో సర్దావు.. ఏనాడూ కాస్త ఖరీదైన చీరకూడా కొనుక్కోలేదు నీవు. నేనెందుకు



ఇవ్వాలి, అవి నా పుట్టింటివారు పెట్టిన సొమ్ములని ఏనాడూ నీవు భావించలేదు. బాధ్యత అన్నది ఒకరు చెబితే వచ్చేది కాదు అరుంధా, ఎవరి మనసుకి వారికి తోచాలి, ఇష్టంగా మనసారా చేయాలి.

కానీ రఘు చూడు, చిన్నప్పటి నుండీ మన పరిస్తుతులనూ, ఆర్ధిక ఇబ్బందులనూ చూస్తూనే పెరిగాడు. అయినా కూడా కష్టాలనూ , పరిస్తుతులను అర్ధం చేసుకోలేదు. వాడు విల్లా కొనుక్కుంటునందుకుగానీ, కారు కొన్నందుకుగానీ నేను బాధపడడం లేదు. చెల్లెలి పెళ్లికి వాడికి ఏమాత్రమూ బాధ్యత లేదా అని బాధపడిన మాట వాస్తవం. మన తాహతుకు మించిన సంబంధం చూడడం ఏమిటని ప్రశ్నించాడు. నాన్నా ప్రస్తుతం సహాయం చేయలేను, తరువాత కాస్త నిలదొక్కుకున్నాక పంపుతాను అన్నా ఏమీ అనుకోను, ఆ మాట వాడు అని అంటే వద్దులేరా రఘూ అని నేనే అనేసేవాడినేమో. అలా అనలేదు సరికదా అమ్మ పొలం అందుకేగా ఉన్నది, అమ్మేయండి అన్న వాడి ఉచిత సలహాకి బాధపడ్తున్నాను.

చూడండి, ఇలా ఆలోచిస్తూ కూర్చుంటే మనకు వాడిమీద ఎప్పటకీ చెడు అభిప్రాయమే ఉంటుంది..

తరాలూ అంతరాలు ఇలాగే ఉంటాయేమో.

మంచి మంచి చదువులు, ఉద్యోగాలూ, పెళ్లి కాకుండానే సొంత ఇళ్లూ, డబ్బు వెనకేసుకోవడం నేటి తరం పిల్లల ఆలోచనలు. మనలాగే ఉండాలని మనం అనుకోకూడదు. తల్లితండ్రులుగా మన బాధ్యత వారికి మంచి చదువు చెప్పించి వారిని కాళ్లమీద నిలబడేలా చేయడం. వాళ్లు ఏదో మనలని ఉద్ధారిస్తారన్న ఆశతో ఏదీ చేయకూడదు.. మనం వారినుండి ఆశించడం, అది లభించనపుడు నిరుత్సాహపడడం కంటే అవివేకం మరొకటి లేదు నా ఉద్దేశంలో.

బాధ్యతలు, బరువులూ, బంధాలగురించి మనం, మీనాన్నగారి తరం వారు ఆలోచించినట్లుగా నేటి పిల్లలు ఆలోచించరు. పోనీలెండి, వారికి కావలసినంత సంపాదించుకుంటూ, ఇష్టమైనది కొనుక్కుంటూ సుఖంగా ఉన్నారు. అదిలేక మీ దగ్గరకు వచ్చి నాన్నా ఓ ఐదులక్షలు ఇస్తారా అని అడిగితే అప్పుడు మీరు బాధపడాలి.

ఒక కన్నతండ్రిగా మీరు శిరీ పెళ్లి చేసారు ఘనంగా. ఇది మనకు ఎంతో ఆత్మసంతృప్తిని కలగచేస్తుంది. మీరు రిటైర్ అవుతున్నారు.. మీకు వచ్చే బెనిఫిట్ లో అప్పులు తీర్చేసుకుందాం . మీకు పెన్షన్ వస్తుంది, దానితో జీవించలేమా చెప్పండి. మీకు నేనూ, నాకు మీరూ. ఇన్వర్టర్ లేకపోయినా ఈ కొవ్వొత్తి కాంతిలో ఉన్న ఆనందాన్ని అనుభవిద్దాం. మనకు మిగిలిన ఈ చిన్న ఇల్లే ఒక పెద్ద భవంతి. ఈ మాత్రం కూడా లేనివాళ్లు లోకంలో ఎందరో ఉన్నారు. వాళ్లకంటే మనం ఎంతో అదృష్టవంతులం. మన పిల్లలు మనకు చెడ్డవారిలా అనిపించకూడదండీ. మన పిల్లలు వాళ్లు, ఏదో ఒకరోజున అమ్మా నాన్నా అనుకుంటూ మన ఒడిలో చేరుతారు. అయినా వాడి తల్లితండ్రులం మనం. నాన్నా అమ్మా మాఇంటికి రండంటూ వాడు పిలిచేదేమిటి, పిలవలేదని బాధపడడేమిటి ? మనమే వెడ్తూ ఉందాం, మన కోడలికి మనమేమిటో, మన ఆప్యాయతానురాగాలు ఎటువంటివో, మన బంధంలోని విలువేమిటో రుచిచూపిస్తూ అలవాటుచేద్దాం.

కష్టాలు మనిషిలో ధృఢత్వాన్ని పెంచుతాయి. బలమైన వ్యక్తిత్వం గల వ్యక్తి ఎట్టి పరిస్థితిల్లోను మానసికస్థైర్యాన్ని కోల్పోడు. ఎక్కువగా ఆలోచిస్తే మనస్సు పాడవడం తప్పించి మరేమీ మిగలదు. మనకు మనమే ధైర్యం చెప్పుకుంటూ ముందుకు సాగాలి.

ఏమంటారు శ్రీవారు అని అరుంధతి అనగానే, నిజం అరుంధా, నీ ప్రోత్సాహం, ధైర్యం నాకు ఎంతో బలానిస్తోందంటూ ఆమె వైపు ప్రేమగా చూస్తూ జవాబిచ్చాడు భాస్కరం.

కొంతసేపటివరకూ ఆ విశాల

ఈ నెల కథ

# అంతర్వాహిని

మూలా వీరేశ్వరరావు

మనోసంద్రంలో ప్రశ్నలెన్నో ఉద్భవిస్తాయి! కానీ అన్నిటికి జవాబు ఎక్కడ లభిస్తుంది! పరిమిత జ్ఞానంతో అపరిమితమైన దాన్ని అన్వేషించేటప్పుడు !మరణం గురించి ఆలోచించేటప్పుడు ముఖ్యంగా ! అది ఒక చిక్కువీడని పజిల్ ఇప్పటికీ!చిన్నప్పుడు నాతో ఈతలుకొట్టిన "స్నేహితుడు పాము కరిచి పాడులోకాన్ని విడిచి నప్పుడూ ...

చెట్టుక్రింద మేకలు తోలుతూ అను భవాల మడతలు నుదుటి మీద చేరిన ముసలి తాత మురళిని ఆపి మరో లోకానికి వెళ్ళి పోయినప్పుడు ..మరణం గురించి ఆలోచించాను.

ఎందుకిలా అనుకోని అతిధిలా వస్తుంది. ? జననానికి, మరణానికి మధ్య ఈ ప్రయాణం ఎక్కడికి ? మరణం జీవితానికి మౌన వ్యాఖ్య చేస్తుందా?

పుస్తకాన్ని తిరగవేసినా, పండితుల్ని అడిగినా ఇంకా నాకు అది సంతృప్తి దొరకని ప్రశ్న

సరిగ్గా యవ్వన సమయంలో.. అప్పుడే ప్రవేశించింది! నా జీవితంలోకి, ప్రణవి! కలల కెరటాల మీద కదలాడే కావ్య కన్యలా ఉంటుంది!

ప్రణవి ప్రవేశించాకే వారు జీవిత సౌందర్యం గురించి తెలిసి వచ్చింది!

రాత్రి రెండు గంటల వేళ రోదసి నుండి రాలిపడుతూ నవ్వుతున్న తారకల్ని తదేకంగా చూడడం గురించి, ఉషః కాంతిలో మెరిసే మంచు గురించి, వడ్డాది పాపయ్య గురించి, అడవి బాపిరాజు గురించి, కీట్స్ గురించి నాకు పరిచయం చేసింది!

ప్రణవి నవ్వు ఒక ఆనంద ప్రవాహం! ప్రణవి మాటలు ఎప్పుడూ నా చెవిలో రింగు మంటాయి!'మరణం గురించి షేక్స్పియర్ ఏం మంచు చెప్పాడు ? రంగస్థలం మీద నటుడు పాత్ర అయిపోగానే నిష్క్రమిస్తాడు కదా! నిష్క్రమణకి మనం సిద్ధం కావాలి! అవును సిద్ధం కావాలి '

చూడు ప్రణవీ!, షేక్స్పియర్ చెప్పనిది ఒకటి ఉంది! కొన్ని పాత్రలు పూర్తిగా నటించకముందే అర్ధంతరంగా నిష్క్రమిస్తాయి. దానికి,ఎవరూ ఏం చెప్పలేదూ...." మనం చూసిన ఫ్రెంచి సినిమాలో ఒక వాక్యం ఉంది తెలుసా!

ఒక కీటకం ఉదయం జన్మించి సాయంత్రం మరణిస్తుంది! ఆ కీటకానికి రాత్రి అనేది ఒకటి ఉందని ఎలా అర్థం అవుతుంది ?"అలా చెప్పినప్పుడు ఆశ్చర్యంగా చూసేది ! ప్రణవితో పరిచయం మా ఇంట్లో ఇష్టం లేదు !

ఒకసారి ప్రణవి నాతో అంది! "మురారి ! ఒక్కోసారి నీతో గడిపిన క్షణాలు శాశ్వతం కావాలని భావిస్తాను!కానీ నమ్మకాలు ఎంత క్షణికమో మృత్యువు ఋజువు చేస్తుంది!

ప్రణవి ఢిల్లీ వెళ్ళింది ! వాళ్ళ బాబాయ్ తో అప్పుడు నాకు తెలిసింది!జీవితానికి ద్రవించడంతో పాటు ద్రవ్యం కూడా ముఖ్యమని! 'జీతం' కేంద్రంగా ఏర్పడిన జీవిత వలయంలోనే జీవులు ప్రయాణిస్తూ ఉంటారు. నేను ఉద్యోగ అన్వేషణలో పడ్డాను. కానీ అర్థరాత్రి.... ఊరు సుషుప్తిలో మునిగాక... అంతర్మథనం మొదలు అవుతుంది ?

మరణం ఏమిటని ? మరణ చింత ఏమిటని అడగచ్చు ! సైకో ఎనలిస్టు దగ్గరికి వెడితే ఏదో 'ఫోబియా' ఉందవచ్చు ! ఎక్కువగా ఒక విషయాన్ని ఆలో చించడం అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్" అంటారట ! గంభీరమైన పేర్లు పెడతారు సైకాలజిస్టులు చిన్న విషయానికి! ఢిల్లీ నుండి ప్రణవి ఉత్తరం వ్రాసింది! ఉత్తరం కన్నా భావనల ప్రవాహం అనడం మేలు! అందులో కొన్ని వాక్యాలు నాకు నచ్చాయి.

మురారీ! ఈ మధ్యనే మా నాన్నగారు పంచభూతాలలో కలిసారు! మనిషి మృత్యువును అంగీకరించకపోతే దుఃఖం దగ్గరే ఆగిపోతాడు ! జీవితం ఒక అనుభవం కాదు!అనుభవాల ప్రవాహం!అనుభవాల్ని అంగీకరించి ముందుకు సాగిపోవడమే... జీవితం అనుకుంటున్నాను.

పున్నమినాటి రాత్రి నెలబాలుడు కొబ్బరి ఆకు సందుల్లోంచి తొంగి చూస్తు న్నప్పుడు నీవు ఇచ్చిన 'చుంబన కానుక' ఇంకా ఈ పెదవుల మీద పదిలంగా ఉంది! త్వరలోనే కలుస్తాను...

నీ ప్రణవి !

కలుస్తానన్న ప్రణవి కలవలేదు.

మృత్యువు మళ్ళీ నన్ను పరిహ సించింది. స్వప్నాలు భస్మమయ్యాయి. ప్రణవి ప్రయాణిస్తున్న విమానం (ఢిల్లీ నుండి వచ్చేది) కూలి ఏ లోకాలకో పయనించింది!

జీవితం నాకు శూన్యమే. ఒక్కసారిగా అన్నీ కలగాపులగంగా.. మురళీగానం



విని పించిన ముసలితాత..
ఈతలు కొట్టిన స్నేహితుడు..
స్వచ్ఛమైన నవ్వుకి, గంభీరమైన
ఆలోచనకి ప్రతీకగా నిలిచిన ప్రణవీ
ఏమయ్యారు ?

ఎందుకిలా జీవితంలో
జరుగుతోంది! ఆనందం అంచుకి
ఎందుకింత విషాదం ?

'జాతస్య హి ధృవో' అని చదివినా
ఏడుపు ఎగదన్నుతుంది!

నేస్తమా... కవిత్వం తెలియని
రోజుల్లో కవిత్వాన్ని వ్రాయడం
నేర్పావు!

నేను, నా భాషా .. మదిలో చెలరేగే
భావపరంపరను అక్షరాల్లో అద్దలేక
భాష ఓడి పోయింది ! రెండు నెలలకి
గాని ఈలోకం లోకి రాలేదు. చాలా
మంది వచ్చి చాలా చెబుతున్నారు!
ప్రణవి వ్రాసిన ఉత్తరం కనబడింది!
జీవితం ఒక ప్రవాహం!

అవును! కాని నాకు అగిపోయింది!
ప్రణవి దగ్గరే ! ఆమె ఆలోచనల
దగ్గరే ! జీవితం అన్నిటిని
అనుభవిస్తూ, విశ్లేషించు కుంటూ,
మార్పు చెందుతూ... సాగుతూ
ఉంటుంది. ప్రవాహంలా!

నేను జీవితాన్ని మొదలు పెట్టాను!
ఉద్యోగం దొరికింది. పెళ్ళయింది.
ఇద్దరు పిల్లలు! ఒక పిల్లకి 'ప్రణవి'
అని పేరు పెట్టాను.

కవిగా పేరు వచ్చింది. స్ఫూర్తి ప్రణవి
అని తెలుసు !

తరువాత నేను ఒక విషయం గ్రహిం
చాను. కాలం చేసే ఇంద్రజాలం
గురించి, అది అన్ని గాయాల్ని
మాన్పుతుంది!'

జీవితం సాగుతోంది !

జీవన ప్రవాహంలో 'నేను
ఆలోచన'మనం'గా మారుతోంది!
క్రొత్త సత్యాల్ని ఆవిష్కరిస్తోంది!

★★★



ఈ నెల కథ

## చేరిన గమ్యం

**వాడపల్లి పూర్ణ కామేశ్వరి**

"ఊర్నుంచి త్వరగా వచ్చెయ్ బామ్మా!! మాకు బోలెడు కథలు చెప్పాలిగా! టాటా బామ్మా" సాగనంపుతున్నారు బుజ్జి, చిట్టి.

"మీ పిన్నిని అల్లరి పెట్టకుండా బుద్ధిగా ఉండడి. బుజ్జీ వచ్చేటప్పుడు మీకు కాశీ తాడు తెస్తాను. నీకు పూసల దండలూ తెస్తాలే చిట్టీ!" మనవల్ని చూస్తూ మురిపెంగా అంది విశాలాక్షమ్మ.

రామాపురం నుండి రైలు కదిలిపోయింది. లోవర్ బెర్తులో నడుము వాల్చింది విశాలాక్షమ్మ. కొడుకూ కోడలు పై బెర్తుల్లో పడుకున్నారు. విశాలాక్షమ్మ ఆలోచనలన్నీ పెద్ద కొడుకు శంకరం చుట్టూ తిరుగాడ సాగాయి. సుమారు ముప్పెయ్యేదేళ్ళ నాటి సంగతి అది. ఉమ్మడి కుటుంబం. అన్నదమ్ములు కలిసిమెలిసి ఉండేవారు. పిల్లలు లేని బావగారికి శంకరం అంటే ప్రాణంగా ఉండేది. అప్పటికి శంకరం ఎనిమిదేళ్ళవాడు. పెదనాన్నగారి చుట్టూ ఎప్పుడూ తిరుగుతూ ఉండేవాడు.



ఊర్నుండి ఒక గుంపు కాశీయాత్రకు ప్రయాణమవుతున్న వార్త అందింది. మాధవయ్య కూడా వారితో వెళ్ళడానికి సిద్ధమైయ్యారు. పెదనాన్నను విడిచి ఉండలేని శంకరం మారాం చేసాడు.

“నేను పెదనాన్నతో వెళతానూ” ఏడుస్తూ అల్లరి పెట్టాడు.

“పోనీలేరా, వాడ్ని నాతో తీసుకెడతాను. వారం రోజులేగా?” అన్నాడు మాధవయ్య. అన్నయ్య మాటను ఎప్పుడూ కొట్టెయ్యని రాఘవ సరేనన్నాడు. భర్త మాటను ఎప్పుడూ జవదాటని విశాలాక్షి ఆనందంగా ఒప్పుకుంది.

అందరూ అవుననడం తణువు నాలుగు బట్టలు సంచిలో కుక్కుకుని సిద్ధమైపోయాడు శంకరం.

“పెదనాన్న ఉంటే చాలు వాడికి మా మీద బెంగ కూడా ఉండదు” విశాలాక్షి నవ్వుతూ అంది.

★★★★★

“పెదనాన్నా మనం కాశీ ఎందుకు వెళుతున్నాము?” ఆసక్తిగా అడిగాడు శంకరం.

“ భారత దేశపు అతి ప్రాచీన నగరాల్లో కాశీ ఒకటి. హిందువులకు అత్యంత పవిత్రమైన పుణ్య క్షేత్రము. కాశ్యాన్తు మరణాన్ ముక్తి అంటారు. అంటే, కాశీలో మరణిస్తే ముక్తి లభిస్తుందని హిందువులు విశ్వసిస్తారు. గంగానదిలో స్నానం ఆచరిస్తే సర్వ పాపాలు నశించి పునర్జన్మ నుంచి విముక్తులు అవుతారని హిందువుల నమ్మకం. అలాంటి గంగా స్నానానికి వెళుతున్నాము” అంటున్న పెదనాన్న మాటలను ఉత్సాహంగా వింటూ కాశీకి చేరుకున్నాడు శంకరం.

మూడు రోజులు కాశీలో చాలా ఆనందంగా గడిచిపోయింది. తిరుగు ప్రయాణమవ్వడానికి సిద్ధమవుతున్నారు. శరన్నవరాత్రులు ఆరంభం కానున్నవి కనుక కాశీ అంతా భక్తులతో కిటకిటలాడుతోంది.

ఆవేళ మహాళయ అమావాస్య. తర్పణాలకని వేలాది జనం కాశీ చేరుకున్నారు. మణికర్ణికా ఘాట్ చాలా రద్దీగా ఉంది. మాధవయ్య కూడా తర్పణాలు ఇవ్వడానికి ఘాట్ వద్దరు వచ్చాడు. శంకరాన్ని గట్టు మీద కూర్చోపెట్టి తర్పణం ఇవ్వడానికి రెండు మెట్లు దిగి దోసిట్లో నీరు తీసుకున్నాడు మాధవయ్య. పితృదేవతల పేర్లను స్మరిస్తూ పది నిముషాల పాటు కార్యక్రమంలో లీనమైయ్యాడు. పూర్తి చేసుకుని గట్టుకి చేరిన మాధవయ్యకు శంకరం కనిపించలేదు.

“శంకరం, బాబూ శంకరం!” అంటూ రోధిస్తూ వెర్రి కేకలు వేసాడు మాధవయ్య. వీధులన్నీ వెతికాడు. మూడు గంటలు దాటిపోయిందే కానీ ఫలితం లేకపోయింది. పోయిన చోటే దొరుకుతాడేమోనన్న ఆశతో మళ్ళీ అదే ఘాట్ వద్దకు వచ్చి చూసాడు. శంకరం జాడ లేదు.

‘ఊరికెళ్ళి తమ్ముడికి ఏం మొహం చూపించగలను? నా మరదలు నన్ను క్షమిస్తుందా?” దిక్కు తోచలేదు. ఆ కాశీ విశ్వనాధుణ్ణి స్మరిస్తూ, ఘాట్ దిగువకి ఒక్కొక్క మెట్టూ దిగసాగాడు. మోకాళ్ళ లోతుని దాటి మూడు మెట్లూ దిగాడు. ఛాతీ వరకూ నీరు నిండింది.

“ఓం నమశ్శివాయ, ఓం నమశ్శివాయ” అంటూ మరో రెండు అడుగులు వేసిన మాధవయ్య కొద్ది సేపట్లో అంతర్ధానమైయ్యాడు.

మాధవయ్యతో వచ్చిన జనం ఆ కబురు ఊరికి చేర వేసారు. అన్నగారి మరణం, కొడుకు కనిపించకుండా పోవడం రాఘవ విశాలాక్షి లను కృంగ దీసేసాయి. జీవితాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపాయి. బెంగతో రాఘవ మంచం పట్టాడు. కనీసం భర్త ప్రాణాలనైనా కాపాడు కోవాలనుకుంది విశాలాక్షి. వాటిని నిలబెట్టుకోవడానికి ఆమెకు తోచిన ఒకే ఒక మార్గం, స్థల మార్పు. చిన్న కొడుకైన మూడేళ్ళ శేఖరాన్ని తీసుకుని విజయవాడ చేరింది. వంటలు చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొచ్చింది. ఇప్పటికి, ఎనభైయ్యేదులో కూడా ఇంకా కట్టేగా మిగిలింది.

ఏ కాశీ ప్రయాణమైతే బావగారు తలపెట్టి, తమ జీవితాలు

అతలాకుతలమైయ్యాయో, ఇప్పుడు అదే కాశీకి ఒకే ఒక ఆశతో బయలుదేరింది. తన శంకరాన్ని చూడాలన్నదే ఆమె ఆశ. చిన్నారి శంకరాన్ని తలచుకుంటూ చమ్మగిల్లిన కళ్ళను చెంగుతో అద్దుకుంది.

"నా శంకరాన్ని చూడాలి. ఎవరికో వాడి జాడ తెలిసిందని కబురు పెట్టారు. వాడు నా శంకరమే అవ్వాలి. నేను వాడిని చూడాలి. అది వాడే అవ్వాలి, వాడే అవ్వాలి!" నిద్రలోకి జారుకున్న విశాలాక్షమ్మ పలవరిస్తోంది. వేగంగా రైలు సాగిపోతోంది. తెలతెలవారుతుండగా మెలకువ వచ్చింది విశాలాక్షమ్మకు.

"గాయత్రీ! గాయత్రీ!!" మంద స్వరంతో పిలిచింది.

బదులు లేదు.

"గాయత్రీ!"

"అబ్బబ్బ సుఖంగా నిద్ర కూడా పోనివ్వరు కదా? వెధవ సంత! వెధవ సంతాని!!" చిరాకు పడిందే కానీ ఏం కావాలో చూసే ప్రయత్నం చేయలేదు కోడలు.

"ఏమండీ, మీకేమైనా కావాలా?" అన్నాడు పక్క బర్తులో ఉన్న పతంజలి. విశాలాక్షమ్మ సమాధానం చెప్పలేదు.

ఏదో అర్థమైనట్టు మరో బెర్తులో పడుకున్న భార్యను "గౌరీ" అంటూ నెమ్మదిగా పిలిచి లేపాడు.

"ఏంటండీ?" అంటూ భర్త సైగను అర్థం చేసుకున్న గౌరి, మధ్య బెర్తునుండి కిందకు దిగింది.

"రండమ్మా, నేను తీసుకెళతాను" అంటూ విశాలాక్షమ్మ చెయ్యి పట్టుకుని బాత్రూమ్ కి తీసుకెళ్ళింది గౌరి. పళ్లు తోముకోవడానికి కూడా సహాయ పడి, మళ్ళీ సీటు వద్దకు తీసుకొచ్చింది.

కాసేపట్లోనే బాగా తెల్లవారడంతో పతంజలీ, గౌరి కూడా మొహాలు కడుక్కుని సీట్లల్లో కూర్చున్నారు. విశాలాక్షమ్మతో మాట్లాడడం ప్రారంభించారు. కాఫీ వస్తే, విశాలాక్షమ్మకు ఇచ్చి వాళ్ళూ కాఫీ తాగారు. వాళ్ళను చూసి ఆత్మీయులుగా తోచి విశాలాక్షమ్మ తన కథను చెప్పసాగింది పంతంజలి, గౌరిలకు.

"వీళ్ళు నా రెండో కొడుకు శేఖరం, కోడలు గాయత్రి. ఎప్పుడో చిన్నప్పుడు ఎనిమిదో ఏట తప్పిపోయిన నా పెద్ద కొడుకుని చూడడానికి కాశీ బయల్దేరాము. ఈ మధ్యే వాడి ఆచూకీ తెలిసిందని ఎవరో వ్రాసిన ఉత్తరం ద్వారా తెలుసుకుని వాడిని చూడాలని వెళుతున్నాము" అంటూ చెప్పుకొచ్చింది విశాలాక్షమ్మ.

వెతకపోయిన తీగ కాలికి తగిలినట్టు ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు పతంజలి, గౌరి దంపతులు. కానీ విశాలాక్షమ్మతో మాత్రం ఏ విషయమూ బయటపడకుండా ఆప్యాయంగానే మాట్లాడసాగారు.

పదకొండు గంటలకు నెమ్మదిగా నిద్రలేచి మొహం కడిగి కాఫీ ఆర్డరు ఇచ్చాడు శేఖరం.

"అమ్మా కాఫీ తాగుతావా?" అని అడిగిన కొడుకుతో, ఈ అబ్బాయి ఇప్పించాడు తాగాను అని చెప్పింది వశాలాక్షమ్మ. పతంజలిని చూసి పలకరింపుగా నవ్వాడు శేఖరం.

ప్రయాణంలో ఆ రోజు గడిచిపోయింది. మర్నాడు మధ్యాహ్నానికి కానీ రైలు వారణాసి చేరదు. చీకటి పడుతూనే బెర్తుపై త్వరగా వాలిపోయింది విశాలాక్షమ్మ.

"ఇదిగో మిమ్మల్నే, మళ్ళీ తిరిగి వచ్చే సరికి మీ అమ్మ మనతో రాదు, గుర్తుందా?" అంది గాయత్రి.

"అదేంట గాయత్రీ అలా అంటావు? అక్కడ అన్నయ్య కనిపిస్తే సరేసరి, లేకపోతే అమ్మ ఎక్కడుంటుంది?"



"ఇదిగో జీవితంలో చివరి ఘట్టంలోకి వచ్చిందావిడ. ఆ కాశీలోనే ఊపిరి పోతే ఆవిడకే మోక్షం. కాశీకి చేరిన వాళ్ళందరిని ఆ విశ్వనాథుడే చూసుకుంటాడు" విసురుగా అంది.

"మొన్ననేగా అమ్మతో ఇంటిని కూడా మన పేర వ్రాయించుకున్నాము. అమ్మకు పిడికెడు ముద్ద కూడా పెట్టలేమా? ఇటుక ఇటుకా పేర్చి అమ్మే ఆ ఇంటిని కష్టపడి కట్టించింది తెలుసా? అది పూర్తిగా తన కష్టార్జితమే!" బ్రతిమాలుతున్నాడు శేఖరం.

"ఆఁ మహా గొప్ప కష్టార్జితం! ఆ ఇల్లు మూడు వాటాలు వేసినా మన పిల్లలిద్దరికీ పోను, మనకో ఇరవై లక్షలు కూడా దక్కదు. ఐనా ఇల్లు రాయించుకున్నారంటే, దాన్ని నేనేమైనా పైకి పట్టుకు పోతానా?" కస్సుమంది.

ఆవిడలా అన్నప్పుడల్లా మళ్ళీ నోరు మెదపకపోవడం అలవాటు చేసుకున్న శేఖరం నోరు అక్కడితో మూత పడింది.

★★★★

పడుకోబోయే ముందు గౌరితో ఏదో కనుసైగ చేసి తన బెర్తుపై పడుకున్నాడు పతంజలి. అంతా నేను చూసుకుంటానుగా అన్నట్టు అదే కనుసైగతో హామీ ఇచ్చింది గౌరి.

నిద్రలోకి జారుకోబోతున్న పతంజలికి తన చిన్ననాటి శంకరం గుర్తొచ్చాడు.

"పెదనాన్నా! పెదనాన్నా!!" అంటూ వెక్కివెక్కి ఏడుస్తున్న శంకరాన్ని అక్కున చేర్చుకున్నారు నాన్నగారు.

"నేనున్నాను కద నాన్నా, మీ పెదనాన్న లాగే నిన్ను నేను చూసుకుంటాను" అంటూ గుండెలకి హత్తుకున్నాడు పతంజలి తండ్రి రామనాథ్.

శంకరాన్ని పతంజలికి అన్నయ్యగా పరిచయం చేసాడు రామనాథ్. పతంజలి, శంకరం ఆ రోజు నుండీ అన్నదమ్ముల్లా పెరిగారు. పదేళ్ళు ఇట్టే గడిచిపోయింది. శంకరం డిగ్రీ చదువు పూర్తి అయ్యాయి. సాఫీగా సాగిపోతున్న జీవితాల్లో అప్పుడు మరో తుఫాను రేగింది. చక్కగా సాగుతున్న వ్యాపారం దెబ్బతింది.

రామనాథ్ బట్టల వ్యాపారం చేసి బాగానే గడించాడు. ఎదిగిన కొడుకులతో ఇంకా విస్తృతం చేసుకోవాలనుకున్న తరుణంలో దుకాణాలు అగ్ని ప్రమాదానికి గురైయ్యాయి. సరుకంతా బూడిదైయ్యింది. రామనాథ్ కృంగిపోయాడు. ఆదాయం లేక ఇల్లు గడవడం కష్టమైయ్యింది. ఇన్సూరెన్సు డబ్బు కూడా చేతికందలేదు.

"నాన్నగారూ, నేనున్నాను, మీరు కంగారు పడకండి" అంటూ ఆ సమయంలో రామనాథ్ కి కుడి భుజమైయ్యాడు శంకరం. స్నేహితుల సహాయంతో ఇన్సూరెన్సు కంపెనీపై కేసు వేసాడు.

కొట్టు అద్దెకు తీసుకుని, కొత్తగా సరుకు తెప్పించి వ్యాపారాన్ని మళ్ళీ పునః ప్రారంభించాడు. రేయనకా పగలనకా శ్రమించాడు శంకరం. ఐదేళ్ళల్లో అప్పులు తీరి వ్యాపారంలో లాభాలు చూడడం జరిగింది. కాలం కలిసొస్తే నడిచొచ్చే కొడుకు పుడతాడన్నట్టు, సరిగ్గా లాభాలు రావడం మొదలైన అదే సమయంలో కోర్టు కేసు గెలిచి ఇన్సూరెన్సు డబ్బు వచ్చింది.

పతంజలిని పోస్టు గ్రాడ్యువేషనులో చేర్పించి, శంకరం మాత్రం వ్యాపారాన్నే చూసుకుంటూ వచ్చాడు.

పదిహేనేళ్ళలో మూడంతస్థుల స్వంత భవంతికి వ్యాపారాలను తరలించారు. అందులోకి మారిన తరువాత రామనాథ్ తృప్తిగా ఊపిరి పీల్చుకున్నాడు. వ్యాపారాల్లో అన్నకి కుడి భుజమైయ్యాడు పతంజలి. మరో రెండేళ్ళు సాఫీగా సాగిపోయింది.

"నేను దెబ్బలో పడ్డాను. ఇక విల్లు వ్రాసే సమయం ఆసన్నమైంది" సుస్తీ చేసిన రామనాథ్ అన్నాడు.

"ఇప్పుడవన్నీ ఎందుకు

నాన్నగారు. ముందు మీరు జ్వరం నుండి తేరుకోండి" అంటున్న పతంజలితో..

"లేదురా, ఈ జ్వరాన్ని నేనొక హెచ్చరికగా భావిస్తున్నాను. విల్లు వ్రాయడానికి వెంటనే వకీలుని ఏర్పాటు చెయ్యి. ఈ ఆస్తి మీ ఇద్దరికీ చెరి సగం చెందాలి. నా వల్లగాని, మన కుంటుంబం వల్ల కానీ శంకరానికి ఎటువంటి అన్యాయం జరుగ కూడదు. వెళ్ళి లాయరుని తీసుకుని రా" అన్నాడు రామనాథ్.

అనుకున్నట్టుగానే కాగితాల పనులు వేంటనే పూర్తి చేసారు. ఏడాది లోపే రామనాథ్ కాలం చేసాడు. పెద్ద కొడుకుగా శంకరమే ఆయనకు అంతిమ సంస్కారాలు చేసాడు. పేగు బంధం కంటే గొప్పది ఋణానుబంధం. అక్కున చేర్చుకుని అన్నం పెట్టిన ఋణం తీర్చుకున్నాడు శంకరం. కానీ రామనాథ్ మరణం తరువాత మానసికంగా కృంగిపోయాడు శంకరం.

"అన్నయ్యా, ఈ ఆస్తులు పంచుకోవడంతో మన అన్నదమ్ముల అనుబంధం తీరిపోదు. మనం కలకాలం కలిసే ఉండాలి. అదే నాన్నగారి కోరిక" అంటున్న పతంజలి మాటలకు శంకరం కళ్ళు చమర్చాయి. ఆ తండ్రి నీడ లేకుంటే తనేమైపోయేవాడో అనుకుంటూ చిన్ననాటి ఆలోచనలతో నిద్రలోకి జారుకున్నాడు శంకరం.

★★★★★

తెల్లవారిపోయింది. ఇంకా మంచంపై ప్రశాంతంగా పడుకుని ఉన్నాడు శంకరం.

"రోజూ ఎనిమిదో గంటకల్లా తయారైయ్యి కొట్టుకి వెళ్ళేవాడే! అన్నయ్యింకా గదిలోంచి రాలేదేంటి? తరుణీ, పెదనాన్నను పిలుచుకుని రామ్మా" అంటూ అమ్మాయితో అన్నాడు పతంజలి.

"పెదనాన్నా" అంటూ శంకరం గదిలోకి వచ్చిన తరుణి, పెద్దగా కేక వేసింది.

అన్నయ్య గదిలోకి పరుగున వచ్చిన పతంజలి స్థాణువై నిలబడిపోయాడు. "నాన్నగారికి దూరమై ఎన్నాళ్ళో ఉండలేక పోయాడు అన్నయ్య" అంటూ ఏడ్చాడు.

"పెదనాన్నా అంటూ ఆ నాడు ఏడ్చినవాడు, నాన్నగారిలో పెదనాన్నను చూసుకుని సరిపెట్టుకున్నాడు. అలాంటి నాన్నగారూ దూరమైయ్యాక ఆ గుండె తట్టుకోలేకపోయింది. ఆయన దగ్గరికే వెళ్ళిపోయాడు" బాధ పడ్డాడు.
దశదిన కర్మలు పూర్తైయ్యాయి.

'మీరిద్దరూ నాకు రెండు కళ్ళు. మన ఆస్తిలో సగభాగం వాడికి చెందాలి. వాడికెన్నడూ అన్యాయం జరగకూడదు' అని అన్న తండ్రి మాటలనే గుర్తు చేసుకున్నాడు పతంజలి. కర్తవ్యం బోధ పడింది.

చిన్నప్పుడు శంకరం ద్వారా విన్న కబుర్లను బట్టి ఆ ఊరు పేరునీ, ఆనవాళ్ళను బట్టి ఆ కుటుంబం గురించీ వివరాలు సేకరించాడు. శంకరం తల్లి విశాలాక్షమ్మ, తమ్ముడు శేఖరం గురించి తెలుసుకున్నాడు.

శంకరాన్ని గురించి వారికి తెలియ పరచాలి. అతడికి చెందవలసిన ఆస్తిని వారికి చేర్చాలి అనుకున్నాడు.

ఎక్కడో ఉన్నాడనుకున్న కొడుకుని గురించి లేడన్న వార్త ఆ తల్లికి చేరవేయలేక, శంకరాన్ని గురించిన వివరాలు తన వద్ద ఉన్నాయనీ, వారు వస్తే విషయాలు తెలుస్తాయనీ రామాపురం కబురు పెట్టాడు పతంజలి.

"నా శంకరం గురించి తెలుసునంటూ ఎవరో పుణ్యాత్ముడు చెప్పాడు. ప్రాణం ఉండగానే వాడిని చూడాలి. వెంటనే నన్నొక్కసారి కాశీకి తీసుకెళ్ళరా శేఖరం!" అంటూ తహతహలాడింది విశాలాక్షమ్మ.

శంకరాన్ని గురించి కబురు విన్న శేఖరం కాశీ వస్తున్న సంగతి చెప్పలేదని, స్వయంగా వచ్చి ఆ తల్లిని చూడాలని రామాపురం చేరుకున్నారు గౌరి, పతంజలి. రామాపురం కోవెలలో విశాలాక్షమ్మను చూసారు.



కొడుకుని చూడబోతున్నానన్న ఆమె ఆరాటాన్ని గమనించిన ఆ దంపతులు ఆ తల్లితో కొడుకు లేడన్న నిజాన్ని చెప్పలేక పోయారు. వారొచ్చిన సంగతి కూడా చెప్పకుండా తిరుగు ప్రయాణమైయ్యారు. విశ్వనాథుడి సన్నిధిలో వారికి ఆస్తిని ఎలాగో అలా అందజేయాలని నిశ్చయించుకున్నాడు పతంజలి. కానీ, ప్రయాణంలో ఆ తల్లి పరిస్థితి అంతా తెలిసింది.

తనకు జీవితంలో అన్నగా వచ్చిన శంకరాన్ని కన్న ఈ తల్లితో ఆరంభమైన ఈ ప్రయాణం ఇలాగే కొనసాగాలి అనుకున్నాడు.

“కొడుకుని చూడాలని ఆశగా బయల్దేరిన ఈ తల్లికి ఇప్పుడు ఆ కొడుకే లేడని చెపుతే విని తట్టుకో గలదా? ఎక్కడో అక్కడ బతికున్నాడని, క్షేమంగా ఉన్నాడనీ మూప్పై ఏళ్ళుగా నమ్ముతున్న తల్లికి ఇప్పుడు గర్భశోకం కలిగించడం ఎంత మాత్రమూ సమంజసం కాదు. అదీ కాక ఆ తల్లిని భారమనుకుంటున్న కొడుకుతో పంపడమూ సరి కాదు. ఎలాగూ వారి నిర్ణయం ఆమెను కాశీలో వదలడమే కనుక, ఈ తల్లికి ఆ కొడుకుని నేనే ఎందుకు కాకూడదు?” గౌరితో అన్నాడు.

ఏదో దృఢ నిశ్చయం చేసుకున్నాడు. ఒక నిర్ణయానికి వచ్చిన ఆ దంపతులు నిశ్చింతగా నిద్రపోయారు.

★★★★★★

వేగంగా సాగిపోతున్న గంగాకావేరి ఎక్స్ప్రెస్ సుమారు ఐదున్నరకు వారణాసి చేరుకుంటుంది. అందరూ మంచి నిద్రలో ఉన్న సమయం. పతంజలి ఫోను అలారం ఓ రాత్రి వేళ మ్రోగింది. నిద్రలేచాడు పతంజలి.

“గౌరీ, గౌరీ” అంటూ నెమ్మదిగా లేపాడు. సమయం ఒంటిగంటన్నర అయ్యింది. ప్రయాగరాజ్ రావడానికి ఇంకా గంట సమయం ఉంది. ప్రయాగ్రాజ్ నుండి కాశీకి రెండు గంటల ప్రయాణం. శేఖరం, గాయత్రిలు వారణాసిలో దిగుతారు. అంచేత ఇప్పుడే లేవరు.

విశాలాక్షమ్మను నెమ్మదిగా లేపాడు. “అమ్మా మనం దిగవలసిన స్టేషను వస్తోంది. మీ సంచి ఏది?” అని అడిగాడు. ఆమె చూపిన సంచితో దిగడానికి సిద్ధం అయ్యాడు. అయోమయంగా చూస్తోంది విశాలాక్షమ్మ.

“మరి శేఖరం?”

“వస్తాడులేమ్మా. అమ్మా, నేనెవరినో తెలుసా, నీ శంకరాన్ని!! రైలు ఎక్కినప్పుడు నువ్వు చెప్పిన కథ విన్నాకే నిన్ను నేను గుర్తుపట్టానమ్మా” అన్నాడు శంకరం.


ముగ్గురూ రైలు దిగారు.

కనని తల్లిని అక్కున చేర్చుకున్న పుత్రుడిగా భర్తను చూసి మురిసిపోయింది గౌరి. కన్న కొడుకుని చూడాలన్న ఆశతో కాశీకని బయలుదేరిన ప్రయాణం మధ్యలోనే ముగిసినా, ఆ తల్లి చివరకు గమ్యాన్నే చేరుకుంది.

శంకరం రూపునే నింపుకుని మెరుస్తున్న ఆ గాజుకళ్ళ నిండా నీళ్ళు నిండాయి. అతిమానుష పుత్రుని చేయి పట్టుకుని నడుస్తున్న ఆ తల్లి అడుగులు ఆనందంగా సాగిపోయాయి.

★★★★

# "కొత్త సీరియల్.."



## "నైటింగేల్"

**జీవితాన్ని జీవించనివ్వండి**

తన వాళ్ళ కోసం , తన చుట్టూ ఉన్న వాళ్ళ కోసం జీవితాన్నే త్యాగం చేసిన ఓ త్యాగమూర్తి వాస్తవ కధ



"త్వరలో..."



"త్వరలో..."

# ఆంజనేయులు -అమెరికా రిటర్న్

ధారావాహిక







# యమపాశం

చోటు

సీరియల్



జి .నరసింహ మూర్తి;

ఆ రోజు శుక్రవారం; సోమవారం ఎలా వాదించాలో అనీ ఫైలుని చూస్తూ కూర్చున్నాడు భరద్వాజ. ఆ సమయంలో డీయస్పీ రఘువీర్ వచ్చాడు.

“కంగ్రాచులేషన్స్ భరద్వాజా? ఈ కేసులో మీ వాదనలు అద్భుతం. సుప్రీంకోర్టు లాయర్ని గుక్కతిప్పుకోకుండా చేసారు. నేను మీరు వాదనలు వినిపిస్తున్నప్పుడు కోర్టు హాల్లోనే ఉన్నాను. మీ వాదనలకు అతను ఉక్కిరి బిక్కిరి అయ్యాడంటే మీరు నమ్మండి... ఈ కేసు విషయంలో మీరు చాలా లోతుగా పరిశోధించారనీ మీ వాదనలను బట్టి అర్థం అవుతోంది... ఏ కేసుకైనా సరియైన సాక్ష్యాలు ముఖ్యం. అవే కేసుకి వెన్నెముకగా నిలుస్తాయి. కేసులో సరియైన సాక్ష్యాలు, ఋజువులు లేకుండా ఎంత చాకచక్యంగా అద్భుతమైన భాషా పటిమతో వాదనలు చేసినా ఫలితం శూన్యం అవుతుంది.



ఈ కేసుకి మిమ్మల్ని లాయర్ గా పెట్టి మేము మంచి నిర్ణయమే తీసుకున్నాము" అనీ అన్నాడు.

"మనం ఇంకా సగం దూరమే వచ్చాము. వెళ్ళవలసిన దూరం చాలా ఉంది. దేనికైనా గమ్యం ముఖ్యం. దాన్ని చేరడం అంత సులభం కాదు రఘువీర్; కోర్టులో వాదనలు అంటే చదరంగం ఆట లాంటిది... ఎత్తులకు పై ఎత్తులు వేస్తుండాలి; మనం ఏమాత్రం ఏమరపాటు పడ్డా ఓటమి తప్పదు. అనుక్షణం శతృవు ఎత్తుల్ని పసిగట్టాలి. లేకపోతే అశ్వత్థామ పన్నిన పద్మవ్యూహంలో చిక్కుకొనీ ఎలా బయటకు రావాలో తెలియక ఉక్కిరి బిక్కిరై చనిపోయిన అభిమన్యుడి లా ఓడిపోక తప్పదు" అన్నాడు భరద్వాజ...

"బాగా చెప్పారు... ఈ కేసుని మావాళ్ళు మీలా సరిగ్గా పరిశోధించలేదు. సరియైన సాక్ష్యాలను సేకరించలేదు. మీరు వచ్చిన తరువాత సరియైన సాక్ష్యాలు సేకరించ గలిగాము... పూర్వంలా మా డిపార్ట్మెంట్ లో సరియైన పోలీసులు లేరు... అప్పుడు ఇన్వెస్టిగేటింగ్ వింగ్... పరిశోధన శాఖ... చాలా పకడ్బందీగా ఉండేది. క్లూస్ టీమ్... ఏం జరిగింది, ఎలా జరిగింది వాటికి సాక్ష్యాలు... ఇలా సాగేది... కానీ ఇప్పుడు పోలీసింగ్ అంతా రాజకీయ నాయకుల రక్షణకే సరిపోతోంది... ఎని హౌ... ఇవన్నీ ఎప్పుడూ ఉండేవే.. ఎల్లుండి వాదనలకు సిద్ధం కండి" అనీ వెళ్ళిపోయాడు రఘువీర్...

ఆ తరువాత తన సహాయకుడు ధర్మారావుతో కలిసి సీక్వెన్షియల్ ఆర్డర్ తయారు చెయ్యడం మొదలు పెట్టాడు భరద్వాజ. ఆ సమయంలో ఒక గుర్ఖా వచ్చాడు... అతను పొట్టిగా, లావుగా, తెల్లగా గుండ్రటి నేపాలీ ముఖంతో చూడగానే గూర్ఖా అనే పోల్చుకొనేటట్లున్నాడు...

వస్తూనే "నమస్కారం సార్" అన్నాడు... భరద్వాజ అతను తన ఫీజు కోసం వచ్చేడేమో అనీ అనుకున్నాడు; రాత్రిపూట విజిల్ వేస్తూ తిరిగే గుర్ఖాలంటే అతనికి గౌరవం...

"చెప్పండి" అన్నాడు భరద్వాజ.

"నా పేరు లింబు... ఈ పేట గుర్ఖాని... మా తమ్ముడు థాపా... క్రితం నెల పదవ తేదీ రాత్రి గుర్ఖాపని చేసేడు. ఆ తరువాత వాడిని ఓ దొంగతనం కేసులో అరెస్ట్ చేసి జైల్లో లో పెట్టారు."

"నిజంగా ఆయన దొంగతనం చేసాడా? లేదా?"

"అతను దొంగతనం చెయ్యలేదు సార్... వాడు చాలా నిజాయితీ పరుడు. చాలా నిబద్ధతతో పనిచేస్తాడు. అతన్ని పోలీసులు కావాలనే కేసులో ఇరికించి జైల్లో పెట్టారు" అన్నాడతను...

"లింబూ... పోలీసులు దేనికి అలా చేసారంటారు... కారణం మీకు తెలుసా..?"

"సార్... ఆ రాత్రి అదే వీధిలో అనుష్క అనే స్త్రీ హత్యకు గురైంది. బహుశా మా తమ్ముడు ఆ కేసులో ఆ రాత్రి ఎవరినైనా లేదా దేన్నైనా చూసాడేమో... అందుకే అతన్ని కేసులో కావాలనే ఇరికించి ఉంటారు. నేను వాడితో మాట్లాడాలనీ రెండు సార్లు జైలు కెళ్ళినా వాడిని కలవడానికి నాకు అనుమతివ్వలేదు. మీరు ఈ కేసులో వాదిస్తున్నారనీ పేపర్లో చదివాను. మీరు గానీ మా వాడితో మాట్లాడితే ఈ కేసుకి ఉపయోగపడే విషయాలు తెలియవచ్చు. దానివల్ల మీ కేసుకీ సాక్ష్యం దొరకవచ్చు. వాడు కూడా బయటపడవచ్చు. ఆ ప్రయత్నం చేయవలసిందిగా మిమ్మల్ని కోరడానికి వచ్చాను"" అనీ చెప్పాడు.

"ఈ కేసుకి సంబంధించిన ముఖ్య విషయాన్ని చెప్పావు . నేను తప్పకుండా జైలర్ అనుమతి తీసుకొని జైలుకి వెళ్ళి మీ తమ్ముణ్ణి కలుస్తాను..." అనీ చెప్పాడు భరద్వాజ.

ఆ తరువాత లింబూ నమస్కారం పెట్టి వెళ్ళిపోయాడు.
ఆ మర్నాడు ఉదయాన్నే జైలర్ కి ఒక అప్లికేషన్ పెట్టి థాపా అనే ఖైదీతో మాట్లాడటానికి అనుమతివ్వవలసిందిగా కోరాడు భరద్వాజ.

రఘువీర్ జైలర్ ప్రసాద్ కి ఫోన్ చేసి అతను తమ కేసులో సాక్షిగా ఉపయోగపడతాడనీ, అనుమతివ్వమనీ చెప్పడంతో భరద్వాజకు థాపాతో

# క్రైం సీరియల్

మాట్లాడటానికి త్వరగానే అనుమతి లభించింది. భరద్వాజ థాపాతో గంటసేపు మాట్లాడేడు. అతన్ని సోమవారం సాక్షిగా కోర్టుకి పంపించే ఏర్పాట్లు చెయ్యమనీ సీఐ అనంతరావు కి చెప్పాడు.

ఉదయం పదకొండు గంటలకు వాదనలు ప్రారంభం అయ్యాయి...

భరద్వాజ వాదనలు మొదలు పెట్టాడు.

"యువరానర్... తన క్లయింట్ వరుణ్ ప్రసాద్ కీ ఈ హత్యకూ ఏ సంబంధం లేదనీ, అతను అనుష్క హత్య జరిగిన రాత్రి జిల్లా పట్నంలోని షెరాటన్ హోటల్లో ఉన్నట్లు చెప్పే ప్రయత్నం చేసాడు నా లెర్నెడ్ ఫ్రెండ్ లాయర్ జైన్. లాయర్ జైన్ చెప్పినట్లు కేవలం ఆరోజు రాత్రి అతను హత్య జరిగిన తన ఇంట్లోనూ , అదే ఊళ్ళోనూ లేనంత మాత్రాన అతనికీ హత్యకూ సంబంధం లేదనీ చెప్పలేము;వరుణ్ ప్రసాద్ ఈ హత్యను తానే స్వయంగా చెయ్యటానికి పూనుకున్నాడు. ఎందుకంటే ఇంకెవరి చేతనైనా చేయిస్తే వాళ్ళు భవిష్యత్తులో తనని బ్లాక్మెయిల్ చేసే అవకాశం ఉంటుందనీ అతని ఆలోచన. అందుకే అతను ఆరునెలల ముందునుంచే ఒక పెద్ద వ్యూహం పన్నాడు. అదే కోలనీలోని మధూలికను నల్లటి ముసుగు వేసుకొనీ హత్యాప్రయత్నం చేయడం అన్నది హత్యా వ్యూహంలో భాగమే. ఆరు నెలల తరువాత అదే పద్ధతిలో అనుష్కని హత్య చేస్తే పోలీసులను ఏమార్చవచ్చనీ అతని ఆలోచన. అతను అనుకున్న విధంగానే తన వ్యూహాన్ని అమలు జరిపాడు...

మరి డిఫెన్స్ లాయర్ చెప్పినట్లు ఒకవేళ వరుణ్ ఆ రాత్రి జిల్లా పట్నంలో ఉంటే అనుష్కని ఎవరు హత్య చేసారు? అతను చెప్పినట్లు నిజంగానే వరుణ్ కి ఆ హత్యతో సంబంధం లేదా"? ఈ విషయంలో కోర్టువారు అనుమతిస్తే ఒక ముఖ్య సాక్షిని ఈ కేసు విషయంలో ప్రవేశపెట్టాలనుకుంటున్నాను." అన్నాడు జడ్జిగారి ని ఉద్దేశిస్తూ.

"సాక్షిని ప్రవేశపెట్టడానికి అనుమతివ్వబడింది" అన్నాడు జడ్జి.

"పరమశివన్" అనే సాక్షిని ప్రవేశపెట్టవలసిందిగా కోరడమైంది" అనీ అడిగాడు భరద్వాజ.

ఐదు నిముషాల తరువాత పరమశివన్ బోనులోకి వచ్చాడు.

పెద్ద పెద్ద మీసాలు, పట్టబుర్ర, నల్లటి ముఖం... వీరప్పన్ లాగా కనిపిస్తున్నాడు.

"నీ పేరు?" అని అడిగాడు భరద్వాజ.

"నా పేరు పరమశివన్"

నువ్వేం పనిచేస్తున్నావు?

"నేను మన జిల్లా పట్నంలోని షెరాటన్ హోటల్లో కార్ పార్కింగ్ దగ్గర సూపర్వైజర్ గా పనిచేస్తున్నాను" అన్నాడు...

"అంటే మీ డ్యూటీ ఏమిటి?"

"రోజూ వచ్చే పోయే కార్లు ఎప్పుడు పార్కింగ్కి వచ్చి ఎప్పుడు బయటకు వెళ్ళి పోతాయో వాటి వివరాలు ఈ రిజిస్టర్లో నోట్ చెయ్యటం, వచ్చే వాహనాలకు సరియైన స్థలాల్లో పార్కింగ్ చేయించటం ఇవేనా పనులు..."

"ఈ కాగితాలు చూడండి... ఇవేమిటో చెప్పగలరా?" అంటూ అతనికి రెండు కాగితాలు చూపించాడు భరద్వాజ.

వాటిని అందుకొని చూసి ఇచ్చేస్తూ "ఇవి మేము కార్ పార్కింగ్ సెక్షన్లో ఉండే రిజిస్టర్లోని కాగితాలు."

ఇందులో ఎపి 3535 కారు మే 10వ తారీఖున అర్ధ రాత్రి 10 గంటలకు బయటకు వెళ్ళి తెల్లవారి 3 గంటలకు వచ్చినట్లు వ్రాసి ఉంది... ఈ సంతకం మీదేనా" అనీ ప్రశ్నించాడు భరద్వాజ.

"ఆ సంతకం నాదే సార్... ఏ కారుని ఎవరు పార్కింగ్ నుంచి తీసికెళ్ళినా, తీసుకొచ్చినా ఆ సమయం రిజిస్టర్లో వ్రాస్తాము. ఆ రోజు ఈ 3535 నెంబరు కారుని వరుణ్ ప్రసాద్ అనే వ్యక్తి రాత్రి 10.30 కి బయటకు తీసికెళ్ళి మళ్ళీ అర్ధరాత్రి 4గంటలకు తీసికొచ్చి పార్కింగ్ చేసేడు..."



అన్నాడు పరమశివన్.

"మీ పార్కింగ్ సెక్షన్లో సీసీ కెమేరాల సౌకర్యం ఉందా?"

"ఉంది... సీసీ కెమేరాల సర్వెవలెన్స్ ఉంది... ప్రతీ కారు యొక్క కదలికల్ని మేము సీసీ కెమెరాల్లో రికార్డ్ చేస్తాము" అన్నాడు పరమ శివన్.

"మీరిక వెళ్ళవచ్చు" అన్నాడు భరద్వాజ. అతను వెళ్ళిపోయిన తరువాత "యురావనర్... మే 10వ తేదీన షెరటాన్ హొటల్ పార్కింగ్ స్థలం యొక్క సీసీ కెమేరా బేకప్ ఈ పెన్ డ్రైవ్లో ఉంది. ఈ బైట్ని కోర్టు వారు చూడవలసిందిగా కోరడమైనది" అన్నాడు భరద్వాజ
.
ఐదు నిమిషాల తరువాత టీవీలో దాన్ని ప్లే చేయడం మొదలు పెట్టారు. అందులో వరుణ్ ప్రసాద్ నైట్ డ్రస్సులో వచ్చి ఏపి 3535 నెంబరరు గల కారుని బయటకు తీసికెళుతున్న దృశ్యం, అప్పుడు సమయం రాత్రి 10. 30 గంటలు అనీ రికార్డైన దృశ్యాల్లో రికార్డయ్యాయి. మళ్ళీ అదే నెంబరు కారు లోపలికి వస్తున్న దృశ్యం, అప్పుడు సమయం రికార్డయ్యాయి.

ఆఖరిగా వరుణ్ ప్రసాద్ బయటకు వస్తూన్న దృశ్యం కూడా రికార్డయింది...

"యువరానర్... ఈ వీడియో బట్టి వరుణ్ ప్రసాద్ మే 10 రాత్రి 10. 30 గంటలకు ఏపి 3535 నెంబరు కారులో బయటకెళ్ళి మళ్ళీ అర్ధరాత్రి 4 గంటలకు వచ్చినట్లు ఋజువౌతోంది. ఈ విషయాన్ని కోర్టువారు నోట్ చేయవలసిందిగా కోరడమైనది" అన్నాడు భరద్వాజ...

"ఈ విషయంలో డిఫెన్స్ లాయర్ గారు ఏమైనా చెబుతారా?" అని అడిగారు జడ్జిగారు.

"యువరానర్... లేనిపోని సాక్ష్యాలు ప్రవేశపెట్టి కోర్టు వారిని గందరగోళ పరచాలనీ నా మిత్రుడు భరద్వాజ చాలా ప్రయత్నాలు చేస్తున్నాడు. అయినా ఆ ఫుటేజిలో ఏముంది? ఆ రాత్రి సమావేశాలు జరిగాయి. అతని కంపెనీ డైరెక్టరు ఇంకో హొటల్లో ఉన్నారు. వాళ్ళని కలవడానికి వెళ్ళి ఉండొచ్చు. అదేదో పెద్ద నేరంలా నా మిత్రుడు చూపించడం ఓ పెద్ద జోకులా ఉంది" అని కూర్చున్నాడు జైన్. మళ్ళీ భరద్వాజ లేచాడు.
"యువరానర్... ఈ కేసులో ఇంకో ముఖ్య సాక్షిని ప్రవేశ పెట్టాలనుకుంటున్నాను. కోర్టు వారిని అనుమతి ఇవ్వవలసిందిగా కోరుచున్నాను" అన్నాడు భరద్వాజ.

"అనుమతిని మంజూరు చెయ్యబడింది."

"ఈ కేసులో మే పదవ తారీఖున అనుష్క హత్య జరిగిన రాత్రి గాంధీ హిల్స్ రోడ్ నెంబరు 5లో ఆరోజు రాత్రి డ్యూటీ చేసిన గూర్ఖా థాపాని ప్రవేశపెట్టవలసిందిగా కోరడమైనది" అన్నాడు భరద్వాజ...

ఐదు నిముషాల తరువాత పొట్టిగా, లావుగా, తెల్లగా ఉన్న థాపాని బోనులోకి తీసుకువచ్చారు...

థాపాని చూడగానే అతను నేపాలీ గూర్ఖా అని తెలిసిపోతుంది.... థాపా వంటి గూర్ఖాలు మన దేశంలో లక్షలమంది అనేక నగరాల్లో రాత్రి పూట మేల్కొని కోటు, పేంటు, వేసుకొని చేతిలో లాఠీ పట్టుకొని ప్రతీ ఇంటి గేటుని కొట్టుకుంటూ డ్యూటీ చేస్తుంటారు.

భరద్వాజ అతని దగ్గరికి వెళ్ళి ప్రశ్నలు మొదలు పెట్టాడు.

"మీ పేరు?"

"థాపా"

"ఏం చేస్తుంటారు"

"గూర్ఖా పని చేస్తుంటాను."

"అంటే ఏం పని?"

"రాత్రి పూట కోలనీల్లో దొంగలు పడకుండా కాపలా కాయడం?"

"మీరు ఈ దేశపు వ్యక్తిలా లేరు... ఏ దేశం నుంచి వచ్చారు."

"సార్... గూర్ఖాలందరిదీ నేపాల్ దేశమే... మా కుటుంబం నేపాల్ నుంచి 40 ఏళ్ళ క్రితం ఈ పట్నానికి వచ్చాము" అన్నాడు థాపా.

"మీరే కోలనీలో గూర్ఖాగా పనిచేస్తున్నారు?

"నేను గాంధీ హిల్స్ ప్రాంతంలో పనిచేస్తుంటాను."

"క్రితం మే 10వ తారీఖు రాత్రి మీరు ఎక్కడ ఉన్నారు?"

ఆ ప్రశ్న వినగానే థాపా తన జేబులోంచి ఓ చిన్న పోకెట్ డైరీ తీసి కెళ్ళజోడు పెట్టుకొని ఆ డైరీని చూసి "సార్... నేను ఆరోజు రాత్రి గాంధీ హిల్స్లో డ్యూటీ చేసాను. రాత్రి 10 గంటలకు నేను కోలనీలోకి ప్రవేశించి తెల్లవారి 5 గంటల దాకా డ్యూటీ లో ఉన్నాను" అన్నాడు థాపా...

"కానీ మే 11వ తేదీ నాడు పోలీసులు మిమ్మల్ని ఓ దొంగతనం కేసులో అరెస్ట్ చేసి జైల్లో పెట్టారు. మీరు ఆ రోజు ఏ దొంగతనం చేసారు... ఆ రోజు ఏం జరిగింది" అనీ అడిగాడు భరద్వాజ.

"ఆరోజు నేను గాంధీ హిల్స్ కోలనీలో డ్యూటీ చేస్తున్నప్పుడు గోపాలరావు గారు అనే పెద్ద డబ్బున్నవారి ఇంటిముందు రాత్రి 2 గంటలప్పుడు ఏపి 3535 అనే కారు రోడ్డు బయట పార్క్ చేసి ఉండటాన్ని గమనించాను. నేను ఆ కారు దగ్గరకు వచ్చి పరిశీలిస్తున్న సమయంలో నల్లటి బట్టలు, తలకు ముసుగు వేసుకున్న వ్యక్తి వచ్చి నన్ను ఢీ కొట్టాడు. ఆ సమయంలో అతని ముసుగు తొలిగింది. ఆ వ్యక్తిని టార్చ్ లైట్ వేసి చూసాను. వెంటనే అతను నన్ను ఒక్క తోపు తోసి పరిగెట్టి కారు దగ్గరకు వెళ్ళి ఆ కారుని డ్రైవ్ చేసుకుంటూ వెళ్ళిపోయాడు. ఇదీ జరిగింది" అన్నాడు థాపా.

"ఆ ఢీ కొట్టిన వ్యక్తిని మీరు పోల్చగలరా?"

"నేను అతన్ని టార్చి లైట్ వెలుగులో చూసాను. చూస్తే ఆ వ్యక్తిని పోల్చగలను" అన్నాడు థాపా...

"థాపా గారు... ఈ హాల్లో కూర్చున్న వాళ్ళలో ఆ వ్యక్తి ఉన్నాడా? గమనించి చెప్పండి" అనీ అడిగాడు భరద్వాజ. వెంటనే థాపా హాలుని చుట్టూ చూసి వరుణ్ ప్రసాద్ వైపు చేయి చూపిస్తూ "సార్... ఆ తెల్లచొక్కా కట్టుకున్న వ్యక్తే నన్ను ఢీకొట్టి కారులో పారిపోయాడు" అన్నాడు.

"యువరానర్! నోట్ దిస్ పాయింట్" అన్నాడు భరద్వాజ.

"అయితే పోలీసులు మిమ్మల్ని మర్నాడు అరెస్ట్ ఎందుకు చేశారు?"

"నేను డ్యూటీ చేసుకొనీ ఇంటికి వెళ్ళిపోయాను. కానీ ఆ మర్నాడు గోపాలరావు గారి కూతురు హత్య జరిగిందనీ తెలిసింది. అప్పుడు రాత్రి ముసుగేసుకున్న వ్యక్తి ఆ ఇంట్లోంచి రావడం, నన్ను ఢీ కొట్టి వెళ్ళిపోవడం గుర్తుకొచ్చి నేను పోలీస్టేషన్ కెళ్ళి ఫిర్యాదిచ్చాను... కానీ ఆ రోజు సాయంత్రం పోలీసులు వచ్చి ఒక దొంగతనం కేసులో నన్ను అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పి జైల్లో పెట్టారు" అనీ చెప్పాడు థాపా;

"మీరిక వెళ్ళవచ్చు" అన్నాడు భరద్వాజ; థాపా బోను దిగి వెళ్ళిపోయాడు...
ఆ తరువాత భరద్వాజ 'యువరానర్... నోట్ దిస్ పాయింట్" అన్నాడు...
అప్పుడు సమయం 5 గంటలైనట్లు గడియారం గంటలు మ్రోగాయి...
"కేసుని రేపటికి వాయిదా వేస్తున్నాను" అనీ జడ్జిగారు చెప్పి వెళ్ళిపోయారు..

★★★

ఆ సాయంత్రం రఘువీర్, అనంతరావు భరద్వాజ దగ్గరికి వచ్చారు...

"భరద్వాజ... మీ వాదనలు చాలా అద్భుతంగా ఉన్నాయి... ఇదే టెంపోలో రేపు కూడా సాగాలి" అన్నాడు రఘువీర్...

"అలాగే కానీ గోపాలరావు, అనుష్క ఇద్దరూ చనిపోవడంతో ఆ కంపెనీ పరిస్థితి ఏమిటి? ఎవరిప్పుడు దానికి ఛైర్మెన్..? ఈ విషయాలు తెలుసుకోవాలి రఘువీర్... ఒకసారి ఆ కంపెనీకి వెళ్ళి ప్రస్తుత డైరెక్టర్లను కలుద్దాము. ఒక మీటింగ్ పోలీసు శాఖ నుంచి ఏర్పాటు చేస్తే మంచిది. మీరు కూడా వస్తే మంచిది" అన్నాడు భరద్వాజ.

# క్రైం సీరియల్

"అలాగే ఏర్పాటు చేస్తాను కానీ మనకెందుకు ఆ కంపెనీ వ్యవహారాలు? మన పని అనుష్క అనే స్త్రీ హంతకులెవ్వరన్నదీ తేల్చడం వరకే... మిగతాది అవుటాఫ్ సిలబస్ అనీ నా భావన. ఏమంటారు?" అన్నాడు రఘువీర్,

"అలాక్కాదు... మనం ఒక కంపెనీ డైరెక్టర్ హత్యకేసు ని పరిశోధిస్తున్నాము. అనుకోకుండా దాని ఛైర్మెన్ ది కూడా హత్యనీ తేలింది... లీగల్గా ఆ కంపెనీకి చైర్మెన్, డైరెక్టర్లు వాళ్ళిద్దరూ... వాళ్ళిద్దరూ చనిపోతే ఆ కంపెనీ సంగతి ఏమిటి? ఆ డైరెక్టర్లతో ఒకసారి మాట్లాడితే ఆ హత్యల గురించి మరిన్ని ఆధారాలు దొరకవచ్చు. అందుకనీ వాళ్ళనోసారి కలిస్తే మంచిదనీ నా అభిప్రాయం" అన్నాడు భరద్వాజ.

"అలాగే భరద్వాజ... ఓసారి కలిస్తే తప్పు లేదు... రేపు వెళదాం" అనీ వెళ్ళిపోయాడు రఘువీర్.

ఆ మర్నాడు మధ్యాహ్నం రఘువీర్, భరద్వాజ ఇద్దరూ అనుష్క ఫార్మాస్యూటికల్స్ కి వెళ్లారు... ఆ సమయంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) మంజునాథ్ ఉన్నాడు. అతను భరద్వాజ ని, రఘువీర్ ని ఆహ్వానించాడు.

మంజునాథ్ మిగతా ఇద్దరి డైరెక్టర్లతో ఫోన్లో మాట్లాడితే వాళ్ళు అవుటాఫ్ హెడ్ క్వార్టర్స్ అనీ సమాధానం వచ్చింది. ఇంతలో కాఫీలు వచ్చాయి.

"చెప్పండి" అన్నాడు మంజునాథ్ కాఫీ తాగుతూ...

"మీ సంస్థ ఛైర్మెన్ గోపాలరావు గారు ఆరు నెలల క్రితం చనిపోయారు కదా... ఆ తరువాత ఛైర్మన్ గా ఎవర్ని నియమించారు?

"మా సంస్థ నియమావళిలో గోపాలరావు గారి తదనంతరం ఛైర్మన్ గా అతని కూతురు అనుష్కని నియమించాలనీ ఉంది. ఆ విధంగా గోపాల రావు గారు చనిపోగానే అనుష్క మేడం ఛైర్పర్సన్ అయ్యారు. ఆ తరువాత ఆమె భర్తని ఆమె డైరెక్టర్ గా నియమించారు. తనను ఛైర్మన్ గా ఎన్నుకొమ్మనీ డైరెక్టర్ల మీద, ఛైర్పర్సన్ మీదా బాగా వత్తిడి తెచ్చారు వరుణ్ ప్రసాద్. కానీ మేడం ఒప్పుకోలేదు. ఆ తరువాత ఈ మధ్యనే ఆమె చనిపోయే ముందు అతనికి ఆర్థిక సంబంధమైన పవర్స్ అన్నీ ఉపసంహరించుకున్నారు. చనిపోయే వారం రోజుల ముందు అతన్ని డైరెక్టర్ పదవి నుంచి కూడా తప్పించారు" అనీ చెప్పాడు.

"ఈ విషయాన్ని మీరు మాకు వ్రాసి ఇవ్వగలరా ? అని అడిగాడు.

పోలీసులు మాకు అధికారపూర్వకంగా ఉత్తరం ఇస్తే తప్పకుండా ఇవ్వగలను" అన్నాడు మంజునాథ్ .

"రఘువీర్ ఫైల్లోంచి ఒక అభ్యర్థన పత్రాన్ని తీసి మంజునాథ్ కిచ్చాడు...

మంజునాథ్ బెల్ కొట్టి ప్యూన్ రాగానే దాన్ని హెచ్ ఆర్ కి పంపాడు... అరగంటలో కోరిన సమాచారంతో ఉత్తరాన్ని అందించాడు రఘువీర్ కి ; ఆ తరువాత భరద్వాజ మాట్లాడుతూ "మిస్టర్ మంజునాథ్ ; ఇప్పుడు కంపెనీల పరిస్థితి ఏమిటి? ఛైర్మెన్ గా ఎవర్ని నియమిస్తారు? దీని భవిష్యత్తేమిటి?" అనీ అడిగాడు. "సార్... మీకీ కంపెనీ విషయాలన్నీ తెలుసు. కంపెనీ ఛైర్మన్, అతని కూతురు ఇద్దరూ చనిపోయారు. అతని అల్లుడు మీద హత్యాభియోగం మోపబడింది. అతను ఎలాగూ ఛైర్మెన్ కాలేడు. అందుకనీ అన్ని విషయాలతో ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసాము. ఇప్పుడు ప్రభుత్వమే ఒక నిర్ణయం తీసుకోవాలి. నా ఉద్దేశ్యంలో ఒక ఐఏయస్ ఆఫీసర్ని ఛైర్మన్గా నియమించవచ్చు అనీ అనుకుంటున్నాను"అన్నాడు మంజునాథ్;

ఆ తరువాత అతని దగ్గర వీడ్కోలు తీసుకొని ఇద్దరు వచ్చేసారు;
(ఇంకా ఉంది )

సీరియల్



# బాబా ..బాబా ...బ్లాక్ షీప్

నిజానికి సుఖభోగ్ బాబా అసలు పేరు అది కాదు . అతని అసలు పేరు చంద్ర మోహన్ . చిన్నతనంలోనే తల్లిదండ్రులను పోగొట్టుకుని, అనాధాశ్రంలో పెరిగాడు.అతని తల్లి దండ్రులిద్దరూ  మోహన్ కి ఏడేళ్ళ వయసులో జబ్బు పడ్డారు .ఆ జబ్బు పేరు  ‘ఆకలి’. అత్యంత పేదరికంతో జీవితాన్ని గడపటం వాళ్ళు చిక్కి శ ల్యమై పోయారు. ఏకాస్త తిండిదొరికినా అది బిడ్డను పోషించుకోటానికి ఉపయోగించి తాము పస్తులు పడుకునే వాళ్ళు .జబ్బు పడ్డ  తల్లి తండ్రులను ఎద్దుల బండిలో  వైద్యుని దగ్గరకు తీసుకెళుతుంటే మార్గ మధ్యమంలోనే మోహన్ ఒడి లో తలపెట్టి ఇద్దరు మరణించారు. అక్షణం లో మోహన్ జీవితంలోనే అతిపెద్ద విపత్తును ఎదుర్కొన్నాడు. అప్పటినుంచే మౌనాన్ని ఆశ్రయించటం అలవాటు చేసుకున్నాడు. కళ్లెదురుగా కన్న  వాళ్ళు ఇద్దరూ ఒకే సారి  కాలం చెయ్యటంతో, మో హన్ కళ్ళలో  నుంచి కన్నీళ్ళు వస్తున్నాయి తప్ప నోటిలో  నుంచి మాటలు రావటంలేను.

మొదటి నుండి ఒంటరిగా గడపుతూ ఎదో అలోచిస్తూ వుండేవాడు. అతని తోడి పిల్లలందరూ ఆడుతు పాడుతూ వుంటే మోహన్ మాత్రం ఒక్కడే ఓ చెట్టుకింద కూర్చుని శూన్యం లోకి చూస్తూ ఉండటం అలవాటు మోహన్ కి. టీచర్లు అతని వింతప్రవర్తన చూసి విస్మయం చెందే వాళ్ళు కాని, చదువుల్లో అసాధారణ ప్రతిభ చూపటంతో, అతని ప్రవర్తన గురించి పెద్దగా పట్టించుకునే వాళ్లు కాదు.

ఊహ తెలిసిన దగ్గరనుంచి తన మనసుకు నచ్చిన పనే చేసేవాడు మోహన్. తనకు నచ్చక పోతే ఎవరు ఎంత బతిమిలాడినా, బలవంతం చేసినా ఆ పనిని చేసేవాడు కాదు. తనకు తప్పు అనిపిస్తే ఎంతటి పెద్దవాళ్ళు నైనా ఎదిరించేవాడు. ఆ మనస్తత్వం వల్ల అటు అనాథ ఆశ్రమంలో, ఇటు పాఠశాలలో చాలా సార్లు దెబ్బలు తినాల్సి వచ్చింది. ఇంకో పిల్లాడు అయితే ఆ దెబ్బలకు భయపడి, తను పారిపోయేవాడు,




కాని మోహనికి చిన్నతనం నుండి యోగా, ధ్యానం చెయ్యటం అలవాటు. అతను ఆశ్రమంలో చేరిన దగ్గర నుంచి యోగా మాష్టారి దగ్గర తూచా తప్పకుండా, అన్ని ఆసనాలు, శ్వాసప్రక్రియలు, ఇంద్రియాలను కట్టడి చెయ్యటం వంటివి నేర్చుకోసాగాడు . అందుకనే ఎవరెంత అతన్ని తూలనాడినా, దండించినా పెద్దగా స్పందించేవాడు కాదు , ఒకరకంగా చెప్పాలంటే చిన్నతనం నుంచే తనదైన దారిలో ప్రయాణించటం మొదలుపెట్టాడు

చిన్నతనం నుంచే పుస్తకాలు చదవటం బాగా అలవాటు చేసుకున్నాడు. ఎక్కువగా భగత్ సింగ్, కార్ల్ మార్క్స్, ఎంజల్స్, సుభాస్ చంద్రబోస్, హిట్లర్ వంటి వాళ్ల గురించి చదివేవాడు అందుకనే చిన్నతనం నుండే అతని లో విప్లవ భావాలు మొలకెత్తటం మొదలు పెట్టాయి.

★★★

విశాఖ ప్రెస్ క్లబ్ కిటకిట లాడుతోంది, ఒక పదినిమిషాల్లో అక్కడ ప్రెస్ మీట్ జరగనుంది.



ఏరాజకీయ నాయకుడో, లేదా సినీ సెలబ్రిటి నో ప్రెస్ మీట్ పెడు తున్నాడు అనుకుంటే మీరు పప్పులో కాలేసినట్లే. ఆ ప్రెస్ మీట్ పెడుతోంది ఓ సామాన్య యూనివర్శిటీ ప్రొఫెసర్ . ఒక మామూలు ప్రొఫెసర్ ప్రెస్ మీట్ పెడితే అంత మంది విలేఖరులు ఎందుకొచ్చారు అనేనా మీ అనుమానం. ముందు రోజే ఆ ప్రొఫెసర్, 'ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్లో ' స్వామి సుఖభోగ్ బాబా మీద తీవ్రమైన ఆరోపణులు చేసాడు. తన ఇద్దరు కుమార్తెలను కిడ్నాప్ చేశాడని ఆరోపించటం తో , ఆ ప్రొఫెసర్ వెనుకబడ్డారు పత్రికా విలేకరులు, న్యూస్ చానళ్ళ ప్రతినిధులు

. ప్రొఫెసర్ తనా లాయర్ని వెంటపెట్టుకుని రావటంతో అక్కడున్న వాళ్ళందరూ ఓ క్షణం మౌనాన్ని ఆశ్రయించారు.

ప్రొఫెసర్ గొంతు సవరించుకుంటూ", ఇక్కడికి వచ్చిన పాతి) కేయ మితరులు అందరికి ముందుగా నా కృతజ్ఞతలు, నాపేరు ప్రొ . గంగాధర్, నేను ఇక్కడ యూనివర్శిటీ లో భౌతిక శాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్నా , వీరు నా లాయర్ శంముఖం "అంటు తమని పరిచయం చేసుకున్నాడు.

పరిచయాలు వుర్తిఅయిన తరువాత, అసలు విషయం ఏం చెప్తాడా అని అందరూ అతృతగా ఎదురు చూడా సాగారు . వాళ్ళ అత్రుత గమనించిన 'షణ్ముఖం'ఏదో మాట్లాడబోయాడు, కాని విలేఖరులు ముందుగా గంగాధర్ ని మాట్లాడమనటంటో లాయర్ షమ్ముఖం మౌనంగా వెనక్కు తగ్గాడు,

'మిత్రులారా, నా ఇద్దరు కూతుళ్ళను భక్తి పేరుతో మభ్య పెట్టి సుఖ భోగ్ బాబా వాళ్ళిద్దరినీ లోబరుచుకున్నాడు. మేము వద్దు అన్నెందుకు వళ్ళిద్దరిని కిడ్నాప్ చేశాడు. ప్రస్తుతం వాళ్ళు ఎక్కడున్నరో తెలియ రావటం లేదు . వాళ్ళ ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది కాబట్టి ప్రభుత్వం దీని మీద గట్టి చర్యలు తీసుకోవాలి "అంటు జరిగింది చెప్పుకొచ్చాడు

" మీ కూతుళ్ళు ఇద్దరూ బాబా గారి భక్తులని విన్నాము " గుంపు లోనుంచి ఓ విలేఖరి ప్రశ్న

"మా అమ్మాయిలలేకాదు , మొదట్లో మేము ఆయన భక్తులమే కాని తరువాత అతని అరాచకాలు తెలిసి బయలట కోచ్చాము"

" మరి మీ పిల్లలు బయటకు

# వందల మందిని చంపిన' డేరా బాబా'





ఊట బావిలో ఎంత తోడినా నీరు వచ్చినట్లు.. డేరా బాబా చేసిన ఘోరాలు కూడా ఒక్కొక్కటి వెలుగులోకి వచ్చాయి . ఇప్పటి వరకు డేరా ఆశ్రమంలో ఉన్న సదుపాయాలను చూసి అధికారులు సైతం నోరెళ్ల పెట్టారు. వాటి నుంచి తేరుకోక ముందే మరొక షాకింగ్ విషయం బయటకి వచ్చింది. డేరా ఆశ్రమంలో 600 అస్థిపంజరాలు బయటపడ్డాయి.అంతేకాదు డేరాలో అమ్మాయిల అక్రమ రవాణా జరిగేదని, విచ్చలవిడి వ్యభిచారం ఇక్కడ సర్వసాధారణమని అధికారులు తేల్చారు.ఇక్కడి నుంచి అమ్మాయిలను విదేశాలకు పంపుతూ ఉండేవారని.. దీనికి సంబంధించి తమకు సాక్ష్యాలు లభించాయని, వాటిపై విచారణ ప్రారంభించామని వారు పేర్కొన్నారు. డేరా నుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు అమ్మాయిలను పంపి వ్యభిచారం చేయించినట్టు కూడా తెలుస్తోందని అన్నారు.

మనుషుల అక్రమ రవాణాతో పాటు అవయవాల వ్యాపారం కూడా జరిగినట్టు ఇటీవల వెల్లడించిన పోలీసులు, మరిన్ని రోజుల పాటు డేరాలో సోదాలు నిర్వహిస్తామని చెబుతున్నారు.కనీస సురక్షతలను కూడా పాటించకుండా ఇక్కడ వ్యభిచారం జరిగిందని, ఎంతో మందికి గర్భస్రావాలు జరిగాయని, బాధితులు ఒక్కొక్కరుగా తామనుభవించిన బాధలపై ఫిర్యాదులు చేస్తున్నారని సిట్ అధికారి ఒకరు తెలిపారు.డేరా బాబా ఆశ్రమంలో చాలా హత్యలు జరిగాయని అనేకరకాలైన ఆరోపణలు ఉన్నాయి .సుమారు ఐదువందల మంది కనపడలేదని..అందరిని డేరా బాబా హత్య చేయించి ఉంటారనిసందేహాలు ఉన్నాయి.గుర్మీత్ జైలుకు వెళ్లిన నేపథ్యంలో అధికారులు డేరా ఆశ్రమంలోని అణువణువు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇదిలా ఉంటే సందేహం వచ్చి తవ్వకాలు జరిపితే దాదాపు 600కు పైగా ఆస్తిపంజరాలు డేరా ఆశ్రమంలో బయటకు వచ్చినట్లుగా తెలుస్తోంది. ప్రతి ఆస్తిపంజరం పైనా ఒక్కో పూల మొక్కని నాటినట్టుగా కనపడుతోంది.

ఇప్పుడు బయటపడుతున్న అస్థిపంజరాలు మగవారివా ,ఆడవారికి సంభందిచినవా తేలాల్సి ఉంది. చనిపోయిన వారందరూ బాబా కి ఎదురుతిరగడం వల్లే హతమయ్యారా అనే కోణంలో కూడా కేసును దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

రాలేదా? “ ఇంకో విలేఖరి

‘వాళ్ళకి మత్తు మందు పెట్టినట్టున్నాడు, బహుశా డ్రగ్స్ అలవాటు చేసినట్టున్నాడు..

“అంత కచ్చితంగా ఎలా చెపుతారు.... “

ఆ ప్రశ్నకు గంగాధరం నీళ్ళు నములుతుండగా.

“పోలీసులు కూడా ఇదే విషయమై ఆశ్రమం మీద నిఘా పెట్టారు” అన్నాడు షణ్ముఖం

(ఇంకా ఉంది )

## వేడి వేడి పుకార్లు:దేశ మంతా షికార్లు



ఇప్పుడు ఇండియన్ సినిమా దగ్గర అది కూడా పాన్ ఇండియా లెవెల్లో మంచి క్రేజ్ ఉన్న హీరోస్ లిస్ట్ తీస్తే అందులో ఎక్కువగా మన తెలుగు హీరోల పేర్లు వస్తాయి. అలాగే మొత్తం సౌత్ నుంచి చూసుకున్నట్టు అయితే కన్నడ ఇండస్ట్రీ నుంచి రాకింగ్ స్టార్ హీరో యష్ కూడా కనిపిస్తాడు. తాను నటించిన గత చిత్రాలు కేజిఎఫ్ చాప్టర్ 1, అలాగే చాప్టర్ 2 సినిమాలు తనకి పాన్ ఇండియా లెవెల్లో ఎనలేని క్రేజ్ తీసుకొచ్చాయి.

మామూలుగా హీరోలకి ఓ రేంజ్ రెమ్యునరేషన్ ఇస్తుంటే, విలన్‌గా చేస్తున్న తనకు అంతకు మించిన రెమ్యునరేషన్‌ని అందుకుంటున్నట్టుగా గాసిప్స్ వైరల్ అవుతున్నాయి. హిందీ ఇండస్ట్రీలో రణబీర్ కపూర్ హీరోగా సాయి పల్లవి హీరోయిన్ గా దర్శకుడు నితీష్ తివారీ రామాయణంపై రెండు భాగాల సెన్సేషనల్ ప్రాజెక్ట్ ని అనౌన్స్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో రణబీర్ కపూర్ రామునిగా, సాయి పల్లవి సీత పాత్రలో నటిస్తున్నారు. అయితే రామాయణంలో రాముడి పాత్ర ఎంత ముఖ్యమో రావణుని పాత్ర కూడా ఎంతో కీలకం. అందుకే ఆ బాధ్యతని కన్నడ సినిమా నుంచి మేకర్స్ యష్ కి అప్పగించారు. ఈ నేపథ్యంలో యష్ రికార్డు రెమ్యునరేషన్‌ని అందుకున్నట్టుగా తెలుస్తుంది. మరి లేటెస్ట్ గాసిప్స్ ప్రకారం ఆయన ఏకంగా 200 కోట్ల రెమ్యునరేషన్‌ని అందుకుంటున్నట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి.

సీరియల్



# యూనివర్సిటీ

పాంచజన్య

ఇది  ఆ ఒక్క విశ్వ విద్యాలయం సమస్య  మాత్రమే కాదు. దాదాపు రాష్ట్రంలోనే  కాదు  నేడు దేశంలో  వున్న అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఉన్న సమస్యే. నిజానికి అర్ధికంగా , సామజికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉన్నత చదువులు అందించి వారిని ప్రయోజకులను చేయాలనే అత్యున్నత లక్ష్యంతో విశ్వ విద్యాలయాల్లో హాస్టళ్ళు  నిర్వహించటం జరుగుతంది. వసతి భోజనానికి నామమాత్రపు రుసుముతో ఈ హాస్టళ్ళను విశ్వవిద్యాలయాలు నిర్వహించటం జుగుతూ ఉంటుంది . ఆ రుసుము కూడా ప్రభుత్వం నుండి స్కాలర్షిప్ రూపం లో విద్యార్థులకు వస్తుంది . చాలా మంది  మెరిట్ విద్యార్థులకు ఇది వరమనే చెప్పాలి. కాని కొంత మంది ఏళ్ల తరబడి హాస్టళ్ళలో మకాం వేసి  మెస్ ఫీజులు ఫీజులు చెల్లించ కుండా, ఆ ఉబ్బుతో బయట జేల్సాలు  చేస్తూ రాజకీయాలు చేస్తూ ఉంటారు . అదేమని అడిగితే  కులం పేరుతో, వర్గం పేరుతో  దాడులకు  దిగటం పరిపాటిగా మారిపోయింది.వారికీ రాజకీయ పార్టీల అండ ఉండటమే దానికి కారణం .

# కొత్త సీరియల్







మన దేశం లోని పురాతన విశ్వ విద్యాలయాల చిత్రాలు

విశ్వవిద్యాలయ కులపతి ఇప్పుడు ఆ సమస్య మీదే విశ్వవిద్యాలయ కమిటీ హాల్లో పెద్ద ఎత్తున మీటింగ్ జరుగుతోంది. రిజిస్ట్రార్, వివిధ శాఖాధి పతులు, చీఫ్ వార్డెన్ , డిప్యుటి వార్డేను అమీటింగుకి హాజరయ్యారు.

" డియర్ ఫాకల్టి, ఇంత అత్యవసరంగా మీటింగ్ ఎందుకు. పెట్టాల్సి వచ్చిందంటే, రోజు రోజుకీ హాస్టళ్ళ నిర్వహించటం చాలా కష్టంగా మారుంతోంది . ఇప్పటి వరకు హాస్టల్ కు రావాల్సిన బకాయిలు రెండు కోట్లకు చేఉర్కుంది , ఏదో ఒక నిర్ణయం తీసుకోక పోతే, ముందు ముందు హాస్టల్స్ నిర్వహణ మరింత కష్టంగా  మోయలేని భారంగా తయారవుతుంది సో, మనం ఏమి చెయ్యలో మీరే చెప్పండి..' అంటూ తన ప్రారంభ ఉపన్యాసాన్ని ముగించాడు, ఉపకులపతి "వర్లు "ఉరఫ్ వెంకటేశ్వర్లు
'సారీ, తక్షణం అందరినీ హాస్టల్సీ లాక చెయ్యిం.. '2 సీనియర్ ప్రొఫెసర్ సలహా ఇచ్చాడు.
" ఏమయ్యు సతత ఇవ్వమంటే నా స్నీవే ఎసరు వెచ్చటు న్నానే ' వాపోయాడు వర్లు"

"తక్షణం ఫీజు కట్టే వాళ్ళకు డిస్కౌంట ఇద్దాం  సార్ " చీఫ్ వార్డెన్ సలిహాయిచ్చాడు.

"సెలహా  బాగానే వుంది కాని

కడతారంటావా?' అ నుమానం వెలి బుచ్చాడు రిజిష్ట్రార్

"కట్టరు సార్, వాళ్ళు ముదిరి పోయారు. ప్రతి ఒక్కరి వెనుకా ఓ రాజకీయ నాయకుడున్నాడు" ఇంకకో ప్రొఫెసర్ గట్టిగా వెప్పాడు

"దీనికదే వెబుతున్నారు, మరి ఎలా ఈ ఉపద్రవం నుండి బయట పడేది."

'పరీక్షల ముందు ఫీజు కట్టని వాళ్ళ హాల్ టిక్కట్లు అపుదాం సార్"

"బాగానేవుంది..'"

"అసలు ఫీజు ఏమి కట్టకుండా తిరిగేవాళ్ళ అసలు పరీక్షలు ఎందుకు రాస్తారు.

" అది నిజమే ... మరి ఏమి చెయ్యాలి "

' "సర్ ప్రతి పిజి కోర్సు రెండు సంవత్సరాలే కాబట్టి .. రెండేళ్ళకుమించి హాస్టల్లోవున్న వాళ్ళందరిని బయటకు పంపితే చాలా వరకు భారం తగ్గుతుంది " ఓ డిప్యుటి వార్డెన్ సలహా ఇచ్చాడు

" ఇదేదో బానే ఉంది బాగానే వుంది... మరింకే లిస్ట్ ప్రిపేర్ చెయ్యండి. "అదేసాలిచ్చాడు కులపతి

'ఆల్రెడి చేసేసాము సార్.. "అంటూ ఫైల్ను కులపతి ముందు పెట్టాడు








మన దేశం లోని పురాతన విశ్వ విద్యాలయాల చిత్రాలు

# కొత్త సీరియల్







మన దేశం లోని పురాతన విశ్వ విద్యాలయాల చిత్రాలు

"ఫైల్
చుస్తూ.. " సగం మంది పైనే
ఉన్నట్టున్నారు ..!' అన్నాడు

. "అవునుసార్ ... "

" సరే ఎందుకైనా మంచిది .. ఓసారి
హైకమాండు కి చెప్పి
డెసిషన్ తీసుకుందాం.."

"విశ్వ విద్యాలయానికీ హైకమాండ్
మీరే కదా సార ఇంకెవరు న్నారు.."
అమాయకంగా అడిగాడు ఓ
అధ్యాపకుడు

"" వున్నాడు లేవయ్య నా మొగుడు"
అంటు అక్కడి నుంచి కదిలాడు
కులపతి

మీటింగ్ బయటకేస్తూ, పైకమాండ్
ఎవరైవుంటారా? సి.ఎం గారా లేక
చీఫ్ సెక్రటరి నా ..". ఇలా ఎవరికి
తోచినట్లు వాళ్ళు గొణుక్కుంటూ
వెళ్ళి పోయారు.

మీటింగ్ నుంచి నేరుగా త న
ఛాంబర్ లోకి వెళ్ళి తలుపు
వేసుకున్నాడు కులపతి

ఎవరికో ఫోన్ చేసాడు, జరిగిన
విషయం మొత్తం చెప్పాడు.

అవతలి నుంచి, "సరే నువ్వు కాని,
ఏదన్నా వేస్తేనేను చూసుకుంటాలే "
అంటూ భరోసా లభించింది

## కొత్త సీరియల్

అప్పటిదాకా ఆందోళన వున్న కులపతి అప్పటికిగాని కాస్త స్థిమిత పడ లేదు.

కాని తను తీ సుకోబోమే నిర్ణయం ముందు ముందు తన పదవికే ఎసరు పెడుతుందని గ్రహించ లేక పోయాడు

★★★

“ అరేయ్ అన్న ఫోన్ చేస్తున్నాడు ఆరవకండి ..”తన మిత్రులను ఆదేశించాడు రాజేంద్ర


ఆ మాట తో అప్పటిదాకా గోల గోలగా అరుస్తూ కబుర్లు చెప్పుకుంటున్న కుర్రాళ్ళు కాస్త తమ నోళ్లకు తాళాలు వేసేసారు

రాజేంద్ర విశ్వవిద్యాలయంలో ఓ వర్గానికి యూనియన్ లీడర్ . అతని వెనుక ఊ రాజకీయ పార్టీకి చెంది పెద్ద నాయకుడు ఉనాడని అందరు చెప్పుకుంటారు .

రాజేంద్రా ఎం ఏ పల్తిక్స్ లో చేరి 5 ఏళ్ళు దాటుతోంది . ఎం ఎ పాలిటిక్స్ పూర్తి కాలేదు కాని పాలిటిక్స్ మాత్రం వంటికి బాగా పట్టింది . తొందర్లోనో ఓ రాజకీయ పార్టీ యూత్ లీడర్ స్థాయికి ఎదిగాడు . ఎప్పటికైనా ఎం ఎల్ ఏ  అవ్వాలని రాజేంద్ర కోరిక . అందుకనే కుర్రాళ్ళను వెంతెసుకునే తానో లీడర్ లా అయినదానికీ కానిదానికి విశ్వ విద్యాలయం లో గొడవలు చేయిస్తూ ఉంటాడు
(ఇంకా ఉంది )







మన దేశం లోని పురాతన విశ్వ విద్యాలయాల చిత్రాలు

సీరియల్

# రాణాప్రతాప్





డా. పులిచెర్ల సాంబశివరావు

"మీర్జా అబ్దుల్ రహీంఖాన్ఖానాన్! మిమ్మల్ని అజ్మేరు పాలకునిగా నియమిస్తున్నాం!"

నిండు దర్బారులో షాహిన్షా తనను పేరుతో గౌరవపురస్సరంగా పిలిచి గొప్ప పదవి ఇవ్వడంతో ఖాన్ఖానాన్ ఉబ్బితబ్బిబ్బయ్యాడు! తాను అక్బర్ బంధువన్నమాట నిజమే! తాను కవి కూడా! కానీ, కొలువులో ఎందరు బంధువులు లేరు! ఎందరు కవులు లేరు?

"చక్రవర్తీ! అల్లా దయవలన మీకు అన్నీ విజయాలే లభించాయి. మీరు ఈ సేవకుణ్ణి ఎలాగయినా వినియోగించుకోవచ్చు! మీ విజయాలకు నేను నిమిత్తమాత్రుణ్ణి మాత్రమే!" వంగి వినయంతో సలాముచేస్తూ మహాబలికి తన కృతజ్ఞతలు వెల్లడించాడు ఖానాఖానాన్.

"మీర్జా అబ్దుల్ రహీంఖానాఖానాన్! మీరు లోగడ మావెంట రెండు పర్యాయాలు మేవాడుపై దాడిలో పాల్గొని గొప్ప అనుభవాన్ని సంపాదించిన సేనా నాయకులు! షహాబాజాఖాన్ మేవాడుపై దండు విడిసినపుడు మీరు గొప్ప ప్రతాపాన్ని ప్రదర్శించిన సంగతి

మాకు తెలిసింది!"

"అంతా మీ కరుణ! అల్లా కరుణ!!"

"అందువల్ల మిమ్మల్ని అజ్మేరు పాలకునిగా మాత్రమేగాక, మేవాడ్ను జయించి మన సామ్రాజ్యంలో కలపడానికి పూర్తి అధికారాలిస్తున్నాం! మీకు ఎంత సైన్యం కావాలో, ఎంత సంపద కావాలో అడగండి ఇస్తాం!"

"జహాపనా! మహారాణాప్రతాప్ పని అయిపోయింది! అతడి సైన్యం నశించి పోయింది! సంపద శూన్యం! అడవుల్లో ఆకులు అలములు మేస్తూ రోజుకొకచోట కాపురం పెడుతున్నాడని వినికిడి! ఈ పరిస్థితుల్లో అతణ్ణి జయించి, మేవాడ్ని వశం చేసుకోవడానికి నాకు అజ్మేరులో ఉన్న సైన్యం చాలు!"

"భేష్! ఈ క్షణమే మీరు ప్రతాపుణ్ణి పట్టుకొనే ప్రయత్నాలు ప్రారంభించండి!"

అక్బర్ మీర్జా మీద కొండంత ఆశతో కొలువు చాలించాడు.

జూన్ 16, 1580!

మీర్జా అబ్దుల్ రహీంఖానాఖానాన్ గొప్ప సైన్యాన్ని వెంటబెట్టుకొని షేర్పూర్ చేరాడు.

"రూపాలు మార్చుకొని రాజపుత్రుల్లాగా కనబడండి! భిల్లుల వేషాల్లో సంచరించండి! స్థానికుల్లో కలిసిపోండి! ఆ ప్రతాప్ ఎక్కడున్నాడో పసిగట్టండి! వెంటనే నాకు కబురు పంపండి!" మీర్జా రెండువందలమంది గూఢచారుల్ని మహారాణా ఉనికిని తెలుసు కోవడానికి వినియోగించాడు.

"మీర్జావారి ప్రయత్నాలకు భయపడి మహారాణా పర్వతాలవైపు వెళ్ళిపోయాడు. ధోలానొ కొండల్లో దాక్కున్నాడు!" గూఢచారులు వార్త తెచ్చారు!

ధోలాన్ చిన్న ప్రాంతం. అంతా కొండలూ, చిట్టడవీ! అయిదారు మైళ్ళ వైశాల్యంలో ఉండే ధోలాన్ కొండలను గాలించి ప్రతాపన్ను పట్టుకోవడం తేలిక. ఈ విశ్వాసంతో మీర్జా తన కుటుంబాన్ని షేరూర్ రాజసౌధంలో విడచి, సైన్యంతో ధోలాన్పై పడ్డాడు. కొద్దిమంది సాయుధులు అంతఃపుర రక్షణకోసం షేరూర్లోనే ఉన్నారు.

ధోలాన్ కొండల్లో ఒక ఎత్తయిన గుట్టమీదనుండి అమరసింహుడు షేర పూర్వైపు చూస్తున్నాడు. చీమలబారుల్లాగా తమవైపే వస్తున్న ఖాన్ఖానాన్ సైన్యం అమరసింహుని కంటపడింది. వెంటనే తండ్రి దగ్గర వ్రాలాడు.

"నాన్నగారూ! మీరు వెంటనే ఇక్కడినుండి కదలాలి! మీర్జా సైన్యం మనవైపే వస్తోంది! మనం ఒక్క రసపుత్రవీరుణ్ణి గూడా అనవసరంగా బలికానివ్వరాదు!" స్వల్ప సంఖ్యలో ఉన్న తమ సైన్యాన్ని చూస్తూ అమర్ అన్నాడు "నేను కొద్దిమంది సహచరులతో షేర్పూర్ వెళతాను!"

"షేర్పూరా?" ఆశ్చర్యంతో అన్నాడు ప్రతాప్..

"అవును! అవకాశం వచ్చినప్పుడు మన ధనాన్ని మనం తీసుకోవం తప్పు కాదు!"

"అంటే దోచుకువస్తావా?"

"అది దోపిడీ కాదు నాన్నగారూ! మన పూర్వుల ఆస్తి! దోపిడీగాళ్ళు దోచుకున్నారు. తిరిగి మన అవసరాలకు మనం స్వాధీనం చేసుకోవాలి!" కుమారుడి నిశ్చయానికి ప్రతాపుడు విస్తుపోతూ తన అనుచరులతో ఆరావళీ పర్వతాల లోతట్టు ప్రాంతానికి వెళ్ళిపోయాడు. అమరసింహుడు అరవైమంది మెరికలవంటి యోధులను వెంటబెట్టుకొని రెండవ ప్రక్కనుండి కొండచుట్టూ తిరిగి, ఖాన్ కంటపడకుండా, షేర్పూర్పై పడ్డాడు.

హఠాత్తుగా విచ్చుకత్తులతో కాలయముళ్ళలాగా ప్రత్యక్షమైన అమరసింహుని అనుచరులకు

**జరిగిన కథ** అక్బర్ చక్రవర్తి! అశేష సైన్యసమూహాలతో, విశేషాయుధ సంపత్తితో చిత్తోడ్ను కైవసం చేసుకోవడానికి అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు! ఈ ఆలోచనలతో సతమతమవుతూ, మనశ్శాంతి కోసం ఉదయసింహుడు రాజధానిని విడిచి అరణ్యమార్గాన అనుచరవర్గంతో ఏకలింగనాథస్వామి సన్నిధికి చేరాడు. అక్కడ 'ఓం నమశ్శివాయ!' అంటూ వినపడింది. ఆ శబ్దం వచ్చిన దిశగా వెతుక్కుంటూ వెళితే ఓ సాధువు కనిపించాడు . 'ఉదయా చిత్తోడ్ వదిలి నేను చుపించాచోట కోట నిర్మంచమని చెపుతాడు . దానికి ఉదయసింహుడి మంత్రులు అది పిచ్చి ఆలోచన అంటారు .కాని ఉదయ సింహుడి కొడుకు మాత్రం తండ్రి ఆజ్ఞ పాటించలంటాడు. అక్బర్ అనుమతితో బైరాంఖాన్ తన కరకు కరవాలంతో హేమూ శిరమును ఒక దెబ్బతో తెగనరికాడు .చిత్తోడ్ అక్బర్ వశంఅయ్యింది . అగ్ర కోటకి ఇరు వైపులా జయమల్, పత్తా విగ్రహాలను నిలిపాడు అక్బర్ .చిత్తోడ్ మొత్తం శ్మశానంలా మారిపోయింది.దానితో దిగులుతో మంచం ఎక్కాడు ఉదయ సింహుడు .చిన్నరాణి తనకొడుకు జగమ్మల్లుడికి పట్టాభిషేకం చెయ్యమంటుంది .మాట ఇచ్చి మరణిస్తాడు ఉదయ సింహుడు. కాని అక్కడి సర్దారులు అందుకు ఒప్పుకోరు . రాణాప్రతపుడికే పట్టం కడతారు .దానితో జగమల్లుడు పగ బడతాడు .రాజ మాన్సింగ్ షోలాపూర్ జయిస్తాడు .మాన్సింగ్ను రాణాప్రత్జాప్ అవమానిస్తాడు . తగిన గుణ పాఠం చెప్పాలని అక్బర్ అనుకుంటాడు .మాన్ సింగ్ ను సర్వ సైన్యా ధ్యక్షుడిగా నియమించి రణ ప్రతాప్ మీదకు యుద్ధానికి పంపుతాడు అక్బర్ .రాజా రాం తన కొడుకు శాలివాహన్ తో యూద్దనికి వస్తాడు .రాజా జగన్నాధ్ వెన్నుపోటుతో దాందాస్ మరణిస్తాడు రాణాప్రతాప్ రామ్ప్రసాద్ అనే ఏనుగు ను మొఘలుల మీదకు పంపిస్తాడు. దాన్ని వాళ్ళు స్వాధీనం చేసుకుంటారు . ప్రతాప్ మాన్సిన్హ తో తల పడతాడు . మొఘలుల సైన్యం ఎక్కువగా ఉండటం వల్ల ప్రతాప్ కు గాయాలవుతాయి.ఝులా ప్రతాప్ సుర్యధ్వాజం తీసుకుని పారిపోతాడు .ప్రతాప్ పరిపోతున్నాడని అతని వెంటపడి అతన్ని హతమారుస్తారు మొఘలులు.గాయపడ్డ ప్రతాప్ ణి అతన్ని గుర్రం చేతక్ దూరంగా రహస్య ప్రదేశానికి తీసుకు వెళుతుంది

చూచి షేరూర్ అంతఃపుర పరిరక్షకుల పై ప్రాణాలు పైనే పోయాయి. గొర్రెమాంసాలనూ, బర్రె మాంసాలనూ ప్రక్కలు పగిలేటట్లు తిని, పీకలమొయ్యా సారాయి, తాగి మత్తుకళ్ళతో ఉన్న తురుష్కవీరులు లేచి ఆయుధాలను తీసే లోపు వారిని నిలువునా చీల్చి రసపుత్రవీరులు యమలోకానికి పంపారు

★★★

అంతఃపురంలో కల్లోలం చెలరేగింది. ఖాన్ఖానాన్ ఏడుగురు భార్యలూ, ఇరవై ముగ్గురు కూతుళ్ళూ గోలుగోలున ఏడవసాగారు!

అమరసింహుడు అంతఃపురంలో ప్రవేశించాడు. అతణ్ణిచూచి ఆడవాళ్లు గడగడా వణికారు. బురఖాలు సరిచేసుకొని శోకరాగాలు తీశారు.

అమరసింహుడికి మొఘల్ సైనికుల దుష్కృత్యాలు గుర్తుకు వచ్చాయి.

యుద్ధసమయంలో దొరికిన స్త్రీలను తురుష్కులు హీనాతిహీనంగా చూశారు! తల్లీకూతుళ్ళను కలిపి ఒకడే తన జనానాలో చేర్చుకుంటాడు! వావి వరుస లేకుండా లభించిన స్త్రీలనందర్నీ వందలసంఖ్యలో పెళ్ళిచేసుకుంటారు. వారి చేతిలో దొరికి నరకం అనుభవించటంకంటే అగ్నికి ఆహుతి అవడం మేలని వేలాది రసపుత్ర కాంతలు 'జోహారు' పేరుతో అగ్నికి ఆహుతి అయ్యారు.

అమరసింహుడు పళ్ళు పటపట కొరికాడు.

కత్తిమొనతో ఒక స్త్రీ ముఖంపై ఉన్న బురఖాను తొలగించాడు. ఆమె దివ్య సౌందర్యం అమరసింహుణ్ణి ఆశ్చర్యచకితుణ్ణి గావించింది. ఎవరో అన్నారు –

"ఈమె ఖాన్ చిన్న భార్య!"

"మొత్తాన్ని కట్టగట్టి ఈడ్చుకొని రండి!" అమరసింహుడు ఆజ్ఞాపించాడు.

రాజసౌధంలో లభించిన అమూల్యసంపదలను, ధాన్యాన్ని బండ్లకెత్తించి, అమర సింహుడు అంతఃపుర జనాన్ని బంధించి తన వెంటపెట్టుకుని ఆరావళీ కొండల్లోకి ప్రవేశించాడు.

మీర్జా అబ్దుల్ రహీంఖాన్ ధోలానా కొండల్లో ప్రతి రాయినీ తిరగేసి వెతికినా రాణా జాడ కనబడక, అలసిపోయి, నీరసంతో షేర్పూర్ తిరిగి వచ్చాడు. వస్తే ఏముంది? పాడుబడిపోయిన రాజమహల్ని గాంచి బావురుమన్నాడు! కొన ఊపిరితో ఉన్న సైనికుని ద్వారా సంగతి తెలుసుకొని, భార్యాపిల్లలను రక్షింపమని నిద్రాహారాలు మాని అల్లాని ప్రార్థింపసాగాడు!

తమకు హిందుస్త్రీలు దొరికినప్పుడు ఏం చేస్తారో అతడికి గుర్తుకువచ్చినప్పుడల్లా భయంతో ఒళ్ళంతా చెమటతో తడిసిపోతోంది! తన జనానాని గూడా ఆ రాణా ప్రతాపుడూ, అతడి కొడుకూ కలసి పంచుకొని పెళ్ళిచేసుకుంటారేమో? ఆ రాణా ఎక్కడున్నాడని. వెతుకుతాడు! ఎక్కడున్నాడో తెలిస్తే, అతడి కాళ్ళు పట్టుకుని అయినా తన కూతుళ్ళనూ, పెళ్ళాలనూ దక్కించుకుంటాడు! ప్రతాపుణ్ణి పట్టుకొనే మాట అటుంచి, ముందు తన వాళ్ళను విడిపించుకునే మార్గం చూడాలి!.

క్షణమొక యుగంగా షేర్పూర్లో మీర్జా గడపసాగాడు!

అమరసింహుడు విజయగర్వంతో షేర్పూర్నుండి ఆరావళీ కొండల్లోని తండ్రిని చేరుకున్నాడు.

"నాన్నగారూ! అక్బర్ సేనాపతి ఖానికి తగిన బుద్ధి చెప్పాను! ఇక జన్మజన్మలకీ తురుష్కులు మనపైకి దండెత్తకుండా చేసుకువచ్చాను!"

ప్రతాప్ కుమారుని ప్రగల్భాలకు కొంచెం ఆశ్చర్యపడుతూ "ఏం చేసుకువచ్చావు?" అని ప్రశ్నించాడు.

"షేర్పూర్లో ఉన్న ధాన్యాన్నీ, సంపదనూ మొత్తం తెచ్చాను! వాటికి కాపలా వున్న వారిని యమపురికి పంపాను! అంతేగాదు! అంతఃపురంలో దొరికిన వాళ్ళందర్నీ కట్టగట్టి తెచ్చాను!"

ఈ చివరి మాటలు వినగానే ప్రతాపుడు చలించిపోయాడు. కూర్చున్నచోట నుండి లేచి కుమారుని వెనుక అల్లంతదూరాన ఉన్నవారిని చూశాడు. ఖాన్ అంతఃపుర కాంతలు మూగగా రోదిస్తూ కంటబడ్డారు. "అమరసింహా!" ప్రతాప్ గర్జించాడు. తండ్రి గొంతులో ఇంత కాఠిన్యాన్ని విని ఎరుగని అమరుడు ఉలిక్కిపడ్డాడు.

"నాన్నగారూ!"

"ఏమిటి నీవు చేసిన పని? ఎందుకు చేశావీపని?"

(ఇంకా ఉంది )

# ఇదేనా జీవితం

ఎం .వీరేశ్వరరావు

తూనీగల బాల్యాన్ని
కలువల పువ్వోడి ని
తొలి చినుకుల గంధాన్ని
వదిలి
మనసును
మార్కుల వధ్యశిల వైపు
తరిమి తరిమి
గులాబి రేకుల
యవ్వనాన్ని చిదిమి
ర్యాంకుల రంకెలతో
పరుగులు తీసి తీసి
మోహతీరాల్ని ఉరి తీసి
సుఖం భవిష్యత్తులో అని
భ్రమించి

వర్తమానం సమస్యల శిలవయినపుడు,
పొరుగు తో పోల్చుకుంటూ
కష్టాలను కొల్చుకుంటూ
నష్టాలకు ఓర్చుకుంటూ,
కాలం కరిగి
దారా పుత్రులు త్యాగాల బాట లో
సాగిపోయినపుడు
జీవన సంధ్య
జ్ఞాపకాల వితర్ది!
సంతోషమంటే
పార్కులో కూర్చున్న నాకు
భుజం మీద వాలిన
సీతాకోక చిలుక
గీతా బోధ చేస్తుంది.!

# సముద్రమే తలవంచింది



ఆమె వయసు 51 ఏళ్లు.. సగం జీవితాన్ని అనుభవించిన ఆమె.. తన అర్ధ దశాబ్దపు జీవితంలో ఎదుర్కొన్న ఆటుపోట్లు ఎన్నో. రచయిత, నిర్మాత, క్రియేటివ్ డైరెక్టర్‌గా విజయాలతో పాటుగా ఓటములను కూడా ఎదుర్కొన్నారు. పదేళ్ల పాటు విజయవంతంగా నడిపించిన కెరీర్ అనుకోని ఇబ్బందులకు గురైంది. నష్టాలు వచ్చిపడ్డాయి. దీంతో ఏం చేయాలో తోచలేదు. పదేళ్ల కెరీర్‌లో విజయాలను వ్యసనంగా మార్చుకున్న ఆమెను పరాజయాలు కుంగదీశాయి. నష్టాలతో మానసికంగా కుంగిపోయిన ఆమె డిప్రెషన్‌లోకి వెళ్లిపోయారు. ఆ మానసిక ఒత్తిడి నుంచి బయటపడేందుకు సన్నిహితుల సూచన మేరకు ఈత నేర్చుకోవటం మొదలెట్టారు. అప్పుడామె ఊహించలేదు ఆ ఈతే.. తన తలరాతను మార్చుతుందని.. ఆ నిర్ణయమే తనకు అనుకోని గుర్తింపును తెచ్చిపెడుతుందని.. ఆమే స్విమ్మర్ గోలీ శ్యామల.

50 ఏళ్ల వయసులో సముద్రాలను అలవోకగా ఈదుతూ సాహసోపేత మహిళా స్విమ్మర్‌గా పేరు తెచ్చుకున్న గోలి శ్యామల.. మరో రికార్డు సాధించారు. విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు సముద్రాన్ని ఈదుతూ గోలి శ్యామల మరో ఘనత సొంతం చేసుకున్నారు. మొత్తం 150 కిలోమీటర్ల మేర దూరాన్ని సముద్రంలో ఈదుతూ వచ్చారు శ్యామల. గతేడాది డిసెంబర్ 28న విశాఖపట్నం ఆర్కే బీచ్ నుంచి ప్రారంభించిన ఈత.. 2025 జనవరి మూడో తేదీతో పూర్తైంది. రోజుకు 30 కిలోమీటర్లు లక్ష్యంగా పెట్టుకుని గోలీ శ్యామల ఈ రికార్డును పూర్తి చేశారు. విశాఖపట్నం నుంచి కాకినాడ వరకు సముద్రంలో 150 కిలోమీటర్లు ఈతకొడుతూ కాకినాడ రూరల్ సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌కు చేరుకున్న గోలి శ్యామలకు పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప, కాకినాడ మునిసిపల్ కమిషనర్ భావన ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.

సామర్లకోటకు చెందిన శ్యామల హైదరాబాదులో స్థిరపడ్డారు. వ్యాపారంలో నష్టాలు రావటంతో డిప్రెషన్‌లోకి వెళ్లిన సమయంలో.. దాని నుంచి బయటపడేందుకు ఈత నేర్చుకున్నారు. తాజా రికార్డుతో జీవితంలో ఏదైనా సాధించాలంటే వయసుతో పనిలేదని నిరూపించారు గోలి శ్యామల. ఈమె గతంలో తనకు 47 ఏళ్ల వయసు ఉన్నప్పుడు శ్రీలంక నుంచి రామసేతు వరకు సముద్రాన్ని ఈది రికార్డులకు ఎక్కారు. గతేడాది మార్చిలో పాక్ జలసంధి 30 కి.మీ దూరాన్ని 13 గంటల 43 నిమిషాల్లో గోలి శ్యామల ఈదేశారు. అలాగే కాటలినా ఛానల్‌ను 10 గంటల 4 నిమిషాల 45 సెకన్లలో ఈతకొట్టి మరో రికార్డు సాధించారు. తాజాగా విశాఖ నుంచి కాకినాడకు 150 కిలోమీటర్లు సముద్రంలో ఈది రికార్డులకు ఎక్కారు

సీరియల్




ఈదర శ్రీనివాస రెడ్డి

# గర్భ శ్లోకం

షూటింగ్ స్పాట్ లో అరెస్టు చేస్తే, కథ అంతా అందరికీ తెలిసి పోతుందని, ఉషను. ఇంటి దగ్గర అరెస్టు చెయ్యటానికి నిర్ణయించుకున్నాడు వివేక్

మఫ్టి లో వున్న తన వాళ్ళందరినీ వెళ్ళమని సైగచేసి, తను మాత్రం ఉషను వెంబడించటానికి అక్కడే బయట వేచి ఉన్నాడు

షూటింగ్ అయిపోయినట్లు అందరు బయటకు వస్తున్నారు.

వాళ్ళను చూసి పక్కకు జరిగి ఉషకోసం ఎదురు చూడ సాగాడు.

ఉష కూడా తన అసిస్టెంట్లతో బయట కొచ్చి నిలబడింది, కారుకోసం ఎదురు చూస్తూ .ఉష షూటింగ్ మొదలు పెట్టిన దగ్గర నుంచి , షూటింగ్ స్పాట్ లో కొత్త వ్యక్తులు ఉన్నట్లు గమనించింది ఓ కంట . ఇప్పుడు వివేక్ తన ను ఫాలో అవుతున్నట్టు గ్రహించింది

## జరిగిన కథ

ఓ గుర్తు తెలియని మహిళ , పోలీసులు వెంబడిస్తుంటే తన బిడ్డతో సహా కృష్ణా నదిలోకి దూకుతుంది .ప్రముఖ హీరోయిన్ సుస్మిత హత్యకు గురవుతుంది .డి సి పి శ్రీనివాస రావు కేసు టేక్ అప్ చేస్తాడు .సుస్మితను పెళ్లి చేసుకోమని హీరో నవీన్ బ్లాక్మెయిల్ చేస్తుంటాడు .జూనియర్ ఆర్టిస్ట్ కాంతం తన కూతురు సుస్మితని ఇండస్ట్రిలో పెద్ద స్టార్ని చెయ్యాలని ప్రయత్నిస్తుంది.డి . సి పి మళ్ళీ ఒకసారి హత్యా జరిగిన ఇంట్లో వాళ్ళఅందిరిని ప్రశ్నిస్తాడు . ఊరి శివార్లలో ఎవరిదో శవం ఉన్నాదని తెలిసి అక్కడకు వెళతాడు డి .సి .పి.అక్కడ శవం పక్కన పోలీసులు పెట్టుకునే స్టార్ పడి ఉంటుంది. సుస్మితను పెళ్లి చేసుకోవటానికి నవీన్ ఇష్టపడకపోతే సి .ఐ. అంబుజం ఒప్పిస్తాడు. ఎంత ప్రయత్నించినా ఒక్క సాక్ష్యం కుడా సేకరించలేక పోవటంతో సుస్మిత నటించిన సినిమాల్లో పనిచేసిన వాళ్ళను ఇంటరాగేట్చెయ్యాలని నిర్ణయించుకుంటారు. తీరా వాహిని స్టూడియో కి వివేక్ వెళ్లేసరికి డైరెక్టర్ అనిల్ కుమార్ తన కారవాన్ లో చచ్చిపడి ఉంటాడు . డి.సి. పి తన బృందం తో అక్కడి కెళ్ళి దర్యాప్తు చేస్తే అనిల్ ని చంపింది కుడా ఒక ఆడదే అని తెలుస్తుంది.ఉష మీద అనుమానం తో ఆమె ఫోటో తో పోల్చి చూస్తాడు వివేక్ .సుస్మిత వేణు అవుట్ డోర్ షూటింగ్ కి వెళతారు .వాళ్ళతో పాటు రౌడి శంకర్ కుడా వాళ్ళను అనుసరిస్తాడు .సుస్మిత వేణు గుడిలో ఎవ్వరికి తెలియకుండ పెళ్లి చేసుకుంటారు . సరగోసి ద్వారా బిడ్డని కనాలని నిర్ణయించుకుంటారు. సుస్మిత వేణు దగ్గరవుతున్నాడని అతనికి వేరే పెళ్లి చెయ్యాలని ఆలోచిస్తాడు అనిల్ . విషయం తెలిసిన వేణు వేరొక అమ్మాయిని పెళ్లి చేసుకుంటాడు . రౌడి షీటర్ శంకర్ కుడా హత్యకు గురౌతాడు .దానితో భయపడిన సి ఐ అంబుజం నిజాన్ని పోలిసులముందు ఒప్పుకుంటూ జరిగింది చెబుతాడు హంతకురాలు పట్టుబిడిందని పోలీసులు ప్రకటన ఇస్తారు . భార్గవి కో కోసం వల పన్నుతాడు వివేక్

## ఇక చదవండి

'ఇంతల్ కారు రావటంతో ఎక్కి కూర్చుంది . వివేక్ కూడా తన మోటరు బైక్ తీసి రెడి అయ్యడు ఆమెను అనుసరించటానికి

ఇదంతా భారగావి గమనిస్తున్న విషయం వాళ్ళిద్దరికీ తెలియదు .

★★★

" ఏమి అక్క ఇంకా ఇక్కడే నిలబడ్డావు ... నా క్కోసం వచ్చావా ... నీ పని ఏమయ్యింది "

" థాంక్ యూ తమ్ముడు .నువ్ చేసిన సహాయం మర్చి పోలేను .."అంటూ లైట్ బాయ్ కి కృతజ్ఞతలు తెలిపింది భార్గవి

" ఎందుకు అక్క అంతా మాట, అయినా నువ్వు అనుకున్నది నేరవేరిందా లేదా '

" లేదు .. అంది ముక్త సరిగా .."

" అదేమిటి అక్క పక్కగా ప్లాన్ చేసావు కదా "

" ఒకోసారి అంతే తమ్ముడు ఏమి చేస్తాం , అంతా ఖర్మ ...నా ఖర్మ బాగుంటే ఇలా ఒక్కదాన్నే పగ ప్రతీకారాలతో తిరిగేదన్నా .." అంటూ కన్నీళ్లు పెట్టుకుంది

" ఊరుకో అక్క ..' అంటూ ఓదార్చాడు

" అది సరే కాని నాకు ఇంకో సహాయం చేస్తావా "

"చెప్పు అక్క ఏమిచేయ్యమంటావ్.."ఎలాగైనా భార్గావికి సహాయపడాలని నిర్ణయించుకున్నాడు

" " ఉష ఎక్కడ ఉంటుందో కాస్త కనుక్కుని చెప్పగలవా .."

"ఒకే అక్కా అదెంత పని .. ఇప్పుడే కనుక్కుని వస్తాను ఉండు
' అంటూ స్టూడియో లోపలి వెళ్ళాడు

క్షణాల్లో తిరిగి వచ్చి ఇదిగో అక్కా అడ్రస్ ..." భార్గవి చేతికి అడ్రస్ ఇస్తూ ," నన్ను రమ్మంటావా అక్కా .." అన్నాడు

" వద్దు తమ్ముడు, నిన్ను కుడా ఇందులో ఇరికిన్చాలేను ... నేనంటావా ఇక ఎక్కల్సింది ఉరికంబమే .."అంటూ నిట్టూర్చింది

" అంత మాట అనకు అక్క ..దేవుడున్నాడు .."

" హు ..దేవుడు ..దేవుడు ఉంటె నాకింత అన్యాయం జరిగెదా?..సరే నే వస్తా అంటూ అక్కడనుంచి కదిలింది

★★★

" కారు వెనకాలే వివేక్ అనుసరించాతాన్ని ఉష ఓ కంట చూస్తూనే ఉంది .

ఎలాగైనా వివేక్ ను ఏమార్చి ... ఐ ఉరి నుంచి చేక్కయ్యాలని ఆలోచనలో పడింది

" డ్రైవర్ .. నేను చెప్పేంత వరకు ఎక్కడా ఆపకు ...." డ్రైవర్ కు ఆదేశాలు ఇచ్చింది

" ఎమయ్యింది మేడం " తన అసిస్తంట్లు అడిగారు ...

" చెపుతాను ..'
(ఇంకా ఉంది )

# వైరల్



నెల ఖర్చులకు రూ.6,16,000లను భరణం ఇవ్వాలా ?

కర్ణాటకలో ఓ కోర్టులో విడాకుల కేసు విచారణ సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఓ మహిళ తన భర్త నుండి నెల ఖర్చులకు రూ.6,16,000లను భరణం కింద ఇవ్వాలని డిమాండ్ చేసింది. దీంతో కర్ణాటక హై కోర్టు న్యాయమూర్తి దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ కేసు విచారణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతుంది


రాధా మునుకుంట్ల అనే మహిళ తన భర్త నుంచి విడాకులు కోరుతూ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కేసు విచారణలో భాగంగా ఆగస్టు 20న తన ఖర్చుల వివరాలను కోర్టుకు సమర్పించారు. దీంతో ఆమె తన భర్త నరసింహం నుంచి నెలవారి మెయింటెన్స్ కోసం రూ.50 వేలు పొందాలని గతంలో బెంగళూరు ఫ్యామిలీ కోర్టు ఆదేశించింది. తనకు ఇవ్వాల్సిన భరణం పెంచాలని కోరుతూ ఆమె కర్ణాటక హైకోర్టును ఆశ్రయించింది.


ఇంట్లో తిండి ఖర్చులకి నెలకు రూ.60 వేలు,షూస్, బట్టలు, బ్యాంగిల్స్ మొదలైన అవసరాల కోసం నెలకు 15వేల రూపాయలు, నెలవారి తిండి ఖర్చులకు రూ.60 వేలు అవసరమని మహిళా తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.

విడాకుల కేసులో విచారణలో భాగంగా నెలకు రూ.6,16,000 అవసరమని మహిళా తరపు న్యాయవాది వాదన విన్న తర్వాత, జడ్జి ఆగ్రం వ్యక్తం చేశారు. ఎవరైనా నెలకు ఇంత ఖర్చు చేస్తారా అని ప్రశ్నించారు. ఒంటరి మహిళా ఖర్చు చేస్తుందా? ఖర్చు చేయాలనుకుంటే ఆమెనే సంపాదించుకోమని చెప్పారు. కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ ఇది కోర్టు ప్రక్రియను దోపిడి చేయడమేనని చెప్పారు.ఎవరైనా ఎంత ఖర్చు చేస్తారా? ఆమెనే సంపాదించుకోమని చెప్పండి! అంటూ న్యాయమూర్తి గట్టిగా హెచ్చరించారు . ఇంతకి న్యాయమూర్తి గారు కుడా ఓ మహిళే సుమా

# నాలుగో కోతి

## అపరిచితులు






డా. మణికంఠ M.D

సినిమాను సినిమాగా చూస్తే ఎవ్వరికి ఇబ్బంది లేదు .కాని వెర్రి అభిమానం తో అరాచక శక్తులుగా మారితేనే ఇబ్బంది . ఇవాళ సినిమా హీరోలకు అభిమానులం అని చెప్పుంటూ తిరిగే వాళ్ళను చూసి సమాజం లో అందరు చీదరించుకున్నున్నారు . ఆఖరికి ఆ నిర్మాతలు, హీరోలు కూడా ఈ అభిమానుల ఆగడాలను తప్పు పట్టే పరిస్థితి వచ్చింది. ఇటువంటి వారిని సాంస్కృతిక తీవ్రవాదులని చెప్పుకోవచ్చు . సినిమా వీరాభిమానులనే వాళ్ళు  ఎవరి ఇంట్లో వారు ఎగరి గోల చేస్తే ఎవ్వరికి ఇబ్బంది ఉండదు కాని , బయటకు వచ్చ సామాన్య జనానికి ఇబ్బంది కలిగేటట్లు వ్యవహరిస్తే నే అందరికి ఇబ్బంది . అర్ధరాత్రి పుటా నడి రోడ్డు పై హీరోల జన్మదిన వేడుకలు నిర్వహించటం దగ్గర నుంచి , సినిమా విడుదల రోజు పెద్ద స్పీకర్లు పెట్టి గోల గోలగా అరుస్తూ ,టపాకాయలు కాలుస్తూ సామాన్య జనాన్ని ఇబ్బందులకు గురిచెయ్యటం ఎంతవరకు భావ్యం .ఎవడి ఇంట్లో వాళ్లు ఎగిరితే ఎవరికీ నష్టం లేదు. అయితే సినీ తీవ్రవాదానికి హద్దూపద్దూ లేకుండా పోతోంది.



# నాలుగో కోతి





ఒకప్పుడు సినీ హీరో అభిమానులన్నా , అభిమాన సంఘాలన్న ఎంతో గౌరవం ఉండేది .ఇప్పటికి ఎన్ టి ఆర్ , ఏ ఎన్ ఆర్ వంటి పాత తరం హీరోల అభిమాన సంఘాలు సమాజానికి మేలు జరిగే కార్యక్రమాలు చేపట్టి అందరి మన్ననలు పొందుతున్నాయి . కాని రాను రాను నేటి తరం హీరోల అభిమానులం అని చెప్పుకునే వాళ్ళ ఆగడాలు చూస్తుంటే ఎవ్వరికైనా కోపం రాకుండా ఉండదు .సినిమా అభిమానానికి కుల, రాజకీయ అభిమానాలు తీవ్ర స్థాయికి వెళ్లడంతో ముదిరిన జాడ్యం ఇది నిస్సందేహంగా! తమ కులపు హీరో సినిమాకు ఎంత అర్ధరాత్రి వెళితే అంత గొప్ప. ఎంత రేటు ఎక్కువ పెట్టి టికెట్ కొంటే అంత గొప్ప.

సినీ అభిమానంలో యాభై శాతం కులం ప్రభావం అయితే, మిగిలినది ఐడెంటిటీ క్రైసిస్.




నేను ఇదీ అని చెప్పుకోవడం మనిషికి ఇష్టం. చిన్న వయసులోనే సినిమా ప్రభావం మొదలయ్యే పరిస్తితిలో ఉంది సొసైటీ. దీంతో ముందుగా సినిమా హీరోయిజంతో మనిషి తనను తాను పోల్చుకుంటాడు. ఆ ప్రభావం నుంచి కొందరు టీనేజ్ దగ్గరకు వచ్చేసరికే బయటపడతారు. మరి కొందరు ఆ కూపంలోనే మిగిలిపోయి, తాము ఎప్పటికీ హీరోలం కాలేమని గ్రహించి, ఆ హీరోలకు అభిమానులం అని చెప్పుకోవడంతో తృప్తి పడతారు.

కాని దురదృష్టం ఏమిటంటే , వీరు ఇంతలా ఆరాధించే హీరోలు కూడా వీరిని తమ సినిమాకు తెగే టికెట్లుగా చూస్తారు తప్ప వీరికి పూచిక పుల్ల విలువ ఉండదు. వీరు అభిమానంతో విగ్రవీగాల్సిందే కానీ, ఏ హీరో కూడా తమ అభిమానులను పట్టించుకోడు. వీరు తమ ఆస్తులను అమ్ముకుని హీరో పేరిట అన్నదానాలు చేయాల్సిందే కానీ, ఏ హీరో కూడా వీరిని పిలిచి

# నాలుగో కోతి

ఒక పూట అన్నం పెట్టడు. ఇవన్నీ ఎవరికీ తెలియనవి కావు. అయితే.. అన్నీ తెలిసినా, అమెరికాలో కూడా సిని హీరో బొమ్మలతో ర్యాలీలు తీసే దౌర్భాగ్యపు పరిస్థితుల్లో ఉన్నారు తెలుగు జనం!

సినీవీరాభిమానంతో ఊగిపోయే యువత పరిస్థితి ఏమిటో .. వారు థియేటర్లపై రాళ్లేసినా, ఆస్తులు అమ్ముకుని టికెట్లను కొన్నా వారి బతుకు చెడినా, పోలీసులతో తన్నులు తిన్నా.. వారిని రక్షించేందుకు ఎవ్వరూ రారని సినిమాల్లోనే చూపించారు! అయితే తెలుగునాట ఈ పరిస్థితి ఇప్పుడప్పుడే సద్దుమణిగే పరిస్థితి లేదు! రీరిలీజ్ లకు వెళ్లి స్క్రీన్ లకు అగ్గి పెట్టడం, సీట్లను కోసేయడం, థియేటర్లో మంటలు వేయడం దగ్గర ఉంది పరిస్థితి. ఈ ఉన్మాదం ఇంతకింతకూ వెళ్లడమే కానీ, అదుపులోకి వచ్చే పరిస్థితి మాత్రం కనుచూపుమేరలో లేదు. బ్యానర్లు కట్టబోతూ, కటౌట్లు పెట్టబోతూ కరెంట్ తీగలు తాకి చనిపోయిన వీరాభిమానులు ఎంతో మంది ఉన్నారు. వారందరి గురించి ఏ స్టార్ హీరో కూడా పట్టించుకున్న దాఖలాలు లేవు. మహా అంటే సంతాపం వ్యక్తం చేస్తే ఒక పత్రికా ప్రకటన! అదే వీరాభిమానానికి దక్కే బహుమానం!

జీవితంలో ఉన్న ఎంతో నైరాశ్యం వీరిని సినీ ఉన్మాదులుగా,అపరిచితులుగా మార్చవచ్చు. ఇంట్లో తాము పరిష్కరించలేని సమస్యలు ఎన్నో ఉన్నా, తమ అవసరం ఎంత ఉన్నా.. వాటిన్నింటినీ మరిపించేందుకు సినీ అభిమానమే పరిష్కారం అవుతుంది. ఈ రకమైన ఎస్కేపిజంతో బతికేయడానికి ఈ సినీ అభిమాన ముసుగును ధరించడం జరుగుతూ ఉండవచ్చు. ఇది ఇండియాలో అంతటా ఉండే స్థితే, అయితే



తెలుగునాట కులం కూడా తోడయ్యింది చాలా కాలం నుంచి. దీంతో ఈ రుద్దుడు మరింత ఎక్కువ అయ్యి, ఇప్పుడు పీక్స్ కు చేరింది. ఆఖరికి అభిమానుల మందను సినిమా హీరోలు, నిర్మాతలు కూడా అసహ్యించుకుంటున్నారు.మీరెక్కడి తలనొప్పిరా మాకు అని వారు మొత్తుకుంటున్నారు.

ఇటివల ఒక హీరో సిఇమ విడుదల సమయం లో జరిగిన తొక్కిసలాటలో ఓ నిండు ప్రాణం పోయింది . ఆ హీరో చివరకు జైలుకు వెళ్ళే పరిస్తి దాపురించింది . మరో హీరో అభిమాని కాన్సెర్తో ఆసుపత్రిలో చేరితే , ఆ హీరో ఆర్థిక సహాయం చేస్తే ఆ డబ్బు అవసరాలకు ,అప్పులు తీర్చుకోటానికి వాడుకుని చివరకు ఎటువంటి సాయం అందలేదని ప్రకటించటం చూస్తుంటే అభిమానులనే వాళ్ళు చివరకు హీరోలను బ్లాక్ మెయిల్ కుడా చేసే స్థితికి దిగాజారుతున్నారని అర్థం చేసుకోవాలి .అందుకనే అభిమానులం అని చెప్పుకే ఈ అపరిచితులను నేటి హీరోలు దూరం పెడుతుండటం లో ఏ తప్పు లేదు .

★★★

నెట్టింటి రామాయణం

# "పేదింటి దేవతలు "



ఈ. సాయి అలేఖ్య

పూర్తిగా తెల్లవారక ముందే కాలింగ్ బెల్ మోగటంలో," ఎవరై వుంటారా?" అని మనసులో అనుకుంటూ నిద్ర కళ్ళతోనే లేచి వెళ్ళి తలుపులు తెరిచాను.

ఎదురుగా పవి మనిషి యాదమ్మ.

యాదమ్మ ఏరోజూ ఇంత పొద్దుపోదున్నే వచ్చిన దాఖలా ఏనాడూ లేదు. బాగాపొద్దెక్కిన తరువాతే వచ్చేది పనికి.సిటీ లో పని మనుషులు దొరకటమే కష్టం.పైపెచ్చు నమ్మకంగా పన్నిచేసేవాళ్ళు అస్సలు దొరకకర్. అందుకనే యాదమ్మ ఆలస్యంగా వచ్చినా భరిస్తోంది .

అటువంటిది ఈ రోజు ఇంత తొందరగా వచ్చిందేమిటా అని నాలో నేను ప్రశ్నించుకుంటూ వుండగానే

"అమ్మగారు... " అని తనే పలకరించింది

## సెటైర్



# నెట్టింటి

'ఏం యాదమ్మా. ఇంత తొందరగా వచ్చావు.. ఏమైంది' అంటూ అడిగాను..
'అమ్మగారు లక్షిందేవమ్మ అమ్మగారు ఎలా ఉంటాది " అంటూ అడిగింది నా ప్రశ్నకు సమాధానం చెప్పకుండా

"ఏ లక్షిందేవమ్మ... ఆవిడెవరు "అన్నా అర్ధంకాక
'అదేనమ్మ ఎంకన్న సామి ఇంటావిడ లక్షిందేవి"
'ఓ లక్ష్మీదేవా... ఇంతకి ఆవిడతో నీకు పనేమిటి " అడిగాను అనుమానంగా

'అట్టాగంటారేమిటి అమ్మ గారు, రాత్రి మాఇంటి కొచ్చింది" తడుముకోకుండా జవాబిచ్చింది.
'మీ ఇంటికా "కాస్త అసుయపడుతూ అన్నాను
'ఇంటికంటే, అదేనమ్మా కలలోకొచ్చింది..!"

"చంపావుపో ...." ఊపిరిపీల్చు కుంటూ అన్నాను, "ఇంతకీ కలలోకి వచ్చి ఏమంది.. 'నవ్వుతూ అడిగాను మళ్ళీ

"ఆవిడ ఏమంటుంది అమ్మగోరు,నేనే అసలు నువ్వు లక్షిం దేవని నమ్మకం ఏమిటి అని 'అడిగాను

అయ్యో అయ్యో... అమ్మవారిని అలా అడిగావా?"

"అవునమ్మ వచ్చింది లక్ష్మీ దేవని గ్యారంటి ఏమిటి "

"గ్యారంటి అంటే.. ఒంటినిండా నగలు.. తలమీద బంగారు కిరీటం... చేతిలో బంగారుకలశం...! "





నా మాటలు పూర్తికాకుండానే 'ఆ అద్గది , అదికదా లక్షిం దేవి అంటే.. అందుకె నాకు అనుమానం వచ్చింది. ఆ వచ్చినావిడకి అవేవి లేకపోగా ..చివరికి పట్టు చీరకూడా లేదు. ఓ సాదాసీదా చీరలో చేతికి రెండుగాజులు, మెడలో ఓ సన్నని గొలుసు వేసుకుని వచ్చింది . "

"అలా వచ్చిందా.. నేనెప్పుడూ లక్ష్మి దేవిని అలా చూడలేదే? కాస్త అనుమానంగా అన్నాను

"'నాను అదేఅన్నాను . దానికి ఆవిడ ఏమందో తెలుసా ?"

""ఏమంది.." .."
'నేను లక్ష్మి దేవినే.. కాకపోతే మీ పేదవాళ్ళ కోసం బీదలక్ష్మి అవతారంలో వచ్చాను అని అన్నది అమ్మగారు" అని చెప్పింది యాదమ్మ అమాయకంగా

బీద లక్ష్మి.నా .. గజలక్ష్మి. ధనలక్ష్మి, విజయలక్ష్మి, ఇలా అష్ట లక్ష్ముల పేర్లు తెలుసుకాని, ఈ బీద లక్ష్మి పేరు నేను ఎప్పుడు వినలే.దే.'"

" నేను అదే అడిగానమ్మ,.. దానికి ఆవిడ కోపం చేసుకుని మాయం అయి పోయింది.. దాంతో నాకు మెలుకువ వచ్చి .. పరిగెత్తుకుంటు మీదగ్గరకొచ్చాను' జరిగింది చెప్పింది యాదమ్మ

# నెట్టింటి రామాయణం

" మాయం అయిపోయిందా.. కోపం వచ్చిందా .. ఏమో నువ్వు ఎవర్ని చూసి ఎవరనుకున్నావో ఏమో . . సరేకాని.. ఎటూ వచ్చావుగా పని చూడు అంటూ ఇంట్లోకి అడుగుపెట్టాను.

శ్రీవారుకూడా నిద్ర లేచి నట్లు న్నారు. నాకు ఎదురు వస్తూ ," ఏమిటి పొద్దున్నే పంచాయతీ " అంటూ అడిగారు

అబ్బే పంచాయితీ ఏమి లేదు . అంటూ జరిగినది చెప్పాను

"అంతా విని అ లాగా .. " అంటూ తెలిగ్గా తీసేసారు శ్రీవారు.

'ఇంతకీ బీదలక్ష్మిఎవరండి "అని అడిగాను కుతూహలం అపుకోలేక



దానికి శ్రీవారు పెద్దగా నవ్వుతు" పేద వాళ్ళ కోసం అవతరించిన లక్ష్మి దేవి"అన్నారు.

అదేమిటండీ డబ్బున్న వాళ్ళకో లక్ష్మీదేవి, పేద వాళ్ళకో లక్ష్మి దేవి వుంటుందా?"

" ఎందుకు వుండ కూడదు . తెలంగాణ వాళ్ళకో తెలుగు తల్లి, ఆంధ్రా వాళ్ళకో తెలుగు తల్లి లేదా? అలాగే.

నాకు ఒక్షణం అర్థంకాక బుర్ర గోక్కున్నాను

'మళ్లీ శ్రీవారే," తెలంగాణా దొరలకో తెలుగు తల్లి, సామాన్యలకో తెలుగు తల్లి వుంది కదా? అలాగే ఇది కూడా

అప్పటికి గాని నాకు వెలగ లేదు .

"మొన్న నే తెలుగు తల్లి, తలమీద కిరీటం , వంటినిండా నగలతోవుండి ధనవంతులకు మాత్రమే వరాలిచ్చేటట్లు వుందని ఆవిడ నగలు, కిరీటం-అన్నీపీకేసి ఓ సామన్య రాలిలా మన కళ్ళ ముందు వుంచారు. అందుకె బహుశా ఎందుకైనా మంచిదని లక్ష్మి దేవి కూడా మందు జాగత్తగా

అలా వచ్చింది యాదమ్మ కలలో " అంటూ చెప్పుకొచ్చారు నేను నోరు తెరిచి ఏదోఅడిగే లోపే, శ్రీవారు

నిజమే, ఈ రాజకీయ నాయకుల అజ్ఞానం కాకపోతే, దేవుళ్ళు దేవతలను అసలు ఎవరు చూసారు. ఎవరి స్థాయికి తగ్గట్టు వాళ్ళు ఊహించుకుని పూజలు చేసుకుంటారు. దేవతలు కాబట్టి గొప్పగా వుండాలని కవులు, చిత్రకారులు వాళ్ళని కిరీటాలు, భుజకీర్తులు, మెడనిండుగా నగలతో మన కళ్ళ ముందుంచారు . అంత మాత్రనికె ఆవిడేదో పేదప్రజలకు దూర మౌతుందని ఆలోచన చెయ్యటం నిజాంగాని వాళ్ళ అజ్ఞానం . ఒకవేళ నిజంగానే సాదా సీదాగా ఓ నార చీర కట్టుకుని వస్తే ఎవరు దండం కూడా పెట్టారు ఇప్పటి జనం

అప్పటికిగాని యాదమ్మకు వచ్చి కలకు అర్థం నాకు తెలియరాలేదు.

" ఏమిటి.. అలా మాట్లాడకుండా నిలుబడి పోయావ్ "అంటూ శ్రీవారి మాటలతో ఆలోచనల నుండి బయట పడ్డాను

'ఏమండి ఇంకో ప్రశ్న "
"మళ్ళి ఇంకో ప్రశ్నే.. '

# సెటైర్

'ఏమిటి ఇంత చెప్పినా అర్థం కాలేదా అన్నట్లు నా వంక చూసారు శ్రీవారు

"మన తెలుగు తల్లి లాగానే తమిళ తల్లి... మళయాళ తల్లి, కన్నడతల్లి వేరువేరుగా ఉన్నారా ? భరతమాత వుండగా, ఈ తెలుగు తల్లి మనకు అవసరమా? అంటూ అడిగాను

"'కలిసి వుందామనుకునే వాళ్ళకు ఒకటే తల్లి, విడిపోదాం అనుకునే వాళ్ళకు రాష్ట్రానికో అమ్మ, జిల్లాకో తల్లి పుట్టుకొస్తుంది... అర్థమయ్యిందా అన్నారు కాస్త కోపంగా

ఇంతలో ఆరో తరగతి చదవుతున్న మా చంటాడు. "మా 'సంభాష ణ అంతా విన్నాడో ఏమో?,

"నాన్న భరత మాత చీర ఎందుకు కట్టు కుంటుంది, మన ఉత్తర హిందుస్థాను వాళ్ళలా పంజాబీ డ్రెస్సు ఎందుకు వేసుకోదు "అంటూ అడిగాడు

మంచి ప్రశ్న వేసాడు అన్నట్టు వాడి వంక మెచ్చు కోలుగా చూసాను

"ఏమో, ముళ్ళు వాళ్ళుకు భరత మాతవేరే ఉందేమో ,అవిడ పంజాబీ వేసుకుంటుందేమో.. నాకేం తెలుగు అన్నారు ఇంకాస్త కోపంగా

"అయినా మనం భరతుడి సంతతి కదా? భరతపిత అనకుండా భరతమాత అంటారెందుకు "వాడు వాదనను పొడిగిస్తూ అడిగాడు"


ఇలా ప్రశ్నలతో గడిపేస్తావా? టిఫినా చేసేది ఏమన్న వుందా అంటూ అరిచారు శ్రీవారు

బహుశా ఆ ప్రశ్నకు జవాబు దొరక లేదేమో అందుకనిఆరుస్తున్నారని మనసులో అనుకుంటూ మౌనంగా వంట ఇంట్లోకి మారి పోయాను

★★★★

# గోపాల కృష్ణ కార్టూన్ లు

## నవ్వండి ప్లీజ్ !













# శ్రీ రంగం



వైష్ణవాలయాలలో పురాతనమైంది. శ్రీరంగం, దీనిని పెరియకోయిల్ అని కూడా అంటారు. కోయిల్ అన్న పదాన్ని ఈ దేవాలయానికే వాడతారు. 156 ఎకరాల్లో ఉన్న ఈ ఆలయంలో ఏడు ప్రాకారాలు ఉన్నాయి. అంతేకాదు 21 గోపురాలతో అంత్యంత సుందరంగా విరాజిల్లుతోంది. ఈ గుడి తమిళనాడులోని తిరుచ్చికి దగ్గర్లో కావేరీ ఉపనదుల మధ్య చిన్న దీవిలో ఉంది.

శ్రీరంగాన్ని ఇండియన్ వాటికన్ గా చెప్తారు. ప్రపంచంలోనే పూజాదికార్యక్రమాలు జరిగే అతిపెద్ద హిందూ దేవాలయం ఇదే. ఆళ్వారుల ప్రబంధాలకు, రామానుజుని శ్రీ వైష్ణవ సిద్ధాంతానికి ఈ ఆలయం ప్రసిద్ధి. శ్రీరంగ పట్టణంలో దేవాలయం లేదు. ఈ ఆలయంలోనే శ్రీరంగపట్టణం ఉంది. శ్రీరంగనాథుడు.. రంగనాయికి అమ్మవారిని పదిమంది ఆళ్వార్లు, ఆండాళ్, ఆచార్యులు సేవించి తరించారని చెప్తారు..



పురాణాల ప్రకారం ఇక్ష్వాకు మహారాజు బ్రహ్మ గురించి తపస్సు చేస్తే, బ్రహ్మ తాను ఆరాధించే శ్రీరంగనాథుని ఆ మహారాజుకు ఇస్తాడు. అప్పటి నుంచి శ్రీరాముడి వరకు ఆ పరంపర కొనసాగింది. అయితే రాముడి పట్టాభిషేకం తర్వాత విభీషణుడు రాముడి ఎడబాటును భరించలేక ప్రార్థిస్తే శ్రీరంగనాథుడిని అతడికి ఇస్తాడు శ్రీరాముడు. విభీషణుడు కావేరీ తీరానికి వచ్చే సరికి సంధ్యావందన సమయం అవుతుంది. దాంతో శ్రీరంగనాథుడిని అక్కడ ఉంచి, సంధ్యావందన చేస్తాడు విభీషణుడు. తిరిగి వచ్చే సరికి, శ్రీరంగనాథుడు అక్కడే ప్రతిష్ట అయి ఉంటాడు. విభీషణుడు బాధపడితే రాత్రివేళల్లో పూజలందుకుంటానని మాట ఇస్తాడు. గర్భాలయంలో ఉన్న విగ్రహాన్ని పెరియ పెరుమాళ్ అని, ఉత్సవ విగ్రహాన్ని నంబెరుమాళ్ అని పిలుస్తారు.

ఈ దేవాలయంలో విష్ణుమూర్తి పక్కకు తిరిగి ఆదిశేషుడిపై పడుకుని ఉంటాడు.

ఈ గుడిని పూర్తిగా ద్రవిడ శైలిలో నిర్మించారు. చోళరాజుల భక్తికి, ఆనాటి శిల్పకళకు ఈ ఆలయం గొప్ప ఉదాహరణ. ప్రధాన ద్వారం 237 అడుగుల ఎత్తులో ఉంటుంది. ఇంకా 50 దేవతా విగ్రహాలు. కోనేరు అత్యంత సుందరంగా కనువిందు చేస్తాయి. గర్భగుడి పైభాగం విమాన ఆకారంలో



ఉండటం ఈ గుడి ప్రత్యేకత. ఈ ప్రాంగణంలో థాయార్ చక్రథజవార్, ఉడయవార్, గరుడాల్వార్, ధన్వంతరి, హయగ్రీవర్... సన్నిధానాలను భక్తులు ఆనందంతో దర్శించుకుంటారు.

తూర్పున ఉన్న గోపురంలో స్వామివారిని ప్రతిష్ఠించారు. దీర్ఘచతురస్రాకారంలో ఉండే ఈ గర్భగుడి ఆలయానికి మూలస్థానం. ఎనిమిదవ శతాబ్దంలో శ్రీ రామానుజాచార్య పార్థివదేహాన్ని కూడా ఆ ప్రాంగణంలోనే భద్రపరిచారు. ఆరోగ్య కారకుడైన ధన్వంతరి ఆలయం కూడా ఇక్కడ ఉంది. గర్భగుడి ఎదురుగా బంగారు స్తంభాలు న్నాయి. వీటిని తిరుమణై త్తూణ్ అంటారు.

తమిళనాడులోని శ్రీ విల్లిపుత్తూరులో విష్ణుచిత్తులకు గోదాదేవి తులసి తోటలో దొరుకుతుంది. ఆమె ప్రతిరోజూ తులసి ఆకులతో దండలు కట్టి శ్రీకృష్ణుడిని పూజిస్తుంది. అయితే గోదాదేవి తాను కట్టిన మాలలను మొదట తానే వేసుకుని, తర్వాత పూజారులకు ఇచ్చేది. ఒకరోజు ఆ దండలకు వెంట్రుకలు ఉండటం చూస్తారు. పూజారులు. తప్పు జరిగిందని బాధపడతారు. అయితే స్వామి వాళ్లతో నాకు గోదాదేవి అలంక రించుకున్న మాలలంటేనే ఇష్టం అని చెప్పాడు. గోదాదేవి శ్రీరంగనాథుడినే పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుంటుంది.



ముప్పై రోజులపాటు తిరుప్పావై పాశురాలతో రంగనాథుడిని కీర్తిస్తుంది. రంగనాథుడే గోదాదేవి తండ్రి విష్ణుచిత్తునికి కలలో కనిపించి గోదాదేవిని పెళ్లి కూతురుగా అలంకరించి తన ఆలయానికి తీసుకరమ్మని చెప్తాడు. చివరకు గోదాదేవి ఆలయంలో స్వామివారిని అర్చిస్తూ ఆ దేవుడిలోనే అంతర్లీనమయిందని అంటారు. అందుకే ఈ ఆలయంలో గోదాదేవి, రంగనాథుల వివాహాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.



'వైజ్ఞానికంగా ఎంతో ముందున్నాం' అని చెప్పుకుంటున్న ఈ రోజుల్లో కూడా ఇంత గొప్ప ఆలయాన్ని ఎలా కట్టారో అంతుచిక్క దం లేదు. ఈ గుడిలో ఉన్న వెయ్యికాళ్ల మండపాన్ని చూడ్డానికి రెండు కళ్లూ చాలవు. ఎంతమంది శిల్పులు, ఎన్ని రోజులు, ఎలా కట్టారో..! రాళ్లను ఎలా తరలించారో..! చెప్పలేరు. ధనుర్మాసంలో ఈ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేస్తారు. ఉత్సవాలు నిర్వ హిస్తారు. ఈ నెలలోనే శ్రీరంగనాథుడిని పది లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకుంటారని స్థానికులు చెప్తారు. ఏదాదిలో 322 రోజులు ఇక్కడ ఏదో ఒక పూజాకార్యక్రమం జరుగుతూనే ఉంటుంది

★★★



కథ

# "మానవత్వపు సౌరభాలు !."

కె .వి .సుమలత

చందమామలా గుండ్రని ముఖం, చెంపకు చేరదేసి కళ్ళు, పెదవులపై చెరగని చిరునవ్వు, ముఖంలో లక్ష్మీకళ తాండవిస్తున్న రోహిణి ఫోటో సెల్ ఫోన్లో చూస్తున్న కార్తీక్ కి చూపు తిప్పుకోవాలనిపించడం లేదు.

అటుగా వచ్చిన సావిత్రి కొడుకు ఫోన్లో కోడలి ఫోటో చూస్తుండటం గమనించింది. కొత్తగా పెళ్లయినవాడు కదా విరహ వేదన అని మనసులో నవ్వుకుంది.

"ఇంకెన్ని రోజులులే! మరో వారం రోజుల్లో కోడలు కాపురానికి వచ్చేస్తుంది నాన్నా! అప్పుడు ఫోటోలో కాకుండా రోజూ ఎదురుగానే చూసుకోవచ్చు" నవ్వుతూ అన్నది సావిత్రి.

తల్లి మాటలతో స్పృహలోకి వచ్చిన కార్తీక్ సిగ్గుపడ్డాడు.

"అమ్మా! ఇంకా పడుకోకుండా బట్టలు కుడుతున్నావు. హాల్లో చాలా వేడిగా ఉంది, చెమటలు పట్టేస్తున్నాయి. ఆపేసి లోపలకు వెళ్లి పడుకో" అన్నాడు కార్తీక్.

"అందుకే ఆపేస్తున్నాను" అంటూ లేచి కుట్టిన బట్టలు అలమరలో సర్ది కారుతున్న చెమటలు తుడుచుకుంటూ బెడ్ రూమ్ లోకి వెళ్ళి ఏ సి వేసుకుని పడుకుంది సావిత్రి.

కాసేపటికి సావిత్రి ఒంటి మీద చెమటంతాపోయి, ఒళ్లంతా చల్లబడి ప్రాణానికి హాయిగా అనిపించింది. మూసుకున్న కళ్ళ వెనుక గతం మెదిలింది.

★★★★★

సావిత్రి భర్త సుందరం కొబ్బరిబొండాలు బండి మీద పెట్టుకొని ఊరంతా తిరుగుతూ వ్యాపారం చేసేవాడు. వాళ్ళ పెళ్ళైన ఏడాదిలోనే సావిత్రి గర్భం దాల్చింది. సావిత్రి చాలా బలహీనంగా ఉండటం వలన ఆరోగ్యంగా ఉండటానికి పోషకాహారం తీసుకోవాలని డాక్టర్లు చెప్పారు. ఖరీదైన మందులు కూడా వాడాలని సూచించారు. సుందరంకి భార్యంటే అమితమైన ప్రేమ. ఆమె కోసం మండే అగ్నిగోళం లాంటి ఎండలను కూడా లెక్కచేయకుండా వ్యాపారం చేసాడు. రోహిణీ కార్తె ఎండల్లో తీవ్రమైన వడదెబ్బ తగిలి బండి దగ్గరే కళ్ళుతిరిగి పడిపోయాడు. చుట్టు ప్రక్కల ఉన్న జనం గుమిగూడి గబ గబ ఆస్పత్రికి తీసుకెళ్లినా అతడు దక్కలేదు. ఆ వార్తకు సావిత్రి గుండె పగిలి పోయినా కడుపులో ఉన్న శిశువు భర్త ప్రేమకు ప్రతిరూపమని ప్రాణాలు ఉగ్గబట్టుకొని నిలబడింది. తనకు వచ్చిన కుట్టుపనినే జీవనాధారంగా మార్చుకొని కార్తీక్ కి తల్లి, తండ్రి తానే అయి పెంచింది.

కార్తీక్ డిగ్రీ పూర్తి కాగానే ఒక చిరుద్యోగిగా ఆస్పత్రిలో రిసెప్షనిస్ట్ పని చేస్తూ తల్లి కష్టంలో పాలుపంచుకున్నాడు. మంచి అబ్బాయని ఆ నోటా ఈ నోటా విన్న బంధువుల నుండి రోహిణి తల్లిదండ్రులు పిల్లను ఇస్తామని సావిత్రిని అడిగారు. పిల్ల బాగుండటంతో కానీ కట్నం ఇవ్వలేరని తెలిసినా కార్తీక్ కి కూడా అమ్మాయి నచ్చడంతో ఈడు జోడు బాగుందని పెళ్లికి ఒప్పుకుంది సావిత్రి.

కార్తిక్, రోహిణిల పెళ్లి ఫిబ్రవరి నెలలో జరిగింది. అమ్మాయిని కాపురానికి మూడవ నెల వచ్చాక మే నెలలో పంపుతామని వియ్యాల వాళ్ళంటే సరేనంది సావిత్రి.

★★★★★

కోడలితో గుస గుసగా మాట్లాడుతూ ముసి ముసి నవ్వులు నవ్వుతున్న కార్తీక్ మాటలు చిన్నగా వినిపిస్తుంటే గతం నుండి బయటకు వచ్చింది సావిత్రి.

కార్తీక్ పెళ్ళయినప్పటి నుండి ఆమె మనసులో ఒక సమస్య మెదులుతుంది. ఇప్పుడు వాళ్ళుంటున్నది సింగిల్ బెడ్ రూమ్ పోర్షన్. దానికి అద్దె ఆరు వేలు, అంటే దాదాపు కార్తీక్ కి వచ్చే పదిహేను వేల రూపాయల జీతంలో సగం దానికే పోతుంది. సావిత్రి బట్టలు కుట్టగా వచ్చిన డబ్బులు వేన్నీళ్ళకు చన్నీళ్లు

తోడయినట్లు ఇబ్బందులు లేకుండానే ఇల్లు గడుస్తుంది.

గత ఏడాది వేసవి కాలంలో సావిత్రికి ఎండ వేడి తట్టుకోలేక ఆయాసం వచ్చింది. డాక్టర్ సలహాతో కార్తీక్ వాయిదాల పద్దతిలో డబ్బులు కట్టేలా ఏ సి కొన్నాడు. అప్పటి నుండి తల్లి కొడుకులు అదే గదిలో పడుకుంటున్నారు.

'వారం రోజుల్లో కోడలు వస్తుంది. ఈ గది కోడలికి ఇచ్చి తను బయట పడుకోవాలి, ఎండలు చూస్తే భయంకరంగా ఉన్నాయి. ఇంకో ఏ సి కొనే పరిస్థితి తమది కాదు. కార్తీక్ తన మీద ప్రేమతో గదిలో పడుకోమంటాడేమో! అప్పుడు కోడలు ఏమనుకుంటుంది? అసలే కొత్తగా పెళ్లయిన జంట... వాళ్ల మధ్యలో నేనెలా పడుకుంటాను? ఏమిటి చేయడం?...' కళ్ళు మూసుకుందే కానీ ఆలోచనలతో నిద్ర రావడం లేదు సావిత్రికి.

ఫోన్ పెట్టేసి వచ్చి కార్తీక్ పడుకున్నాడు. మనసులో మెదిలే ఆలోచనలు అతడిని నిద్రపోనివ్వడం లేదు.

రోహిణి వస్తుందన్న విషయం ఎంత ఆనందాన్నిస్తుందో, ఆమె వచ్చాక పడుకోవడం విషయంలో ఏర్పడే ఇబ్బంది స్థిమితంగా ఉండనివ్వడం లేదు.

'రోహిణి రాగానే అమ్మ హాల్లో పడుకుంటాను అంటుంది. కానీ ఇంత ఉక్కపోత వాతావరణం అమ్మకు అసలు సరిపడదు. చిన్నప్పటి నుండీ నన్ను చాలా కష్టపడి పెంచింది. ఇప్పుడు తను చల్లగా, హాయిగా భార్యతో కలిసి ఏ సి లో పడుకొని, అమ్మను హాల్లో వేడిగా పడుకోమనడం అసలు నచ్చడం లేదు. పోనీ ఈ విషయం రోహిణితో చెప్తే అమ్మను, నన్ను అపార్థం చేసుకుంటుందేమో!' మనసులో బాధ పడుతున్నాడు కార్తీక్.

★★★★★

మండే వేసవిలో చల్లని వెన్నెలలా సారె తీసుకొని అత్తగారింట్లో అడుగుపెట్టింది రోహిణి. వస్తూ వస్తూ కార్తీక్ కి ఇష్టమైన రసం మామిడి కాయల బుట్ట కూడా తెచ్చింది.

"అత్తయ్య గారు! చల్ల మిరపకాయలు, మినప వడియాలు, పెసర వడియాలు మనకోసం అమ్మ పంపింది" అని సావిత్రికి డబ్బాలు ఇచ్చింది రోహిణి.

"అపుడే మా వాడి ఇష్టాలు తెలుసుకున్నావా? వాడికి ఇంట్లో పట్టిన వడియాలు ఇష్టమని వేసవి రాగానే పట్టేదాన్ని. ఈ సారి ఎండలకు భయపడి ఇంకా పట్టలేదు" అంది సావిత్రి.

"మీకు ఎండలు పడటం లేదని ఆయన ఒకసారి మాటల్లో చెప్పారు. అందుకే అమ్మ, నేను కలిసి అక్కడే పట్టాము" నవ్వుతూ అంది రోహిణి.

కోడలి మాటలు విన్న సావిత్రి మనసు ఆనందానికి లోనైంది.

"మామిడి కాయలు రసం తీసి ఫ్రిడ్జ్ లో పెట్టమ్మా! వాడికి చల్లగా ఉంటే ఇష్టం" రోహిణితో అంది సావిత్రి.

"సరే నండి" అని రోహిణి వంటగది లోకి వెళ్ళింది.

రాత్రయింది... సావిత్రి వీధిలో మల్లెపూలు అమ్మే అబ్బాయి దగ్గర రెండు మూరలు కొని కోడలి తలలో తురిమింది. ఉదయం భార్యను చూసిన నుండి కార్తీక్ మనసంతా ఆమె చుట్టే తిరుగుతుంది. మల్లె పూల సువాసన అతడిని ఇంకా రెచ్చగొడుతుంది.

కానీ అదే సమయంలో చెమటలు తుడుచుకుంటూ హాల్లో పక్క వేసుకుంటున్న తల్లిని చూస్తే మనసు తరుక్కుపోతుందతడికి. ఏమీ చేయలేక నిస్సహాయంగా కాసేపు బాధ పడ్డాడు.

"కార్తీక్! ఎందుకలా కూర్చున్నావు?" అన్న తల్లి మాటలకు లేచి తన కోసం ఎదురు చూస్తున్న భార్యను చేరాడు.

★★★★★

రోహిణి కార్తె ఎండలు భానుడి ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. రాత్రంతా చెమటలతో తడిసి ముద్దయిపోతుంది సావిత్రి. ఎండాకాలం పెళ్లిళ్ల సీజన్ కావడంతో కుట్టాల్సిన బట్టలు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. పగలు కాసేపు కొడుకు లేని సమయంలో నైనా ఏ సి గదిలో పడుకోవడానికి కూడా కుదరడం లేదు. పగలు పని, రాత్రి నిద్ర లేకపోవడం వల్ల సావిత్రి చాలా నీరసంగా కనిపిస్తుంది. కార్తీక్ అది గమనించాడు.

"అమ్మా! నువ్వు కూడా మాతో పాటు గదిలో పడుకో! నిద్ర సరిపోక నీ ముఖం పీక్కుపోయింది" తల్లితో అన్నాడు కార్తీక్.

"ష్! కోడలు వింటుంది ! ఇంకెన్నాళ్ళు? ఈ కార్తె మారితే వర్షాలు మొదలవుతాయి" మెల్లిగా జవాబిచ్చింది సావిత్రి.

మౌనంగా అక్కడ నుండి వెళ్ళిపోయాడు కార్తీక్.

"అత్తయ్య గారు! మీరు నీరసంగా కనిపిస్తున్నారు. వంట పని,ఇంటి పని నాకు వదిలేయండి. అలాగే మీరు కుట్టే బట్టలకు నేను చేతి పని కూడా చేస్తాను..." అన్నది రోహిణి ఒక రోజు.

"నీ కెందుకమ్మా అపుడే అన్ని పనులు? కొత్త కోడలివి" నీరసంగానే

వారించింది సావిత్రి.

అయినా రోహిణి వినకుండా అత్తగారికి సహాయం చేసేది.

"ఏవండీ! మీతో ఒక మాట చెప్పాలి..." రాత్రికి కార్తీక్ తో మెల్లిగా అంది రోహిణి.

"మొహమాటం లేకుండా చెప్పు!" అని దగ్గరకు లాక్కున్నాడు కార్తీక్.

"నాకు చిన్నప్పటి నుండి కూలర్ అలవాటు. ఏ సి వల్ల రాత్రంతా నిద్ర పట్టడం లేదు. దానితో చాలా నీరసం వస్తుంది. మా అమ్మమ్మ నేను కాపురానికి వచ్చేటప్పుడు ఏదైనా ఒక వస్తువు కొనుక్కోమని ఐదు వేలు ఇచ్చింది. వాటితో చిన్న కూలర్ కొనుక్కుందాం. ఏ సి హాల్లో బిగిస్తే అత్తయ్యకు చల్లగా ఉంటుంది" అన్నది రోహిణి.

ఆ మాటలకు తుళ్ళిపడి రోహిణి ముఖం వైపు పరీక్షగా చూస్తూ "నిజంగానే అంటున్నావా?" అన్నాడు కార్తీక్.

"మనస్ఫూర్తిగానే అంటున్నాను" అన్నది రోహిణి. ఆమె ముఖంలో నిజాయతీ స్పష్టంగా కనిపిస్తుంది. .

అలా చేస్తే ఒక దెబ్బకు రెండు సమస్యలు తీరతాయి. ఆనందంగా రోహిణిని గట్టిగా పట్టుకొని ఊపేసాడు.

"మీ అమ్మమ్మ ఇచ్చినవి నువ్వే ఉంచుకో రోహిణీ! కూలర్కి డబ్బులు ఎలాగోలా నేనే ఏర్పాటు చేసుకుంటాను" అన్నాడు కార్తీక్.

"ఇది నా స్వార్థమే అనుకోండి! మా అమ్మమ్మ డబ్బులతో కొంటే ఆ గాలి చల్లగా, అమ్మమ్మ ప్రేమలా మనల్ని సేద తీరుస్తుంది. మళ్లీ వేరే ఏర్పాటు కోసం ఆలస్యం చేయకుండా రేపే కొనండి" అన్నది రోహిణి.

మరుసటి రోజు కూలర్ కొన్నాడు కార్తీక్. ఏ సి మెకానిక్ ని వెంట బెట్టుకొని వచ్చి రూమ్లోని ఏ సి హాల్లో పెట్టించాడు. కూలర్ రూంలో కిటికీ దగ్గర పెట్టించాడు.

"ఇదేం పని కార్తీక్? కోడలు ఏమనుకుంటుంది?" అని సావిత్రి కొడుకుని కోపడింది.

"అమ్మా! రోహిణికి ఏ సి గాలి పడదంట... పాపం నా కోసం పది రోజులు ఇబ్బంది పడింది. ఇప్పుడు తనకు కూలర్, నీకు ఏ సి... ఇక నాకు దిగులు ఉండదు" ప్రశాంతంగా అన్నాడు కార్తీక్.

కొడుకు తన పట్ల చూపించే ప్రేమకు సావిత్రి తల్లి మనసు పొంగి పోయింది.

ఆదివారం రోహిణి తమ్ముడు శివ మిట్ట మధ్యాహ్నం వేళ లేత ముంజెలు తీసుకొని వచ్చాడు.

"అక్కకి ముంజెలంటే ఇష్టం, అమ్మ ఇచ్చి రమ్మంది అత్తయ్య గారు!" సావిత్రితో అన్నాడు శివ.

"శివ
మంచి
ఎండలో
వచ్చాడు రోహిణీ! ఏ సి ఆన్ చేసి కొబ్బరి బొండాం కొట్టిచ్చి భోజనం ఏర్పాట్లు చూడమ్మా" మిషన్ కుడుతూ అన్నది సావిత్రి.

"అలాగే అత్తయ్య గారు!" అన్నది రోహిణి.

కార్తీక్ కొబ్బరి బొండాం కొట్టి శివకు ఇచ్చాడు, రోహిణి వంటగది లోకి వెళ్ళింది.

"మా అక్క ఏ సి వదిలిపెడుతుందా బావగారు? ఉదయం పదకొండు గంటల నుండి సాయంత్రం వరకు ఏ సి ఆన్ లోనే ఉంచేది. మళ్లీ రాత్రి తొమ్మిది గంటల నుండి ఆన్ చేసేది. కరెంటు బిల్లు వచ్చిన రోజు మా నాన్నగారితో పెద్ద యుద్ధమే!" పక పక నవ్వుతూ అన్నాడు శివ.

"శివా! శివా!" అంటూ తమ్ముడుని మాట్లాడనివ్వకుండా రోహిణి ఎంత వారించినా శివ ఆపలేదు.

ఆ మాటలకు కార్తీక్, సావిత్రి ముఖాముఖాలు చూసుకున్నారు. రోహిణి తలదించుకుంది.

"నేనేదైనా తప్పుగా మాట్లాడానా?" తెల్లబోయాడు శివ.

"లేదు... నిజం చెప్పావు" కోడలిని చూస్తూ అన్నది సావిత్రి.

"ఎందుకలా అబద్ధం చెప్పావు

రోహిణి? నాకేమీ అర్థం కావడంలేదు" అన్నాడు కార్తీక్.

"నా కోసం!..." అన్నది సావిత్రి మిషన్ దగ్గర నుండి లేచి కోడలి తల నిమురుతూ.

"అవునత్తయ్య గారు! మీరిద్దరూ నా కోసం ఆలోచించారు. మీరు గదిలోకి వచ్చి ఏ సి లో పడుకోరు, మీరిక్కడ వేడిలో పడుకుంటే ఆయన బాధ పడుతున్నారు కానీ నాకేమీ చెప్పడం లేదు. మీ ఆరోగ్యం పాడవుతున్నా పట్టించుకోవడం లేదు. మీ ఇద్దరూ నాకు చెప్పకపోయినా నేనే అర్థం చేసుకున్నాను. అందుకని ఓ అబద్ధం ఆడాల్సి వచ్చింది" అన్నది రోహిణి.

రోహిణి ఔదార్యానికి అక్కడ ఎవరికీ మాటలు రాలేదు. ప్రేమ ఉన్న చోట పేదరికం కూడా పెన్నిధిగా మారుతుందన్నది ఒప్పుకోవాల్సిన సత్యం!...

★★★★★

## వేడి వేడి పుకార్లు:దేశమంతా షికార్లు



నాలుగు పదుల వయసులో కూడా హీరోయిన్గా సినిమాలు చేస్తోంది త్రిష. తెలుగులో 'విశ్వంభర' సినిమాలో నటిస్తున్న త్రిష, తమిళ్ అజిత్ 'విడాముయార్చి', 'గుడ్ బ్యాడ్ అగ్లీ' సినిమాలతో పాటు కమల్ హాసన్తో 'థగ్ లైఫ్', సూర్యతో ఓ సినిమా చేస్తోంది. మలయాళంలో 'ఐడెంటీఫై' సినిమా రిలీజ్ చేసిన త్రిష, మరో మలయాళ మూవీలో నటిస్తోంది. ధనుష్ 'కోడి' సినిమాలో పొలిటీషన్ పాత్రలో నటించిన త్రిష, నిజ జీవితంలో కూడా రాజకీయాల్లో రాణించాలని ఆశపడుతోందట. ఈ విషయాన్ని స్వయంగా ప్రకటించింది త్రిష కృష్ణన్..
'రాజకీయాల్లోకి వెళ్లాలనే ఆసక్తి నాకు చాలా రోజులుగా ఉంది. నా మీద అమితమైన ఆదరణ, ప్రేమ చూపిస్తున్న జనాలకు సేవ చేయాలని అనుకుంటున్నా.. ఏదో ఒకరోజు తమిళనాడుకి ముఖ్యమంత్రి కావాలనేది నా కోరిక..' అంటూ కామెంట్ చేసింది త్రిష..
ఇంతకుముందు సౌత్లో స్టార్ హీరోయిన్ అయిన జయలలిత, తమిళనాడు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు చేసింది. ఆ తర్వాత చాలా మంది హీరోయిన్లు, రాజకీయాల్లో రాణించాలని ప్రయత్నాలు చేసినా.. పెద్దగా సక్సెస్ కాలేకపోయారు. త్రిషకు తమిళనాడులో బీభత్సమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అయితే రాజకీయాల్లోకి ఎంట్రీ ఇస్తే సక్సెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయా? అనేది చెప్పడం కష్టమే..



# నవ్వండి ప్లీజ్ !



## నవ్వటం ఒక యోగం ,

నవ్వలేక పోవటం ఒక రోగం , తరువాత మీ ఇష్టం



నాగిశెట్టి కార్టూన్లు











కథ

# వర్షం రాత్రి

ఎస్ .త్రినాధరావు

వర్షం...

వర్షమంటే నాకు చిన్నప్పట్నుంచీ చాలా ఇష్టం. మూడు రోజులుగా ఎడ తెరిపిలేకుండా కురుస్తూనే వుంది వర్షం.

అమ్మా నాన్నా ఊరెళ్ళారు. ఇంట్లో ఒంటరిగా ఉన్నాను.

రాత్రయ్యేసరికి వర్షం మరింత ఉధృతమైంది. టైమ్ చూశాను. పది దాటింది. నిద్ర ముంచుకు వస్తూంది. పడుకుందామని వీధి తలుపులు గట్టిగా బిగించాను. కిటికీ రెక్కలను కూడా మూసేశాను.

అప్పుడు...

సరిగ్గా అప్పుడే కనిపించింది. కిటికీ అద్దం లోంచి ఓ ఆకారం!

బయట వరండాలో నిల్చుంది. నా గుండె ఝల్లుమంది. భయం వేసింది.

అక్కడ ఉన్నది ఎవరు? మనిషా? లేక... దె... దె... మనిషే అయితే పరవాలేదు. కానీ ఒక వేళ... దె..య్య..మై..తే..? ఆపైన ఆలోచించలేక పోయాను. ముచ్చెమట్లు పట్టాయి. గుండె చిక్కబట్టుకొని మెల్లగా తలుపులు తెరిచాను.

బయట లైటు వేశాను. ఆ ఆకారం కేసి చూశాను.



"ఎవరదీ?" అన్నాను.

వరండాలో నిల్చుని ఉన్నాడు అతడు. నన్ను గమనించినట్టు లేదు. నా కేకకి ఉలిక్కిపడి తిరిగి చూశాడు.

"క్షమించండి! వర్షం ఉధృతం కావడంతో ముందుకు వెళ్లలేక... ఇక్కడ నిల్చున్నాను. కాస్త తెరిపివ్వగానే వెళ్ళిపోతాను" అన్నాడు ఎంతో అభ్యర్థనగా. వర్షంలో బాగా తడిచిపోయాడు. చలికి చిన్నగా వణుకుతున్నాడు. అతడ్ని చూస్తే జాలేసింది.

"లోపలికి రండి!" అన్నాను.

"పరవాలేదండీ! వర్షం కాస్త తగ్గగానే వెళ్ళిపోతాను" అన్నాడు మొహమాటపడుతూ.

"వర్షం ఇప్పట్లో తగ్గేలా లేదు. పరవాలేదు. లోపలికి రండి!" అన్నాను చొరవగా.

కృతజ్ఞతలు చెప్పి అతడు లోపలికి వచ్చాడు. తలుపులు మూసేశాను. టవల్ తెచ్చిచ్చాను. "అయ్యో! వద్దండీ!" అన్నాడు. "పరవాలేదండీ! తల తుడుచుకోండి!" అన్నాను.

అతడు తల తుడుచుకునేసరికి వేడి వేడి కాఫీ పెట్టి తెచ్చాను. విస్తుబోతూ, "అనవసరంగా మిమ్మల్ని ఇబ్బంది పెట్టానండీ!" అన్నాడు నొచ్చుకుంటూ.

కాఫీ సిప్ చేస్తూ అతడ్ని ఓరకంట పరిశీలించాను. అతడు చాలా అందంగా ఉన్నాడు. వయసు దాదాపు పాతికేళ్ళుంటాయి. తెల్లగా, పొడవుగా, కోటేరు ముక్కు, చిలిపిగా నవ్వే కళ్ళతో నాకు మన్మథుడిలా కనిపించాడు. ఒక అమ్మాయి ఇష్టపడే లక్షణాలన్నీ నాకు అతడిలో ఉన్నాయనిపించింది. అందంలో నేను కూడా తక్కువేమీ కాదు. అప్సరసలా ఉంటాను.

అతడు కాస్త రిలాక్స్ అయ్యాక – "ఇంత రాత్రి వేళ మీరు ఎక్కడికి వెళుతున్నారు? ఎలా వెళుతున్నారు? ఏం జరిగింది?" అంటూ ప్రశ్నల వర్షం కురిపించాను. నా ప్రశ్నల ధాటికి అతడు చిన్నగా నవ్వాడు. తర్వాత చెప్పాడు.

"నేను పని మీద వేరే ఊరు వెళ్ళవలసి వచ్చింది. తిరుగు ప్రయాణంలో మీ ఇంటి వరకు వచ్చేసరికి అనుకోకుండా నా బైక్ ఆగిపోయింది. ముందుకు వెళ్లడం కష్టమని మీ ఇంటి వరండాలో నిల్చున్నాను" క్లుప్తంగా సంజాయిషీ ఇచ్చాడు.

కాసేపు అతని గురించి నేను, నా గురించి అతడు మాట్లాడుకున్నాం. మాటల్లో నేను తప్ప ఇంట్లో ఎవరూ లేరని అతడు గ్రహించాడు. వెళ్ళడానికి లేచాడు. బయట వర్షం గట్టిగా కొడుతూనే ఉంది.

"పరవాలేదండీ! కూర్చోండి!" అన్నాను చిర్నవ్వుతో. ఎందుకో అతడు తొలిపరిచయంలోనే నాకు బాగా నచ్చేశాడు. అతని అందం, ప్రవర్తన, మాటల్లో మృదుత్వం, మనిషిలో సంస్కారం నన్ను బాగా ఆకట్టుకున్నాయి. చూసే కొద్దీ మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే అందం అతనిది. అతని అందానికి ఫిదా అయిపోయాను. అంతే! వెంటనే నేనతని ప్రేమలో పడిపోయాను. పీకల్లోతు ప్రేమలో మునిగి పోయాను. లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అంటారు కదా! అది ఇదేనేమో?!

మేమిద్దరం మాట్లాడుకుంటూ ఉండగానే –

హఠాత్తుగా ఆకాశం పెద్దగా ఉరిమింది. వెనువెంటనే మెరుపు... ఎక్కడో పిడుగు పడ్డ శబ్దం! అంతలోనే కరెంట్ కూడా పోయింది. భయంతో నేను అతడ్ని గట్టిగా కౌగలించుకున్నాను. నా చర్యకి అతడు ఆశ్చర్య పోయాడు. అప్రయత్నంగా అతడి చేతులు నా నడుం చుట్టూ గట్టిగా బిగుసుకున్నాయి.

అప్పుడే నేనూహించని సంఘటన జరిగింది.

హఠాత్తుగా అతడు నన్ను తన చేతుల్లోకి ఎత్తుకొని బెడ్రూమ్ వైపు దారితీసాడు.

ఆ వాతావరణం... ఏకాంతం... మా వయసులను పురిగొల్పాయి. యవ్వనపు పురులు విప్పుకుని పరువాల సయ్యాటకు సిద్ధమయ్యాం. అలా ఎంతసేపు తమకంలో,



తన్మయత్వంలో మునిగిపోయామో తెలియదు.

హఠాత్తుగా కరెంట్ రావడంతో లైట్ వెలిగింది. ఉలిక్కిపడి స్పృహలోకి వచ్చాం. చటుక్కున విడిపోయాం. తప్పు చేశాననే పశ్చాత్తాపంతో అతడు నా వైపు చూడలేకపోయాడు. తల దించుకున్నాడు.

"క్షమించండి! నా వలన అనుకోకుండా పెద్ద తప్పు జరిగిపోయింది. నేను చాలా చింతిస్తున్నాను" అన్నాడు ఎంతో నొచ్చుకుంటూ. అతని మాటల్లో నిజాయితీ నాకు స్పష్టంగా తెలుస్తోంది. నేను మౌనం వహించాను.

"చూడండి. తప్పో ఒప్పో జరిగి పోయింది. మీరు బాధ పడకండి. మీకు అన్యాయం చేయను. మీలాంటి అందమైన అమ్మాయిని భార్యగా పొందుతున్న నేను చాలా అదృష్టవంతుడ్ని. నేను త్వరలోనే మా అమ్మా నాన్నలతో వస్తాను. మీ వాళ్ళతో మాట్లాడి మిమ్మల్ని పెళ్లి చేసుకుంటాను" అన్నాడు దృఢంగా. చిన్నగా తల ఊపాను.

ఇంతలో తెల్లవారుతుందనటానికి గుర్తుగా ఎక్కడో కోడి కూసింది. అతడు లేచి వెళ్ళటానికి ఉద్యుక్తుడయ్యాడు.

బయట వర్షం వెలిసింది.

సన్నని వెలుగు రేఖలు విచ్చుకుంటున్నాయి.

అతడితో పాటూ నేనూ వరండాలో కొచ్చాను. అతడు నన్ను మరోసారి గట్టిగా కౌగలించుకున్నాడు. నా నుదుటిపై ముద్దు పెట్టాడు. త్వరలోనే వస్తానన్నాడు. వడి వడిగా నడుచుకుంటూ చీకట్లో కలిసిపోయాడు.

నేను భారంగా నిట్టూర్చాను. నేను చేసింది తప్పో ఒప్పో నాకు తెలియదు. నా మనసుకి నచ్చింది నేను చేశాను. అతడ్ని ప్రేమించాను. ఇష్టపడ్డాను. కోరిక తీర్చుకున్నాను. కోరికలు తీరకుండా చనిపోతే ఆత్మలవుతారట?!

కోటి ఆశలతో జీవితాన్ని అనుభవించాలనుకున్నాను. కానీ విధి వక్రించింది.

ఆరోజు నేను కాలేజీ నుండి నడచి వస్తూంటే, వెనుక నుండి ఓ లారీ నన్ను బలంగా ఢీకొంది. రక్తపు మడుగులో నేను!

అప్రయత్నంగా నా కళ్ళు గోడకున్న ఫోటో మీద పడ్డాయి.

ఫోటోలో నేను!

ఆ ఫోటోకి దండేసి వుంది!!

+++

తను వ్రాసిన కథని ఒకసారి మనస్ఫూర్తిగా చదువుకుంది. "ఆత్మ"ల కథాంశంగా ఒక కథల పోటీకి కథ వ్రాసింది. అది ఒక ప్రముఖ పత్రిక్కి ఆన్లైన్లో పంపడానికి ఆయత్తమైంది వర్ధమాన రచయిత్రి వకుళశ్రీ.

★★★★

కథ

# హరివిల్లును తాకిన ఆ క్షణం

మళ్ళ కారుణ్య కుమార్

చిన్నగా తుంపర్లు నేల రాలుతున్నాయి, అర్కుని వెలుగు స్పర్శకు పరవశించిన వర్షపు చినుకులు సప్త వర్ణాల ను వెదజల్లాయి... ఎప్పుడు కనిపించినా మనస్సుకు హాయినిచ్చే ఇంద్రధనస్సు , ఇప్పుడెందుకో విచారంగా కనిపిస్తుంది!...

“ఏంటి చారు, ఇంకా అతని గురించే ఆలోచిస్తున్నావా?..”అని ఆకాశం వైపు చూస్తూ ,ఏదో ఆలోచనలో వున్న చారులత ను చూసి అడిగింది తల్లి సుమ.

తల్లి మాటతో ఒక్కసారిగా ఆలోచనల్లో నుండి బయటకు వచ్చి, తల్లి వైపు చూపు పోనిచ్చింది. అప్పటికి ఎర్రగా మారిన కళ్ళు, పీక్కు పోయిన కూతురు ముఖం చూసిన సుమ ...

“ఎందుకు వాడి గురించి అలోచించి,ఆలోచించి.. నీ ఆరోగ్యం పాడుచేసుకుంటావు...ఒకసారి కాదు, రెండు సార్లు కాదు, చాలా సార్లు వాడు ఇలానే చేశాడు....వాడి గురించి మరచిపో,, వాడిని బ్రతిమాలాడే ఓపిక నాకు లేదు...”అని గట్టిగా అరుస్తూ అక్కడ నుండి వెళ్లిపోయింది సుమ, జారుతున్న తన కన్నీళ్లను తుడుచుకుంటూ.....



"నాకే ఎందుకు ఇలా జరుగుతుంది?.... ఒక మనిషితో మాట్లాడటం కూడా తప్పేనా?... అతనికి వుండే స్వేచ్ఛ నాకు లేదా?. నా ప్రేమలో ఏ కల్మషం లేకూడదని నా జీవితంలో జరిగిన ప్రతి సంఘటన అతనితో పంచుకున్నాను."అని తనలో అనుకుంటూ కుమిలిపోతుంది చారు.....

★★★★

"ఏమైంది!..."అని కోపంతో వస్తున్న భార్య వైపు చూస్తూ అడిగాడు రఘు...

"కొత్తగా ఏముంది...ఎంత చెప్పినా దానికి ఎక్కడం లేదు... ఎప్పుడూ వాడి ఆలోచనలోనే వుంటుంది."అని వాపోతూ అంది సుమ...

"మరొక్క సారి, చివరి సారిగా అతనికి చెప్పి చూద్దాం... చారు సంతోషమే మనకు ముఖ్యం కదా."అని అన్నాడు రఘు . రఘు మాటలకు ఆలోచనలో పడింది సుమ, కాసేపు ఆగి, "సరే, మీరు చెప్పినట్టే చేద్దాం. చివరి సారిగా అతనికి చెప్పి చూద్దాం"అని అంది సుమ.

భార్యాభర్తలు ఇద్దరూ కలిసి తమ అల్లుడు ఇంటికి చేరుకున్నారు... వియ్యంకుల రాకను చూసి సంతోషించారు శాంతి ,రమణ. "రండి, రండి లోపలికి రండి ."అని అన్నాడు రమణ నవ్వుతూ.

"ఇక్కడికి రావాలి అనిపించలేదు అన్నయ్య గారు. కానీ, మా చారు బాధ చూడలేక వచ్చాము.."అని బాధతో అంది సుమ. సుమ మాటలకు అర్థం గ్రహించిన రమణ, "అవును అమ్మ... ఇంత జరిగిన తర్వాత ఇక్కడికి ఎందుకు రావాలనిపిస్తుంది. పరిస్థితులు అలా మార్చేశాడు... మేము వాడికి చాలా నచ్చచెప్పి చూసాము. కానీ, వాడు వినడం లేదు, పోనీ నాలుగు తగిలిద్దాం అంటే వాడేమీ చిన్న పిల్లాడు కాదు కదా, ఏది మంచి ఏది చెడో వాడికి తెలుసు కదా."అని విచారంగా అన్నాడు రమణ. మరో మాట మాట్లాడకుండా ఇంటిలోపలికి వచ్చారు సుమన,రఘు...

ఇంతలో బయట నుండి వచ్చాడు నితీష్, అత్తమామలను చూసి కూడా చూడనట్టు వెళ్ళిపోయాడు. అల్లుడు రాకను చూసి, అతనితో మాట్లాడాలి అనుకుంది... కానీ అతను పట్టించుకోకుండా వెళ్లిపోవడం తో, ఆమె ప్రయత్నం విరమించుకుంది.... మరో మాట మాట్లాడకుండా అక్కడ నుండి భర్త తో కలిసి ముందుకు సాగింది... వాళ్ళు అలా వెళ్ళడం చూస్తూ వుండి పోయారు రమణ, శాంతి. వాళ్ళని ఆపాలని వున్నా, ఏమని చెప్పి వాళ్ళను ఆపాలని?... కనీసం కొడుక్కి నచ్చజెప్పి కోడలు తో సఖ్యంగా ఉండేలా చేయలేని నిస్సహాయ స్థితి తమదంటూ బాధతో తల దించుకుంటూ మిన్నకుండిపోయారు..... రమణ, శాంతి మధ్య నిశబ్దం అలముకుంది... పక్క పక్కనే ఉన్నా ఇద్దరూ ఏదో ఆలోచనలో వున్నారు.....ఇంతలో ఎవరో పిలిచినట్టు వినిపించడం తో, ఒక్కసారిగా ఉలిక్కి పడి గుమ్మం వైపు చూపు పోనిచ్చారు...

"లోపలికి రావచ్చా?.."అని అంటూ గుమ్మం దగ్గరే నిలబడి చిరునవ్వు చిందిస్తూ అన్నాడు రామచంద్రం. "ఓహ్, మాస్టారు మీరా?...ఎంత మాట...రండి, రండి .."అని అప్పటి వరకు వున్న ఆలోచనలు పక్కకు నెడుతూ రామచంద్రం ను లోపలికి ఆహ్వానించారు....

"వచ్చి చాలా సేపు అయ్యింది... మీరే నా వైపు చూస్తారు అనుకున్నా. కానీ మీరేదో పరధ్యానంలో వున్నారు!... కాసేపు చూసి నేనే చొరవ కల్పించుకున్నాను.. సరే,,ఇంతకీ వాడు ఎక్కడ, ఆఫీసుకు వెళ్ళాడా?.... అందరూ కులాసాగా వున్నారా?."అని ప్రశ్నలు మీద ప్రశ్నలు కురిపించాడు రామచంద్రం.

సమాధానంగా మౌనం వహించారు ఇద్దరూ భార్యాభర్తలు..

"ఏమైంది!, చూస్తుంటే ఏదో బాధలో ఉన్నట్లు వున్నారు?..."అని అడిగాడు రామచంద్ర చొరవ కల్పించుకొని...

.
"ఏమి చెప్పను మాస్టారు....మీరు ఎప్పటి నుండో మాకు తెలుసు,వాడు కూడా మీకు తెలుసు...మీ దగ్గర దాచేది ఏముంది... వాడు చారు మీద అనుమానంతో ఆమెను విడిచి పెట్టాడు...ఎంత చెప్పినా వినడం లేదు...."అని జరిగిందంతా వివరంగా చెప్పారు రమణ, శాంతి బాధపడుతూ. అంతా విన్న మాస్టారు వాళ్ళ బాధను గ్రహించాడు.. నితీష్ ఎందుకు అలా చేస్తున్నాడు అని అనుకొని, "సరే, వాడు ఎక్కడ ..వాడితో నేను మాట్లాడాలి."అని మాష్టారు అడగడంతో, "పైన వున్నాడు మాస్టారు..."అని సమాధానం ఇచ్చాడు రమణ.

"సరే, నేను వెళ్ళి వాడితో మాట్లాడి వస్తాను."అని అంటూ నితీష్ రూం దగ్గరకు చేరుకొని.... డోర్ కొట్ట బోయాడు, కానీ అప్పటికే డోర్ తెరిచి వుందని తెలుసుకొని, దాన్ని తోసి లోపలికి చేరుకున్నాడు.....

సిగరెట్ పొగ పీల్చుతూ ,ఏదో ఆలోచనలో వున్న నితీష్, ఒక్కసారిగా డోర్ శబ్దం కావడం తో, డోర్ వైపు చూశాడు,మాస్టర్ అక్కడ వుండడంతో కంగారుగా తన చేతిలో వున్న సిగరెట్ కిటికీ నుండి అవతల పారేసి..."మాస్టారు, మీరా!... ఎప్పుడు వచ్చారు?..."అని కంగారుగా అడిగాడు.... "అంతా తెలిసింది రా, నువ్వు ఇలా తయారు అవుతావని అనుకోలేదు!... అసలు నీకు ఏమైంది?."అని తన కళ్లద్దాలు తీస్తూ, అసహనంగా అన్నాడు ....

సమాధానంగా మౌనం వహించాడు నితీష్.....

"అమ్మానాన్న మొత్తం చెప్పారు, అసలు ఆమెను అనుమానించి దూరం పెట్టడానికి కారణం ఏమిటి?."

మళ్ళీ మౌనం

"చెప్తావా లేదా?.... ఇదేనా నువ్వు నాకు ఇచ్చే గౌరవం?."అని గద్దిస్తూ అడిగాడు రామచంద్రం.

"చెప్తాను సర్,,చెప్తాను.... ఆమె వేరే అబ్బాయిని ఇష్టపడుతుంది!."అని చెప్పి తల దించుకున్నాడు నితీష్.

"నువ్వు ఎలా చెప్పగలవు?..."

"ఎప్పటి నుండో వాళ్ల ఇద్దర్ని కనిపెడుతూ వున్నాను..అతనితో ఉన్నప్పుడు చాలా సంతోషంగా వుంటుంది....నాతో ఎప్పుడూ అలా లేదు...."

"ఏమిటి నువ్వు అంటున్నది?."

"అతను ఒకప్పుడు ఈమె ప్రేమించిన వాడు..... కానీ, ఇద్దరూ విడిపోయారు... ఇప్పుడు అతను ఈమె ఆఫీసులో పనిచేస్తున్నాడు.... మళ్ళీ ఇద్దరి మధ్యన దూరం తగ్గి ఇద్దరూ ఒకటి అయ్యారు.నేను గమనిస్తూనే ఉన్నాను."

"ఇదంతా నీకు ఎవరు చెప్పారు."
"ఆమె చెప్పింది..."

"ఆమె అతన్ని ఇష్టపడ్తున్నాను అని చెప్పిందా?."అని అడిగారు మాష్టారు

"లేదు, కానీ అదే నిజం. అందుకే ఆమెకు దూరం అవుతున్నాను...నన్ను నేను శిక్షించు కుంటూ."వస్తున్న కన్నీళ్లను తుడుచుకుంటూ అన్నాడు నితీష్...

"సరే, నితీష్...కొంత సమయం ఇవన్నీ పక్కన పెట్టు...నా ఆత్మ మిత్రుడు కథ ఒకటి వుంది అది వింటావా?...చెప్తాను.బహుశా నీకు పనికి వస్తుందేమో."

"సరే చెప్పండి మాస్టారు.."అని తన బెడ్ మీద కూర్చున్నాడు... ఎదురుగా వున్న కుర్చీ మాస్టారు కి ఇచ్చాడు.....

"అది సరిగ్గా అతను తన చదువు పూర్తి చేసి,దానిమీద చిన్న డిప్లొమా చేసి ప్రభుత్వ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్న రోజులు... చాలీచాలని డబ్బులుతో అతను జీవితం నెట్టుకు వస్తున్నాడు... పైగా ఈ ప్రిపరేషన్ కోసం పుస్తకాలు,వేరేవేరే ఖర్చులు.... ఇవన్నీ అతన్ని సతమతం చేస్తూ వున్న సమయం లో అతనికి సహాయం చేయడానికి ముందుకు వచ్చింది ఒక దేవత, ఆమె కు అతను అంటే ఇష్టం,అతనికి ఆమె అంటే ఇష్టం... ఆమె అప్పటికే నర్స్ గా ఉద్యోగం చేస్తుంది. ఇతని పట్టుదల చూసి ఇతనికి

సహాయం చేసింది.... ఇద్దరూ
అప్పటికే ప్రేమలో వున్నారు...
అందరితో సరదాగా వుండడం
ఆమె సహజ గుణం.. అలాగే ఆమె
తన పక్కింట్లో వున్న అబ్బాయితో
కూడా చనువుగా వుండేది...ఇద్దరూ
కలిసి మాట్లాడుకునే వాళ్ళు, అతను
కూడా ఆమెకు కొన్ని సమయాల్లో
సహాయం చేశాడు... అయితే ఒక
రోజు ఈమె రాత్రి పదకొండు
గంటల సమయంలో పక్కింట్లో
వుండడం చూశాడు ప్రియుడు...
ఈ సమయంలో ఈమె ఇక్కడ
ఎందుకు ఉంది అని ఆలోచిస్తూ,
ఆలోచిస్తూ తనలో అనుమానం కు
చోటు ఇచ్చాడు.ఆ క్షణం నుండి
ఆమెను అనుమానించడం మొదలు
పెట్టాడు... తర్వాత రోజు ఆమె
కలిస్తే తన అనుమానం తో ఆమె
ను నిందించాడు...ఆమెపై నింద
మోపాడు... నిజం తెలియకుండా
నింద మోపడం తో నేను ఇలాంటి
వాడిని ప్రేమించానా?...అని ఆమె
అతనికి దూరం అయ్యింది... తర్వాత
రోజు నిజం తెలుసుకున్నాడు
ఇతను...ఆమె ఆ రాత్రి సమయంలో
పక్కింట్లో వుండడానికి కారణం
తన స్నేహితుడు తండ్రికి గుండెల్లో
నొప్పి రావడం తో ఈమె ప్రథమ
చికిత్స కోసం వెళ్ళిందని...తర్వాత
పశ్చాత్తాపం పడినా లాభం
ఏముంది?...అంతా అయిపోయాక"
అని రామచంద్రం తాను చెప్పడం
పూర్తి చేశాడు.

రామచంద్రం చెప్పింది విని
ఆలోచనలో పడ్డాడు నితీష్...
"నువ్వు కూడా పదవ తరగతి లో
ఇద్దరు అమ్మాయిలకు ప్రేమ లేఖలు
రాసి నాకు దొరికిపోయావు.
వాళ్ళు వాళ్ళ పేరెంట్స్ ను
తీసుకు వచ్చి పెద్ద గొడవ
చేశారు. నేనే వాళ్ళకి సర్ది చెప్పి
పంపించాను...నువ్వు కూడా
వాళ్లను ప్రేమించావు కదా....
నీకు లాగే ఆమె కూడా అతన్ని
ఇష్టపడి వుంటుంది.... తర్వాత
విడిపోయి వుంటారు... అలా
అని ఆమె ఇప్పుడు అతన్ని
ఇష్టపడుతుందని కాదు కదా....
ఇవన్నీ ప్రతి మనిషి జీవితంలో
వున్నవిరా.... నీకు అనుమానం
కలగడానికి ముఖ్య కారణం
నువ్వు ఆమెను అమితంగా
ప్రేమించావు. అందుకే
ఆమె అతనితో మాట్లాడటం
నువ్వు చూడలేకపోయావు...
వేరేగా అర్థం చేసుకున్నావు.
అతనితో కాదు ఆమె వేరే
అబ్బాయి తో మాట్లాడినా
నువ్వు తట్టుకోలేవు...ఇదంతా
నీ ఫాల్ట్ నితీష్.... నువ్వు నీ
ప్రేమతో ఆమెను బంధించాలి
అనుకుంటున్నావు. కానీ, ఆమె
కూడా మనిషే కదా.... నువ్వు నీ
ఆలోచన మార్చుకొని ఆమెతో
గడిపిన క్షణాలు ఒక్కసారి గుర్తు
చేసుకో, నీకే నిజం ఏమిటో
తెలుస్తుంది."అని అన్నాడు
రామచంద్రం.

నితీశ్ సమాధానం చెప్పకుండా
మాస్టర్ వైపు చూస్తూ వున్నాడు.

"నితీశ్...ఇందాక చెప్పిన కథ
ఎవరిదో కాదు...అది నాదే..

నేను ప్రేమించిన అమ్మాయి
ఎవరో
కాదు మీ అత్త గారైన సుమ ను
ఇష్టపడ్డాను..నా తప్పు కారణంగా
ఆమెను దూరం చేసుకున్నాను.
తర్వత చాలా రోజులకు కలిసి
క్షమాపణ అడిగాను, ఆమె
క్షమించి నన్ను ఓ స్నేహితుడిలా
ఆదరించింది... ఇప్పుడు వాళ్ల
కుటుంబం, నా కుటుంబం
మంచి బంధువులం.. ఆ క్షణం
నా అనుమానం ఆమెను నాకు
దూరం చేసింది... ఇప్పుడు నువ్వు
అనుమానంతో చారులత ను
దూరం చేసుకుంటున్నావు.....
ఆలోచించుకో....ఇంతకంటే మరి
నేను చెప్పలేను. నేను ఇక్కడకు
రావడం యాదృచ్ఛికం కాదు...
నిజం తెలిసి ఇక్కడకు వచ్చాను...
మీ అమ్మానాన్నలు కూడా నేను
యాదృచ్ఛికంగా వచ్చాను
అనుకుంటున్నారు.... ఒక మంచి
విద్యార్థి దారి తప్పకూడదు...
అలాగే ఒక మంచి విద్యార్థి జీవితం
నాశనం అవ్వకూడదు... నువ్వు నా
విద్యార్థివే, చారు నా విద్యార్థే....ఆమె
గురించి నాకు బాగా తెలుసు...
కట్టుకున్న వాడిని మోసం చేసే
వ్యక్తి తాను కాదు...ఇప్పటికీ కూడా
నీకోసం ఆమె పరితపిస్తుంది...
అనవసరంగా లేనిపోని
అనుమానాలతో ఆమెను దూరం
చేసుకోకు. చారు కూడా ఆమె
తల్లిలా మంచి మనసు కలది...
అందుకే అతను ఒకప్పుడు తాను
ప్రేమించిన వ్యక్తి అయినా,అతన్ని
ఒక స్నేహితుడిలా చూసి మాట్లాడి
వుంటుంది.. ఆమె గతాన్ని మాత్రమే
చూడకు, వర్తమానంలో ఆమె ఎలా
వుందో చూడు, నీకే మొత్తం అర్థం

అవుతుంది...."అని అన్నాడు రామచంద్రం. మాస్టరు చెప్పింది విని ఆశ్చర్యపోయాడు నితీష్...... బాగా ఆలోచించుకున్నాడు.... ఇందులో తన తప్పే కనిపించింది తప్పు ,ఆమె తప్పులు ఏవి కనిపించడం లేదు...ఆమె తో గడిపిన క్షణాలు గుర్తుకు వచ్చాయి....ఆమె దూరం అయిపోతుంది అన్న ఆలోచన అతనిలో కలవరం రేపాయి... వెంటనే అక్కడ నుండి బయలుదేరాడు......

★★★

డోర్ బెల్ శబ్దం కావడం తో డోర్ తెరిచింది సుమ, ఎదురుగా వున్నాడు నితీష్ వుండడం తో ఆశ్చర్యంగా చూస్తూ వుంది...

"నన్ను క్షమించండి అత్తయ్య.."అని అంటూ ఆమె కాళ్ళ మీద పడ్డాడు... ఎప్పుడూ దర్పం చూపించే నితీష్ తన కాళ్ళ మీద పడటం తో ,ఆమె ఆశ్చర్యపోయింది..... నితీశ్ ను పైకి లేపుతూ.... "బాబు నువ్వు ఎప్పుడూ మా కాళ్ళ మీద పడాలి అని మేము కోరుకోలేదు....నువ్వు మా అమ్మాయిని బాగా చూసుకుంటే అదే చాలు అనుకున్నాం.... అందుకే నువ్వు ఎన్ని మాటలు అన్న భరించాను.... ఇప్పటికైనా నువ్వు నిజం తెలుసుకున్నావు అనుకుంటున్నాను......"అని అంది సుమ....

"తప్పు చేశాను అత్తయ్య...చారు లేకుండా నేను ఉండలేను...తను ఎక్కడ వుంది..."అని పశ్చాత్తాపం నిండిన కళ్లతో అన్నాడు....

"చారు తన గదిలో వుంది....."అని సమాధానం ఇచ్చింది సుమ. వేగంగా చారు గది దగ్గరకు చేరుకున్నాడు... అప్పటికి బాధతో వున్న ఆమె, నితీష్ ను చూసి ఆశ్చర్యపోయింది...ఆమె దగ్గరకు చేరుకున్న నితీష్, "క్షమాపణ అడగడానికి కూడా నాకు అర్హత లేదు... నాకు ఇంకో అవకాశం ఇస్తావా?..."అని ఆమె చెయ్యిని అందుకొని ఆమె ముందు మోకరిల్లాడు... అనుమానం జయించిన మనిషిలా, ఆమె ప్రేమకు విలువనిచ్చే ప్రేమికుడిలా.

నితీష్ మళ్ళీ తన దగ్గరకు చేరడం తో ఆ క్షణం ఆమె ఆనందానికి అవధులు లేవు.... ఆ క్షణం ఆమె మనసు హరివిల్లును తాకినంత ఆనందంగా మారింది..

★★★★

శ్రీ–సుక్తం 4

## చంద్ర ముఖులు

ఈ మధ్య ఓ పాఠశాల వార్షికోత్స వానికి ముఖ్య అతిథిగా పిలిస్తే వెళ్ళటం జరిగింది . కార్యక్ )మంలో ఫ్యాన్సీ డ్రెస్ పోటిలలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు ఇవ్వమంటే ఉత్సాహంగా లేచి నిలబడ్డాను,. ఫ్యాన్సీ డ్రెస్ పోటీలంటే చిన్నప్పటినుండి నాకు ఇష్టం . నా చిన్నతనంలో, స్వాతంత్ర్య దినోత్సవం, రిపబ్లిక్ డే రోజున ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు మా స్కూలులో జరిగేవి . అమ్మ నాతో అల్లూరి సీతారామరాజూ సుభాష్ చంద్ర బోస్ గాంధీ వంటి వేషాలు నా చేత వేయించేది, ప్రత్యక్షంగానో, పరోక్షంగా నో ఆయా పాత్రల ప్రభావం నామీద వుండుటంతో జీవితంలో ఉన్నత స్థితికి సునాయాసంగా చేరుకున్నాను.

ఇప్పుడు మళ్ళి మరోసారి ఆ త్యాగమూర్తులను స్మరించు కోవటానికి అవకాశం వచ్చినందుకు సంతోషిస్తూ చిన్నారులకోసం ఎదురు చూడసాగాను.

ఇంతలో ఓ నాలుగేళ్ళ కుర్రాడు గడ్డాలు మీసాలు పెట్టుకుని వేదిక మీదకు జంకు బొంకు లేకుండా వచ్చాడు. వాడు అచ్చు ఓ రౌడీలా వున్నాడు. ఆ కుర్రాడు వేసింది ఏ వేషం అని ఆలోచిస్తూ ఉండగా

వాడు ఒక్కసారిగా గడ్డం కింద చెయ్యి పెట్టుకుని, "పుష్పా .. తగ్గదేలే " అన్నాడు.

అంతే అక్కడున్న వాళ్ళంతా ఆనందంతో చప్పట్లు కొట్టటం ప్రారంభించారు.
నేను మాత్రం ఆ పరిణామానికి ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యాను. నేను ఆశ్చర్యం లోనుంచి తేరుకునే లోపు ,మరో ఇద్దరు విద్యార్థులు ప్రముఖ హీరోల సినిమాల్లోణి నాలుగు డైలాగులుచెప్పి వెళ్ళి పోయారు. వాళ్ళ వంక చూస్తూ నిలబడ్డ నాకు,

“వాడకాక పోతే వీడు , వీడు కాకపోతే ...” అంటూ మరో చిన్నారి డైలాగు చెపుతుంటే అటు వైపు తిరిగాను ఇంతలో మరో చిచ్చర పిడుగు పై కొచ్చి,” ఎప్పుడు వచ్చాం అన్నది కారు ముఖ్యం, బుల్లెటు దిగిందా లేదా అనేది ముఖ్యం” అంటూ గడగడా చెప్తుకు పోతున్నాడు . వాళ్ళు అలా చెపుతుంటే పక్కనే వున్న ఆ స్కూల్ టీచర్లు, పిల్లల తల్లి తండులు ల మొఖాల్లో ఎక్కడలేని మెరుపులు మెరవటం గమనించాను.

ఆ కార్యక్రమం తరువాత చిన్నపిల్లలతో సినిమా పాటలకు స్టెప్పులు వేయించటం మొదలు పెట్టారు. ఆ డబల్ మీనింగ్ పాటలకు అర్థాలు కుడా తెలియని పసి పిల్లలచేత చేయిస్తున్న సర్కస్ చూడ లేక అక్కడ నుంచి కదిలాను.

ఇటువంటి సంఘటనలు ఆ ఒక్క స్కూలుకే పరిమితం కాదు. ఎదో ఒకటీ అరా మినహాయిస్తే , దాదాపు అన్ని సూళ్లలో ఇదే తంతు .ఇటువంటి వాటి వల్ల పిల్లల మానసీకి పరిస్థితిపై ఎంతగా చెడు ప్రభావం పడుతుందో అటు తల్లిదండ్రులు కానీ, ఇటు ఉపాధ్యాయులుకాని ఒక్కరు కూడా ఆలోచించటం లేదు . చిన్న వయసులో పిల్లలు ఏది నేర్చుకుంటారో.. అదే వాళ్ళ మనసులో బలంగా నాటుకు పోతుంది . కేవలం సరదాకో, సంతోషానికో పిల్లం చేత ఇటు వంటి వేషాలు , డైలాగులు వేయిస్తున్నాము అనుకుంటున్నారు కాని ఆ పాత్రలు వాళ్ళని ఆవహించి చంద్రముఖులుగా మారుతున్నారు అని గ్రహించ లేకపోతున్నారు. ఇందుకు సాక్ష్యం ఇటీవల పుష్ప సినిమా తొక్కిసలాటలో జరిగిన ఉదంతమే . సంధ్య థియేటర్ దగ్గర జరిగిన తొక్కిసలాటలో ఒక బాబు, తల్లి చనిపోయిన తరవాత.. హాస్పటల్లో ఉన్న ఆ బాబు తండ్రి వివిధ చానళ్ళతో మాట్లాడుతూ.. మా బాబు అల్లు అర్జున్ కి పెద్ద ఫ్యాన్. పుష్ప సినిమా చాలా సార్లు చూశాడు, రీల్స్ కూడా చేశాడట పుష్ప సినిమా మీదమేము వాడిని పుష్ప అని పిలుస్తాము, వాడి సంతోషం కోసమే సినిమాకి వచ్చాము అని ఒకింత గొప్పగా చెప్పాడు అదేదో ఘన కార్యం అన్నట్టు .

ఇక్కడ ఆ బాబు తప్పు ఏ మాత్రం లేదు. అందరి పిల్లల్లానే ఖాళీ మెదడుతో (బ్లాంక్ స్లేట్ )పుట్టాడు ఆ బాబు. ఆ పలక మీద ఏం రాస్తే అదే నేర్చుకుంటాడు. మరి ఎవరు రాస్తారు? ముఖ్యంగా అమ్మానాన్నలు. కదా?అంటే ఈ పైన చెప్పిన ప్రతి పాయింట్ కూడా ఆ బాబు మెదడులో రాసింది, అలవాటు చేసింది ఆ బాబు తల్లిదండ్రులే.

పసి పిల్లలను అలాంటి చోటకు తీసుకెళ్లడంలో తల్లిదండ్రుల తీరును తప్పు పట్టాల్సిన పని లేదా?చిన్న పిల్లలను అర్ధరాత్రి సినిమాలకు తీసుకెళ్లడం మాత్రం ఎంత వరకూ కరెక్టు? పిల్లలపై ప్రేమ అంటే, ఇలాంటి షోలకు తీసుకెళ్లడమా? ఇలాంటి చోట్లకు పిల్లలను తీసుకెళ్లే మిగతా తల్లిదండ్రులకు ఇదో హెచ్చరిక. పిల్లలు సినిమాలను ఇష్టపడొచ్చు, ఇంట్లో సినిమా పోస్టర్లను తగిలించవచ్చు! అయితే.. వయసుకు తగ్గట్టుగా పిల్లలను ఉంచాల్సిన బాధ్యత అయితే తల్లిదండ్రులదే! అయితే ఈ ఇంగితం రోజురోజుకూ పోతోందేమో! తెలుగునాట సినిమా జాడ్యం తీవ్రవాదపు స్థాయిలను తాకి చాలా కాలం అవుతోంది. దాదాపు దశాబ్దంన్నర నుంచి ఆడ, మగ తేడాలేకుండా అర్ధరాత్రి షోలకు హాజరవ్వడం చాలా ప్రాంతాల్లో అలవాటుగా మారింది.

ఒక సినిమా యాక్టర్ కి ఫ్యాన్ అవ్వడం తప్పు కాదు కానీ... ఇక్కడ మనం అర్థం చేసుకుంటే... ఆ బాబు ఫ్యాన్ అయ్యింది యాక్టర్ కి కాదు. పుష్ప అనే క్యారక్టర్ కి. అందుకే పుష్ప మీద రీల్స్ చేశాడు. ఇంట్లో వాళ్ళు ఎంకరేజ్ చేస్తూ పుష్ప... పుష్ప అని పిలిచారు. పుష్ప 1 సినిమాకి



U/A 13+ rating ఉంది. అంటే, 13 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలు తల్లిదండ్రుల సమక్షంలోనే చూడాలి అని. అంటే దాని అర్థం ఆ వయసు పిల్లలు తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఉంది, జాగ్రత్త పడండి అని వార్న్ చేసినట్టే కదా?

అసలు పిల్లలు అన్నేసి సార్లు చూసేంత మంచి ఏముంది అందులో? (ఈ ఒక్క సినిమానే కాదు, ఈ మధ్య కాలం లో వచ్చిన పోకిరి , దేవర , సాలార్ ..ఇలాంటి వన్నీ కూడా) ప్రతి సినిమాలో రక్తపాతం , అసభ్యకర సంభాషణలు , శ్రుతి మించిన శృంగారం .హీరో ఓ రౌడినో, రాక్షసుడో లేక స్మగ్లరో అయి ఉంటాడు . పోలీసులు ఒట్టి దద్దమ్మలు. ఇక ఉపాద్యాయుల పరిస్తి మరీ ఘోరం , వాళ్ళను బఫున్లకన్నా హీనంగా చూపిస్తున్నారు .ఇటువంటి సినిమాలనుంచి పిల్లలు ఏమి నేర్చుకున్తున్నారో అసలు ఎవరన్నా గనిస్తున్నారా ?

చిన్న పిల్లల మెదళ్ళు దూది ముక్కల్లాంటివి. మంచి నీరు పోసినా పీల్చుకుంటుంది. విషం కలిపిన నీరు పోసినా పీల్చుకుంటుంది. పిండినప్పుడు, ఏది పీల్చుకుంటే అదే బయటకి వస్తుంది.సినిమా చూడటం తప్పుకాదు .పిల్లలకు మంచి సినిమాలు చూపించాలి .సత్యం సుందరం, అమరన్ ఇలాంటి సినిమాలను ఎందుకు చూపించరు .సినిమా అయిపోయాక ఇంట్లో మాట్లాడుకోవడానికి బోలెడన్ని విషయాలు ఉంటాయి , ఆడుకోవాల్సిన ఆటలు బోలెడన్ని ఉంటాయి. అయినా ఇంకా పుష్ప, పుష్ప అంటూ ఎందుకు మాట్లాడుకోవాలి? ఒకవేళ మాట్లాడినా, ఏం చెప్పాలి?

"సినిమా బాగుంది. అల్లు అర్జున్ బాగా యాక్షన్ చేశాడు. కానీ అది సినిమా నాన్నా. అసలు ఆ సినిమాలో లాగా చెట్లు కొట్టేయడం తప్పు కదా? అలా దొంగతనంగా వాటిని అమ్మడం ఇంకా తప్పు కదా?", అంటూ మాట్లాడితే...

పిల్లలు సినిమా వేరు, నిజ జీవితం వేరు అని తెలుసుకుంటారు. అలా కాక ఎంకరేజ్ చేస్తూ, అబ్బో, అబ్బొబ్బో అని మాట్లాడితే... పిల్లలు ఆ సినిమానే నిజం అనుకుంటారు. దూకుడుగా గా ఉంటేనే హీరో అనుకుంటారు. నిర్లక్ష్యం గా మాట్లాడితేనే గొప్ప అనుకుంటారు. ఎవరిని పడితే వాళ్ళను కొట్టటం తప్పు కాదనుకుంటారు .అవే ఆలోచనలతో ఎదిగి అసాంఘిక శక్తులుగా మారతారు .

అలా కాక... మేజర్ ముకుంద్ గురించి, లేదా సత్యం సుందరం లో అంతర్లీనంగా దాగి ఉన్న చిన్న చిన్న సంతోషాలు, ప్రేమలు గురించి మాట్లాడుకుంటే... హీరో అంటే ఇది మేజర్ ముకుంద్ లా పోరాడేవాడు లేదా సత్యంలా భయాన్ని జయించి ధైర్యంగా
చేసిన తప్పుని ఒప్పుకునేవాడు అని తెలుసుకుంటారు కదా? తల్లిదండ్రులను తప్పుబట్టడం నా ఉద్దేశ్యం కాదు. ఒక తప్పు జరిగినప్పుడు, దాని నుండి మనం అందరం నేర్చుకునే విషయాలు ఎన్నో ఉంటాయి. అవి మాత్రమే చెప్పాలి .

ఇంట్లో పిల్లలి సినిమా హీరోలకు "ఫ్యాన్" అవుతున్నారని ఆనంద పడొద్దు .పిల్లలు ఫ్యాన్ అవుతున్నది యాక్టర్ కి కాదు క్యారెక్టర్ కి.ఆ కారక్టర్ లో వాళ్ళు వాళ్ళని మరచిపోతున్నారు . అలాగే కొనసాగితే వాళ్ళు మాయమై ,ఆ కారక్టర్ మాత్రమే( చంద్రముఖిలే ) మిగులుతాయి మనకు .ముందుగా తలిదండ్రులు , తరువాత ఉపాధ్యాయులు మారితేనే... పిల్లలు మంచి మనుషులుగా ఎదుగుతారు. లేకపోతే ఈ సమాజం నిండా విష పుష్పలే మిగులుతాయి .

★★★

కథ

# వెల్ డన్ షబ్బీర్!

సి.హెచ్. నాగార్జున శర్మ.

నా మనవరాలి బారసాల మహోత్సవము తిరుపతిలో జులై 7 వ తారీఖున జరపడానికి ఇరు కుటుంబాల వారు నిశ్చయించారు.

ఆ మహోత్సవానికి హాజరు కావడానికి ఇరు కుటుంబాల బంధు వర్గం వారు హైదరాబాదు, విజయవాడ, కోదాడ మరియు గుంటూరు ల నుండీ బయలుదేరి తిరుపతి చేరుకున్నారు బారసాల మహోత్సవ సమయానికి.

ఈ ప్రయాణంలో భాగంగా మా పెద్ద బావమరిది కొడుకు చలపతి ఓ ఫార్మా కంపెనీలో ఏరియా మేనేజరుగా పనిచేస్తున్నాడు. నివాసం గుంటూరు. ఉద్యోగ నిర్వహణలో భాగంగా నెలకో, నెలన్నరకో ఒకసారి క్యాంపు మీద తిరుపతి వస్తుంటాడు. ఆవిధంగా జూన్ నెలలో తిరుపతి రావడం జరిగింది. అలా వచ్చినప్పుడు చలపతితో నేను, మా శ్రీమతి “వచ్చే నెల జులై 7 వ తారీఖున మా మనవరాలి బారసాల మహోత్సవం జరుగుతుంది.



ఆ మహోత్సవానికి మీ కుటుంబ సభ్యులందరూ తప్పకుండా రావలెనని" చెప్పడం జరిగింది.

మా మాటలు విన్న చలపతి నా శ్రీమతితో " పద్దత్తా! నాకు వచ్చే నెల 5 వ తారీఖున హైదరాబాదులో ఆఫీసు మీటింగ్ ఉంది. ఆ మీటింగ్ చూసుకుని సికింద్రాబాద్ నుండీ బయలుదేరి నారాయణాద్రి కి రిజర్వేషన్ చేసుకుంటాను. మా ఫ్యామిలీ మెంబర్స్ కి గుంటూరు నుండీ తిరుపతికి, తిరుపతి నుండీ గుంటూరుకి రానూ, పోనూ రిజర్వేషన్ చేయిస్తాను" అని చెప్పి తను తిరుపతి నుండీ గుంటూరుకు వందే భారత్ కి వెళ్ళిపోయాడు.

★★★★

జూలై 5 వ తారీఖున–

హైదరాబాదులో జోనల్ మేనేజర్ అధ్వర్యంలో సమీక్షా సమావేశం జరుగుతున్నది. ఆ సమావేశానికి రీజినల్ మేనేజర్లు, ఏరియా మేనేజర్లు, రెప్రెజెంటేటివ్ లు హాజరయ్యారు.

సమీక్షా సమావేశం ఉదయం ఎనిమిదిన్నర గంటలకు మొదలైంది. సమావేశం మొదలయ్యే సమయానికి చలపతి హాజరయ్యాడు. ఆ సమయానికి తన జట్టు సభ్యులెవ్వరూ రాకపోవడంతో జోనల్ మేనేజరు చలపతితో "సమావేశానికి టైముకు నువ్వొస్తే సరిపోదు. నీతోపాటూ నీ టీం సభ్యులందర్నీ కూడా మీటింగుకి టైం కి తీసుకురావాలి. అది నీ బాధ్యత" అని అన్నాడు కాస్తంత కోపం ధ్వనించిన కంఠంతో.

ఓ.కే. సార్! సారీ ఫర్ ది హేపెనింగ్. దిస్ టైప్ ఆఫ్ మిస్టేక్ విల్ నాట్ రిపీట్ ఎగైన్ ఇన్ ది ఫోర్త్ కమింగ్ మీటింగ్స్" అని తన సీట్లో కూర్చున్నాడు చలపతి.

సమీక్షా సమవేశం జరుగుతున్నది. ఇంతలో లంచవర్ అవడంతో అందరం లంచ్ కెళ్ళాము.

★★★★

లంచ్ తరువాత సమీక్షా సమావేశం కొనసాగుతున్నది. పోస్ట్ లంచ్ సెషన్ లో వెయిటింగు లిస్ట్ లో ఉన్న తన ట్రైన్ టికెట్ కాస్త కంఫర్మ్ అయినట్లు ఐ.ఆర్.సి.టి.సి. నుండీ చలపతి సెల్ కు మెసేజ్ వచ్చింది. ఇక అప్పటి నుండీ మదలైంది చలపతి టెన్షన్. ఆ టెన్షన్ ఎందుకంటే సాయంకాలం నారాయణాద్రి కి వెళ్ళడానికి వీళ్ళు పర్మీషన్ ఇస్తారో, ఇవ్వరో నని.

ఒకవైపు చలపతి తనలో అలా అనుకుంటూనే మరోవైపు తను రిపోర్ట్ చేసే రీజినల్ మేనేజర్ తో "సార్! సాయంకాలం ఏడు గంటలకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో తిరుపతికి బయలుదేరే నారాయణాద్రికి వెళ్ళాలి. తిరుపతిలో ఓ ముఖ్యమైన ఫంక్షన్ కు అటెండ్ అవ్వాలి. పర్మీషనివ్వండి" అని అడిగాడు.

"పర్మీషనా!"

"పర్మీషనివ్వడానికి కుదర్దులేగానీ ఏడింటికి మీటింగ్ ఐపోతుంది. అటు తర్వాత వెళ్ళు తిరుపతికి" అని అన్నాడు రీజినల్ మేనేజరు.

ఆ మాటలు విన్న చలపతి వెంటనే ఏడింటికి ఏ బస్సుందో చెక్ చేశాడు. ఏ.సి. స్లీపర్ బస్సుంది. అందులో హైదరాబాదు నుండీ తిరుపతికి టిక్కెట్టు ఖరీదు రెండు వేల రూపాయలు. అదే నారాయణాద్రి లో టిక్కెట్టు కంఫర్మ్ అయ్యింది. అనవసరంగా రెండు వేల రూపాయలు ఖర్చు పెట్టడం ఎందుకనుకుని మరొకసారి రీజినల్ మేనేజర్ని పర్మీషన్ ఇవ్వమని అడిగాడు చలపతి.

"జోనల్ మేనేజర్ గార్ని అడగండి పర్మీషన్. ఆయనిస్తే తీసుకోండి. నాకెలాంటి అభ్యంతరమూ లేదు" అని రీజినల్ మేనేజరు తప్పించుకున్నాడు.

రీజినల్ మేనేజర్ ఆ మాటనంగానే చలపతికి గుండె జారినంతపనయ్యింది. ఎందుకంటే ఆ జోనల్ మేనేజర్ ని చూడటం ఇదే మొదటిసారి. పొద్దున టీం మెంబర్లని సమీక్షా సమావేశానికి సకాలంలో తీసుకురాలేదని ఆయన దగ్గర చీవాట్లు తిన్నాను. అలాంటిది ఇప్పుడు పర్మీషన్ అడిగితే ఇస్తాడో! ఇవ్వడో!



ఏదైతే అదవుతుందిలెమ్మనుకుని కాస్తంత ధైర్యాన్ని కూడగట్టుకొని జోనల్ మేనేజర్ తో "సర్! నౌ ఐ వాంట్ పర్మిషన్" అడిగాడు చలపతి.

"వై?"

"తిరుపతి వెళ్ళడానికి. నారాయణాద్రికి రిజర్వేషన్ చేసుకున్నాను. పోస్ట్ లంచ్ సెషన్ లో టిక్కెట్టు కంఫర్మ్ ఐనట్లుగా ఐ.ఆర్.సి.టి.సి నుండీ వచ్చిన మెసేజ్ ని చూపించాడు. ట్రైన్ సికింద్రాబాద్ స్టేషన్ లో ఏడు గంటలకు డిపార్చర్. ఇప్పుడు టైం ఆరు గంటల ఇరవై నిమిషాలు ఐంది. స్టేషన్ కి వెళ్ళడానికి క్యాబ్ బుక్ చేసుకున్నాను సార్! క్యాబ్ వాడు క్రింద నా కోసం వెయిట్ చేస్తున్నాడు. క్యాబ్ ఓ.టి.పి. నంబర్ ఇది సర్ అని ఫోనులో చూపించాడు. ఈ ట్రైన్ కి వెడితే తిరుపతి కి రేపు ఉదయం ఏడింటికి చేరుతాను. తిరుపతిలో రేపు కలవాల్సిన డాక్టర్లను కలవడానికి వీలవుతుంది సార్!" అని చెప్పడంతో జోనల్ మేనేజర్ యువర్ పర్మీషన్ గ్రాంటెడ్. ఓ.కే డోంట్ డిలే, గో ఫాస్ట్" అని అన్నాడు.

పర్మీషన్ గ్రాంట్ చేసుకున్న ఆనందం ఒక వైపు, మరో వైపు క్యాబ్ వాడు ఫోన్ చేసి తొందరపెడుతుండటంతో ఉక్కిరి బిక్కిరై వాడి ఫోన్ లిఫ్ట్ చేసి అతడితోటి "వచ్చేస్తున్నాని" చెప్పి లిఫ్ట్ లో క్రిందకు దిగి క్యాబ్ ఎక్కి కూర్చొని డోరు వేసుకుని డ్రైవరుతో "త్వరగా పోనివ్వాలి. లేకపోతే నేనెక్కవలసిన నారాయణాద్రి మిస్ ఐతే చాలా ఇబ్బందులనెదుర్కోవలసి వస్తుంది. కాబట్టి ఎలాగైనా సరే నేనా ట్రైన్ ని క్యాచ్ చెయ్యాలి" అని అన్నాడు చలపతి క్యాబ్ డ్రైవర్ తో.

క్యాబ్ లో పది నిమిషాలు పాటు ప్రయాణం జరిగిన తర్వాత గుర్తొచ్చింది తన సూట్ కేసును తీసుకురావడం మరచిపోయాడన్న విషయం. క్యాబ్ డ్రైవర్ తో "సూట్ కేసును మర్చిపోయాను. వెనక్కెళ్ళి తీసుకురావచ్చా! అడిగాడు చలపతి. అందుకు సమాధానంగా క్యాబ్ డ్రైవర్ చలపతితో "సార్! ఈ ట్రాఫిక్ లో వెనక్కెళ్ళి సూట్ కేసును తీసుకురావడానికెళితే మీరు నారాయణాద్రి ట్రైన్ మిస్ అవడం ఖాయం. కాబట్టి మీ అసిస్టెంట్ కి ఎవరికైనా ఫోన్ చేసిగానీ, మెసేజ్ పెట్టిగానీ మీ సూట్ కేసుని స్టేషనుకి తీసుకు రమ్మని చెప్పండి ఆలస్యం చెయ్యకుండా!
క్యాబ్ డ్రైవర్ తో "గుడ్ ఐడియా!" అని , చలపతి తన అసిస్టెంట్ షబ్బీర్ కి మెసేజ్ పెట్టాడిలా:
"నా సూట్ కేసు ఆఫీసులోనే మర్చిపోయాను. దాన్ని తీసుకుని నువ్వు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్లో ఒకటవ ప్లాట్ ఫాం మీద ఉన్న నారాయణాద్రి ఎక్స్ ప్రెస్ లో యం.1 బోగీ తలుపు దగ్గర నీ రాక కోసం ఎదురు చూస్తూ ఉంటాను. ట్రైన్ బయలుదేరి వెళ్ళే లోపు నువ్వు నా సూట్ కేసుని అందజేయాలి."

"అలాగే సార్! అని షబ్బీర్ రిప్లయ్ మెసేజ్ పెట్టాడు.

అనంతరం షబ్బీర్ ఎంత మాత్రం ఆలస్యం చెయ్యకుండా రాపిడో బైక్ బుక్ చేసుకుని సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ కి ఆగమేఘాల మీద వచ్చాడు. షబ్బీర్ ఒకటవ ప్లాట్ ఫాం లోనికి ప్రవేశించగానే "సికింద్రాబాద్ నుండీ తిరుపతి కి వెళ్ళే నారాయణాద్రి ఎక్స్ ప్రెస్ మరికొద్ది సేపట్లో ఒకటవ నంబర్ ప్లాట్ ఫాం నుండీ బయలుదేరుటకు సిద్ధంగా ఉన్నది" అన్న అనౌన్సెమెంట్ పూర్తవడం, ట్రైన్ కదలడంతో షబ్బీర్ వేగంగా పరుగెత్తుకుంటూ వెళ్ళి యం.వన్ బోగీ ఎంట్రన్స్ లో తన రాక కోసం ఎదురుచూస్తూ నుంచున్న చలపతికి సూట్ కేసు నందజేయడంతో చలపతి షబ్బీర్ వైపు మెచ్చుకోలుగా చూస్తూ "వెల్డన్ షబ్బీర్!" అన్న అర్థం స్ఫూరించేలా చలపతి తన కుడి చేయి బొటనవ్రేలిని పైకెత్తి గాలిలో ఊపుతూ తన సంతోషాన్ని వ్యక్తపరిచాడు.

★★★★ఒ★★★★★

కథ

# కాపలా

రాధ హిమబిందు

ఆ దంపతుల ముందున్న అట్టపై వ్రాసిన అక్షరాలు చూసి వాహనాలపై వెళ్ళే వాళ్లు నడిచి వెళ్ళే వాళ్ళు ఆగి ఆశ్చర్యపోతూ ముందుకు సాగిపోతున్నారు. ఫుట్ పాత్ మీద వరలక్ష్మిదేవి నారాయణ కూర్చుని ఉన్నారు. అరవై ఎనిమిది, డెబ్బయి సంవత్సరాలు ఉన్న ఆ జంట ముఖాలు దైన్యంగా వున్నాయి. ఒక కారు వచ్చి వాళ్ళ ముందు ఆగింది. అందులో నుండి దిగిన మహదేవ్ వాళ్ల దగ్గరికి వచ్చాడు.

"ఎవరండీ మీరు? ఇంతవరకు ఇలా ఎప్పుడూ చూడలేదు? అమ్మా నాన్న అమ్మకానికి సిద్ధంగా వున్నారు. కావలసిన వాళ్ళు కొనుక్కోవచ్చు అని అట్ట మీద వ్రాసి వుంది..అర్థం కావటం లేదు.. కాస్త వివరంగా చెప్తారా?" ఆశ్చర్యపోతూ అడిగాడు

"మాకు ఏభై సంవత్సరాల క్రితం మా అమ్మ నాన్న పెళ్లి చేసారు. మేము మా అత్తగారిని మామగారిని ఎంతో ప్రేమగా బాధ్యతగా చూసుకున్నాం, వాళ్లు తృప్తిగా జీవనాలు వెళ్లదీసి వెళ్లిపోయారు. ఇప్పుడు మా వంతు వచ్చింది.. మాలాగా మా పిల్లలు మమ్మల్ని చూడటం లేదు.

వీరు ప్రైవేట్ కంపెనీలో

ఉద్యోగం చేశారు. పిల్లల్ని బాగానే చదివించారు ప్రయోజకుల్ని చేశారు, ఉద్యోగాలు వచ్చాయి పెళ్లిళ్లు అయ్యాయి. వీరు రిటైరయ్యి పదిసంవత్సరాలయింది. రెండు సంవత్సరాలు ఎంతో కొంత బాగానే చూశారు. ఆ తర్వాత నుండి వాళ్ల దృష్టిలో మేము మోయలేనంత భారంగా అయ్యాము. వాళ్ల ప్రవర్తన మమ్మల్ని చాలా ఇబ్బందులు పెట్టింది అయినా ఎంతో ఓర్చుకున్నాం. వాళ్ల పిల్లల్ని మా దగ్గరికి రానీయకుండా చేశారు. వీరికి పెన్షన్ ఐదువేలు వస్తుంది, రిటైరయిన చాలా మందికి వున్న కష్టాలే మాకూ వచ్చాయి. అమ్మా నాన్న స్థానాలు తొలగిపోయి పనిమనుషులుగా మారాము.. శక్తికి మించిన చాకిరి చేయలేక, వాళ్ల మాటలతో మానసిక బాధ మోయలేక ఇలా బయటకు వచ్చాం. దేశం గొడ్డు పోలేదు అంటారుగా, ఎవరో ఒకరు రాకపోతారా అని ఎదురుస్తున్నాం. ఇదిగో..మీరు వచ్చారు. మా అదృష్టం ఏంటంటే మాకు ఎలాంటి అనారోగ్యాలు లేవు"

"మీరు నాతో రండి.. మా ఇంటికి వెళ్లి మాట్లాడుకుందాం" అంటూ వారిని లేపి డిక్కీలో రెండు పెద్ద బ్యాగులు పెట్టి వాళ్ళను కారు ఎక్కించి ఇంటికి తీసుకొచ్చాడు మహదేవ్. "కూర్చోండి"

అంటూ సోఫా చూపించి ఇద్దరికీ మంచినీళ్లు స్నాక్స్ టీ తెచ్చాడు. భార్య డెలివరీకి వెళ్లిందని చెప్పి ఇల్లంతా ఆత్మీయంగా చూపించాడు.

"రోజులు అస్సలు బాగాలేవు.. ఇంత ధైర్యంగా ఆ ప్లేకార్డ్ పట్టుకొని ఎలా అడగాలనుకున్నారు? ఎవరు వస్తారని మీకు ఆ భరోసా..సరే.. పరిస్థితులు ఏంటో మీరు చెప్పారు. మీ కష్టం.. బాధ నాకు అర్థమయింది ఇప్పుడు మీకోసం ఇద్దరు వస్తారు.. వాళ్లు రాగానే మాట్లాడుకుందాం" అన్న కాసేపటికే దంపతులు వచ్చారు.

"వీళ్లు నాకు దగ్గర బంధువులు.. ఎల్లుండి రాత్రికి అమెరికా వెళుతున్నారు. ఆరునెలలపాటు అక్కడే ఉంటున్నారు, మీరు ఇంటిని చూసుకోవాలి వీళ్ల బదులు మీరు ఇంట్లో ఉంటారు అంతే" "నమస్తే అండీ.. మొన్న మేము కలిసినప్పుడు ఇలా ఇల్లు చూసుకునే వాళ్ళు ఎవరైనా వుంటే బాగు అని అన్నాం, మా అబ్బాయి అమ్మాయి అమెరికాలో ఉంటారు. మూడునెలల క్రితం మా అబ్బాయి మాకోసం ఇల్లు కొన్నాడు, కొత్త ఇంటికి వచ్చాం.. ఆరునెలలు తాళంవేసి ఉంచడం ఇష్టం లేదు. మహదేవ్ మీ గురించి ఫోన్లో చెప్పాడు.. మీకు ఇలాంటి పరిస్థితి రావడం బాధగా ఉంది. అందరి జీవితాలు ఒకేలా ఉండవు కదా, మీకు అభ్యంతరం లేకపోతే ఈ ఆరునెలలు మా ఇంటిని జాగ్రత్తగా చూసుకోగలరా? పనమ్మాయి ఉంటుంది..

ఆలోచించుకుని చెప్పండి" వాళ్లు అలా మాట్లాడారో లేదో ఇద్దరూ చేతులు జోడించారు.

"మహదేవ్ గారూ.. ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం. ఇంత త్వరగా మా జీవితాలకు ఒక పరిష్కారం దొరుకుతుందనుకోలేదు.. మేము పెద్దగా ఏమీ కోరుకోమండి.. మీ ఇంటికి కాపలాగా వుంటాం. మా ఆధార్ కార్డ్స్ నా ఉద్యోగానికి సంబంధించిన పేపర్లు చూపిస్తాం మీకు మాపై నమ్మకం కలగాలి కదా..పనమ్మాయిని మీరు వచ్చిన తర్వాత పెట్టుకోండి. ఆ పనేదో మేమే చేస్తాం. ఆమెకు ఇచ్చే జీతానికి మరో రెండువేలు కలిపి మాకు ఇవ్వండి. దేవుడు దీపం ఇలాంటివి అన్నీ చూసుకుంటాం.. మీ పద్ధతి ప్రకారం మేము నడుచుకుంటాం. మీకు ఏ చిన్న అసౌకర్యం మా వలన రాదు. వీడియో కాల్ చేస్తాం.. మేము వచ్చిన ఏరియా చెప్తాం.. మా గురించి మీరు తెలుసుకోండి" అంటున్న వాళ్ళిద్దర్నీ ఆపేక్షగా చూశారు ఆ దంపతులు. కాసేపు మాట్లాడి వాళ్లు వెళ్లిపోయారు. ఆరాత్రి అక్కడే వున్నారు వరలక్ష్మీదేవి నారాయణ. తెల్లవారి ఆ దంపతుల నుండి మహదేవ్ కు కాల్ వచ్చింది. 'వాళ్ళు చెప్పింది అంతా నిజమే అని, బంధువుల ఇళ్లలో కొద్దిరోజులు ఉన్నారని,



కొడుకులు బాగా చూడకుంటే వంటపనులకు సహాయంగా వెళ్లేవాళ్ళని, ఇప్పుడు వాళ్లు ఎక్కడున్నారో మాకు తెలియదు' అని చుట్టుపక్కల వాళ్ళు చెప్పారని ముగించారు. తెల్లవారి వాళ్ళను బంధువుల ఇంటికి తీసుకెళ్లాడు మహదేవ్.

★★★★★

మహదేవ్ ఎదురుగా ఇంటి విషయాలు అన్నీ వాళ్లకు చెప్పి కొత్త కాబట్టి ఏమైనా కావాలంటే చూడమని మహదేవ్ కు చెప్పారు ఆ దంపతులు. ఒకరోజంతా నలుగురు కలిసిమెలిసి చాలా చనువుగా మాట్లాడుకున్నారు. తెల్లవారి రాత్రి వాళ్లు అమెరికా వెళ్లిపోయారు. అప్పుడప్పుడు మహదేవ్ వచ్చి పరామర్శించటం ఆ ఇద్దరికీ ఎంతో సంతోషంగా ఉంది. వాళ్లు ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా ఆనందంగా ఉండటం అతనికి చాలా ఆశ్చర్యం వేసింది. నారాయణ మధ్య మధ్య కారు డ్రైవ్ చేయడం, వరలక్ష్మిదేవి భక్తి ఛానల్ పెట్టటం.. ఇద్దరు కలిసి వెబ్ సీరీస్, సినిమాలు చూడటం, ఇంటిపని వంటపని చూసుకోవటం ఇలా అన్నీ అతనికి నచ్చాయి.. ముఖ్యంగా ఇండిపెండెంట్ ఇల్లు కావటంతో ఇంటి చుట్టూ కొత్త మొక్కలు వేసి, శ్రద్ధగా వాటిని సంరక్షించడం మరీ నచ్చింది. నెలరోజులు గడిచాయి. శుక్రవారం నాడు ఆడపిల్ల పుట్టినట్లు వీళ్లకు ఫోన్ చేసి చెప్పాడు మహదేవ్. అమెరికా నుండి ప్రతిరోజు వీడియో కాల్ చేసి వాళ్లు మాట్లాడటం.. ఇల్లు పరిశుభ్రంగా ఉండటం, ఇంటి చుట్టూ మొక్కలు పెరగటం చూసి వాళ్లకు మరింతగా నచ్చి నిశ్చింతగా ఫీలయ్యారు. నెలలు గడిచాయి..ఆరునెలలు ముగిసేలోపు వాళ్లకు మరో ఇల్లు కుదిరింది. ఈ ఇంటినుంచి ఆ ఇంటికి కాపలా వెళ్లారు. అక్కడా ఇలాంటి ఆహ్వానం లభించటం సంతోషంగా అనిపించింది. నాలుగు సంవత్సరాల కాలం గడిచింది. మూడునెలలు కొందరు ఆరునెలలు కొంతమంది వాళ్ళను ఇంటి కాపలాగా పెట్టుకున్నారు. ఆరోజు మహదేవ్ కొన్ని పాంప్లెట్స్ తెచ్చి చూపించాడు. 'కాపలా' అంటూ హెడ్డింగ్ తో 'అమెరికా వెళ్లే వాళ్లకు ఒక తీపి కబురు, మీరు అమెరికా వెళ్ళినప్పుడు వీళ్ళు మీ ఇంటికి కాపలాగా ఉంటారు' అంటూ కింద వాళ్ళిద్దరి పేర్లు ఫోన్ నెంబరు ఫొటోలతో మ్యాటర్ ఉంది. పాంప్లెట్ చదివి మహదేవ్ ను ఇద్దరూ చెమర్చిన కళ్లతో ప్రేమగా అక్కున చేర్చుకున్నారు. ఎప్పటిలా అతనికి కవర్ తెచ్చి ఇచ్చారు.

"ఎన్నాళ్ళు ఈ కవరు ఇలా దాస్తారు? సారీ..ఎప్పుడూ చెప్పే మాటే ఇప్పుడూ చెప్తాను. నేను మీ ఇద్దరికీ మొబైల్ ను బహుమతిగా కొనిచ్చాను. మాకంటే ఎక్కువగా మీరు నేర్చుకున్నారు ఇప్పుడు ఎంతమందికి మీరు ఉదాహరణగా నిలిచారు? మా అమ్మ నాన్న నా భార్య పాప మా అత్తగారు మామగారు ఇలా ఎంతమంది మీ ప్రేమను అభిమానాన్ని పొందుతున్నారు? మరో సారి ఇలా కవరు ఎప్పుడూ ఇవ్వకండి" అంటూ ఇద్దరికీ చేతులు జోడించి నమస్కరించాడు.

★★★★★

నెలలు గడిచిపోతున్నాయి. ఆరోజు వరలక్ష్మీదేవి మొబైల్ కు కాల్ వచ్చింది. "హలో ఎవరండీ" అంటున్న మాటకు అవతలనుండి సమాధానం రాలేదు. మరో రెండుసార్లు 'హలో' అనేసరికి "అమ్మా..నేను దినకర్ ను..ఫోన్ ఆఫ్ చేయకమ్మా ఎలావున్నారు? అని అడగను మీరు చాలా బాగున్నారని మాకు తెలిసింది. మీరు పంచుతున్న పాంప్లెట్ మాకు కూడా చేరింది"
"ఇంతకూ ఫోన్ చేసిన విషయం ఏంటి? మీరు మీ పిల్లలకోసం అమెరికా వెళ్తుంటే మీ ఇంటికి కాపలా వుండాలా? ప్రస్తుతానికి కుదరదు. ఇప్పుడే అవసరాన్నిబట్టి చెరో ఇంట్లో ఉంటున్నాం"
"అమ్మా..ఇన్ని సంవత్సరాల తర్వాత మాట్లాడుతున్నాను.. కాస్త మంచిగా మాట్లాడమ్మ"
"నేను మంచిగా మాట్లాడాలా? మేము హీనపరిస్థితిలో వుంటే ఇలా ఫోన్ చేసేవాడివా? మేము ఎంతో కొంత బాగున్నాం కాబట్టే, మా గురించి తెలిసింది కాబట్టే ఇలా పలుకరించావు. అయినా ఇన్ని సంవత్సరాలకు ఇప్పుడు ఎందుకురా ఈ పలుకరింపులు?"

"అమ్మా.. ఇలాంటి మాటలు మాట్లాడకు. మా గురించి పిల్లల గురించి చెప్పాలని ఫోన్ చేశాను"

"మరి.. మా గురించి? ఆ మాటే మర్చిపోయావు కదరా.. ఇప్పుడు ఎందుకురా ఈ మాటలు?"

"నువ్వు అప్పటిలాగే ఉన్నావు, ఏమీ మారలేదమ్మా.. ఇక నాన్న అస్సలు మారి ఉండడు"

"నువ్వు తప్పుగా ఊహిస్తున్నావు.. మేము చాలా మారాం.. ఎవరి మీద ఆధారపడటం లేదు.. ఆర్థికంగా ఎంతో బాగున్నాం.. మాకు స్వతంత్రంగా బ్రతికే శక్తి ఉంది. మేము ఉన్నన్నినాళ్ళు ఇలా పనిచేస్తూనే ఉంటాం.. మమ్మల్ని ఆదరిస్తున్న వాళ్లకు మేము అండగా ఉంటున్నాం, ప్రతిఫలం పొందుతున్నాం. మా చుట్టూ కొడుకులతోపాటు, కూతుళ్లు తమ్ముళ్లు మరదళ్ళు, ఇలా ఎంతో బంధుజనం మాకున్నారు. వీళ్లను వదులుకొని ఎక్కడికీ రావాలనిపించటం లేదు. మమ్మల్ని ఇంటికి రమ్మని పిలవడానికి కదా నువ్వు ఫోన్ చేసింది? మేం, డబ్బు సంపాదించే యంత్రాలలాగా కనిపించేసరికి మరో ప్లాన్ వేసావా?"

"ఎన్ని అనుకున్నా తల్లి కొడుకులమే అవుతాం కదా? ఎందుకలా అపార్థంగా మాట్లాడుతావు?"

"నేను అపార్థంగా మాట్లాడటం లేదు.. చాలా అర్థవంతంగా మాట్లాడుతున్నాను.. మేము సొంత కొడుకుల దగ్గర ఏమైతే కోల్పోయామో, అవి మాకు ఇక్కడ సమృద్ధిగా దొరుకుతున్నాయి ఇవి వదులుకుని మీ దగ్గరికి ఎందుకు రావాలి? తమ్ముడు చంద్రకాంత్ నీ పక్కనే ఉన్నాడు కదూ"

"అవును ఉన్నాను.. నువ్వు బాగానే ఊహించావు అమ్మ.. నిజమే.. మా దగ్గరికి మిమ్మల్ని రమ్మని పిలవాలనే కాల్ చేశాం.. ఇందులో భయపడేది ఏముంది?" అంటున్న చంద్రకాంత్ తో మాటలు పెంచాలనిపించలేదు.

"అమ్మా..ఒక విషయంలో మీకు మా అవసరం పడుతుంది" అన్న దినకర్ మాటలకు నవ్వింది వరలక్ష్మిదేవి.

"ఇప్పటిదాకా మాకు ఎలాంటి అనారోగ్యాలు రాలేదు. వయసురీత్యా ఏదైనా జరగటం సహజం, ఆ విషయంలో మాచుట్టూ వున్న మా బలగం పోటీ పడటానికి సిద్ధంగా వున్నారు, నాకు వేరే కాల్ వస్తుంది వుంటాను, స్పీకర్ పెట్టాను, మీ నాన్న కూడా నీ మాటలు విన్నారు" అంటూ కాల్ కట్ చేసింది వరలక్ష్మిదేవి.. నారాయణ చిరునవ్వులు చిందిస్తూ భార్యనే చూశాడు.

★★★★★


## నమ్మకాలు- నిజాలు

# ఏ మతం లోను సైన్సు లేదు

సూర్యుడు, చంద్రుడు మొదలైనవి భూమి చుట్టూ తిరుగుతున్నాయనే నమ్మకం పుస్తకాలలో చేరి మతభావనలలో అంతర్భాగమైంది. కోపర్నికస్ (1473–1543) దీన్ని కాదని సూర్యుని చుట్టూ మిగతా గ్రహాలు తిరుగుతున్నాయనే 'సూర్య కేంద్రక సిద్ధాంతం' ప్రతిపాదించి, విశ్వాసాలతో ఇబ్బందులు పడి, అలాగే మరణించాడు. కానీ గెలీలియో టెలిస్కోపుతో ఏది ఏమిటో విప్పిచూపాడు. భూకేంద్రక సిద్ధాంతం కంటే సూర్యకేంద్రక సిద్ధాంతం అర్థవంతమని వివరించాడు. ఫలితంగా అది మత పెద్దలకు కంటగింపుగా మారింది. అయినా పట్టు వదలక ఈ విషయాలను నాటకంగా రాసి, మరింతగా జనాల్లోకి తీసుకెళ్లిన సృజనశీలి గెలీలియో. ఈ సాహసగుణమే ఉద్యోగానికి ఎసరుపెట్టింది. చివరికి గృహఖైదులో కనుమూసేలా చేసింది. గెలీలియో ప్రతిపాదనను గుర్తించినట్టు 1992 అక్టోబర్ 31న వాటికన్ ప్రకటించిన విషయాన్ని గుర్తుంచుకోవాలి.

# మేలుకొలుపు

గెలీలియోతో ఆధునిక విజ్ఞానం మొదలైందని పరిగణిస్తూ క్రీ.శ. 1550ను ప్రారంభంగా సూచిస్తాం. ఆయనను ఆధునిక వైజ్ఞానిక పితామహుడిగా పరిగణించాలని ఆల్బర్ట్ ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ వంటి వారు పేర్కొంటారు. కటకాలను ఉపయోగించి దూరపు వస్తువులను తలకిందులుగా చూడగలుగుతున్నారని తెలియగానే ఆరునెలల్లో టెలిస్కోపు నిర్మించుకున్నారు గెలీలియో. దీనితో పాలపుంత విషయాలు, జూపిటర్ గ్రహానికుండే చంద్రుళ్ళు, శని గ్రహపు వలయాలు— ఇలా చాలా సంగతులు చూపించి సైన్స్ ఏమిటో వివరించిన తొలి ప్రాయోజిక శాస్త్రవేత్త. తన టెలిస్కోపును తనే తయారుచేసుకున్న ఇంజనీరు కూడా! వైద్యుడు కావాలనుకున్నా గణితం మీద ఇష్టంతో గణితాచార్యుడై ప్రకృతి నియమాలు గణితాత్మకమని ప్రతిపాదించారు.



బరువైన వస్తువు, తేలికైన వస్తువు కన్నా వేగంగా కిందకి పడుతుందని అరిస్టాటిల్ (క్రీ.పూ. 384–332) భావించాడు. అది నిజమేనని నమ్ముతూ సాగింది యావత్తు ప్రపంచం సుమారు 20 శతాబ్దాల పాటు! దీన్ని కొందరు విభేదించినా, అరిస్టాటిల్ ప్రతిష్ఠ కారణంగా ఆ అభిప్రాయం చలామణి అవుతూ వచ్చింది — గెలీలియో రంగ ప్రవేశం దాకా! ఇటలీ లోని వాలిన పీసా గోపురం నుంచి వేర్వేరు బరువులున్న వస్తువులను పడవేసి, అరిస్టాటిల్ చెప్పిన భావన తప్పు అని రుజువు చేశాడు గెలీలియో గెలీలి. ఈ వృత్తాంతం జరిగిందనే ఆధారాలు లేకపోయినా — విరివిగా నేటికీ గిరికీలు కొడుతోంది.


స్థిరపడిన విషయాన్ని ప్రశ్నించే తత్వాన్ని తండ్రి నుంచి పుణికి పుచ్చుకున్న గెలీలియోకు కవిత్వం, సంగీతం, కళా విమర్శ అంటే కూడా ఆసక్తికరమైన అంశాలు. నిజానికి అప్పటికి మతం, ఫిలాసఫీ, సైన్స్ మూడూ ఒకటే అనే తీరులో సాగేవి. ఈయన గొప్పతనం ఏమిటంటే — మతం నుంచి సైన్సును వేరుచేశాడు. తర్వాత ఫిలాసఫీ నుంచి సైన్సును వింగడించి పరిపుష్టం చేశాడు. గెలీలియో చేసిన మరో గొప్ప పని ఏమిటంటే — గణితాన్ని విజ్ఞాన శాస్త్రంలో ప్రవేశపెట్టడం. గణితం రాకతో విజ్ఞాన శాస్త్రానికి కచ్చితత్వం ఒనగూడింది. ఆయన ఎంత సూక్ష్మగ్రాహి అంటే — చర్చిలో ఊగే దీపాన్ని పరిశీలించి — వేగం తగ్గినా, కదిలే దూరం మారినా, చలనానికి పట్టే వ్యవధి మారదని గుర్తించారు. ఎలా సాధ్యమైందిది? నాడిని కొలిచి ఈ విషయం చెప్పారు. పరోక్షంగా 'పల్సోమీటర్' భావనను ఆయన ఇచ్చారు.

1564 ఫిబ్రవరి 15న జన్మించిన గెలీలియో 1642 జనవరి 8న కనుమూశారు. అదే సంవత్సరంలో ఐజాక్ న్యూటన్ జన్మించడం విశేషం! విశ్వాసాలను పరీక్షకు పెట్టడమే కాదు, పరిశీలనతో తనను తాను సవరించుకునే సైన్స్ టెంపర్ కలిగిన గొప్ప సాహసి అయిన శాస్త్రవేత్త గెలీలియో గెలీలియో

★★★.



## ట్రూడో: ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఎందుకొచ్చింది?





కొండేటి వీణ

దాదాపు పదేళ్ల కింద జస్టిన్ ట్రూడో కెనడా రాజకీయాల్లో తీవ్ర పరిణామాలు చోటుచేసుకున్నాయి. కెనడా ప్రధానమంత్రి పదవికి, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయనున్నట్లు జస్టిన్ ట్రూడో వెల్లడించారు. పార్టీకి, ప్రధాని పదవికి కొత్త వ్యక్తిని ఎన్నుకునే వరకు తాను ఆ పదవిలో కొనసాగుతానని.. ఆ తర్వాత బాధ్యతల నుంచి తప్పుకుంటానని చెప్పారు. జస్టిన్ ట్రూడో వ్యవహార శైలి పట్ల గత కొంతకాలంగా కెనడాలోనే తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ఇక భారత్‌తో కయ్యానికి కాలుదువ్విన జస్టిన్ ట్రూడో తీరుపై సొంత పార్టీలోనే తీవ్ర అసమ్మతి నెలకొంది. ప్రధానమంత్రి పదవి నుంచి దిగిపోవాలని లిబరల్ పార్టీకి చెందిన నేతలే కొంతకాలంగా డిమాండ్ చేస్తున్నారు. దీంతో ఎట్టకేలకు తాజాగా పదవికి రాజీనామా చేస్తున్నట్లు జస్టిన్ ట్రూడో ప్రకటన చేశారు.



ప్రధానిగా ఎన్నికైనప్పుడు... అందరూ కెనడాలో తాజా గాలి వీచిందనుకున్నారు. ట్రూడోమేనియా అని పిలిచే వెల్లువలో ఆయన ప్రధాని అయ్యారు. యువకుడు, అందగాడు అయిన ట్రూడోను నాటి అమెరికా ప్రెసిడెంట్ ఒబామాతో పోల్చారు. విస్తృత ప్రజామద్దతు కూడా ట్రూడోకు లభించింది.కానీ దాదాపు పదేళ్ల పాటు అధికారంలో కొనసాగిన తర్వాత ఆయన ప్రజాదరణ క్షీణించింది. సొంత పార్టీలోనే ఆయనకు మద్దతు కరవైంది. కెనడా దేశ ఉప ప్రధానమంత్రి.. ఆర్థిక శాఖ మంత్రి క్రిస్టియా ఫ్రీలాండ్ ఇప్పటికే రాజీనామా చేశారు. జస్టిన్ ట్రూడో కేబినెట్‌లో అత్యంత శక్తిమంతురాలిగా గుర్తింపు పొందిన ఆమె.. ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రజాదరణ కోల్పోతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఇలా దాదాపు దశాబ్ద కాలం కెనడా ప్రధానమంత్రిగా ఉన్న జస్టిన్ ట్రూడో.. రాజకీయ ప్రస్తుతం తీవ్ర అనిశ్చితిని ఎదుర్కొంటున్నారు. ఇక జస్టిన్ ట్రూడో ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సిందేనని సొంత పార్టీ ఎంపీలే డిమాండ్ పెరిగిన నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. ఖలిస్తానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసులో భారత ఏజెంట్ల ప్రమేయం ఉందని గతేడాది కెనడా పార్లమెంటులో జస్టిన్ ట్రూడో చేసిన నిరాధార ఆరోపణలు తీవ్ర దుమారం రేపిన విషయం తెలిసిందే. ఆ తర్వాత భారత్ కెనడా మధ్య దౌత్య పరంగా తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. దీనిపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యవహారం తీవ్రంగా మారడంతో కెనడాలోనే జస్టిన్ ట్రూడోపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. చివరికి అది ఆయన పదవికే ఎసరు పెట్టింది.

ఇది ఇలా ఉంటె ప్రధాని జస్టిన్ ట్రూడో రాజీనామా ప్రకటనపై కాబోయే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. అమెరికాలో కెనడాను విలీనానికి మరోసారి పిలుపునిచ్చారు. కెనడా 51వ రాష్ట్రంగా చేరాలనే ప్రతిపాదనను పునరుద్ఘాటించిన ట్రంప్.. ఈమేరకు తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేశారు. గతంలో ఒకసారి ట్రంప్ ఈ ప్రతిపాదన తీసుకొచ్చిన విషయం తెలిసిందే. 'అమెరికాలో 51వ రాష్ట్రంగా ఉండటం కెనడాలోని మెజార్టీ ప్రజలు కోరుకుంటున్నారు.. ఆ దేశానికి అధిక రాయితీలు ఇచ్చి అమెరికా నష్టపోవాల్సిన అవసరం లేదు.. కెనడా ప్రధాని ట్రూడోకు ఈ విషయం తెలుసు కాబట్టే ఆయన రాజీనామా చేశారు. అమెరికాలో విలీనమైతే దిగుమతి సుంకాలు ఉండవు, పన్నులు తగ్గుతాయి. అంతేకాకుండా రష్యా, చైనాలకు చెందిన నౌకల నుంచి ఎలాంటి ముప్పు ఉండదు' అని ట్రంప్ అభిప్రాయపడ్డారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన తర్వాత ట్రంప్ మాట్లాడుతూ.. కెనడా, చైనా, మెక్సికోలపై 25 శాతం సుంకం వడ్డిస్తామని ప్రకటించారు. తర్వాత ఫ్లోరిడాలోని తన మార్ ఎ లాగో ఎస్టేట్‌లో కెనడా ప్రధానితో ట్రంప్ భేటీ అయ్యారు. అక్రమ వలసలు, డ్రగ్స్ స్మగ్లింగ్ విషయంలో చర్యలు తీసుకోవాలని.. లేనిపక్షంలో సుంకాలు పెంచుతానని ట్రంప్ హెచ్చరించారు. ఒకవేళ, విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రూడోకు సూచించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

★★★

# హెచ్‌ఎంపీ వైరస్: కోవిడ్-19 అంత తీవ్రంగా ఉంటుందా ??

కెనడా ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చలో ఉన్న హెచ్‌ఎంపీ వైరస్‌కు సంబంధించిన కొంత ముఖ్య సమాచారం గురించి తెలుసుకుందాం.

1. హెచ్‌ఎంపీవీ పూర్తి పేరేంటి?
హెచ్‌ఎంపీవీ అంటే హ్యూమన్ మెటాన్యూమో వైరస్. రెస్పిరేటరీ సెన్సిషల్ వైరస్ (ఆర్‌ఎస్‌వీ)తో పాటు న్యూమోవిరిడే కుటుంబానికి చెందినదే ఈ వైరస్ అని అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ తెలిపింది.200 నుంచి 400 ఏళ్ల కిందట పక్షుల నుంచి ఈ వైరస్ పుట్టిందని సైన్స్ డైరెక్ట్ పేర్కొంది. కానీ, అప్పటి నుంచి ఈ వైరస్ పదేపదే పరిణామం చెందుతూ వచ్చింది. ప్రస్తుతం పక్షులకు ఈ వైరస్ సోకడం లేదు.

2. హెచ్‌ఎంపీవీ అంటే ఏంటి?
హ్యూమన్ మెటాన్యూమో వైరస్ (హెచ్‌ఎంపీవీ)ను తొలుత 2001లో నెదర్లాండ్స్‌లో గుర్తించారు. దీనివల్ల, జ్వరం, దగ్గు, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు తలెత్తుతాయి.ఇన్‌ఫెక్షన్ పెరుగుతున్నప్పుడు, బ్రాంకైటిస్ లేదా న్యుమోనియాకు కూడా కారణం కావొచ్చు. చిన్న పిల్లలు, పెద్దవారు, రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు దీనికి ఎక్కువగా ప్రభావితం కావొచ్చు.

3. హెచ్‌ఎంపీ వైరస్ లక్షణాలు ఏంటి?
జ్వరం
దగ్గడం, ముక్కు దిబ్బడ
గొంతు నొప్పి
శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది
వైరస్ తీవ్రమైతే బ్రాంకైటిస్ లేదా న్యుమోనియా వచ్చే ప్రమాదం
ఇతర వైరస్‌లకు మాదిరిగానే ఇది కూడా శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతుంది.

4. హెచ్‌ఎంపీ వైరస్, కరోనాలాంటిదేనా?
హెచ్‌ఎంపీ వైరస్, కోవిడ్-19 రెండూ భిన్నమైనవని కేరళ వన్ హెల్త్ సెంటర్ ఫర్ నిపా రీసెర్చ్ అండ్ రెజీలియెన్స్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ టీఎస్ అనీశ్ చెప్పారు.''కోవిడ్-19 అప్పటికి కొత్త వైరస్. ఈ కారణంతో, ఇతర వైరస్‌ల మాదిరి దీన్ని ఎదుర్కొనే రోగనిరోధక శక్తి ఏ వ్యక్తిలోనూ అప్పటికి లేదు.'' అని తెలిపారు.చైనాలో హెచ్‌ఎంపీవీ అవుట్‌బ్రేక్‌పై పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు . కరోనాలాగా ఇది కొత్తది కాదని, అంతుబట్టని అనారోగ్యమేమీ కాదని తెలిపింది.అయితే, హ్యూమన్ మెటాన్యూమో వైరస్, కోవిడ్-19 రెండూ కూడా అంటువ్యాధులే, శ్వాసకోశాన్ని దెబ్బతీస్తాయి. ఈ రెండింటి లక్షణాలు ఒకే విధంగా ఉన్నాయి. రెండు వైరస్‌లు ఒకే విధంగా వ్యాపిస్తాయి. కోవిడ్-19 లాగా కాకుండా హెచ్‌ఎంపీవీ చికిత్సకు యాంటీవైరల్ థెరపీ లేదా వ్యాక్సీన్ లేదు.

హెచ్ఎంపీవీ అనేది సీజన్‌లలో వస్తుంటుంది. కోవిడ్-19 మాదిరిగా కాకుండా శీతాకాలం, వసంతకాలాల్లో ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తుంటాయి.కోవిడ్-19 తర్వాత కొన్ని దేశాలలో హెచ్ఎంపీవీ కేసులు మూడు రెట్లు పెరిగాయని అధ్యయనాలు చెప్పాయి. కోవిడ్-19 నివారణ చర్యలు అమల్లో ఉన్నప్పుడు ప్రజలు శ్వాసకోశానికి సంబంధించిన అన్ని రకాల జబ్బుల బారిన పడలేదు. కానీ, ఈ చర్యలు సడలించిన తర్వాత, హెచ్ఎంపీవీ వంటి శ్వాసకోశ వ్యాధులు రావడం మొదలైంది

5. హెచ్ఎంపీ వైరస్ ప్రమాదకరమైనదా / ప్రాణాంతకమైనదా?
''ఈ వైరస్‌పై పెద్ద ఎత్తున పబ్లిసిటీ జరుగుతోంది. 15 నుంచి 16 ఏళ్ల కిందటే దీన్ని గుర్తించారు. ఇది సీజనల్ ఇన్‌ఫెక్షన్'' అని ప్రముఖ వైరాలజిస్టు చెప్పారు.''ఇన్‌ఫ్లుయెంజా కేసులతో పాటు ఇది కూడా వస్తుంటుంది. పిల్లలు ఎక్కువగా దీని ప్రభావాన పడతారు.'' అని అన్నారు.'' భారత్‌లో నమోదవుతున్న హెచ్ఎంపీవీ అనేది జలుబు, ఫ్లూ వంటి లక్షణాలకు కారణమయ్యే సాధారణ వైరస్. భయపడాల్సిన పని లేదు. ఇది శ్వాసకోశ ఇబ్బందులు కలిగించే మామూలు వైరస్. తేలికపాటి లక్షణాలను కలిగి ఉంటుంది. సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు వీలుగా దేశంలోని ఆసుపత్రులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నాయి

6. హెచ్ఎంపీవీ ఎలా వ్యాపిస్తుంది?
హెచ్ఎంపీవీ ఒక అంటువ్యాధి. దగ్గడం, తుమ్మడం వల్ల నోటిలో నుంచి వచ్చే ఉమ్మి వల్ల ఇది వ్యాప్తి చెందుతుంది.కరచాలనం, కౌగిలించుకోవడం లేదా ఒకరినొకరు తాకడం వల్ల కూడా ఇది వ్యాప్తి చెందుతుంది. దగ్గు లేదా ముక్కు కారడం వల్ల ఏదైనా ఉపరితలంపై లాలాజలం పడినప్పుడు, వాటిని తాకిన చేతులతో ముఖం, ముక్కు, కన్ను, నోటిని ముట్టుకుంటే ఈ వైరస్ సోకుతుంది.

7. హెచ్ఎంపీవీ సోకకుండా నిరోధక శక్తిని పొందడం ఎలా?
హెచ్ఎంపీవీ కొత్త వైరస్ కాదని దశాబ్దాలుగా ఇది ఉనికిలో ఉందని సింగపూర్‌లోని ఇన్‌ఫెక్షియస్ డిసీజెస్ ఫిజీషియన్ సు లి యాంగ్ చెప్పారు.గతంలో తీసుకున్న చర్యల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రజలందరూ ఈ వైరస్‌ను తట్టుకునేలా ఒకస్థాయి ఇమ్యూనిటీతో ఉన్నారని వెల్లడించారు.అయితే, ఫ్లూ, కోవిడ్, ఆర్ఎస్‌వీల మీద పని చేసేలా ప్రత్యేక వ్యాక్సీన్ ఉన్నట్లుగా హెచ్ఎంపీవీకి లేకపోవడం వల్ల టీకా ద్వారా రోగనిరోధక శక్తిని పొందే అవకాశం లేదని వైద్యనిపుణులు అంటున్నారు.

8. ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి?
బహిరంగ ప్రదేశాల్లో, రద్దీగా ఉండే చోట మాస్క్‌లు ధరించాలి.
ఎప్పటికప్పుడు చేతుల్ని శుభ్రం చేసుకోవాలి
రోగనిరోధక శక్తి తక్కువగా ఉండి త్వరగా అనారోగ్యానికి గురయ్యేవారు బయట ఎక్కువగా తిరగకపోవడం మంచిది
ఫ్లూ వ్యాక్సీన్ తీసుకోవడం మంచిది

★★★

మూడో కన్ను

# శరదృతువులో విశాలప్రకృతి సస్యక్షేత్రాల చిత్రీకరణ



తమ్మ శ్రీనివాస రెడ్డి

## భారతీయ గ్రామీణ జీవితంలో ఒక పరిశీలన

అనేక కారణాల వల్ల గ్రామీణ మరియు నదీతీర జీవితం ఎల్లప్పుడూ ప్రోత్సాహకరమైన అవకాశం. ఇది ప్రజలను వారి సహజమైన స్వచ్ఛమైన పరిసరాలలో మరియు వారి చర్యలను అతుకులు లేని ఉత్సాహంతో ప్రదర్శిస్తుంది. గ్రామీణ వస్త్రధారణలో పాతుకుపోయినందున, ఫోటోగ్రాఫర్ సహజంగా గ్రామీణ మరియు గిరిజన ప్రదేశాలలో మానవ జీవితంలోని కోణాలను చూసి మంత్రముగ్ధులయ్యారు. సబ్జెక్ట్ పట్ల అతని అభిరుచి ప్రస్తుత ప్రదర్శనలో లక్ష్యాన్ని ఏర్పరుస్తుంది. వ్యక్తీకరణ, గ్రామీణ జీవితం, ఒక రకమైన విస్తృత-స్పెక్ట్రమ్ పదబంధం, ఇది గ్రామీణ ప్రజలతో పాటు కొండ ప్రాంతాలు మరియు మైదాన భూములలో నివసించే గిరిజనుల జీవితపు ప్రవేశానికి తీసుకెళుతుంది. వివిధ వ్యక్తుల మనోభావాలు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు మరియు పిల్లలు, ఫోటోగ్రాఫర్ యొక్క అభిరుచి మరియు పరిశీలనను వెంటనే ఆక్రమిస్తాయి.

# మన ఛాయా చిత్రకారులు –ఆర్.వి. శర్మ


ఆర్.వి. శర్మ కళ మరియు వాణిజ్యంలో నలభై ఎనిమిది సంవత్సరాల సంచిత అనుభవంతో అనుభవజ్ఞుడైన మరియు వృత్తిపరమైన ఫోటోగ్రాఫర్. 1949లో ప్రకాశం జిల్లాలోని కనిగిరిలో ఫోటో స్టూడియోను స్థాపించి, చాలా కాలం పాటు విజయవంతంగా నడిపిన అతని ఫోటోగ్రాఫర్–తండ్రి అతని చిన్ననాటి అభిరుచి మరియు నేర్చుకోవాలనే ఉత్సాహాన్ని జాగ్రత్తగా పెంచారు మరియు ప్రోత్సహించారు. R V శర్మ కోసం, ప్రేరణ, ప్రోత్సాహం మరియు ప్రమోషన్ ఇంట్లోనే ఉన్నాయి మరియు శిక్షణ ఇన్‌పుట్‌లు అతని బాల్యంలో తరచుగా కెమెరా లాంఛనప్రాయంగా ఉండేవి. ఆర్.వి. శర్మ 1979లో JNTU కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, హైదరాబాద్ నుండి ఫోటోగ్రఫీలో డిప్లొమా పొందారు. అతని విద్యావిషయక విజయాన్ని అనుసరించి, అతను 1980–82లో అలహాబాద్‌లోని పాలిటెక్నిక్ కళాశాలలో సీనియర్ ఫోటోగ్రాఫర్‌గా మరియు స్థానిక మరియు ప్రైవేట్ సంస్థలో ఫ్యాకల్టీ సభ్యునిగా పనిచేశాడు. వేటపాలెం, ప్రకాశం జిల్లా (రూట్ సెట్ ఇన్స్టిట్యూట్) 10 సంవత్సరాలు. అతను ఫోటోగ్రఫీపై ఉపన్యాసాలు ఇవ్వడానికి తరచుగా వచ్చే వివిధ కెమెరా క్లబ్‌లు మరియు అసోసియేషన్‌లకు సాధారణ సందర్శకుడిగా మరియు అతిథిగా ఉన్నాడు. వృత్తిపరమైన సహాయం కోరుతూ అతనిని సంప్రదించే యువకులు మరియు ఔత్సాహిక ఫోటోగ్రాఫర్‌లకు అతను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాడు. 1990లోనే (వ్యవస్థాపక ఛైర్మన్) కనిగిరిలో పురాతన కెమెరా క్లబ్‌ను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు. అతను 2014–2016 సమయంలో IIPC బోర్డ్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో పనిచేశాడు మరియు ఆంధ్రప్రదేశ్ స్టేట్ అకాడమీ ఆఫ్ ఫోటోగ్రఫీకి EC మెంబర్‌గా పనిచేశాడు. 2015 నుంచి ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అకాడమీకి కోశాధికారిగా పనిచేశాడు. ఆర్.వి. శర్మ ARPS, FICS, FSWAN, AFIP, FIIPC మరియు APSS వంటి ప్రతిష్టాత్మక అవార్డులు మరియు గౌరవాలను అందుకుని ఏడు వందల ఛాయాచిత్రాలు జాతీయ మరియు అంతర్జాతీయ ఫోటో సెలూన్లు/ఎగ్జిబిషన్లలో ఆమోదించబడ్డాయి. అతను కొన్ని జాతీయ మరియు అంతర్జాతీయ ఫోటో పోటీలకు జడ్జిమెంట్ ప్యానెల్స్‌లో కూడా ఉన్నాడు.







# యువత తెలుసుకో
# నిన్ను నువ్వు మలుచుకో



## మానవ సంబంధాలన్నీ స్నేహ బంధాలే

ఫేస్బుక్లోని సభ్యులంతా ఓ దేశాన్ని ఏర్పాటు చేసుకుంటే, ఆ 'ఫేస్ బుక్స్' ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశమవుతుంది. భారత్లోని ఫేస్బుక్ ఖాతాదారులంతా కలిస్తే ... ఎనిమిదిన్నర కోట్ల జనాభా కలిగిన 'ఫేస్బుక్ ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడుతుంది. సగటున ఐదు నిమిషాలకొకరు ఫేస్బుక్ ఖాతా తెరుస్తున్నారు. తొంభైశాతం సభ్యులు రోజూ ఫేస్బుక్ చూస్తారు.

గోడల్లేని మేడలో – ఐడియాల భేటీ, ఆలోచనల ములాఖత్, వర్చువల్ – అలాయిబలాయ్ టీనేజీ కుర్రాడిగా ఉన్నప్పుడే జుకెర్ బుర్రలో నెట్వర్కింగ్ బీజం పడింది. కాలేజీ రోజుల్లో క్లాసులకు వెళ్ళిందీ తక్కువే. ఎప్పుడూ కంప్యూటర్తో కాలక్షేపమే. అంతలోనే పెద్ద పరీక్షలొచ్చేశాయి. ఏం చేయాలో తోచలేదు. చేతిలో పనేగా! విద్యార్థులు తమ దగ్గరున్న స్టడీమెటీరియల్ను అప్లోడ్ చేయడానికి వీలు కల్పిస్తూ ఓ ప్రోగ్రామ్ తయారుచేశాడు. ముందుగా తన దగ్గరున్న సరుకంతా పెట్టాడు. –మిగిలినవాళ్లూ

## తలో చేయి వేశారు. తాను ఇతరులకు ఉపయోగపడ్డారు.

'గెలుపు–గెలుపు' ఫార్ములా అంటే ఇదే!

హార్వర్డ్లో చదువుతున్నప్పుడు 'క్యాంపస్లోలో హాటెస్ట్' ఎవరో తేల్చిచెప్పడానికి, 'ఫేస్మాష్' పేరుతో మరో ప్రోగ్రాము రూపొందించాడు. ఇద్దరు విద్యార్థినుల ఫోటోల్ని పక్కపక్కన పెట్టి పోల్చుకునే వెసులుబాటు కల్పించాడు. అద్భుతమైన స్పందన వచ్చింది. విద్యార్థులంతా ఎగబడ్డారు. అంతవరకూ బాగానే ఉంది కానీ, యూనివర్సిటీ వెబ్సైట్ను హ్యాక్ చేసి ఆ ఫోటోల్ని కొట్టేశాడు. అధికారులకు మండదా మరి! మరుసటిరోజే నోటీసు ఇచ్చారు. దుకాణం కట్టేసేనాటికి వెబ్సైట్లో ఇరవై రెండువేల ఫోటోలున్నాయి. నోటీసు కాగితాల్ని నలిపి చెత్తబుట్టలో పడేసినా... ఆ సోషల్ నెట్వర్కింగ్ అనుభవాల్ని మాత్రం జాగ్రత్తగా మనసులో దాచుకున్నాడు. సరిగ్గా అలాంటి ఓ వెబ్సైట్ కోసమే విద్యార్థి లోకం అబగా ఎదురుచూస్తోందని అర్థమైపోయింది. తక్షణ కర్తవ్యమూ బోధపడింది. క్యాంపస్లోని తన డార్మెటరీనే ఆఫీసుగదిగా మార్చేసుకుని ఫేస్బుక్ పని మొదలు పెట్టాడు. జుకెర్ పిల్లాడిగా ఉన్నప్పుడు ఓ బోర్డింగ్స్కూల్లో చదువుకున్నాడు. అక్కడ ఏటా విద్యార్థుల వివరాలూ ఫోటోలతో ఓ పుస్తకం ముద్రించేవారు. దాని అసలు పేరు ఏదైనా, అంతా 'ఫేస్బుక్' అనే పిలుచుకునేవారు. తన సోషల్ నెట్వర్కింగ్ సైటూ ఆ పేరే పెట్టాడు.

ఫ్రెండ్, షేరింగ్...

ఫేస్బుక్కు ఒకటి పునాది అయితే, ఒకటి పైకప్పు. నువ్వేం షేక్స్ పియర్ కానక్కర్లేదు, తోచించేదో రాసెయ్! నువ్వు మార్క్ ట్వెయిన్ కాకపోయినా వచ్చిన ప్రమాదమేం లేదు. బుర్రలో వెలిగిన కొటేషన్లేవోజనంలోకి తోసెయ్! కాపీ సరుకైనా కుచ్ నహీహోతా! కబుర్లైనా, ఫోటోలూ, వీడియోలూ... ఏవైనా పర్వాలేదు. హాయిగా పంచుకో. స్నేహాలు పెంచుకో.

ఎన్ని బంధాలున్నా, మన భావాల్ని స్నేహితులతో పంచుకోవడంలోని ఆనందమే వేరు. అందులో కాకెంగిలిలాంటి కమ్మదనం! ఫ్రెండుగాడి, ఫ్రెండు యొక్క ఫ్రెండు తాలూకు దూరపు ఫ్రెండు కూడా మనకు జిగిరీ ఫ్రెండే! అన్న, తమ్ముడు, భార్య, భర్త ఎవరైనా సరే, ఫేస్బుక్కు వచ్చేసరికి ఫ్రెండ్సే. మానవసంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని వెనకటికి ఎవరో అన్నట్టే, మానవ సంబంధాలన్నీ స్నేహబంధాలే అని తీర్మానించేశాడు జుకెర్. ఫేస్బుక్లో టెక్నాలజీ మాత్రమే లేదు. సైకాలజీ ఉంది. సోషియాలజీ ఉంది. ఫేస్బుక్ ప్రాజెక్టులో దోస్తులందర్నీ కలుపుకొన్నాడు. వాళ్లలో కొందరికి భవిష్యత్తులో వాటాలిచ్చాడు. పెద్ద పదవులతో గౌరవించాడు. 2004లో హార్వర్డ్ క్యాంపస్కే పరిమితమైన ఫేస్బుక్, మెల్లమెల్లగా మిగతా విద్యాసంస్థలకూ విస్తరించింది. రెండేళ్ల తర్వాత ప్రపంచానికంతా స్వాగతం పలికాడు జుకెర్. ఎవరైనా రావచ్చు, ఎవర్నయినా ఆహ్వానించొచ్చు జాతిభేదాల్లేవు. సరిహద్దు గొడవల్లేవు. అర్థానర్థతలూ లేనేలేవు. జనం వెల్లువెత్తారు. ఫేస్ బుక్... ఫేమస్ బుక్ అయిపోయింది. ఆ విజయం ఇన్వెస్టర్లనూ ఆకర్షించింది. 'ఫేస్బుక్... ఫేమస్ బుక్ అయిపోయింది. ఆ విజయం ఇన్వెస్టర్లనూ ఆకర్షించింది. 'పేపాల్ పీటర్ థియేల్, 'లింక్ఇన్ రీడ్ హాఫ్మాన్ లాంటివారు వాటాలకోసం ఎగబడ్డారు. –

తొలిదశలో ఫేస్బుక్ చాలా ఒత్తిళ్లనే ఎదుర్కొంది. అప్పటికే రాజ్యమేలుతున్న నెట్వర్కింగ్ సైట్లతో పోటీపడటం కాస్త కష్టంగానే ఉండేది. ఆర్థికంగానూ ఎన్నో అవరోధాలు. కొంటానంటూ మైక్రోసాఫ్ట్ రాయబారం పంపింది. యాహూ అయితే బిలియన్ డాలర్ల బేరం పెట్టింది. అమ్మేసి చేతులు దులుపుకొందామన్నారు వాటాదారులు. అయినా జుకెర్ తొందరపడలేదు. వ్యాపారమంటే భావోద్వేగాలతో ఆడుకోవడమే కాదు. భావోద్వేగాల్ని గెలవడం కూడా! జుకెర్కు ఆ విద్య తెలియపోతే... ఫేస్బుక్కును ఏ తిమింగలమో మింగేసేది.

## వ్యక్తిత వికాసం

తను మంచి సాంకేతిక నిపుణుడే. సృజనాత్మక వ్యక్తే, కానీ, చేయితిరిగిన వ్యాపారవేత్త కాదు. సుశిక్షిత నాయకుడు అంతకంటే కాదు. హార్వర్డ్ చదువూ మధ్యలోనే ఆగిపోయింది. ఆ పరిమితులు తనకూ ఎరుకే. అందుకే దిగ్గజాల్లాంటి మేనేజ్మెంట్ నిపుణుల్ని తన సలహా బృందంలో చేర్చుకున్నాడు. స్టీవ్ జాబ్స్, బిలేట్స్ వంటివారితో పరిచయం పెంచుకున్నాడు. చాలా పుస్తకాలు చదివాడు. వివిధ సదస్సులకు హాజరయ్యాడు.

ఎంత గొప్ప లక్ష్యమైనా– బోర్డూమ్ గోడలకే పరిమితమైతే ప్రయోజనం లేదు. సిబ్బందిలోనికి వెళ్లాలి. సిబ్బందిని ముందుకు తీసుకెళ్లాలి. ఉద్యోగి– యజమాని సంబంధాలకు జుకెర్ కొత్త అర్థం చెప్పాడు. అమెరికాలోని మెన్లో పార్కులో ఉన్న ఫేస్బుక్ ప్రధాన కార్యాలయంలో వారానికోరోజు ఓ పెన్నోరం ఉంటుంది. ఏ స్థాయి ఉద్యోగి అయినా అధినేతను కలుసుకోవచ్చు. ఆలోచనలు పంచుకోవచ్చు. నచ్చని విషయాల్ని మొహం మీదే చెప్పేయొచ్చు. సిబ్బంది నియామకాల్లో జుకెర్ చాలా ఖచ్చితంగా ఉంటాడు. ఒక సమావేశంలో అంచనా వేయడం కష్టమనిపిస్తే, ఇంకోరోజు, ఆ అభ్యర్థితో కలిసి ఏ లాంగ్ డ్రైవో ప్లాన్చేస్తాడు. 'నైపుణ్యాల్ని నేర్పించొచ్చు కానీ, దృక్పథాల్ని జొప్పించలేం కదా' అన్నది జుకెర్ సిద్ధాంతం. ఈ తొమ్మిదేళ్లలో తనలాంటి ఆలోచనలే కలిగిన ఐదువేలమందిని వెదికి పట్టుకోవడంలో అతను విజయం సాధించాడు.

ఏ సంస్థలో అయినా, అధినేత జీతమే అత్యధికంగా ఉంటుంది. రెండు, మూడు నాలుగు స్థానాల్లో మిగిలినవాళ్లెవరో ఉంటారు. ఫేస్బుక్లో మాత్రం మొదటి స్థానం జుకెర్రి కాదు. చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్గా పనిచేస్తున్న సాండ్బర్గ్ అనే నిపుణురాలిది. ఓ క్రిస్మస్ పార్టీలో జుకెర్కు పరిచయమైందామె. కొన్నాళ్లకు తనే ఉద్యోగ ప్రస్తావన తెచ్చాడు. అతను సిగ్గరి. కొత్తవాళ్ల ముందు ముడుచుకు పోతాడు. ఆమె భోళా, ఇట్టే కలిసిపోతుంది. అతనికి మార్కెటింగ్ తెలియదు. ఆమె ఆ రంగంలో దిట్ట. జుకెర్ తనలోని ప్రతి పరిమితినీ ఆమె ద్వారా గెలిచాడు. నాయకుడికి తన బలాలే కాదు, బలహీనతలూ తెలిసుండాలి. ఆ బలహీనతల్ని పూడ్చుకునే మార్గాలూ తెలిసుండాలి.

వ్యాపారం అంటే ఓ వస్తువుకో సేవకో వెలకట్టి విక్రయించడం మాత్రమే కాదు. ఏదో ఒక సామాజిక సమస్యకు పరిష్కారం చూపాలి. జుకెర్ ఉద్దేశమూ అదే. ఫేస్బుక్ వచ్చేనాటికి మార్కెట్లో రెండు సోషల్ నెట్వర్కింగ్ సైట్లు ఉన్నాయి. మొదటిది ఫ్రెండ్స్టర్ – డేటింగ్ సైట్. ఆదరణ ఉంది కానీ విశ్వసనీయత లేదు. మూడునాళ్ల ముచ్చటగానే నడిచింది. రెండోది మైస్పేస్ విశ్వసనీయతా ఆదరణా ఉన్నాయి కానీ, సాంకేతిక సామర్థ్యం లేదు. సభ్యత్వాలు వెల్లువెత్తడంతో, తట్టుకునే సాంకేతిక సామర్థ్యం లేక కుప్పకూలి పోయింది. ఆ వైఫల్యాల నుంచి జుకెర్ చాలా నేర్చుకున్నాడు. విస్తరణ విషయంలో జాగ్రత్తగా అడుగులు వేశాడు. 'తమకేం కావాలో ఖాతాదారులకు తెలియదు... మనమే చెప్పాలి' అంటారు స్టీవ్ జాబ్స్. జుకెర్దీ అదే దారి. ఎప్పటికప్పుడు ఎన్నో కొన్ని ప్రత్యేకతల్ని జోడిస్తూనే ఉంటాడు. తొలి ప్రయోగం 'వాల్'. ఆ గోడ మీద మనకు తోచిన రాతలు రాసుకోవచ్చు. మన మిత్రులు వాటిపై వ్యాఖ్యానాలు చేసుకోవచ్చు. వెనువెంటనే, గ్రూపులు వచ్చాయి. కాలేజీ గ్రూపులు, సొంతూరి గ్రూపులు, కవి మిత్రుల గ్రూపులు, ఆవారా గ్రూపులు... దోస్తానాలోనూ స్పెషలైజేషన్. అప్పట్లో మహా అయితే. ఒక ప్రొఫైల్ ఫోటో మాత్రమే అప్లోడ్ చేసుకునే అవకాశం ఉండేది. ఇప్పుడా పరిమితి లేదు. రోజూ కొన్ని కోట్ల ఫోటోలు ఫేస్బుక్ ఎక్కుతున్నాయి. ట్యాగింగ్ అన్న ఆలోచనకూ జనం జేజేలు కొట్టారు. మన పోస్టు మన ఫ్రెండ్స్ ఫేస్బుకఖాతాలోనూ కనిపించడం మంచి అనుభూతే! దోస్తులు ఎక్కడున్నారో, ఏం చేస్తున్నారో, ఏ సినిమా చూశారో, ఏ పుస్తకం చదువుతున్నారో... తెలుసుకోవాలంటే ఒక్కొక్కరి ఖాతా తెరుస్తూ ... వెళ్లాల్సిందేనా!

'న్యూస్ ఫీడ్'తో ఆ సమస్యా తీరింది. మన వాల్మీదే ఆ విశేషాలన్నీ కనిపిస్తూ ఉంటాయి. అసలు 'లైక్ బటన్ అన్న ఆలోచనే గొప్పది. వహ్వాలకూ, క్యాబాతైలకూ... ఇదో ప్రత్యామ్నాయంగా మారింది. 'టైమ్లైన్' మన జీవిత విశేషాల కేటలాగ్ను సృష్టించింది. ఇప్పటికీ ఏవేవో ఫీచర్స్ తోడవుతూనే ఉన్నాయి. ఐడియాల ప్రవాహం ఆగిపోతే జుకెరు అసహనంగా అనిపిస్తుంది. ఏటా 'హ్యాకథాన్ పేరుతో ఫేస్బుక్ సిబ్బంది కోసం బ్రహ్మాండమైన ఉత్సవాలు నిర్వహిస్తాడు. అక్కడ ఎవరి ఐడియాల్ని వారు ప్రకటిస్తారు. అక్కడ అద్భుతమైన ఆలోచనకు జుకెర్ గండపెండేరం తొడుగుతాడు.

గత ఏడాదే ఫేస్బుక్, ఐపీవో ద్వారా పదహారు బిలియన్ డాలర్ల భారీ మొత్తాన్ని సమకూర్చుకుంది. మార్కెట్ విలువల ప్రకారం మెక్ డోనాల్డ్స్, అమెరికన్ ఎక్స్ప్రెస్, అమెజాన్ల కంటే కూడా ఫేస్బుక్కే పెద్ద కంపెనీ. జుకెర్ విశ్వకుబేరుల జాబితాలో స్థానం సంపాదించాడు. అతని తరువాత అడుగేమిటన్నది పోటీదారులకూ అంతుబట్టడం లేదు. ఫేస్బుక్ను తలదన్నే ఆలోచన ఏదైనా ఆ బుర్రలో రూపుదిద్దుకుంటోందా? లేదంటే, మీడియా లాంటి కొత్త రంగాన్ని ఎంచుకుంటాడా? జుకెర్ చాలా గుంభనంగా ఉంటాడు. ఆ వ్యూహాలూ అతనిలానే మెత్తని కత్తులు! ...

## వేడి వేడి పుకార్లు:దేశ మంతా షికార్లు



45 ఏళ్లు వచ్చినా ఇంకా పెళ్లి చేసుకోలేదు ప్రభాస్. టాలీవుడ్ మోస్ట్ ఎలిజెబుల్ బ్యాచిలర్ ప్రభాస్, ఇక పెళ్లి చేసుకోడేమోనని అంతా అనుకున్నారు. 'బాహుబలి' సినిమా సమయంలోనే, ఈ మూవీ అవ్వగానే ప్రభాస్ పెళ్లి ఉంటుందని చెప్పాడు ఆయన పెదనాన్న కృష్ణంరాజు. 'బాహుబలి' వచ్చింది. బాక్సాఫీస్ దగ్గర బంపర్ హిట్ కొట్టింది. ఆ తర్వాత 'సాహెూ' కోసం రెండేళ్లు కేటాయించిన ప్రభాస్ 'ఆదిపురుష్', 'రాధే శ్యామ్', 'సలార్', 'కల్కి 2898ad' సినిమాలను తీసుకొచ్చాడు. అయితే పెళ్లి మాత్రం చేసుకోలేదు..

ఐదు పదుల వయసుకి చేరువైన ప్రభాస్, ఇక పెళ్లి చేసుకోడేమోనని అనుకున్నారు. అయితే తాజాగా నందమూరి బాలకృష్ణ హెూస్ట్ చేసిన 'Unstoppable' షోలో పాల్గొన్న రామ్ చరణ్, ప్రభాస్ పెళ్లి గురించి కొన్ని ఇంట్రెస్టింగ్ వ్యాఖ్యలు చేశాడు... 'ప్రభాస్ పెళ్లి చేసుకోబోయేది భీమవరం అమ్మాయినా? లేక గనపవరం అమ్మాయినా?' అని నందమూరి బాలకృష్ణ ప్రశ్నించాడు. దానికి రామ్ చరణ్, 'గనపవరం అమ్మాయినే' అంటూ చెప్పినట్టుగా సోషల్ మీడియా టాక్..

# ఊడలమర్రి ఉపన్యాసాలు



విక ) మార్కుడు శ్మశానం చేరుకునే సరికి మర్రి చెట్టు కింద కూర్చుని ఏదో పంచాయతి చేస్తున్నాడు భేతాళుడు .

ఏమైవుంటుందా అని, దగ్గరగా వెళ్ళి ఒక చెవి అటు పడేశాడు విక్రమార్కుడు .

“నేను ముందే చెప్పానా ఎవరి సమాధులు వాళ్ళే కాపలా కాసుకోవాలి అని.. ఇప్పుడు వచ్చి మా సమాధులు కనపడటం లేదంటే, నేనేం చేయను.. .. “అంటూ పెద్దగా అరుస్తున్నాడు భేతాళుడు

“ఇదేమిటి, “సమాధులు కనపడటం లేదా? ఇదేదో కొత్త సమస్యలా వుందే” అని మనసులోనే కాకుండా పైకి అనేశాడు విక ) మార్కుడు

# భేతాళ భారతం

”అవును మిత్రమా, వీళ్ళందరి సమాధులు కనపడటం లేదట ” బుర్రగోక్కుంటూ

“సమాధులు మాయమవటం ఏమిటి.. సమాధులతో ఎవరికి ఏం పని ...అసలు స్మశానం లోకి రావలనేనే భయపడతారు కాదా ”అనుమానం వెలిబుచ్చాడు

“మా సమాధులన్నీ తవ్వేసారు సార్.. “అంటూ వాపోయాయి అక్కడున్న దెయ్యాలు

“మొత్తం తవ్వేసారా ఎవరూ?”అడిగాడు భేతాళుడు

“ఒకరని ఏమి చెప్పం నాయకా, ఎవరో భుబకాసురులట..”

“ భకాసురులా? వాళ్ళు మనకు దూరపు బంధువులవుతారే. వాళ్ళెందుకు మన మీదకు వచ్చారు “



“భూ భకాసురులు అంటే మీ దెయ్యాలు కాదు భేతాళా, వాళ్ళు మా రాజికీయ నాయకులు అన్నింటినీ భోంచేస్తున్నారు”అంటూ పగలబడి నవ్వాడు విక్రమార్కుడు

మట్టి కుడా భోంచేస్తారా ? అనుమానంగా అడిగాడు భేతాళుడు

ఒక్క మట్టి ఏమిటి, ఇసుక , కంకర ఇలా ఒకటేమిటి , మా చెరువుల మీద , నదుల మీద , కొండల మీద పడి పందికొక్కుల్లా తినేస్తున్నారు

“ఇంకోపక్క రియల్ ఎస్టేట్ వాళ్ళు ఎక్కడ స్థలాలు కనపడితే అక్కడ ఆఅక్రమిన్చుకుని ప్లాట్లు వేసేసి,అమ్ముకుంటున్నారు . వీళ్ళు బహూసా మీ మీద కూడా పడ్డట్టు ఉన్నారు .” అసలు విషయం చెప్పాడు విక్రమార్కుడు

ఏమిటి విక్రమార్క అసలు వీళ్ళు మనుషులేనా ? ఆశ్చర్య పోయాడు భేతాళుడు

”మరేం చేస్తాం జనాభానా పెరిగిపోతోంది , వుండటానికి చోటు దొరకక చెరువులు, ముర్గు కాలవలు అన్నీ ఆక్రమిం చేసారు, “ఇక మిగిలింది మీ శ్మశానాలే... అయినా చచ్చి దెయ్యాలైన మీకెందుకు ఈ సమాధులు , అమ్ముకుంటే కోట్లు వస్తాయి ’ అంటూ వివరించాడు

“కోట్లా ?కోట్లు మేము ఏమి చేసుకుంటాం విక్రమార్కా ? అయినా ఈ మనుషులు మాత్రం కోట్లు కూడబెట్టి ఏమి చేసుకుంటారు , పోయే తప్పుడు ఏమి తీసుకుపోరుగా . చూడు మా సమాధులన్నీ ఖాలిగా కనపడతాయి “వాస్తవం చెప్పాడు భేతాళుడు

“ నువ్వు ఎన్నయినా చెప్పు మా వాళ్ళు మారారు “

“ మరిదినికేమిటి పరిష్కారం

“ దానికి ఒకటే మార్గం, మా ఇళ్ళకు ఇచ్చినట్టు మీ సమాధులకు కూడా సమాధి నెం ఇవ్వటమే. ప్రతి సమాధి ముందు ఓ రాయి పాతి దానిమీద సెంబరు వేస్తే, ఎన్ని సమాధులున్నా యో తెలిసి పోతుంది, ఏ సమాధులు మాయమైనాయో తెలుసుంది’ అంటూ ఓ సలహా ఇచ్చాడు

“మిత్రమా నువ్వేదో తెలివైన సలహా ఇస్తావనుకుంటే, ఇలాంటి చచ్చు సలహా ఇచ్చావు ఏమిటి. మేము ఎప్పుడో ప్రతి సమాధికి నెంబర్లు ఇచ్చేశాము , రాళ్ళుకూడా నాటా ము . కాని వాటి ణి కుడా పీక్కు పోతున్నారు మీమానవులు’ అంటూ చిరాకు పడ్డాడు

“అయితే ఓ పని చేయండి… ‘అని ఇంకో సలహా ఇవ్వబోయాడు

ఇంతలో ఓ పిల్ల దెయ్యంలేచి “ మన సమాధులకు జియో టాగింగ్ చేసి నిరంతరం నిఘపెడదాం కెమెరాల సహాయంతో “అని తన ఆలోచన చెప్పాడు

ఆ ఆలోచన భేతాళుడికి నచ్చింది
" 'శభాష్ డింభకా.. 'అంటూ
విక్రమార్కుడి వంక చూసాడు
వెక్కిరిస్తున్నాట్టు


విక్రమార్కుడు, దెయ్యలు చాలా
అడ్వెవ్వాన్స్డు వున్నారని అనిపించి,
నోట్లో నుంచి వచ్చే మాటలను
నోట్లోనే కుక్కుకున్నాడు

మీ మానవులకన్నా మా దెయ్యాలే
నయం విక్రమార్క, దొరికిన
దాంతోతృప్తి చెందుతాం, మీవాళ్ళు
పక్క నాళ్ళ ఆస్తులు కూడా
కొల్లగొట్టాలని చూస్తారు. ఇక నుంచి
గట్టి నిఘా పెడతామ్లు, ఎవరైనా మా
సమాధుల జోలికొస్తే వాళ్ళ తాట
తీస్తాము అని ఓహెచ్చరిక లాంటిది
చేసాడు


విక) మార్కుడు వచ్చిన పని
అయిపోయిందణి అక్కడ నుంచి
కదిలాడు

★★★



# మహా కవుల మానస పుత్రికలు




## "హేమసుందరి "

మనిషికెప్పుడూ తనకి దొరకని దానిని ఎలా అయినా సాధించుకోవాలన్న తపన ఉంటుంది. అలా సాధించుకునే ప్రయత్నంలో ఎదురయ్యే కష్టనష్టాలని భరించడం పెద్ద పనిగా అనిపించదు. రాజసౌధంలాంటి విశాలమైన భవనంలో విలాస జీవితం గడిపే హేమసుందరికి అందుబాటులో లేనివంటూ లేవు, పిడికెడు ప్రేమాభిమానాలు తప్ప. వాటిని తనకి అందించాడనే ఒకేఒక్క కారణంతో ఆమె ఓ సామాన్యుడైన రంగనాయకుడి తో ప్రేమలో పడిపోయింది. పీకలోతు కష్టాలని ఆనందంగా భరించింది.

నవరసాలనూ తగు పాళ్ళలో రంగరించి నలభై నాలుగేళ్ల క్రితం పిలకా గణపతి శాస్త్రి రాసిన 'విశాల నేత్రాలు' నవలలో నాయిక హేమసుందరి. కాంచీ రాజ్య ప్రధాన నగరం నిచుళాపురంలో పేరుగాంచిన వృద్ధ వేశ్య శృంగారమంజరి చిన్న కూతురు. నిజానికి, హేమ శృంగారమంజరికి సొంత కూతురు కాదు. తను యవ్వనంలో ఉండగా ఇద్దరు బాలికలని చేరదీసి పెద్ద చేసింది శృంగారమంజరి. వారిలో ఒకరు మాణిక్యవల్లి మరొకరు హేమసుందరి.


# మన కథానాయకులు

శృంగారమంజరి పెంపకంలో లోటన్నది ఎరగకుండా పెరిగింది హేమసుందరి. సకల కళలనీ అభ్యసించింది. దొరకనిదల్లా ప్రేమ. తన సొంత వాళ్ళెవరో తనకి తెలీదు. చుట్టూ ఉన్న వారెవరూ తనవారు కాదు. తల్లి తనని వృత్తిలోకి దింపేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలోనే రంగనాయకుడి కంట పడింది. హేమసుందరి. సాముగరిడీలలో దిస్టైన రంగనాయకుడికి ఓ అందమైన ఆడపిల్లని దగ్గరనుంచి చూడడం, ఆపై చూపు తిప్పుకోలేక పోవడం అదే తొలిసారి. అది మొదలు రంగనాయకుడి జీవితం మారిపోతుంది. హేమసుందరి దర్శన భాగ్యం కోసం తపించిపోతాడతడు. హేమసుందరి తనని ప్రేమించడం తన అదృష్టంగా భావిస్తాడు. రాత్రిపూట శరీరానికి మసి పూసుకుని శృంగార మంజరి భవంతిలోకి ప్రవేశించడానికి సైతం వెనుకాడడు అతడు. మరోపక్క, కేవలం తనకోసం రంగనాయకుడు అంతటి సాహసాలు చేస్తుండడంతో అతనిపై పుట్టిన ప్రేమ రెట్టింపవుతుంది హేమసుందరికి.

తన ఇంట్లో ఎవరినీ మనస్ఫూర్తిగా నమ్మని హేమసుందరి, మొదటిసారిగా అక్క మాణిక్యవల్లిని నమ్మి తన ప్రేమకథ చెబుతుంది. అప్పటివరకూ తనని మించిన అందగత్తె అయిన హేమ తన వ్యాపారానికి అడ్డం వస్తుందని మథన పడుతున్న మాణిక్యవల్లికి హేమని అడ్డు తొలగించుకోడానికి ఇదో చక్కని అవకాశంగా కనిపిస్తుంది. చెల్లెలు రంగానాయకుడితో కలిసి శ్రీరంగం పారిపోడానికి పరోక్షంగా సహకరిస్తుంది. మాణిక్యవల్లి.

తనకంటూ ఒక ఇల్లు, భర్త, సంఘంలో గౌరవం.. ఈ కొత్త జీవితం ఎంతగానో సంతృప్తిని ఇస్తుంది హేమసుందరికి. వివాహం చేసుకోకపోయినా శ్రీరంగంలో భార్యాభర్తలుగా చెలామణి అవుతారు హేమ, రంగనాయకుడు. అయితే సంతృప్తి, సంతోషం ఎంతోకాలం ఉండవు. ఒక్కసారిగా దొరికిన స్వేచ్ఛ రంగనాయకుడిని వ్యసనపరుడిని చేస్తుంది. అత్యంత సౌందర్యవతి అయిన హేమ పక్కనే ఉన్నా పరస్త్రీ వ్యామోహంలో పడతాడు. ఇదేమని ప్రశ్నించిన హేమకి జవాబు దొరకదు.

రంగనాయకుడి వ్యసనాలని భరిస్తున్న హేమకి, అతడికి వృద్ధుడైన రామానుజ యతితో ఏర్పడ్డ అనుబంధం మాత్రం కలవరాన్ని కలిగిస్తుంది. రంగనాయకుడు సన్యసిస్తాడేమో అనే సందేహం ఆమెని యతిని కలుసుకునేలా చేస్తుంది. తనకి పిడికెడు ప్రేమని అందించిన రంగనాయకుడి పై సముద్రమంత ప్రేమని కురిపించిన హేమసుందరి జీవితం ఏ మలుపు తిరిగింది? ఆమెకి తను కోరుకున్నది దొరికిందా? అన్నది నవల ముగింపు. నవల పూర్తయ్యాక కూడా ఏళ్ళ తరబడి వెంటాడే పాత్ర హేమసుందరి.★★★



## కార్టూన్ పేజి

# నవ్వండి ప్లీజ్







శ్రీనివాస్ కార్టూన్లు

**నవ్వటం ఒక యోగం ,**

**నవ్వలేక పోవటం ఒక రోగం ,**

**తరువాత మీ ఇష్టం**




# వార్తల్లో వ్యక్తి

## పెనుగొండ






పెనుగొండ లక్ష్మీనారాయణ) కు కేంద్ర సాహిత్య అకాడమీ అవాదక్కింది. దీపిక అభ్యుదయ వ్యాస సంపుటికిఆయనకు ఈ అవార్డు ప్రకటించారు.తెలుగు సాహిత్యానికి దీప దారిగా నిలుస్తున్న ప్రామాణిక విమర్శ గ్రంథం దీపిక.అందుకే ఈ సంవత్సరం అభ్యుదయ రచయిత పెనుగొండ లక్ష్మీనారాయణ రాసిన ఈ దీపిక వ్యాస సంపుటికి కేంద్ర సాహిత్య అకాడమీ ఆవార్డు లభించింది .ఆధునికతను, అభ్యుదయ సాహిత్యాన్ని వక్రీకరించినప్పుడు. ఎంతటి పెద్దవారైనా నిర్మొహమాటంగా వాటిని సాధికారంగా విమర్శిస్తూ ఆధారాలతో వాస్తవాన్ని ప్రకటించే లోతైన అధ్యనలు అవగాహన ఇందులో ఉంది.అభ్యుదయ దృక్పధంతో వ్రాసిన ఈ వ్యాససంపుటి తెలుగుసాహిత్య పరిణామాలను ఎక్సే తీసింది. గత వర్తమాన కాలాలలో వెలువడిన సాహిత్యాన్ని సాహితీ సంపుటాలను కూలంకషంగా మూల్యాంకనం చేస్తూ అనేక కొత్త విషయాలను ఈ వ్యాస సంపుటిలో పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రామాణికంగా విపులీకరించారు.

పెనుగొండ లక్ష్మీనారాయణ ముఖ్యంగా కథా సాహిత్యంపై అపారమైన అనుభవంతో అనేక సంకలనాలను తన సంపాదకత్వంలో తీసుకువచ్చారు. కథ తీరుతెన్నులను, అవి సమాజం పట్ల బాధ్యతాయుతంగా రాయబడినవా లేదా అనేది ఈ పుస్తకం చదివితేఅర్థమౌతుంది. ఈ పుస్తకంలో అభ్యుదయ సాహిత్య ఉద్యమ రథసారథులు రాంభట్ల కృష్ణమూర్తి, సెట్టి ఈశ్వర రావు,ఆవంత్స సోమసుందర్, రెంటాల గోపాల కృష్ణ, డాఎఎస్.వి.సత్యనారాయణ, ముత్యాల ప్రసాద్ లను పరిచయం చేయడమే. కాకుండా వారి సాహితి సంపదను భావితరాలకు అందించేవిధంగా సుసంపన్నం చేశారు. ఈ సంపుటిలో మొత్తం 36వ్యాసాలు ఉన్నాయి. కేంద్ర సాహిత్య అకాడమీ 1997 సంవత్సరంలో హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యశాలలో 'తెలుగులో కథా సంకలనాలు–స్థూల పరిశీలన' అనే అంశంపై పరిశోధన పత్రం సమర్పించాడు. ఈ పరిశోధన ప్రముఖ కథ రచయిత కాళీపట్నం రామారావును కదిలించింది. దాని ఆధారంగానే శ్రీకాకుళం జిల్లాలో కథ నిలయాన్ని ఏర్పాటు చేశాడు

# వార్తల్లో వ్యక్తి



1943లో ప్రారంభించిన అభ్యుదయ రచయితల సంఘానికన్న ముందే అభ్యుదయ సాహిత్యం ప్రారంభమైన అభ్యుదయ సాహిత్యాన్ని విశ్లేషిస్తూ ఇదొక సజీవ సాహితీ స్రవంతి అని సోదాహారణంగా వివరించారు.

ప్రముఖ కవి డా.సి. నారయణ రెడ్డి గురజాడతో పాటు రాయప్రోలు సుబ్బారావును యుగకర్తలుగా పేర్కొనడాన్ని ప్రశ్నిస్తూ ఇది అకాడమిక్ కుట్ర అని, గురజాడ ఒక్కడే యుగకర్త అని,అందుకు ఎస్వీ సత్యనారాయణతో పాటు పలువురి సూత్రీకరణలు ఆధారాలుగా చూపించారు. వ్యక్తి కేంద్రమైన ప్రణయ ధర్మానికి పట్టం కట్టిన రాయప్రోలును యుగకర్త అంటూ కొందరు, ఇరువురు యువకర్తలేనంటూ ఇంకొందరు, సమాజ కేంద్రమైన ప్రజాస్వామ్య ధర్మాన్ని ప్రవచించిన గురజాడ. సరసన రాయప్రోలును నిలుపపూనడం ఆయా సాహితీ వేత్తల హ్రస్వదృష్టికి నిదర్శనమని ఈ సంపుటిలో పేర్కొన్నారు.

జాషువా మనకెప్పటికీ అవసరమే అనే వ్యాసంలో ప్రణయ వ్యాధిగ్రస్తులై ఉన్న భావకవులకు ధీటుగా జాషువా ప్రగతిశీల సాహిత్యాన్ని సృష్టించారని పేర్కొన్నారు. అక్కిరాజు రమాపతిరావు సంపాదకత్వంలో వచ్చిన తొలి మలి తరం కథా సంకలనంపై ప్రామాణికత లోపించిందని సూత్రబద్ధమైన విమర్శ చేశారు. ఈ సంకలనంలో వచ్చింది. దీనిలో 42 మంది కథా రచయితల కథలుండగా ఇద్దరు తప్ప 40 మంది బ్రాహ్మణ రచయితలేనని, అంటే ఆ కాలంలో బ్రాహ్మణ రచయితల పాత్ర తెలుసుకోవడానికి మాత్రమే దీన్ని తీసుకువచ్చినట్లు కుండబద్దలు కొట్టి మరీ ప్రకటించారు. అంతే కాకుండా 1903 లో వచ్చిన ఆచంట సాంఖ్యాయన శర్మ రాసిన అపూర్వోపన్యాసం మొదటి కథ ఎంచుకు కాకూడదన్న అక్కిరాజు గారి సంశయాన్ని పటాపంచలు చేస్తూ 1902లో వచ్చిన భండారు అచ్చమాంబ ధనత్రయోదశి, స్త్రీ విద్యతొలి తెలుగు కథ అని తేల్చి చెప్పారు.

అదే విధంగా భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు రాసిన గొల్ల రామవ్వ కథలో కాంగ్రెసు పార్టీ నిజాంకు వ్యతిరేకంగా సాయుధ పోరాట వీరోచిత కృత్యాన్ని వివరించారని, కాని కాంగ్రెసు నిజాం పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నిర్వహించిందా అనే ప్రశ్న లేవనెత్తారు.కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాయుధ పోరాటం 1948 సెప్టెంబర్ వరకు నైజాంపాలనకు, ఆ తర్వాత 1951లో విరమించే వరకు భారత ప్రభుత్వంపైనా కొనసాగింది. ఐతే కొన్ని గ్రామాల్లో కాంగ్రెసు పార్టీ నామమాత్రపు దశాలను కలిగి ఉండి ఒకటి రెండు దళాలు రైఫిల్ వంటి ఆయుధాలను మాత్రమే కలిగి ఉన్నాయి. ఐతే ఆ దళంలోని ఒక కాంగ్రెసు కార్యకర్త సాహసకృత్యానికి రూపకల్పనే ఈ గొల్లరామవ్వ కథ అని, ఈ కథ వెల్వడకుంటే కాంగ్రెసు ఆ మేరకైనా నిజాం వ్యతిరేక సాయుధ పోరాటంలో పాల్గొన్నట్లు లోకానికి తెలిసేది కాదనే చారిత్రక వాస్తవాన్ని నిర్మొహమాటంగా చాటిచెప్పారు.

పల్నాడు జిల్లా నూజెండ్ల మండలం చెరువుకొమ్ముపాలెంలో 1954 అక్టోబరు 24లో లింగమ్మ, గోవిందరెడ్డి దంపుతులకు పెనుగొండ లక్ష్మీనారాయణ జన్మించారు. చెరువుకొమ్ముపాలెం, ఫిరంగిపురంలో ప్రాఉథమిక విద్యను అభ్యసించారు. ఇంటర్మీడియట్ వినుకొండలో, బీఏబీఎల్ గుంటూరు ఆంధ్ర కళాశాలలో చదివారు. 1983లో ఉప్పుటూరి గీతతో ఆయనకు వివాహం జరిగింది. 1987లో న్యాయవాదిగా ప్రస్థానం మొదలుపెట్టారు. అటుపై గుంటూరు బార్ అసోసియేషన్ కార్యదర్శిగా 1989–90లో పనిచేశారు. బార్ అసోసియేషన్ అఉధ్యక్షుడిగాను, బార్ అసోసియేషన్ ఫెడరేషన్ చైర్మన్‌గాను బాధ్యతలు నిర్వహించారు. తెనాలిలో 1972లో జరిగిన అరసం జిల్లా మహాసభకు ప్రతినిధిగా పులుపుల వెంకట శివయ్యతో కలిసి పెనుగొండ హాజరయ్యారు. అప్పటి నుంచి అరసంతో ఆయనకు అనుబంధం ఏర్పడింది. 2023 ఆగస్టు నుంచి అరసం జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

అరసం జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన తొలి తెలుగు సాహితీవేత్త ఆయనే కావడం విశేషం. వివిధ అంశాలపై 200 వ్యాసాలు, దాదాపు 50 కవిత్వ, కథా, వ్యాస సంపుటాలకు ముందుమాటలు, పదుల సంఖ్యలో పుస్తక సమీక్షలు, దాదాపు 600 సాహిత్య సభలు, సమావేశాలు, సదస్సులు.. ఇదీ పెనుగొండ లక్ష్మీనారాయణ ట్రాక్ రికార్డు. 1974లో రచించిన సమిధ కవితతో పెనుగొండ సాహితీ ప్రస్థానం మొదలైంది. అటుపై రేపటిలోకి, అనేక, నూరేళ్ల పులుపుల, విధిత, దీపికతోపాటు అనేక పుస్తక సమీక్షలు, డాక్టర్ పాపినేని శివశంకర్, వల్లూరి శివప్రసాద్‌లతో కలిసి సహ సంపాదకత్వం, గౌరవ సంపాదకత్వం వహించారు.


★★★

## నితిష్ కుమార్



తెలుగు కుర్రాడు నితీష్ రెడ్డి మెల్‌బోర్న్‌లో అదరగొట్టాడు. అంతర్జాతీయ టెస్ట్ క్రికెట్‌లో తొలి సెంచరీ చేశాడు నితీష్ కుమార్ రెడ్డిది ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ పట్నం. వారిది సాధారణ దిగువ మధ్యతరగతి కుటుంబం. క్రికెట్ అంటే నితీష్ రెడ్డికి చిన్నప్పటి నుంచి ఎంతో ఇష్టం. స్కూల్ టైంలో ఎన్నో సార్లు క్లాసులు ఎగ్గొట్టి క్రికెట్ మ్యాచ్‌లకు వెళ్లేవాడట. నితీష్ రెడ్డి తండ్రి పేరు ముత్యాల రెడ్డి. ఆయన హిందుస్థాన్ జింక్‌లో పనిచేసేవాడు. నితీష్ రెడ్డి తన 5ఏళ్ల వయసులోనే క్రికెట్ ఆడటం మొదలు పెట్టాడు. హిందూస్థాన్ జింక్ గ్రౌండ్‌లో క్రికెట్ మ్యాచ్‌లు ఆడుతూ.. తన స్టైలిష్ బ్యాటింగ్‌తో అందరి చేత ప్రశంసలు అందుకునేవాడు. ఎంతో మందిని సైతం తన బ్యాటింగ్‌తో ఆశ్చర్యపరిచేవాడట. దీంతో తన తండ్రి ప్రోత్సాహంతో క్రికెట్‌నే కెరియర్‌గా ఎంచుకున్నాడు. అయితే నితీష్ రెడ్డి వాళ్ల నాన్న ముత్యాల రెడ్డిని ఉదయ్ పూర్‌కి ట్రాన్స్‌ఫర్ చేశారు. దీంతో తన కొడుకు నితీష్ కెరియర్ మధ్యలోనే ఆగిపోతుందని భావించిన ఆ తండ్రి తన ఉద్యోగాన్ని సైతం వదులుకున్నాడు. నిజానికి ఒక మధ్యతరగతి తండ్రి కొడుకు కోసం ఇంత త్యాగం చేస్తాడా? అని ఎవ్వరూ అనుకోరు. కానీ కొడుకు నితీష్ కెరియర్ కోసం అతడి తండ్రి చేసిన త్యాగం చూస్తే మాత్రం ప్రతీ ఒక్కరికీ కన్నీళ్లు ఆగవు. ఎంతో మధ్యతరగతి కుటుంబంలో ఉన్న వాళ్లు అలాంటి సమయంలో కొడుకు కోసం ఇలాంటి త్యాగం చేయడం చిన్న విషయం కాదు. తన కొడుకు ఎప్పటికైనా ఉన్నత స్థాయికి ఎదుగుతాడని గట్టిగా నమ్మడంతో ఆ తండ్రి తన జీవితాన్నే పక్కన పెట్టేశాడు. ఈ నిర్ణయం తీసుకున్నాక నితీష్ తండ్రిపై తమ బంధువులు చాలా కోప్పడ్డారట. కానీ ముత్యాల రెడ్డి వాటన్నింటినీ ఎక్కడా పట్టించుకోకుండా తన కొడుకును ఎలాగైనా సరే మంచి స్థాయిలో తీసుకెళ్లాలని కష్టపడుతూ వచ్చాడు.2019-20 రంజి సీజన్‌లో ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసిన నితీష్ ఇప్పటి వరకు 7 మ్యాచ్‌లో 1 సెంచరీ 1 హాఫ్ సెంచరీతో మూడు వందల 66 పరుగులు చేశాడు. ఇక తన లైఫ్ గోల్ కూడా ఇండియన్ టీంకి ఆడాలి. ఎంతగానో ఎదురుచూశాడు. అయితే నితీశ్ రెడ్డి పర్ఫార్మెన్స్ గమనించిన సన్రైజర్స్ ఐపీఎల్ ఆక్షన్‌లో కేవలం రూ.20 లక్షలకు కొనుగోలు చేశారు.

# వార్తల్లో వ్యక్తి



శ్యాం బెనెగల్.. ఈ పేరు తెలియని సినిమా అభిమాని ఉండరనడంలో అనుమానం లేదు. ఆయన భారతీయ సినిమాకు అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ దర్శకుడు. 'అంకుర్, నిషాంత్, మంథన్, భూమిక' చిత్రాలతో సినీ రంగంలో కొత్త ఒరవడిని సృష్టించారు. అంతర్జాతీయ చిత్ర పరిశ్రమకు ఎన్నో సేవలందించిన ఆయన అనారోగ్యంతో ముంబైలో మరణించారు. సోషల్ మెసేజ్ చిత్రాలతో పాటు అనేక అవార్డ్ విన్నింగ్ డాక్యుమెంటరీలను రూపొందించారు శ్యామ్ బెనగల్. పద్మశ్రీ, పద్మ విభూషణ్, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుల్ని అందుకున్నారు శ్యామ్ బెనగల్. వీటితో పాటు 18 సినిమాలకు జాతీయ పురస్కారాలను అందుకున్నారు శ్యామ్ బెనగల్. తెలుగులో అనుగ్రహం అనే సినిమాను తీశారు శ్యామ్ బెనగల్.

అప్పట్లో బెంగాల్ నుంచి మృణాల్ సేన్, సత్యజిత్ రాయ్, కేరళ నుంచి ఆదూరి గోపాలకృష్ణన్, కన్నడ నుంచి పట్టాభి రామిరెడ్డి (సంస్కార చండమార్త ఫేం), గిరీశ్ కాసరవల్లి, గిరీశ్ కర్నాడ్..ఈ కోవకు చెందిన సూపర్ క్లబ్ డైరక్టర్లు అద్భుతమైన ఆర్ట్ ఫిల్మ్‌లను తీస్తున్నారు. అవి ఇంటలెక్చువల్ సినిమాలు. మామూలు ప్రేక్షకులకు ఎన్నటికీ చేరలేవు.మరోపక్క డబ్బు దండుకునే పక్కా కమర్షియల్ సినిమాలు, ఫైట్లు, క్లబ్ డాన్సులు, బూతు పాటలతో వేడి వేడి పకోడిలా జనాలను ఊపేస్తున్న కాలం అది. అంత ఆర్టూ పనికి రాదు. ఇంత పచ్చి వ్యాపార సెక్సిజమూ కూడదు. మధ్యే మార్గం ఉందా ? ఖచ్చితంగా ఉంది.ఆ మిడిల్ ఆఫ్ ద రోడ్ ఫిల్మ్‌ను, టెక్నిక్‌ను కనిపెట్టినవాడు శ్యాం బెనగల్. అప్పటిదాకా యాడ్ ఫిల్మ్ తీసుకుంటున్న శ్యాం బెనగల్‌ను గుజరాత్ వైట్ రెవల్యూషన్ పితామహుడు వర్గీస్ కురియన్ పిలిచాడు. ఇక్కడ కోఆపరేటివ్ పద్ధతిలో పాలు సేకరించి, నెయ్యి, స్వీట్స్,లే పాలు మార్కెటింగ్ చేస్తున్నాం. దీన్ని ప్రమోట్ చేస్తూ తక్కువ బడ్జెట్‌లో ఒక ఫిల్మ్ చేయగలవా అని అడిగారు. లెక్కలు వేసిన శ్యాం బెనగల్ ఆరు లక్షలు ఖర్చు అవుతుందన్నారు. గుజరాత్ కోఆపరేటివ్ రైతుల నుంచి తలా ఓ రూపాయి సేకరించి కురియన్ .. శ్యాం బెనగల్‌కు ఆరు లక్షలు ఇచ్చాడు. దాని ఫలితమే 'మంథన్' అనే గొప్ప సినిమా తీశాడు. మంథన్ అనగా చిలకడం. దాంట్లో స్మితా పాటిల్ హీరోయిన్. బహుశా అది ఆమె తొలి సినిమా అయి ఉంటుంది. అంకుర్, నిషాంత్‌లతో న్యూ వేవ్ పితామహుడిగా శ్యాం బెనగల్ పేరొందాడు. మరాఠీ నటి హంసా వాడేకర్ జీవితం ఆధారంగా అమోల్ పాలేకర్, స్మితా పాటిల్, అమ్రిష్ పురిలతో శ్యాంబెనగల్ తీసిన "భూమిక' మరిచిపోలేని సినిమా. కథనం, టెక్నిక్, క్లైమాక్స్ .. భారతీయ చలన చిత్ర రంగంలో పూర్తి భిన్నంగా ఉంటాయి.

గాంధీజీపై తీసిన 'మేకింగ్ ఆఫ్ మహాత్మా..' అంతే అరుదైన సినిమా. సికింద్రాబాద్‌లో పుట్టి, అక్కడే పెరిగిన తెలంగాణ కళాత్మక పతాక శ్యాం బెనగల్. భారతీయ సినిమాను 1980 నాటికే అంతర్జాతీయ వేదికలపై నిలబెట్టిన వాడు ఆయన. స్మితా పాటిల్, షబానా అజ్మీ అనే రెండు సినీ కళా సౌందర్య దీపాలను మనకు ప్రసాదించిన వాడు శ్యాం బెనగల్.ఇది శ్యాంబెనల్ సినిమా అని ఇట్టే చెప్పే విలక్షణ శైలి ఆయనది. మెయిన్ స్ట్రీమ్, కమర్షియల్ సినిమా ధాటిని తట్టుకుని, తన సినిమాను నిలబెట్టుకునే చేవ ఉన్నవాడు శ్యాం బెనగల్. శ్యాం బెనగల్ దర్శకత్వం వహించినవి రెండు పదుల చిత్రాలు. వాటిల్లో దాదాపు ప్రతి చిత్రం జాతీయ స్థాయి,

# వార్తల్లో వ్యక్తి

ఫిల్మ్ ఫేర్ అవార్డులను సొంతం చేసుకోవడం గమనార్హం. 1974లో తొలి చిత్రం 'అంకుర' తో ఆయన సినీ ప్రస్థానం మొదలైంది. ఈ చిత్రం రెండవ ఉత్తమ చలనచిత్రంగా జాతీయస్థాయి అవార్డును సొంతం చేసు కుంది. ఆ తర్వాత ఆయన దర్శకత్వం వహించిన చిత్రాల జాబితా ఇది :

1975 – చరందాస్ చోర్, నిశాంత్

1976 – మంథన్

1977 – భూమిక

1978 – అనుగ్రహం (తెలుగు)

1979 – జునూన్

1981 – కలియుగ్

1982 – ఆరోహన్

1983 – మండి

1985 – త్రికాల్

1987 – సుస్మాన్

1991 – అంతర్నాద్

1993 – సూరజ్ కా సత్యాన్ మోడా

1994 – మమ్మో

1996 – సర్దారీ బేగం, ది మేకింగ్ ఆఫ్ మహాత్మా

1999 – సమర్

2000 – హరి – భరి

2001 – జుబేదా


2005 – నేతాజీ సుభాష్‌చంద్రబోస్– ది ఫర్ గాటెన్ హీరో

2008 – వెల్ కమ్ టు సజ్జన్ పూర్

2010 – వెల్ డన్ అబ్బా

2023 – ముజీబ్ – ది మేకింగ్ ఆఫ్ ఎ నేషన్

ఇన్ని సినిమాల్లో అగ్రభాగాన నిలబడిన చిత్రాలు అంకుర్, నిషాంత్, మంథన్, భూమిక, అనుగ్రహం.. ఆయన దర్శకత్వంలో వెలుగు చూసిన ప్రతి సినిమా వాస్తవికతకు అద్దం పట్టిన చిత్రమే!




ప్రతి సినిమా అవార్డు కు అర్హమైనదే!

అంకుర్ అనంతరం నిషాంత్, మంథన్, అరోహన్, సూరజ్ కా సత్యన్ మోడా, సమర్, జూబెదా వంటివి జాతీయ స్థాయిలో ఉత్తమ హిందీచిత్రాలుగా అవార్డులు అందుకున్నాయి. మంథన్ ఉత్తమ విదేశీ భాషా చిత్రంగా కూడా అవార్డు పొందింది.

భూమిక, జునూన్, కలియుగ్ చిత్రాలు ఫిల్మ్ ఫేర్ అవార్డులు పొందాయి. హిందీ, తెలుగు భాషల్లో నిర్మించబడిన అనుగ్రహం (హిందీలో కొండూర) 1979 బెర్లిన్ ఇంటర్నే షనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఇండియన్ పనోరామా లో ప్రదర్శనకు ఎంపికయింది. మండి, సుస్మాన్ చిత్రాలు లండన్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు అర్హత సాధించాయి. త్రికాల్ మూవీ ద్వారా శ్యాంబెనగల్ ఉత్తమ దర్శకుడు అవార్డును సాధించారు. సర్దారీ బేగం ఉర్దూ భాషలో ఉత్తమ జాతీయ స్థాయి అవార్డును, ది మేకింగ్ ఆఫ్ మహాత్మా ఆంగ్లంలో ఉత్తమ జాతీయ స్థాయి అవార్డులను సాధించాయి. హరి – భరీ చిత్రం కుటుంబ సంక్షేమంపై ఉత్తమ చలనచిత్ర అవార్డును సాధించగా, నేతాజీ సుభాష్ చంద్రబోస్ – ఫర్ గాటెన్ హీరో చిత్రం జాతీయ సమగ్రత పై నర్గీస్ దత్ అవార్డును సొంతంచేసుకున్నాయి. చివరి చిత్రం ముజీబ్ – ది మేకింగ్ ఆఫ్ ఎ నేషన్ బంగ్లాదేశ్ ఫిల్మ్ డెవెలప్‌మెంట్ సహకారంతో నిర్మించ బడింది.

★★★

కొత్త సీరియల్

క్రైం సీరియల్

# ఆమె ఎవరు?

**జరిగిన కధ:**

మేఘమాల కళ్ళు తెరిచే టప్పటికి ,తను ఉన్న ప్రదేశం కొత్తగా అనిపిస్తుంది .తన గదిలోకి ఓ అపరిచిత స్త్రీ వచ్చి మేఘమాలా లండన్ లో ని తన సొంత ఇంట్లో ఉన్నదని చెపుతుంది .మేఘమాలకి ఏమి అర్ధం కాదు.

ఇక చదవండి



కొండగుంట వెంకటేష్.

"ఏం చేస్తున్నావ్ మేఘమాల"అని లోపలికి వచ్చింది బెర్లీ.

"ఏం తోచక కిటికి దగ్గర నిలబడ్డాను"అంది మేఘమాల తలతిప్పకుండా.

"నిన్ను చూడటానికి డాక్టర్ రాజేష్ వచ్చారు."

"నాకేమైంది. నేను బాగానే ఉన్నాను కదా. ఆయన ఎందుకు వచ్చినట్టు?

"నాకేం తెలియదు తల్లి. నీకు ఏమైన అనుమానాలు ఉంటే ఆయననే అడుగు. ఆయన హాలులో కూర్చున్నారు. అయిదు నిమిషాలలో తయారై రా"అని వెళ్ళిపోయింది బెర్లీ.

# క్రైం సీరియల్

విస్సుగ్గా బాత్రూంలోకి వెళ్ళింది. శుభ్రంగా మొహం కడుక్కుని అద్దంలో తనని తాను చూసుకుంది చివరిసారిగా అద్దంలో సిమ్లాలో చూసుకుంది. అక్కడ పార్టీకి వెళుతూ గెస్ట్ హవుస్ లో బెడ్ రంలో ఉన్న అద్దంలో చూసుకుంది. అప్పటికి ఇప్పటికి మొహంలో కొన్ని మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం ఏమైఉంటుంది.

సన్నగా తలపోటు మొదలైంది. గతం ఆలోచిస్తే ఖచ్చితంగా తలపోటు వస్తోంది. ఏమిటి ఈ వింత జబ్బు. ఎలాగు డాక్టర్ వచ్చాడుగా. ఆయననే అడిగితే చెప్తాడు. ఈ ఆలోచన రాగానే బాత్రూంలోంచి బయటకు వచ్చింది.

మంచం పక్కన ఒక పెద్ద వార్డ్ రోబ్ కనిపించింది. అందులో రకరకాల డ్రస్ మెటీరియల్ ఉన్నాయి. అన్ని చాల ఖరీదైనవి. నీలం రంగు గౌన్ తీసి వేసుకుంది. తరువాత డ్రస్సింగ్ మిర్రర్ లో చూసుకుంది. ఖచ్చితంగా ఆ గౌను ఆమెకు సరిపోయింది. నిజానికి ఈ రంగు బట్టలంటే మేఘమాలకు చాల ఇష్టం. ఆమె ఇష్టానికి తగినట్టుగానే ఈ రంగు గౌన్ ఉంది.

గదిలోంచి బయటకు వచ్చి హాలులోకి వెళ్ళింది. విశాలమైన హాలులో ఖరీదైన సోఫాలో ఒక వ్యక్తి కూర్చుని ఉన్నాడు. ఖరీదైన సూటు వేసుకుని చాల గంభీరంగా ఉన్నాడు. మేఘమాలను చూసి చిరునవ్వుతో పైకి లేచాడు.

"ఇప్పుడు ఎలా ఉంది?అడిగాడు.

"నాకేమైంది డాక్టర్. నేను బాగానే ఉన్నాను కదా"అంది విస్సుగ్గా.

"అలా అని నీకు అనిపిస్తుంది. అలా అనిపించటంలో తప్పులేదు. నీకు వచ్చిన జబ్బు ప్రధమ లక్షణం అది. తనకు ఏం కాలేదంటు పూర్తిగా నమ్మకంతో ఉంటాడు పేషంట్. అది సరే ఆ విషయం పక్కన పెట్టు. ఇప్పుడు ఎలా ఉంది. శరీరం తేలికగా ఉందా. తూలటం కాని తలతిరగటం కాని ఏం రావటం లేదు కదా."

"నిద్రలోంచి లేచినప్పుడు కొంచం తలతిరిగింది. కాళ్ళు కూడా నడవలేక తడబడ్డాయి. కాని తరువాత సర్దుకుంది. ఇప్పుడు బాగానే ఉన్నాను. ఇంతకి నాకు వచ్చిన జబ్బు ఏమిటి డాక్టర్"అంది బ్రతిమాలుతున్న దోరణిలో.

రాజేష్ వెంటనే జవాబు ఇవ్వలేదు. నిర్లిప్తంగా ఆమె వైపు చూశాడు. తరువాత తలపంకించి అన్నాడు.

"రెండు నెలలకు ముందు నీకు పెద్ద యాక్సిడెంట్ జరిగింది. నువ్వు ఆ రోజు ఒంటరిగా కారుతీసుకుని సిటికి వెళ్ళావు. నిజానికి నువ్వు డ్రైవర్ లేకుండ ఎక్కడికి వెళ్ళావు. ఆ రోజు డ్రైవర్ సెలవు పెట్టటంతో నువ్వే డ్రైవ్ చేసుకుని వెళ్ళావు. నీకు డ్రైవింగ్ బాగానే వచ్చు. అందుకే నాన్నగారు అభ్యంతరం చెప్పలేదు. "

"అనుకోకుండ ఒక లారీ నీకు ఎదురు వచ్చింది. అది పూర్తిగా కంట్రోల్ తప్పినట్టున్నది. తిన్నగా వచ్చి నీ కారు ఢీకొట్టింది. ఆ ఇంపాక్ట్ కారు నాశనైంది. నీకు విపరీతంగా గాయాలు తగిలాయి. వెంటనే అక్కడ ఉన్న వాళ్ళు కొంతంది అంబులెన్స్ కు కాల్ చేసి చెప్పారు. తరువాత ఎవరో నీ బ్యాగ్ లో ఉన్న ఐడింటి కార్డ్ చూసి మీ నాన్నగారికి కాల్ చేశారు. ఆయన వెంటనే హుటాహుటిన స్పాట్ కు చేరుకున్నారు. దాదాపు నలభై అయిదు రోజులు నువ్వు హాస్పటల్ లో ఉన్నావు. నీ తలకు బలమైన గాయాలు తగిలాయి. దాని వల్ల పార్షియల్ అమ్నెషియా వచ్చే అవకాశం ఉందని డాక్టర్స్ చెప్పారు. బహుశా వాళ్ళు చెప్పింది నిజమనుకుంటాను.ఇదమ్మా జరిగింది. హాస్పటల్ నుంచి వచ్చి పదిహేను రోజులైంది. మీ ఫ్యామిలి డాక్టర్ ని కనుక నీన్ను పర్సనల్ గా ట్రీట్ చేస్తున్నాను. ఇదమ్మా జరిగింది"అని ముగించాడు రాజేష్.

"మైగాడ్ ఇంత పని జరిగిందా. ఏ హాస్పటల్ లో ట్రీట్ మెంట్ తీసుకున్నాను డాక్టర్"మాములుగా అడిగింది మేఘమాల.

"కేర్ హాస్పటల్. సిటిలో నెంబర్ వన్ హాస్పటల్ అది. "

"నాన్నగారు ఇప్పుడు ఎక్కడ ఉన్నారు?

"ఇండియాలో. రెండు రోజులలో తిరిగివస్తారు. పార్టీ మీటింగ్ అటెండ్ కావటానికి వెళ్ళారు."

"డాడీ నెంబర్ కూడా నాకు గుర్తులేదు. నెంబర్ ఇవ్వండి.

# క్రైం సీరియల్

ఆయనతో మాట్లాడాలని ఉంది"అంది మేఘమాల.

రాజేష్ బెర్లీ ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు. తరువాత రాజేష్ మేఘమాల వైపు తిరిగి నెంబర్ చెప్పాడు. దాన్ని జాగ్రత్తగా మనస్సులో నోట్ చేసుకుంది.

"దగ్గరకు రామ్మా. చెక్ చేస్తాను"అని మేఘమాలను చెక్ చేశాడు. పల్స్ హార్ట్ బీట్ పరీక్షించి ఒక పుస్తకంలో నోట్ చేసుకున్నాడు.

"అంతా నార్మల్ గా ఉంది. వెళ్ళి రెస్ట్ తీసుకో. జరిగినదాని గురించి ఆలోచించకు. దాని వల్ల మెదడు మీద విపరీతమైన వత్తిడి పెరుగుతుంది"అన్నాడు.

మాట్లాడకుండ మేఘమాల లోపలికి వెళ్ళింది. అప్పుడే ఎదురుగా ఉన్న ఇళ్ళలోంచి కొంత మంది పిల్లలు బయటకు వచ్చారు. అందరు జాకింగ్ దుస్తులు వేసుకున్నారు. వాళ్ళతో వాళ్ళ తల్లి తండ్రి కూడా ఉన్నారు. వాళ్ళు కూడా ట్రాకింగ్ సూటు వేసుకున్నారు. అందరు కేరింతలు కొడ్తూ జగింగ్ కు బయలుదేరారు. డాక్టర్ రాజేష్ వెళ్ళిపోయాడు. కారు చప్పుడు విని గదిలోంచి బయటకు వచ్చింది మేఘమాల. గుమ్మం దగ్గర నిలబడి రాజేష్ కు బై చెప్తుతుంది బెర్లీ.

"డాడీ గది ఏది"అడిగింది మేఘమాల బెర్లీని.

"రా చూపిస్తాను "అని మేఘమాలను ఒక గదిలోకి తీసుకువెళ్ళింది బెర్లీ.

"ఇదే నమ్మా. ఆయన లేనప్పుడు ఎవరు ఈ గదిలోకి అడుగుపెట్టరు"అంది బెర్లీ.

"అయిదు నిమిషాలు నన్ను ఒంటరిగా ఉండనివ్వు"అని తలుపులు దగ్గరగా వేసింది. అదోరకంగా చూసి వెళ్ళిపోయింది బెర్లీ.

గది మధ్యలో నిలబడి చుట్టు చూసింది. ఈ గది ఆమెకు చాల కొత్తగా ఉంది. మొదటిసారి చూస్తున్నట్టుగా ఉంది. తను ఒకవేళ ఇక్కడే ఉండిఉంటే తండ్రి గది సుపరిచితమైందిగా ఉండేది. కాని అలా అనిపించటంలేదు. ఇప్పుడే మొదటిసారి చూస్తున్నట్టుగా ఉంది. స్టడి టేబుల్ మీద కొన్ని పుస్తకాలు ఒక ఫోటో కనిపించాయి. భారత రాజ్యాంగానికి సంబంధించిన పుస్తకాలు అవి. ఫోటోలో ఒక వ్యక్తి ఉన్నాడు. ఆయన ఫుల్ సూటు వేసుకున్నాడు. మొహంలో మేఘమాల పోలీకలు కొంచం కనిపిస్తున్నాయి.

ఫోటో తీసుకుని చూసింది. మొహాన్ని గుర్తుచేసుకోవటానికి ప్రయత్నించింది. కాని మెదడు పూర్తిగా బ్లాంక్ గా ఉంది. సన్నగా తలపోటు కూడా మొదలైంది. ఫోటో తిరిగి టేబుల్ మీద పెట్టి మిగిలిన వస్తువులను చూసింది. ఒక వైపు వార్డ్ రోబ్ ఇంకో వైపు టీవి ఉన్నాయి. వార్డ్ రోబ్ లో తండ్రి బట్టలు లేవు. ఖాళీగా ఉంది. అయిదు నిమిషాలు గడిపి గదిలోంచి బయటకు వచ్చింది మేఘమాల. అప్పుడే బెర్లీ ఎదురుపడింది.

"నాన్నగారి బట్టలు ఒక్కటి కూడా లేదు. అన్ని తీసుకుని ఇండియా వెళ్ళారా"అంది మేఘమాల.

"నాకేం తెలియదు. నేను ఆ గదిలోకి వెళ్ళి చాల రోజులు అయింది. ఆయన లేనప్పుడు ఎవరు ఆ గదిలోకి వెళ్ళరు. అసలు ఆ అవసరం కూడా నాకు లేదు"అంది.

ఇంకేం మాట్లాడకుండ మేఘమాల తన గదిలోకి వెళ్ళి కూర్చుంది. అంతా విచిత్రంగాను విడ్డురంగాను ఉంది ఆమెకు. ఈ ప్రాంతం పరిసరాలు కొత్తగా ఉన్నాయి. ఈ ఇల్లు కొత్తగా ఉంది. తన గదితో పాటు ఆమె తండ్రి గదికూడా కొత్తగా ఉంది. బెర్లీ ని కూడా ఇంతకుముందు చూసినట్టు గుర్తులేదు. డాక్టర్ రాజేష్ విషయం కూడా అంతె.

ఏమీ గుర్తుకురావటం లేదు. ఎవరిని గుర్తుపట్టలేకపోతుంది. డాక్టర్ చెప్పినట్టు నిజంగా తనకు పార్షియల్ అమ్నెషియా వచ్చిందా."

ఆ ఆలోచనే చేదుమాత్ర మింగినట్టుగా ఉంది ఆమెకు.

XXXX

ఇండియా న్యూఢిల్లీ.

అర్దరాత్రి దాటి పది నిమిషాలైంది. సఫ్ దర్జంగ్ రోడ్డు లో తన అఫీషియల్ రెసిడెన్స్ లో అటు ఇటు పచార్లు చేస్తున్నాడు చిదంబరం. ఆ గదిలో ఆయనతో పాటు ఆయన

## క్రైం సీరియల్

పర్సనల్ సెక్రటరి ఇండియన్ ఇంటలిజెన్స్ డిపార్ట్ మెంట్ డైరక్టర్ ఉన్నారు.

"ఏమైన తెలిసిందా"ఉన్నట్టుండి ఆగి అడిగాడు చిదంబరం. ఆయన సెంట్రల్ హోంమినిస్టర్.

"ఇంకా లేదు మినిస్టర్. మా ఏజంట్లు దేశం అంతా వెతుకుతున్నారు. నేరచరిత్ర ఉన్న ప్రతివాళ్ళను కార్నర్ చేశారు. చివరకు మాఫీయా వాళ్ళను కూడా విడిచిపెట్టలేదు. కాని ఏం లాబం కనిపించలేదు. అమ్మాయి ఎక్కడుందో కొంచం కూడా ఆచూకి దొరకలేదు. దాదాపు రెండు వందల మా డిపార్ట్ మెంట్ ఏజంట్లు రాత్రిపగలు కష్టపడుతున్నారు. కాని కొంచం కూడా ఫలితం కనిపించలేదు. నా సర్వీసులో ఇంతకంటే భయంకరమైన కేసులు ఎన్నో చూశాను. ఎన్నో కిడ్నాప్ కేసులను కూడా దర్యాప్తు చేశాం. ప్రతి నేరానికి ఒక మోటివ్ ఉంటుంది. కాని మీ అమ్మాయి విషయంలో మాత్రం మోటివ్ కనిపించటం లేదు. కిడ్నాపర్స్ ఒక్క కాల్ కూడా చెయ్యలేదు. అదే ఆశ్చర్యంగా ఉంది. మోటివ్ లేనప్పుడు కిడ్నాప్ చెయ్యవలసిన అవసరం ఏముంది. అది ఒక హోంమినిస్టర్ కూతరిని." అన్నాడు డైరక్టర్.

"అవును మినిస్టర్ గారు. నాకు విచిత్రంగా ఉంది. ఒక సెంట్రల్ హోంమినిస్టర్ గారి అమ్మాయిని కిడ్నాప్ చెయ్యవలసిన అవసరం ఏముంది. ఎంతో రిస్క్ తో కూడుకున్న పని అది. పట్టుబడితే తీహార్ జైలులో శిక్ష తప్పదు. పోని కిడ్నాప్ చేశారనే అనుకుందాం. చేసినప్పుడు కనీసం మీకు ఒక కాల్ రావాలి కదా. డబ్బు కావాలనో లేకపోతే ఫలాన ఉగ్రవాధిని విడుదల చెయ్యాలనో డిమాండ్ చెయ్యాలి. కాని రాలేదు. అంటే కిడ్నాపర్స్ అమ్మాయిని డబ్బుకోసమో ఏదో లాభం కోసమో చెయ్యలేదు. ఇంకేదో కారణం అయిఉండాలి"అన్నాడు సెక్రటరి.

"ఆ కారణం ఏమిటో తెలుసుకోండి. నా కూతురు కనిపించకుండ పోయి మూడు నెలలు అవుతుంది. ఎక్కడఉందో ఏం చేస్తుందో తెలియటంలేదు. అసలు బతికిఉందో లేదో కూడా అనుమానంగా ఉంది. నా చిట్టితల్లిని చూడకుండ ఒక రోజు కూడా లేను. తను లండన్ లో చదువుకుంటున్న రోజు రాత్రి ఆమెతో మాట్లాడేవాడిని. వీడియో కాల్ చేసేవాడిని. ఆమె దగ్గర లేకపోయిన రోజు ఆమె మొహం చూసేవాడిని. అందవల్ల తను దూరంగా ఉండి చదువుకుంటుందనే బాధ ఉండేది కాదు. "

"కాని ఇప్పుడు ఏకంగా మూడు నెలలనుంచి కనిపించటం లేదు. ఎవరు ఈ దారుణం చేశారో తెలియకుండ ఉంది. ఒకవేళ నా మీద పగ ఉంటే నా మీద తీర్చుకోవచ్చు. కాని నా చిట్టితల్లి ఏం చేసింది. తను అమాయకురాలు. ఈ రాజకీయాలగురించి తనకు ఏం తెలియదు. తన చదువు ఏమిటో తాను. అంతే. కనీసం ఎందుకు కిడ్నాప్ చేశారో కూడ చెప్పలేదు. అంతా అయోమయంగా ఉంది"అన్నాడు చిదంబరం.

ఆయన కళ్ళలో నీళ్ళుతిరిగాయి. చాల రోజులనుంచి అణుచుకున్న దుఖ్ఖం బాధ ఇప్పుడు కన్నీళ్ళ రూపంలో బయటకు వస్తున్నాయి. ఆయన పక్కన ఉన్న సెక్రటరి డైరక్టర్ గారు ఏమోషనల్ గా స్పందించారు. జాలిగా ఆయన వైపు చూశారు.

"బాధపడకండి. మీ అమ్మాయి తప్పకుండ దొరుకుతుంది. ఇంకా కొంతమందిని పంపిస్తాను. అవసరమైతే మిగిలిన డిపార్ట్ మెంట్స్ సహయం కూడా తీసుకుంటాను. మీరు మాత్రం ధైర్యంగా ఉండండి"అన్నాడు డైరక్టర్.

"నాకు ఇంకా ఆ నమ్మకం ఉంది డైరక్టర్"అన్నాడు చిదంబరం. కాని మనస్సులో ఏదో మూల చిన్న ఇబ్బంది కలుగుతోంది. అందుకే తట్టుకోలేకపోతున్నాను. సరే మీరు వెళ్ళండి. రేపు నాకు పార్టీ మీటింగ్ ఉంది. నోట్స్ తయారుచేసుకోవాలి. గుడ్ నైట్"అన్నాడు చిదంబరం.

ఇద్దరు ఆయనకు స్టిఫ్ గా సెల్యూట్ చేసి వెళ్ళిపోయారు.

తన స్టడిరూమ్ లోకి వెళ్ళి మంచం మీద కూర్చున్నాడు. టేబుల్ మీద ఆయన కూతురు ఫోటో ఉంది. దాన్ని చేతుల్లోకి తీసుకుని చూశాడు.

అందులో అతని కూతురు నవ్వుతూ కనిపించింది. ఆ రోజు తన స్నేహితులతో సిమ్లా వెళుతుంది. వెళ్ళేముందు దిగిన ఫోటో అది. ఒంటి మీద నీలం రంగు ఫూల్ హాండ్స్ స్వెటర్ తలమీద ఉన్న క్యాప్ తో చాల ముచ్చటగా ముద్దుగా కనిపిస్తోంది. తట్టుకోలేకపోయాడు చిదంబరం. ఆప్యాయంగా ఫోటోను ముద్దుపెట్టుకున్నాడు.

"అమ్మా మాల ఎక్కడఉన్నావు తల్లి"అంటు వాపోయాడు

★★★

## వేడి వేడి పుకార్లు:దేశ మంతా షికార్లు



నయనతార ఏ క్షణాన తన మ్యారేజ్ డాక్యుమెంటరీని నెటిక్స్‌కి విక్రయించిందో కానీ అప్పటి నుంచి ఆమెని ఇబ్బందులు వెంటాడుతూనే ఉన్నాయి. పెళ్లి జరిగి, పిల్లలు కూడా పుట్టిన తర్వాత ఎలాగోలా నెటిక్స్‌లో కి వచ్చింది నయనతార డాక్యుమెంటరీ. తన డాక్యుమెంటరీని ఎవ్వరూ పట్టించుకోవడం లేదని, ధనుష్ రూ.10 కోట్లు డిమాండ్ చేశాడంటూ సంచలన ఆరోపణలు చేసి, అటెన్షన్ తెచ్చుకునే ప్రయత్నం చేసింది నయన్. అది కూడా పెద్దగా వర్కవుట్ కాకపోగా బెడిసికొట్టింది. తాజాగా మరో సినిమా యూనిట్.. అనుమతి లేకుండా కంటెంట్ వాడినందుకు రూ.5 కోట్లు కట్టాలంటూ లీగల్ నోటీసులు పంపింది..

నయన్ కెరీర్కి అసలు సిసలైన టర్నింగ్ పాయింట్ 'చంద్రముఖి'. సూపర్ స్టార్ రజినీకాంత్ సరసన నటించడంతో సౌత్ సినిమా మేకర్స్ అటెన్షన్ దక్కించుకుంది నయనతార. ఈ సినిమా తర్వాత వరుసగా ఎన్టీఆర్, ప్రభాస్, బాలకృష్ణ, రవితేజ, విజయ్, అజిత్.. ఇలా సౌత్ స్టార్ హీరోల సినిమాల్లో నటించింది. ధనుష్ నిర్మాతగా విజయ్ సేతుపతి హీరోగా వచ్చిన 'నానుమ్ రౌడీ ధాన్' సినిమాలో నటించిన నయనతార, ఆ మూవీ డైరెక్టర్ విఘ్నేశ్ శివన్ ప్రేమలో పడింది..

ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించినప్పటికీ అనుకున్న బడ్జెట్ దాటి, భారీగా ఖర్చు పెట్టడంతో నిర్మాత ధనుష్కు పెద్దగా లాభాలు రాలేదు. ఈ మూవీ సాంగ్ని వాడుకుంటామని కోరితే రూ.10 కోట్లు డిమాండ్ చేశాడట ధనుష్. దీంతో పాట లేకుండా ఈ మూవీ సెట్ లో వీళ్లు దిగిన ఫోటోలను డాక్యుమెంటరీలో వాడారు. అయినా తన మూవీ సెట్లో దిగిన ఫోటోలను చూపించినందుకు రూ.10 కోట్లు కట్టాల్సిందేనని ధనుష్ డిమాండ్ చేసినట్టుగా నయన్ లెటర్

# కీర్తి కిరీటాలు





యద్దనపూడి సులోచనారాణి రాసిన 'సెక్రటరీ' నవల విడుదలై యాభై ఏళ్ళు పూర్తయ్యాయి .తొలి నవల 'సెక్రటరీ' తర్వాత, సులోచనారాణి రాసిన నవలల్లో మొదట చెప్పుకోవాల్సింది 'కీర్తి కిరీటాలు.' "ఆమె రాసేది కాల్పనిక సాహిత్యం" అని చప్పరించే చాలామందికి తెలియని విషయం ఏమిటంటే, ఈ నవల ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అవార్డు గెలుచుకుంది.

రాజ్యలక్ష్మి అనే ఓ శాస్త్రీయ సంగీత గాయని, స్వర్ణలత అనే శాస్త్రీయ నృత్య కళాకారిణిల కథ 'కీర్తికిరీటాలు.' సులోచనారాణి చాలా నవలల్లో లాగానే సగం కథ హైదరాబాదులోనూ మరో సగం విజయవాడ పక్కనున్న ఓ పల్లెటూళ్ళోనూ జరుగుతుంది. స్వర్ణలత కథని చెబుతూ చెబుతూ ఇంటర్ కట్స్ గా ఫ్లాష్ బ్యాక్ లో రాజ్యలక్ష్మి కథని చెబుతారు రచయిత్రి. దవడ కండరం బిగుసుకునే స్ఫురద్రూపి తేజా కథానాయకుడు. వంకరగా నవ్వే కిషోర్ కథలో ఒకానొక విలన్.

అయితే, 'విధి' ని మాత్రమే బలమైన శత్రువుగా చిత్రించారు సులోచనారాణి. అడుగడుగునా ఎదురయ్యే ఊహించని మలుపులు 364 పేజీల నవలనీ ఏకబిగిన చదివించేస్తాయి.

అప్పుడప్పుడే నర్తకిగా బాగా పేరు తెచ్చుకుంటున్న అమ్మాయి స్వర్ణలత. తల్లి ఇందిరాదేవికి స్వర్ణని ప్రఖ్యాత నర్తకిగా చూసుకోవాలనే కోరికతో పాటు, తను రాజకీయాల్లో చేరి ఎమ్మెల్యే కావాలన్నది కూడా బలమైన కోరిక. ఈ ఇందిరాదేవి, వెనుకటి తరం ప్రముఖ గాయని రాజ్యలక్ష్మి మంచి మిత్రులు. విదేశంలో ఇరవై ఏళ్ళు ఉండి, ఎన్నో ఒడిదుడుకుల తర్వాత పెంపుడు కొడుకు కిషోర్ ని తీసుకుని హైదరాబాద్ వచ్చేస్తుంది రాజ్యలక్ష్మి. స్వర్ణని తన కోడలిగా చేసుకోవాలన్నది రాజ్యలక్ష్మి కోరిక. స్వర్ణ, కిషోర్ తో సన్నిహితంగా మెలగడం, వాళ్ళిద్దరూ పెళ్లి చేసుకుంటారన్న గుసగుసలు బయల్దేరడం ఎంతగానో బాధ పెడతాయి రాజ్యలక్ష్మిని.

చిన్నప్పుడే తనకి దూరమైపోయిన కన్నకొడుకు తేజాని స్వర్ణ పెళ్లి చేసుకుంటే, ఆమె ద్వారా తను తేజాని కలుసుకోవచ్చన్నది రాజ్యలక్ష్మికి మిగిలిన ఒకే ఒక్క ఆశ. ఇందిరాదేవికి ఈ విషయం తెలిసినా ఏమాత్రం పట్టించుకోకుండా, కూతురు కిషోర్ తో సన్నిహితంగా మెలగడాన్ని ప్రోత్సహిస్తుంది. చదువు లేకుండా ఎక్కడో పల్లెటూళ్ళో ఉంటున్న తేజాని పెళ్లి చేసుకోవడం స్వర్ణ భవిష్యత్తుకి




అడ్డంకి అవుతుందన్నది ఆమె భయం. పైగా, కిషోర్ స్వర్ణ నాట్య ప్రదర్శనలకి ఎంతో సాయం చేస్తూ ఉంటాడు. ఆమెని ప్రముఖ నర్తకిగా చూడాలన్నది అతని కోరిక కూడా.

విజయవాడ పక్కనే ఉన్న పల్లెటూళ్ళో తాతగారు వెంకటాచలంతో ఉంటున్న తేజా ఈ ప్రపంచంలో ద్వేషించే వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే అది తల్లి రాజ్యలక్ష్మి ఒక్కర్తే. ఆమె పేరు వినబడడం కూడా ఇష్టం ఉండదు అతనికి. పెద్దగా చదువుకోని తేజా, ఇంటికి దగ్గరలో ఓ చెక్క బొమ్మల పరిశ్రమ పెట్టి ఊళ్ళో వాళ్లకి ఉపాధి కల్పిస్తూ ఉంటాడు. అనుకోకుండా స్వర్ణ నృత్య ప్రదర్శన చూసి, ఆమె ఎవరో తెలిశాక ఆమె మీద ఇష్టాన్ని పెంచుకుని కూడా లోలోపలే దాచుకున్న తేజా స్వర్ణ – కిషోర్ ల నిశ్చితార్థం తర్వాత ఆమెని పూర్తిగా మర్చిపోయే ప్రయత్నాలు చేస్తూ ఉంటాడు.

రాజ్యలక్ష్మి గతం, స్వర్ణ భవిష్యత్తు ఏమిటన్నవి నవల ముగింపు. ఎంతోమంది కళాకారిణుల జీవితాలని పరిశీలించి తానీ రచన చేశానన్నారు సులోచనారాణి. "నేను ఆరాధించే కొద్దిమంది వ్యక్తుల్లో లతా మంగేష్కర్ ఒకరు. ఆమె పెళ్లి చేసుకోకపోవడం నాకెందుకో చాలా సంతోషంగా అనిపించేది. లలితకళల్లో గానం, నాట్యం, రచన వీటిలో ఉన్నవాళ్ళు ఈ సంసార బంధాల చిక్కుముడుల్లో ఇరుక్కోకూడదు అని నా అభిప్రాయం" అంటూ రాశారు

★★★


ఆణిముత్యాలు

# శ్యాంబెనగల్ చిత్రాలు



ఈదర శ్రీవిద్య





'నిశాంత్ : శ్యామ్ బెనగల్ తెరకెక్కించిన సినిమాలలో చెప్పుకోదగ్గ మూవీలలో 'నిశాంత్'మూవీ ఒకటి. గ్రామీణ భారతదేశంలోని భూస్వామ్య విధానం, కుల అణచివేతల అంశాలే ఇతివృత్తంగా ఈ సినిమాను తెరకెక్కించారు. సామాజిక అన్యాయాలపై ఈ సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్రం బెనెగల్ తన సినిమాల ద్వారా చూపించే భావోద్వేగం...సమాజంలోని అసమానతలను చూపించే విధానంకు నాంది అని చెప్పుకోవచ్చు.

'మంథన్':అనంతరం బెనెగల్ దర్శకత్వంలో తెరకెక్కిన సినిమా'మంథన్'. ఈ మూవీ భారతదేశంలోని సహకార ఉద్యమంపై తెరకెక్కింది. ఈ సినిమా విడుదలై విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది. గ్రామీణ సమాజం యొక్క పోరాటాలు...విజయాలు.. సమాజంలోని ఆర్థిక అసమానతలను ఈ సినిమాలో అత్యంత అద్భుతంగా చూపించడంలో సక్సెస్ అయ్యారు. మరియు విజయాలను అన్వేషిస్తుంది.

భూమిక:ఇకపోతే శ్యామ్ బెనగల్ దర్శకత్వంలో తెరకెక్కిన మరో ఆణిముత్యం'భూమిక' మూవీ. పురాణ స్మితా పాటిల్ పోషించిన ప్రఖ్యాత థియేటర్ నటి జీవితానికి సంబంధించిన అన్వేషణ. ఈ సినిమా దర్శకత్వానికి ప్రేక్షకులు నీరాజనం పలికారు. బెనగల్ దర్శకత్వానికి మంత్రముగ్ధులయ్యారు.




'మండి:

వేశ్యాగృహంలో మహిళలు ఎదుర్కనే ఇబ్బందులు.... వారి మానసిక స్థితి... భావోద్వేగం.. అవసరాలపై తెరకెక్కిన మూవీ మండి. ఈ సినిమా మానవ స్థితిపై వ్యంగ్య వ్యాఖ్యానం, కోరిక, శక్తి గతిశీలత మరియు సంబంధాల యొక్క క్లిష్టమైన వెబ్ గురించి ఆలోచనాత్మక పరిశీలనను అందిస్తుంది.

మమ్మో:

ఆధునిక యుగం గురించి 'మమ్మో'సినిమాను శ్యామ్ బెనగల్ తెరకెక్కించారు. వేగంగా మారుతున్న భారతదేశంలో సాంప్రదాయం, ఆధునికత మరియు గ్రామీణ మహిళల పోరాటాల ఇతివృత్తాలను అద్భుతంగా ఈ సినిమాలో పొందుపరిచారు. ఈ సినిమాలోని రిచ్ సినిమాటోగ్రఫీ విస్తృతమైన విమర్శకుల ప్రశంసలను పొందాయి.

★★★

## వినాల్సిన పాట

# “ గోదారి గట్టు మీద రామ చిలకవే ”




గోదారి నది మీద ,గోదారి గట్టు మీద సినీ కవులు రాసిన పాటలన్నీ సూపర్ హిట్టే .మూగ మనసులు చిత్రం లో “గోదారి గట్టుంది , గట్టు మీద పిట్టుంది ..” అనే పాట నేటికి శ్రోతలను ఉర్రూతలుగిస్తునే ఉంది .రాజ కుమారుడు చిత్రం లోని ”గోదారి గట్టు పైనా చిన్నారి చిలక ఉంది ...” పాటా కూడా ఒక పు ఉపేసింది .ఇప్పుడు సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాలో ని”గోదారి గట్టు పైనా ...” అనే పాట కుడా ఇంకా సినిమా విడుదల కాకమునుపే శ్రోతలను ఉర్రుతలుగిస్తోంది . ఆ పాట మీకోసం ..

గోదారి గట్టు మీద రామ చిలకనే

హ.. గీ పెట్టి గింజుకున్న నీకు దొరకనే

హేయ్ విస్తార ముందేసి పస్తులు పెట్టావే

తీపి వస్తువు చుట్టూ తిరిగే ఈగను చేసావే

ఛి ఛి ఛి సిగ్గులేని మొగుడువారండోయ్

గుయ్ గుయ్ గుయ్ అంటూ మీదికిరాకండోయ్

# వినాల్సిన పాట




వయ్ వయ్ వయ్ గంపెడు పిల్లల్తో ఇంటిని నింపవే
చాప దిండు సంసారాన్ని మెడెక్కించావే
ఇరుగు పొరుగు ముందు సరసాలొద్దుయ్య
గురుకెట్టి పడుకోరే గూర్కాలాగా మీవాళ్లు
ఎం చేస్తాం ఎక్కేస్తాం ఇట్టాగే డాబాలు
పెళ్లయ్యి సానాల్లే అయినా గాని మాస్టారు
తగ్గేదే లేదంటూ నా కొంగేనకే పడుతుంటారు
హేయ్.. గోదారి గట్టు మీద రామ చిలకవే
గోరింటాకేట్టుకున్న సందమామవే


హేయ్ హేయ్... ఉహు ఉహు
లల లాల లాల .. ఊ...
హే హేయ్.. ఓ.. హొయ్
లల లాల లాల .. ఊ...

కొత్త కోకేమో కన్నె కొట్టింది
తెల్లరేలోగా తొందర పడమని చెవిలో చెపిందే
ఈ మాత్రం హింటే ఇస్తే సెంటె కొట్టైనా
ఓ రెండు మూరల మల్లెలు చేతికి చూట్టైన
ఈ అల్లరి గాలేమో అల్లుకు పొమ్మందే
మాటల్తోటి కాలషెపం మానేయ్ మంటుందే
అబ్బాబ్బ కబాడీ కబాడీ అంటూ కూతకు వచైనా
ఏవండోయ్ శ్రీవారు మల్లి ఎప్పుడో అవకాశం

ఎంచక్కా బాగుంది చుక్కల ఆకాశం
హేయ్ ఓసోసి ఇల్లాల బాగుందే నీ సహకారం
ముద్దుల్తో చెరిపేద్దాం నీకు నాకు మధ్యన దూరం
గోదారి గట్టు మీద రామ చిలకనే
(హుమ్ హుమ్ లలలా)
హ.. నీ జంట కట్టుకున్న సందమామనే
(హుమ్ హుమ్ లలలా)



# నేల టిక్కెట్టు




జి .అనుదీప్

## క్రాస్ రోడ్ కబుర్లు

నా కింకా గుర్తు, నా చిన్నతనంలో మా అమ్మమ్మ, మా ఇంటి దగ్గర పిల్లకాయలందరినీ పోగేసి సినిమాకి తోలుకెల్లేది . చిన్న పిల్లలం మా కన్నా మా అమ్మమ్మకు మహా సినిమా పిచ్చి, వచ్చిన సినిమానల్లా చూపించమని మా తాతయ్య వెంట పడేది. ఆయన ఆవిడ గొడవ పడలేక, పదో పరకో ఇచ్చి వదిలించుకునే వాడు. దాంతో ఆవిడ తోడు కోసం మా వెంట పడేది. నిజం చెప్పద్దు సినిమాకు ఉచితంగా తీసుకెళ్తామంటే ఎవరు మాత్రం కాదంటారు చెప్పండి. అందుకే ఆవిడ అడగంగానే ఊ కొట్టే వాళ్ళం అందరం . మా ఇంట్లో వాళ్ళు కుడా పెద్దగా అడ్డు చెప్పే వాళ్ళు కాదు, పోనిలే పెద్దావిడ కోరిక ఎందుకు వద్దనాలి అని సరి పెట్టు కునే వాళ్ళు .

ఆరోజుల్లో, ఇప్పట్లోలా మల్టిప్లక్సులు ,సింగల్ స్క్రీన్లు వుండేవి కావు . ఊరికి ఒకటో రెండో సాధారణ సినిమా హాల్సు | వుండేవి. కొన్ని అయితే డేరా హాలుకి ఎక్కువ ,టూరింగ్ టాకిసుకి తక్కువ అన్నట్టు ఉండేవి . డేరా హాలు అంటే పెళ్లిళ్లకు వేసిన పందిళ్ళలా వేసి అందులో సినిమా ఆడించే వాళ్ళు .

# కబుర్లు... ఉత్తినే

టూరింగ్టాకీసు అంటే పూర్తిగా రేకుల షెడ్డు అన్న మాట. వాటిల్లో నేల,బెంచి, కుర్చి అని మూడు తరగతులు వుండేవి. నేల క్లాసు పూర్తిగా ఇసుకతో నిండి వుండేది, బెంచి అంటే చెక్క బెంచీలు వేసే వాళ్ళు, ఇక కుర్చి అంటే ఇనుపరేకుతో చేసిన కుర్చీలు వేసే వాళ్ళు. పట్టణాల్లో వున్న కొన్ని థియేటర్ల లో బాల్కనీ అని ఇంకో క్లాసు వుండేది. దానిలో మాత్రం కుషన్తో చేసిన కుర్చీలు వేసవాళ్ళు. నాకు గుర్తున్నంత వరకు నేల 0.25 రూపాయలు అంటే పావలా, బెంచి అర్ధ రూపాయి (50పైసలు)కుర్చి రూపాయి, బాల్కనీ 1. 25 రూపాయలు .

ఈ రోజుల్లోలా సినిమా విడుదలైనప్పుడు టిక్కెట్టురేట్లు పెంచటం, బ్లాకులో అమ్మటం వంటివిలేవు .
ఎందుకంటే ఆరోజుల్లో సినిమా హీరోలకు పెద్దగా ప్రాధాన్యత వుండేది కాదు. సినిమాకు కథ మాత్రమే హీరో , సినిమాలో నటించిన వారికందరికి సమానమైన ప్రాధాన్యత వుండేది. మాయాబజార్, అప్పుచేసి పప్పుకూడు, మిస్సమ్మ వంటి చిత్రాల్లో హీరో ఎవరు అంటే చెప్పటం కష్టం. అందుకనే ఈ రోజుల్లో హీరోలకు ఫ్యాన్స్ వుండే వాళ్ళు కాదు. వాళ్ళ హడావిడి వుండేది కాదు .ఒక రకంగా చెప్పాలంటే, నిర్మాతే హీరో, దర్శకుడు దగ్గర నుంచి అందరు నటి నటులు జీతగాళ్ళే.

ఇక బెనిఫిటీషోలంటారా, ఏడాకో, రెండెళ్ళకో ఒకటో ఆరో బెనిఫిట్ షోలు నిర్వహించే వాళ్ళు . అదీ ఏ యుద్ధం వచ్చినప్పుడో లేక వరదాలు , విపత్తులు సంభవించి నప్పుడు బెనిఫిట్ షోలు వేసి, బాధితులకు ఆర్థిక సహాయం




చేసే వాళ్ళు. నాకు ఇంకా గుర్తు మా స్కూల్ లో ,బంగ్లా దేశ్ విడిపోయినప్పుడు జరిగిన యుద్ధంలో మరణించిన సైనికుల కోసం ఓ బెనిఫిటీ షో వేశారు. ఆషోకు టిక్కెట్టు ఖరీదు రూపాయి. ఆ రూపాయి ఇవ్వటానికి చాలామంది వెనుకాడారు, ఎందుకంటే ఆరోజుల్లో ఒకరోజు కూలి చేసినందుకు ఒక రూపాయి ఇచ్చే వాళ్ళు .

హీరో అనబడే వాడు ఓ 300 కోట్లు లాగేసుకుని, దర్శకుడు అనే గారడి వాడు మరో 200 కోట్లు తీసేసుకుని, తతిమ్మా శాల్తీలన్నీ మరో 100 కోట్లు పంచేసుకుని, సెట్టింగు లు అమాంబాపతంటూ మరో 100 కోట్లు పిచ్చి లెక్కలేవో చూపించి, ప్రభుత్వ పెద్దలకు, రాజకీయ నాయకులకు నజరానాలు చెల్లించి, సినిమా పేరుతో దౌర్జన్యకరమైన దోపిడీ చేస్తోంది ఈ ముఠా. ఇలా ఓ అయిదారొందల కోట్ల రూపాయలు పంచేసుకుని, తమ బొక్కసాలు నింపేసుకుని భారీ బడ్జెట్ సినిమా అని, హాలివుడ్ స్థాయి సినిమాఅని ఊదరగొట్టి, ఫ్యాన్స్ పేరుతో కొంతమంది పిచ్చోళ్ళను తయారు చేసుకొని, వాళ్లకు పూనకాలు తెప్పించి, వాళ్ళే చొక్కాలు చింపించి ఒక్క రోజులోనో, మొదటి మూడు రోజుల్లోనో ఓ 1000-1200 కోట్లో జనం జేబుల్నుంచి డబ్బులు కొట్టేసే పథకాలు రచించే ఈ అరాచక గుంపు పేరు సినిమా 'పరిశ్రమ'

ఒకప్పుడు సినిమా నిర్మాణానికి పెట్టిన ఖర్చు తిరిగి రావాలంటే, సినిమా కనీసం ఓ ఏభైరోజులైనా ఆడాలి. కాని ఈరోజుల్లో సినిమాలు వారం రోజులు కూడా ఆడటం లేదు. ఆవారం రోజుల్లోనే సినిమా ఖర్చు మొత్తం రాబట్టు కోవాలి. దానికి ఒక్కటే మార్గం, అది టిక్కెట్ రేట్లు పెంచటమే. ఉత్తినేపెంచితే ఊరుకోరు కాబట్టి బెనిఫిట

# కబుర్లు ...ఉత్తినే



షోలంటూ, రేట్లుపెంచుకోటానికి ప్రభుత్వ అనుమతి కోరతారు. ప్రభుత్వం కూడా అస్మదీయులకు దేనికి ఎందుకు అని అడగకుండానే అనుమతి ఇచ్చేస్తుంది. తస్మదీయులకు మాత్రం వంద ప్రశ్నలు వేస్తూ కాళ్లు అడ్డంపెడుతుంది

ఇప్పుడు సినిమా టిక్కెట్టు రేట్లు వందలు దాటి వేలవైపు పరుగు తీస్తోంది. ఒకప్పుడు ఆ రూపాయి పావలా ఖర్చుపెట్టటానికి కూడా. చాలా మంది వెనుకాడేవాళ్ళు, ఒక కుటుంబం (నలుగురు) సినిమా చూడాలంటే ఇదారు రూపాయలు ఖర్చు అవుతుంది. ఆ రోజుల్లో య్యంబస్సా ఆరురూపాయలు. అందుకనే మానాన్నను ఎప్పుడన్నా సినిమాకి తీసుకెళ్ళ మంటే, మా దూరపు బంధువుల సినిమా హాలుకు తీసుకెళ్ళేవాడు, ఎందుకంటే అక్కడ మాకు సినిమా ఫ్రీ. కాకపోతే ఆసినిమా హాలు రెండు కిలో మీటర్లు దూరం వుండేది. ఇంటి పక్కన సినిమా హాలు వదిలేసి, అంత దూరంలో వున్న సినిమాకు మమ్మల్ని నడిపించుకుంటూ వెళ్ళే వాడు. తీరా కష్ట పడి నడుచుకుంటూ వెళితే , అక్కడఏదో చెత్త సినిమా ఆడుతూ వుండేది. అందుకనే సినిమాకి తీసుకేళ్ళ మని అడిగే వాళ్ళం కాదు, అమ్మమ్మ తో కలిసి వెళ్ళేవాళ్ళం .

ఫాన్స్ కోసం బెనిఫిటీ షోలంటారు. కాని నిజానికి ఈ బెనిఫిట్ షోల వల్లఇప్పటి దాక ఏ ఒక్క ఫాన్సుకు మేలు జరిగింది లేదు . బెనిఫిట్షోల వచ్చిన ఆదాయం తో ఫాన్సకి నిజంగా మేలు చేయదలిస్తే వారికి ఇన్సూరెన్సు భీమా వర్తింప చేయవచ్చు. ఎందుకంటే చాలా మంది అభిమానులు సినిమాల విడుదల సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారు .

ఒకప్పుడు కొత్త సినిమా విడుదలైందంటే ఫాన్సు కోసం ఒకటి రెండు షోలు ప్రత్యేకంగా వేసేవాళ్ళు .కాని నేడు బెనిఫిట్ షోల పేరుతో ఫ్యాన్స్ నుండి వేలకు వేలు దోచుకుంటున్నారు. కొత్త సినిమా విడుదల సమయంలో బ్లాకులో టిక్కెట్లు అమ్ముకుంటు కొంత మంది జీవనం సాగించే వాళ్ళు ఇదేదో బాగుందని, ఫాన్స్ అనబడే వాళ్ళే బ్లాకులో టిక్కెట్లు అమ్మటం మొదలు పెట్టారు. మేమన్నా తక్కువ తిన్నామా అని సినిమా హాలు వాళ్ళే బ్లాకులో అమ్మటం మొదలుపెట్టారు. ఇప్పుడు సినిమాను నిర్మించిన వాళ్ళే బ్లాకులో టిక్కెట్లు అమ్మిస్తున్నారు. ఇటీవల విడుదలైన వివాదాస్పద సినిమా టిక్కెట్టు రేటు 2000 దాకా అమ్మటం జరిగింది. అంటే ఒక కుటుంబం సినిమా చూడాలంటే పదివేల ఖర్చు, ఇది ఓ దిగువ తరగతి ఉద్యోగి సగంనెల జీతం.

ఇప్పుడొస్తున్న సినిమాల్లో... మచ్చుక్కూడా కథ ఉండదు మనుషులు అనబడే పాత్రలు బొత్తిగా ఉండవు కళ నేది కలిగ్గాని క్కూడా దొరకదు వింత వింత వేషాలతో ఆహార్యం వెకిలి చేష్టలతో నటన ప్రకృతి వైపరీత్యాలను మించిన విధ్వంసంతో ఫైట్లు నిండా బూతు పదాలతో సంగీతమే అవసరం లేని పాటలు అంతకు మించిన వికృత, విశృంఖల చేష్టలతో డాన్సులు చెవులు చిల్లులు పడిపోయే ధ్వని కాలుష్యం ఇలా అంతులేని దోపిడి ని, అరాచకత్వాన్ని కలిపితే ఈనాటి సినిమా అవుతుంది సినిమా పేరుతో సాగుతున్న అరాచక మే ఇదంతా! తమిళం, మళయాళం భాషల్లో అప్పుడు అప్పుడు కొన్నైనా మంచి సినిమాలు వస్తున్నాయి మన తెలుగు సినిమా చాలా చాలా అధ్వాన్నంగా, అరాచకంగా తయారయ్యింది ఎటువంటి సామాజిక బాధ్యతా, స్పృహా లేకుండా డబ్బు, కులం, అరాచకం వంటి జాడ్యాలతో కుళ్ళు కంపు కొడుతోంది! . మా సినిమా వందకోట్లు వసూలు చేసింది అనేది నిన్నటి మాట, మా సినిమా వెయ్యికోట్లు క్లబ్బులో చేరింద నేది నేటి మాట. ఎన్ని వందల కోట్లు జనం నుంచి వసూలు చేస్తే అంత గొప్ప అనుకుంటున్నారు కాని, జనం సినిమా నుంచి దూరంగా జరిగిపోతున్నారని అర్థం చేసుకోవటం లేదు . ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఇంత దోపిడీ జరుగుతున్నా కుడా ప్రభుత్వాలు, ఇన్నంటాక్కు వాళ్ళు కళ్ళు మూసుకుని చోద్యం చూస్తూ

కథ

# సెల్యూట్ టు శ్రావణి

డాక్టర్ ఎమ్ సుగుణ రావు

నాకు ఆశ్చర్యం కలిగించే విషయం నేను చేసిన ఈ పనిని కొంతమంది సాహసం అనడం! నిజంగా సాహసమా! నా ఆనందం కోసం, ఆత్మసంతృప్తి కోసం చేసింది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక నా శ్రీమతి కొండ శిఖరంలా నిలబడిరది. ఈ నిర్ణయానికి మూలం ఎక్కడ పడిరది? అమెరికన్ కాలనీలో అంటే అమెరికాలోని కాలనీ కాదు. ఆంధ్రప్రదేశ్‌లోని ఒక నగరంలోని వీధి. ఆ వీధిలో ఉండేవి అమెరికా వెళ్ళిపోయిన సంతానం కోసం వేచిచూస్తూ రోజులు గడిపే తల్లితండ్రులు.

నేను ఈ ఊరొచ్చి పదిహేను రోజులయ్యింది. ఆ కాలనీలో క్లినిక్ ప్రారంభించి వారం రోజులయ్యింది. వేరే జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుడిగా పనిచేసి నా శ్రీమతి ఉద్యోగరీత్యా ఆ ఊరు వచ్చేసాను. నేను వచ్చేముందు ఆ కాలనీలో క్లినిక్ నడిపేది డాక్టర్ సాంబమూర్తిగారు. ఆయన అమెరికా వెళ్ళిపోయారు. కొడుకుల దగ్గరకు. నన్ను ఆ క్లినిక్ చూడమనడంతో ఒప్పుకున్నాను. అరవయ్యేళ్ళు పైబడిన పేషంట్లతో వింతయిన అనుభవం చెప్పిందే చెపుతారు. విసుగొస్తుంది. అయినా తప్పదు. వాళ్ళకు ఏ ట్రీట్‌మెంట్ ఇవ్వక్కరలేదు. వాళ్ళు చెప్పేది వింటేచాలు.



ప్రస్తుతం క్లినిక్‌లో ఉన్నాను. సమయం సాయంత్రం ఆరయ్యింది. పేషంట్లతో బిజీగా ఉన్నాను. నా ఎదురుగా ఓ ముసలాయన. ఆయన చెప్పింది విని, ప్రిస్క్రిప్షన్ రాసి బయటకు పంపేసరికి ఫోన్ మోగింది.

‘‘హలో... నేను ఫణికర్, బావున్నావా?!’’ అన్నాడు.

‘‘బావున్నాను. ఎక్కడున్నావ్?’’ అన్నాను.

‘‘నేను బోర్డర్‌లో ఉన్నాను. జమ్ములో పోస్టింగ్. ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి’’ అన్నాడు.

‘‘ఏంటి?’’ అన్నాను.

‘‘మన సంగీతం మాస్టారు సదాశివంగారు నువ్వు క్లినిక్ పెట్టిన అమెరికన్ కాలనీలోనే ఉంటున్నారు. కొడుకులు, కూతుళ్ళు అంతా ఉండేది అమెరికాలోనే. పాపం ఈ మధ్యే మాస్టారుగారి భార్య చనిపోయిందట. ఇక మరీ ఒంటరితనం. తనను తాను పూర్తిగా మర్చిపోయారట. ఎవరినీ గుర్తుపట్టడంలేదుట. ఒకసారి వెళ్ళి చూసి రా’’ అన్నాడు.

‘‘నేనూ విన్నాను. అయినను చూడ్డానికి వెళతాను. అయినా ఆయనను రోజూ చూస్తూనే ఉన్నాం. టీవీల్లో, పత్రికల్లో, ఆయన దగ్గర సంగీతం నేర్చుకున్న వాళ్ళంతా ఆయనను వేనోళ్ళ పొగుడుతూ ఆయనను గుర్తు చేసుకుంటున్నారు’’ అన్నాను.

‘‘ఎంత గొప్ప సంగీత విద్వాంసుడైతే మాత్రం ఇపుడు ఆయన జీవితం చేదుగా మారింది’’ అన్నాడు ఫణికర్ నిర్లిప్తంగా.

‘‘బాధపడకు. రేపే వెళ్ళి మాస్టారిని చూసొస్తాను. ఆ తర్వాత ఫోన్ చేస్తాను’’ అన్నాను.

పేషంట్లను చూడడంలో మనిగిపోయిన నాకు అరగంట తర్వాత తీరిక లభించింది. ఫ్లాస్క్‌లో కాఫీ వంపుకుని తాగుతూ ఆలోచనలో పడ్డాను.

ఫణికర్‌ను మొదటిసారిగా కలిసింది సదాశివంగారి సంగీతం క్లాసులో. అప్పుడు నా వయసు పద్నాలుగేళ్ళు. తొమ్మిదో తరగతి చదువుతున్నాను. అప్పటికే నాకు భూతద్దాల కళ్ళజోడు. రాత్రిళ్ళు ఎక్కువసేపు చదివితే తలపోటు బాగా వచ్చేది. ఎన్ని మందులు వాడినా తగ్గలేదు. ఎవరో సలహా ఇచ్చారు సంగీతం నేర్చుకోమని. అది ధ్యానంలా సాయపడుతుందన్నారు. అప్పుడే ఫణికర్‌తో పరిచయం. తనకు గాయకుడిగా పేరు తెచ్చుకోవాలనే కోరిక ఉంది. అలా సదాశివంగారి క్లాసులో చేరాడు. ఇద్దరం స్నేహితులం అయ్యాము. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్ వరకూ సదాశివంగారి సంగీతపు క్లాసులో గడిపినవన్నీ మధుర క్షణాలే! ఆ ఇంట్లోకి అడుగు పెట్టగానే అన్నివైపుల నుంచి సంగీతమే వినిపించేది. గడప తాకితే గమకాలు పలికేవి. తలుపులు తాళం వేసేవి. మా సంగీత శిక్షణ సరళీస్వరాలతో మొదలై దాటుస్వరాలు, జంటస్వరాలు, అలంకారాలు, పిళ్ళారిగీతాలు, వర్ణనలు... ఆ తర్వాత కీర్తనలు.

ఇంటర్ తర్వాత మెడిసన్‌లో సీటొచ్చి నేను, నేషనల్ డిఫెన్స్ అకాడమీలో సీటొచ్చి ఫణికర్, వేరే రాష్ట్రాలకు వెళ్ళిపోయాం. మా సంగీత సాధన అక్కడా మొదలయ్యింది. నా మైగ్రేన్ తలనొప్పి పూర్తిగా తగ్గిపోయింది. మెడిసన్ చదువు ప్రశాంతంగా సాగడానికి సదాశివంగారు నేర్పిన సంగీతం చాలా ఉపయోగపడిరది. ఎమ్‌బిబియస్ అయిన తర్వాత ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోస్టింగ్ వచ్చింది. ఆ తర్వాత మేనత్తకూతురితో పెళ్ళి. తను లెక్చరర్. ఇద్దరిని వేర్వేరు ఊళ్ళల్లో ఉద్యోగాలు. పెళ్ళయి ఐదేళ్ళయినా జన్యు సంబంధమైన కారణాల వల్ల మాకు పిల్లలు కలగలేదు. ఇద్దరికీ సంగీతాభిరుచి ఉంది. తను బాగా పాడుతుంది. మాకు పిల్లలు లేని లోటు సంగీతం తీరుస్తోంది.

ఇలా నా జీవితంలో ప్రతీ దశలోనూ సంగీతమే వెన్నుదన్నుగా నిలుస్తోంది. దానికి ఆద్యుడైన సదాశివంగారూ నాలో ఒక భాగం అయిపోయారు.

పిల్లలు లేరనీ, ఎంతకాలం ఇలా ఉంటారనీ బంధువులు, ఆత్మీయులు శతపోరడంతో బాబునో, పాపనో దత్తత తీసుకోడానికి నిర్ణయించాము.

అయితే ఇద్దరం వేరు వేరు ఊళ్ళలో ఉండడంతో వీలు కాలేదు. ఇప్పుడు ఒక చోట కొచ్చాము. కనుక ఆ పని మొదలెట్టాలి అనుకున్నాను.

★ ★ ★

తరువాతి రోజే ఆదివారం. సదాశివంగారి ఇంటికి బయలుదేరాము నేను, నా శ్రీమతి. శివాలయం, కోనేటి వీధి. రంగు వెలసిన డాబా ఇల్లు. ఆ చిరునామా మనసు పొరల్లో పదిలంగా ఉంది. ఇప్పుడు ఆ దృశ్యం మారింది. ఆ రంగు వెలసిన డాబా స్థానంలో నాలుగు ఫ్లోరున్న గ్రూప్ హౌసింగ్. అటువైపుగా వెళుతున్న ఒక పెద్దాయనను అడిగాను. ''సదాశివంగారి ఇల్లెక్కడా?!'' అని. ఆయన నా వంక ఆశ్చర్యంగా చూసి, ''మీరు ఈ ఊరికి కొత్తా?! కొడుకులు పాతిల్లు పడగొట్టించి ఈ ఇల్లు కట్టారు. అంతా అద్దెకిచ్చేసి రెండు గదులుంచారు ఈయన కోసం, తల్లిగారి కోసం. ఆవిడ పోయి ఆరు నెలలయ్యింది. పిల్లలంతా అమెరికాలో, ఈయనొక్కడే ఇక్కడ. ఈమధ్యనే మతి స్థిరం లేకుండా తిరగడంతో ఎవరో పనిపిల్లను పెట్టారు చూసుకోడానికి'' అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

కారు దిగి లోపలకు నడిచాము. ఇరవయ్యేళ్ళ అమ్మాయి తలుపు తీసింది.

''మీరెవరు?'' అంది.

''సదాశివంగారి దగ్గర సంగీతం నేర్చుకున్నాను.'' చెప్పాను.

''అయ్యగారికి బాగోలేదు. ఎవరినీ గుర్తుపట్టే దశలో లేరు...'' అంది.

''ఒకసారి చూసి వెళ్ళిపోతాము'' అన్నాను.

''సరే. రండి...'' అంటూ లోపలికి వెళ్ళింది.

ఆమెను అనుసరించాము. చిన్న గది. లైట్లు పలచగా వెలుగుతున్నాయి. చిందరవందరగా బట్టలు. గుప్పుమంటూ ముక్కు పగిలేలా వాసన. లోపల నేలమీద బొమ్మలు ముందేసుకుని ఆడుకుంటున్న ఒకప్పటి సంగీత విద్వాంసులు సదాశివం. పెరిగిన గెడ్డ, తైలసంస్కారం లేని జుట్టు, మాసిన లాల్చీ, పైజమా.

నిత్యం రాగాలాపనలో, స్వరసంగమం లాంటి ఆ ఇంట్లో నిశ్శబ్దం తాండవిస్తోంది.

''నమస్కారం మాస్టారూ!'' అన్నాను. ఆయన తలెత్తలేదు. నన్ను గుర్తించే స్థితిలో లేరు.

ఎంతోమందికి శృతిబద్ధమైన సంగీతం నేర్పించిన సదాశివంగారి జీవనరాగం శృతి తప్పింది.

తెల్లటి లాల్చీ, పైజమాతో మందహాసం చిందే ముఖారవిందంతో నిత్యం రాగరంజితంగా వుండే ఆయనను ఆ స్థితిలో చూసిన నాకు కన్నీరు ఆగలేదు. ఇద్దరం వేగంగా ఆ ఇంట్లోంచి బయటకు వచ్చేసాము. కారులో కూర్చున్నా ఆయన దీనావస్థ కళ్ళముందు మెదులుతోంది. పిల్లలంతా అమెరికాలో ఉన్నారు. తోడుగా, నీడగా నిలిచే భార్య లేదు. ఆదరించే బంధువులు లేరు. అందుకనేమో ఆయన మతి తప్పింది. వృద్ధాప్యంలో శాపగ్రస్తుడిని చేసిన అల్జీమర్స్. అందరినీ మర్చిపోయే మానసిక స్థితి. ఇంకా ఖచ్చితమైన కారణం కనిపెట్టలేని వ్యాధి. మెదడు కణాలు కుంచించుకుపోయి పరిమాణం తగ్గిపోవడంవల్ల ఈ వ్యాధి కలుగుతుందని ఒక పరిశోధన. ఇంటికొచ్చినా ఆయన నా మనోఫలకం నుంచి చెరిగిపోలేదు.

★ ★ ★

తరువాతి రోజు పేషంట్లను చూసి, మహిళా శిశు సంక్షేమ కార్యాలయానికి బయలుదేరాను. దత్తత స్వీకరణ గురించిన వివరాలు తెలుసుకుందామని. కారు పార్క్ చేసి లోపల కలిసిన అధికారిని అడిగాను. ఆయనో అప్లికేషన్ ఇచ్చారు.

''దీన్ని పూర్తిచేసి, మేం అడిగిన డాక్యుమెంట్లను జతచేసి, కట్టవలసిన ఫీజుతో ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసుకోవాలి. సంవత్సరం తర్వాత అనాథ శరణాలయంలో లాటరీ పద్ధతి ద్వారా పిల్లలను దత్తతకోసం స్వీకరించవచ్చును'' అన్నాడాయన.

''సంవత్సరమా?!'' అంటూ నోరు వెళ్ళబెట్టాను.

''ఏమో ఇంకా ఎక్కువ పట్టవచ్చు''

అంటూ ఆయన తను చదువుతున్న ఫైలులోకి తల దూర్చాడు.

ఆయన మాటలు షాక్ కలిగించాయి. 'దత్తత వెనుక ఇంత తతంగమా!' అనుకుంటూ ఆ ఆఫీసులోంచి బయటకొచ్చి కారెక్కాను.

మనసులో ఏదో దిగులు. చిరకాలంగా పిల్లలకోసం తపన పడుతున్న శ్రావణికి ఇది ఆశనిపాతం!

మెల్లగా డ్రైవ్ చేస్తున్నాను. ఫోన్ మోగింది. అవతల లైన్‌లో ఫణికర్.

''బాగాలేదు సదాశివంగారి పరిస్థితి'' అంటూ మొత్తం వివరించాను.

''అయ్యో...!'' అంటూ నిట్టూర్చాడు. క్షణంవరకూ మౌనం. వెంటనే అన్నాడు.

''మీ దత్తత స్వీకారం ఎంతవరకూ వచ్చింది?''

''చాలా పెద్ద తతంగం. రెండు మూడు సంవత్సరాల సమయం పట్టేటట్టు వుంది'' అన్నాను దిగులుగా.

''సరే. ముందు అప్లికేషన్ పెట్టు. నిరాశ పడొద్దు.'' ఫోన్ పెట్టేసాడు.

కారు ముందుకు సాగుతోంది. శ్రావణి గురించి నా ఆలోచనలు. ఆమెకు తల్లి కావాలనే తపన. అది తీరే అవకాశం లేదు. అందుకోసం ఒక పాపనో, బాబునో దత్తత తీసుకోవాలని, ఆ కోరికా తీరేటట్లు లేదు. ఆలోచనలు తెగడంలేదు. బుర్ర వేడెక్కుతోంది. ఒక కప్పు కాఫీ తాగితే బావుంటుంది. పక్కనే చిన్న కాఫీ బంకు. కారు పక్కకు తీసి ఆపాను. కాఫీ ఆర్డరిచ్చి ఆలోచిస్తూ నిలుచున్నాను. ఇంతలో మళ్ళీ ఫణికర్ నుంచి ఫోన్. ఫోన్ ఎత్తాను.

''ఒక విషయం. చాలా ముఖ్యమైనది'' అన్నాడు.

''శిశు సంక్షేమ శాఖవారి ప్రమేయం లేకుండా ఒక బాబును దత్తత తీసుకునే అవకాశం ఉంది'' అంటూ చెప్పాడు.

అతని మాటలు వినగానే నాలో చిన్న అలజడి, ఆలోచనల్లో పడ్డాను.

ఫణికర్ సంభాషణ అయిపోయినా ఇంకా ట్రాన్స్‌లోనే ఉన్నట్టనిపించింది. వెంటనే శ్రావణికి ఫోన్ చేసాను. ఫణికర్ చెప్పింది చెప్పాను. ఏ ఆలోచనా లేకుండా వెంటనే చెప్పింది.

''మీ ఇష్టం. నాకేమీ అభ్యంతరం లేదు.''

ఆ మాటలతో కొండంత రిలీఫ్. మనసులో ఏదో సాంత్వన.

★ ★ ★

తరువాతి రోజు `

''బాబును తీసుకువస్తున్నాను చూసుకోవడానికి ఒక ఆయానూ తీసుకువస్తున్నాను. బాబు కోసం రూమ్ రెడీ చెయ్యి'' అంటూ ఆస్పత్రి నుంచి శ్రావణికి ఫోన్ చేసాను.

''అలాగే...!'' అంది.

గంట తర్వాత బాబుతోనూ, ఆయాతోనూ ఇంటిదగ్గరకొచ్చాను.

శ్రావణి హారతిపళ్ళెంతో ఎదురయ్యింది. ఆ తర్వాత ఆయా సాయంతో తలస్నానం చేయించింది. కొత్త బట్టలు తొడిగింది. అన్నం కలిపి తినిపించింది.

అరగంట తర్వాత పనులన్నీ ముగించుకుని నేను చదువుకుంటున్న రూములోకి వచ్చి కూర్చుంది. చాలా అలసిపోయినట్టు కనిపించినా ఆమె ముఖంలో ఏదో సంతోషం.

''నిదురించే తోటలోకి పాట ఒకటి వచ్చింది.

కన్నుల్లో నీరు తుడిచి, కమ్మటి కల ఇచ్చింది'' అంటూ పాట పాడి ''ఆ తర్వాత!'' అంది నా వంక చూసి నవ్వుతూ.

నాకు చాలా ఇష్టమైన శేషేంద్రశర్మగారి గీతం గుర్తుచేసుకుంటూ `

''రమ్యంగా కుటీరాన రంగవల్లులల్లింది

దీనురాలి గూటిలోన దీపంగా వెలిగింది

శూన్యమైన వేణువులో ఒక స్వరం కలిపి పాడిరది

ఆకురాలు అడవికి ఒక ఆమని దయచేసింది''

అంతవరకే వచ్చు అన్నాను పాడడం ఆపి `

పాట గుర్తుచేసుకుంటూ ఆలోచనల్లో పడిరది శ్రావణి.

''విఫలమైన కోర్కెలు వేలాడే గుమ్మంలో ఆశల

అడుగులు తడబడి అంతలో పోయాయి `

కొమ్మల్లో పక్షుల్లారా, గగనంలో మబ్బుల్లారా

నది తోసుకుపోతున్న నావను ఆపండి

రేపు, బావురుమంటోందని నావకు చెప్పండి'' `

నాకు, శ్రావణికీ ఆశ్చర్యం. పాట పాడేది ఇద్దరమూ కాదు. లోపల గదిలోంచి పాట పాడుతున్నది బాబే! అదృష్టం కలిసొస్తే నడిచివచ్చే కొడుకు పుడతాడంటారు. మాకు పాటలు పాడే కొడుకు దొరికాడు.

గతం మర్చిపోయినా, స్వరగతులు మర్చిపోని సదాశివంగారు పాడుతున్నారు రాగయుక్తంగా `

ఇద్దరం సంతోషంగా లోపల గదిలోకి పరిగెత్తాము. ఇంతలో బయట జీపు ఆగిన శబ్దం వినిపించింది. ''సార్!'' అంటూ బయట బెల్ కొట్టిన చప్పుడు. గబగబా బయటకొచ్చాము. ఆగిన పోలీసువారి వాహనంలోంచి ముగ్గురు పోలీసులు దిగారు.

నాలో ఆశ్చర్యం... కొద్దిగా ఆందోళన. వారి వంకే చూస్తూ ఉండిపోయాను.

''మీరేనా డాక్టర్ జగదీష్?'' అన్నాడొక పోలీస్.

''ఔను'' అన్నాను.

''డాక్టరై ఉండీ మీకిందేం పని సార్? మీ మీద కిడ్నాప్ కేస్ పెట్టారు. సదాశివం అనే వ్యక్తిని కిడ్నాప్ చేసారని, సెక్షన్ 360 క్రింద పదేళ్ళు శిక్ష పడుతుంది. కేసు పెట్టింది అమెరికాలో ఉన్న వారి పిల్లలు'' అన్నాడు మరో పోలీసాయన నా వంక కోపంగా చూసి `

వెంటనే ఆలోచనల్లో పడ్డాను. నాకిపుడు పూర్తిగా అర్థమయ్యింది. నేను సదాశివంగారిని వారి ఇంట్లోంచి తీసుకొచ్చి నా సంరక్షణలో ఉంచుకోవడం ఒక సాహసమే అని చాలామంది ఎందుకన్నారో నాకిపుడు పూర్తిగా అవగతమయ్యింది. ఫణికర్ కూడా తను సరిహద్దులో శతృసైన్యంలో చేసే యుద్ధం లాంటిదే ఇదీ అన్నాడు. ఎప్పుడు ముగుస్తుందో తెలీదు...! ఔను తప్పదు. యుద్ధం మొదలెట్టిన తర్వాత మధ్యలో ఆపలేం కదా... ఏమైనా ఈ యుద్ధంలో పూర్తిగా పోరాడడానికే నిశ్చయించాను.

''ఇంతకీ మీరు కిడ్నాప్ చేసి సదాశివం గారెక్కడ?'' అన్నాడు అంతవరకూ నోరు విప్పని ఇంకో పోలీసు.

లోపలి గదివైపు చేయి చూపించి వారితో ముందుకు నడిచాను.

లోపల బెడ్‌రూములో కనిపించిన దృశ్యం చూసి పోలీసులు ఒక్క క్షణం ఆగిపోయారు. టాయ్‌లెట్‌కు వెళ్ళిన సదాశివంగారి డైపర్ తీసి శరీరాన్ని తుడుస్తోంది శ్రావణి. వెంటనే వచ్చిన ఆ ముగ్గురు పోలీసువారు ముక్కులకు జేబు రుమాళ్ళు అడ్డం పెట్టుకుని ఎంత వేగంతో లోపలకు వచ్చారో, అంతే వేగంతో బయటకు నడిచారు. నేనూ వారిని అనుసరించాను. పోలీసులు నా వంక పరిశీలనగా చూసారు. రెండు చేతులూ జోడిరచారు.

వారు ముఖాలు చూసిన నాకు ఆశ్చర్యం. చాలా ప్రశాంతంగా ఉన్నారు.

''సార్ మమ్మల్ని క్షమించండి. మీతో కోపంగా మాట్లాడాం. శిక్ష వెయ్యాల్సింది మీకు కాదు, ఫిర్యాదు చేసిన సదాశివంగారి సంతానానికి'' అంటూ ముందుకు కదిలారు.

''ఆగండి. నమస్కారం చెయ్యాల్సింది నాకు కాదు, నా శ్రీమతి శ్రావణికి. ఆ అరవయ్యేళ్ళ పసివాడిని తన కన్నబిడ్డలా ఆదరిస్తున్నందుకు ఆ సెల్యూట్ శ్రావణికే'' అన్నాను నా కళ్ళల్లోకి ఉబికివస్తోన్న కన్నీటిని తుడుచుకుంటూ `

కథ

# " చక్రం "

ప్రతాప్ రాజులపల్లి

" ఎలా వున్నారు ?" –ఎవరో కోటేసుకున్నాయన నా వైపు వంగి , శానా మెల్లిగ అడిగినాడు.

నా కళ్ళు బైర్లు కమ్మతున్నాయి. తల బరువుగా వుంది. నేను ఆస్పత్రిలో వుండా అని తెలిసొచ్చ నాకు.

"అయ్యకు దండం బెట్టు" – నా సెవిలో గొణిగింది నా పెళ్ళాం రంగి.

శానా కష్టం మీద దాని వైపు నా తల తిప్పినా . నా తల్లో ఏమేమో తెలియని ఇసయాలు.

"అయ్యకు దండం బెట్టు; నా పుస్తె కాపాడిండు, సారు "– మళ్ళీ సెప్పింది తను .

లేసి కూసోని , సేతులెత్తి దండం బెడతామంటే ఈలు కాల్యా .

ఆ,ఆ! కదలొద్దు; విశ్రాంతి తీసుకోండి" – నా సేతులు పట్టుకోని ఆపినాడు సారు .



“ మీ అదృష్టం బావుంది. ఓకే . త్వరగా కోలుకోండి. తరువాత నన్నొచ్చి కలవండి...... . ఇది నా కార్డ్. వుంచండి.” అయన వెళ్ళడానికి లేచాడు.

“ అయ్యా ! మీ మేలు మర్సలేము సామీ ! “ సేతులు జోడిచ్చి దండాలు పెట్టింది రంగి. ఆమె గొంతు పూడుకుపోయింది.

“ నో, నో ..... నథింగ్” – ఏదో ఇంగిలీసులో అని, మొకమంతా నవ్వుతో ఆయ నెల్లి పోయాడు.

నేను ‘దండం సామీ’ అని చెప్పబోయినా గానీ ఈలు పల్యా .

పక్కనుండిన నర్సమ్మ తో కార్డు చదివిచ్చుకున్యా .

సారు పేరు అరవింద్ . ఏదో పెద్ద కార్ల కంపెనీ లో పెద్ద ఉద్యోగమంట.

ఆయన ఎల్లి పోతూండంగా, జరిగిందంతా మెల్లిగ నా మనసు కొచ్చింది-------..

అయ్యాల సందకాడ నేను నిండు లారీ కడపకు నడుపుకుంటూ ఎల్లవారినా. దేవలాల కాడి కొచ్చేటప్పటికి సారాయి అంగడి కనిపిచ్చా. నోట్లో నీళ్లూరె. కాళ్లు అయంతకవే బండికి బ్రేక్ ఏసె.

ఒక వారంగా దినాం పనే. ఈరోజూ తెల్లారినుంచి బండి నడుపుతూనే వుండ. కాళ్లు పీకుతున్నాయ్. మనసు లాగుతండాది. ఓ సుక్క ఏసుకోబుద్ది అయింది. అంగటికి ఇంగా అప్పుడప్పుడే గిరాకీలు వస్తండారు.

పక్కనే ఒక ఓటల్ వుంది. నేను సారాయితో పాటు పక్కన ఓటల్లో రాగి సంగటి, ఎండు స్యాపల కూర సెప్పినా. స్యాప ముక్కతో సుక్క బో బాగున్నింది. ఇంగ రోంత సెప్పినా. మెల్లిగా సీకటి కమ్ముకుంటుండా. నా కండ్లు, తల బరువెక్కినట్టాయ. బిల్లు కట్టి, బండి వైపు కాళ్లీడ్సినా. కాళ్లు తడబడ్నాయ్.

బండిని రోడ్డుమీకి నడిపినా. రస్తాలో బండ్ల రద్దీ ఎక్కువయింది. ఎదురుగా వచ్చే బండ్ల లైట్లు కల్లమీద పడినప్పుడల్లా సూదులు గుచ్చి నట్లయింది. మసకలు కమ్మినట్లయింది. ఎందుకైనా మంచిదని రోడ్డు నడిమద్యన బండి నడిపాను. కాసింత దూరంలో, పోయేదారిలో రోడ్డు పక్కన ఏదో మంటబెట్టినారో, ఏమో రోడ్డుపైకి కన్ను పొడుచుకున్యా అగుపన్నంతటి సిక్కెంగా పొగ కమ్ముకుంది. పొగ దాటుకొని ఎల్లామనుకునే లోపలే ఆ తట్టునుండి కల్ల బైర్లు కమ్మేటట్లు ఎడ్ లైట్లేసుకోని ఒక కారు బర్రుమని మీదికొచ్చి నట్లైంది. తప్పిచ్చడానికి నా బండిని శానా దాపల తట్టు సరసరా తిప్పిన్యా. బండి యాడికో గుంతలోకి దూకినట్లయి, నడిపే శక్రం బరువైనట్లయింది.

నాకంత వరకే తెలుసు---------.

కండ్లమీద దీపాలు పలుగుల్లాగా గుచ్చుకుంటున్నాయ్.

దేముడిలాగా అయ్యగోరు ఆ పొద్దుకు సరీగొచ్చి ఎట్టా కాపాడినారో రంగి కతలాగా సెప్తోంది.

అలసిపోయిన నా కల్లు మూసుకుపోయాయి.

★★★

పది వారాలు గడిసి పోయినాయి. కుడి మోకాలి నొప్పి, కుడి కనుబొమ్మ మీది దెబ్బ తప్పితే, నేను శానా వరకు బాగయినట్టే.

నేనినిండేదంతా నిజమే ఐతే నిజంగా నాకు సావు తప్పింది. సారు జాగు గాకుండా రాడమే కాదు, నాకు రక్తమిచ్చి ఎక్కిపిచ్చి, ఆస్పత్రికి రెండేల రూపాయలు కూడా కట్టినారంట. సారు సత్తెంగా నా పాలిటి భగమంతుడే.

లోకంలో ఇంకా మంచోళ్లుండా రనిపిచ్చింది. మరుసటి నాడు పోయి , సారును జూసి, ఆరి మంచిని మర్శిపోలేమని చెప్పుకోని, దండం బెట్టుకోవాల. అట్లే రంగి లారీ యజమాని దగ్గిర అరువు తీసుకున్న దాంట్లో మిగిలిన ఏయి రూపాయలు సారుకు ఇచ్చు కోవాల్సిందే అనుకున్నా.

సారిచ్చిన కార్డు సాయంతో ఆరిల్లు కనుక్కున్యాం. ఇంగా మేము గేటుకాడికి పోతండంగనే సర్రుమని ఒక కారు బయటికి ఎల్లింది. కారు ఎనకాతలే ఏడ్సుకుంటా

ఓ ఆడపిల్ల పరిగెత్తు కొచ్చింది. ఆ పాప పుట్టుబడి సూస్తే అమ్మ వారిని సూసినట్టయింది. ఆ పిల్ల ఎనకలే ఇంకో పెద్దాయన– నడి వయస్సాయన ఆ పాపను సముదాయిస్తూ వొచ్చినాడు.

తెలిసొచ్చిన ఇసయమేమంటే అయ్యగోరు , అమ్మగారు – అయ్యగారి పని మీద ఇదేశాలకు ఎల్లిండ్రంట. పాపకు ఇసుకూలుందని పిలస్కపోలేదంట. పెద్దాయన సెప్పినాడు.

ఏడుస్తున్న ముద్దుగా, బొద్దు గా వున్న ఆ పిల్లని ఎత్తుకోబోయింది రంగి. పిల్లల్లేని రంగి కెక్కడో పేగులు కదిలినట్లయినాయోమో. కొత్తోల్లం గదా పిల్ల ఎత్తుకోనియ్యల , ఏడుపూ ఆపలా .

కాల్లీడ్సుకుంటూ ఇంటికొచ్చినంతసేపూ , ఆ పిల్ల ఎంత ముద్దుగుందో ఆప్యానంగా సెబుతూనే , అట్టా ఓ కూసు తన కడుపున పుట్టకపాయనే అని అంగలాచింది రంగి. కల్లల్లో నీల్లు కుక్కు కుంది .

★★★★

రెక్కాడితేగాని డొక్కాడని మా లాంటి పేదోల్లకు ఇట్టా పెద్ద,పెద్ద అలోసనలకు కూడా ఎక్కువ ఈలు లేదు. మల్లీ పని , చాకిరీ; వచ్చే కూలీతో కూడూ బట్టా . అంతే !

ఇన్నేండ్లగా పనిసేస్తున్నానని ఇశ్వాసమో , లెక్క కొట్టేయనని నమ్మకమో మా లారీ ఆయన పనిలోంచి తీసెయ్యల్యా. జాగర్తగ ఉండమని క్యాకలేసి, రిపేరీ అయిన బండి మల్లీ తోల్నిచ్చినాడు.

నేంగూడా రంగి కాడ ఎల్లాల సామీ మీద పెమ్మాణం జేసినా ఇంగ తాగి బండి నడపనని.

రంగి సేయని నోములు , వరతాలు , ఒక్క పొద్దులు లేవు. కానీ ఎల్లాల సామే మా మీద ఒక సల్లని సూపే సూల్యా. బతుకూ, కాలమూ రెండూ ఆగల్యా.

సలి కాలం కమ్ముకొచ్చింది. ఆ రోజు కర్నూల్ నుంచి కొంచం పొద్దెక్కినాకనే బండ్లో నిండుంగా సెక్క దూలాలు ఏసుకొని బయల్దేరినా. కర్నూల్ – కడప కొత్త రోడ్డు ఇసాలంగా , బండి సర్రుమని జారిపోయేట్లుంది. కానీ సలి మాత్రం సంకలెత్తనీయకుండా , ఒల్ల కొరుకుతోంది. రేత్రి గడిసె కొద్దీ , వణికిపోతోన్నా. ఆల్లగడ్డ బైపాస్ దగ్గిర కొచ్చేటప్పటికి , గొంతుకేమయినా ఎచ్చగ ఏసుకోవాలనిపిచ్చింది. రోడ్డు పక్కన టీ అంగడి దగ్గిర ఆపి టీ దాగి , బీడీ అంటిచ్చినా . ఆ సలి గాలిలో ఏదో మాంచి మసాలా వాసన ముక్కులకు తగిలింది. రోంత దూరంగా 'కడ్డీ సియ్యల' అంగడి నుండి ఘుమ్మని వాసన. ఒక వాయి సూదామనిపిచ్చింది. లోబనీను జేబులో దుడ్లు ఒక సారి తడిమి సూసుకుని , అంగడికాడ కెల్లి ఒక కడ్డీ ఇయ్యమన్నా. ఏడి, ఏడిగా కారం, కారంగా రెండు తుండ్లు నమలగానే , నోట్లో ఏదో తక్కువైన అలోసన ; ఏదో కావాలనే జివ్వ. ఆ పొద్దులో మిగతాయేమీ మతికొచ్చేల్యా.

నా కోసమే అన్నట్టు ఆ ఎనకాల తడికెల సాటున సారాయి తతంగం కనపడింది. పానం లేసెచ్చినట్లైంది. శాన్నాల్లయింది గదా ...ఇప్పహూలది డ్రాము తాగినా సాల్ల్యా . కైపెక్కని నా సత్తువకు నన్ను నేనే , బుజం తట్టుకుని బండెక్కిన్యా. ఒల్ల ఏడెక్కి ఉసారుగా వున్నట్లనిపిcchindi. ఎడ్ లైట్ ఎలుతురులో నల్లని రోడ్డు ఎనక్కి ఎలతోందో, బండి ముందుకు ఎలతాందో పెద్ద తేడాగా అనిపిచ్చల్యా . సలి కాలం సీకట్లో ఎడ్ లైట్ల ఎలతరె గతి. డబుల్ రోడ్డాయే . బండ్లూ లేవాయే. వూరికి పోయే సంబరం లో ఆక్సిలేటరు గట్టిగానే తొక్కినా. పోంగా,పోంగా సారాయి కల్ల మీదికి కమ్ముకొస్తున్నట్లుంది. బలంతంగా కల్లు తెరిసి పెట్టుకున్న్యా . అయిపోయ ; దువ్వూరు కాడ కుడి దిక్కుకు తిరిగితే 20 నిమిసాల్లో ఇంట్లో , అంతే! ఆక్సిలేటరు ఇంగా గట్టిగా తొక్కినా. బండి కసిగా కుడి దిక్కుకు తిప్పుతున్నా . అంతలో ఎక్కడి నుండి వచ్చిందో , ఒక నల్ల కారు అటు వైపు నుండి గబాల్న అడ్డమొచ్చింది. 'దేవుడా!' కాపాడు సామీ అని గట్టిగా బ్రేక్ నొక్కుతూ , కారు తప్పించేందుకు చక్రం గబ,గబా పక్కకు తిప్పిన్యా. నేను అనుకున్నదానికంటే రెండు బండ్లు ఏగంగా వున్నట్లున్నాయ్. సెవులు సిల్లులు పడేట్టు 'ఢఢ్' మని పెద్దగా సద్దం. కారు గాల్లోకి ఎగిరింది. లారీ పక్కన పల్లం లోకి ఒరిగిపోతూ

కుదుపులకు నా తలకాయ చక్రానికి గుద్దుకుంది. అంతే మతికుంది.

★★★

కల్లు తెరిసేప్పటికీ , ఎక్కి ఎక్కి ఏడుస్తున్న రంగి మసక,మసక గా కనిపిస్తొంది. ఏవో మందుల వాసన. సుట్టూరా నర్సమ్మలు, పక్కన మంచాల్లో జనాలు. అది ఆసుపత్రి అని అర్థమయ్యేలోగా ........

"ఎంత  పని చేశావురా, దరిద్రుడా ! తల్లిదండ్రుల నిద్దరినీ పొట్టన పెట్టుకుని ఈ పిల్లను అనాథ ను జేశావు గదరా అప్రాచ్యుడా ! కాళ్ళు లేని ఈ కబోదిని చూసుకునేవాళ్లెవరురా, దుర్మార్గుడా! " అంటూ గట్టిగా అరుచుకుంటూ మోకాల్ల వరకూ కాల్లు తీసేసి, కాల్లకూ,కల్లకూ బ్యాండేజ్  సుట్టిన ఒక ఆడపిల్లను చక్రాల బండి లో తోసుకుంటూ నా వైపు వచ్చాడు ఓ పెద్దాయన.

ఆయన..... ఆయన .... అయ్యో ! ఆ పాప......................................
........!!!

నన్ను పోయినసారి సావు నుండి కాపాడిన అరవింద్ అయ్యగారి పాప..!!!!

★★★★★★

## వేడి వేడి పుకార్లు:దేశమంతా షికార్లు



'నేను మీతో ఆదివారాలు పని చేయించలేకపోతున్నందుకు సిగ్గుపడుతున్నా.. మీతో ఆదివారాలు కూడా పని చేయిస్తే చాలా సంతోషిస్తా, ఎందుకంటే నేను ఆదివారాలు కూడా పని చేస్తాను. ఇంట్లో కూర్చొని ఏం చేస్తారు? మీ భార్యనే చూస్తూ ఎంత సేపు ఉంటారు.. ఆఫీసుకి రండి. పని చేయండి..' అంటూ సుబ్రహ్మణ్యన్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమవుతున్నాయి..

వ్యక్తిగత జీవితానికి వారంలో కనీసం ఒక్కరోజు కూడా ఇవ్వని జీవితం ఎందుకంటూ ప్రశ్నిస్తున్నారు. వారానికి 7 రోజులు. రోజుకి 12 గంటలు పని చేసినా సుబ్రహ్మణ్యన్ చెప్పిన 90 గంటలు కావని,.. పొద్దున లేచికాడి నుంచి, రాత్రి పడుకునేదాకా గొడ్డులెక్క చాకిరి చేసినా సారుకి సరిపోదేమోనని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.. తాజాగా ఈ విషయంపై బాలీవుడ్ హీరోయిన్ దీపికా పదుకొనే స్పందించింది..

'ఇలాంటి సీనియర్ పొజిషన్స్ ఉన్న వ్యక్తులు, ఇలాంటి కామెంట్లు చేయడం షాకింగ్గా ఉంది.. మెంటల్ హెల్త్ మ్యాటర్స్' అంటూ ఇన్స్టాలో స్టోరీ షేర్ చేసింది దీపికా పదుకొనే.. విదేశాల్లో కంపెనీలు, ఉద్యోగులకు వారానికి 5 రోజులు కాకుండా 4 రోజుల పని దినం ఇచ్చి, వ్యక్తిగత జీవతం – ప్రొఫెషనల్ జీవితం మధ్య అంతరాన్ని తగ్గించాలని చూస్తున్నాయి. ఇండియాలో మాత్రం ఒకడు వారానికి 70 గంటలు పని చేయాలని అంటే, మరొకడు 90 గంటలు పని చేయాలని అంటున్నాడని.. అందుకే దేశంలో దరిద్రం అలాగే ఉందని కొందరు ఫ్రస్టేషన్లో ఉన్న ఉద్యోగులు కామెంట్లు చేస్తున్నారు..

కథ

# " మనిషి జీవితమొక శాపం"

Dr, C.S.G. కృష్ణమాచార్యులు

వైదేహి మహిళా వృద్ధాశ్రమం, పుదుచ్చేరి.
ప్రవేశ ద్వారం పూల తీగలతో, రెండు ప్రక్కల వున్న అశోక వృక్షాలతో, కను విందు చేస్తూంది. అక్కడే వున్న ద్వార రక్షకుడు, కారు నంబరు వ్రాసుకుని, గేటు తెరిచాడు. ఆ తర్వాత కారు దగ్గరకి వచ్చి, సెల్యూట్ చేసి, "సార్! నేరుగా వెడితే ఆఫీసు వస్తుంది. మేనేజర్ నర్మదగారు వున్నారు." అని వినయంగా చెప్పాడు.
వికాస్ మనసు ఆహ్లాద భరితమైంది. " చక్కని పూల ద్వారం, సందర్శకులలోని మంచిని పెంచే స్వాగతం" అని అనుకున్నాడు.
కారు లోనికిపోనిచ్చి, ఆఫీసు దగ్గర నిలిపాడు. అతని రాకను గమనించిన, నర్మద, బయటికి వచ్చి, తనను మేనేజరుగా పరిచయం చేసుకుని, అతడిని లోనికి ఆహ్వానించింది. నుదుట మెరిసే పెద్ద బొట్టు, సిగలో పరిమళిస్తున్న పూదండ, మెడలో కాంతులీనే నల్ల పూసల హారంతో ఆమె ఒక నడిమి వయసు ముత్తయిదువలా వుంది.
"ఇదేమిటి? నిన్న అక్క ఫోనులో చేసిన వర్ణన వేరేలా వుందే" అని అనుకున్నాడు.
అక్క చెప్పిన మాటలను అతనొకసారి నెమరవేసుకున్నాడు.

"ఒక బక్క పులుచని, బాలీవుడ్ మోడల్లా వుండే, పాతికేళ్ళ యువతి నడిపే ఆ ఆశ్రమానికి తప్పకుండా వెళ్ళు. ఆ అమ్మాయి మంచి సామాజిక ఆశయంతో, ఆశ్రమం నడుపుతోంది. అక్కడ జీవితమొక శాపంగా మారి, యిక్కట్లు పడే వృద్ధ స్త్రీలకు మంచి వసతులు కల్పించి, చాలా ప్రేమగా చూసుకుంటోంది. తోచిన సహాయం చెయ్యి."

ఆమె మాటలు వినగానే వికాస్ కి స్వప్న గుర్తుకొచ్చింది. 'స్వప్న యిప్పు డెక్కడుందో' అని అనుకున్నాడు. దాదాపు ఆరేళ్ళ క్రితం, వికాస్ స్నేహితుడు భగవాన్, స్వప్నని పెళ్ళి చేసుకున్నాడు. ఆ పెళ్ళికి స్నేహితులతో కలిసి వికాస్ హాజరయ్యాడు. పెళ్ళి మండపంలో, కొద్ది మంది బంధువులు భగవాన్ దగ్గరకు వచ్చి" పెళ్ళి కూతురు పుల్లలాగుంది. నీకెలా నచ్చిందో." అని ముక్కున వేలేసుకొని విస్తుపోవడం వల్ల, భగవాన్ వుత్సాహం నీరు కారిపోయింది. " ఆ అమ్మాయి కుటుంబం అమెరికాలో స్థిరపడింది. ఈ పెళ్ళి వల్ల నాకు అమెరికా వెళ్ళే అవకాశం వస్తుందని అనుకున్నాగానీ బ్రతుకు పరిహాస పాత్రమవుతుందని అనుకోలేదు." అని పైకి చెప్పలేక, అతడు లోలోన దిగులు చెందాడు. అతను యిష్టపడే ఆ అమ్మాయిని చేసుకుంటున్నాడని నమ్మిన అతని స్నేహితులు, " అమ్మలక్కల మాట పట్టించుకోకు. ఎరికా ఫెర్నాండెస్, దిశా పటాని ల్లాగా , సన్నజాజి పువ్వులా, అందంగా వుంది. ఈ పెళ్ళయిన తర్వాత సహజంగానే లావవుతుంది. అప్పుడు ఇంకా అందంగా వుంటుంది" అని అతని ఎంపికను ఎంతగానో అభినందించి, వుత్సాహ పరిచారు. కానీ, ఆ తర్వాత యేం జరిగిందో తెలియలేదు. పెళ్ళయితే జరిగింది కానీ ఆ పెళ్ళి యెంతో కాలం నిలబడ లేదు. వారి వివాహ జీవితం భగ్నం కావడానికి భగవాన్ తో పాటు సభ్య సమాజంలోని విమర్శకులు కూడా బాధ్యులై వుంటారని వికాస్ బలంగా నమ్మాడు.

ఈ ఆశ్రమం నడిపే స్వప్న, తనకు తెలిసిన స్వప్న అయితే? ఆ వూహ అతనికెంతో వుత్సాహాన్నిచ్చింది. ఒక విషాదంగా వారి వివాహం యెందుకు ముగిసిందో తెలుసుకోవాలన్న కుతూహలం అతడి, దాతృత్వానికి తోడై, అతడిని ఇక్కడికి తీసుకు వచ్చింది.

నర్మద చూపించిన సోఫాలో కూర్చుని ," నేను ఈ ఆశ్రమానికి పాతిక వేలు విరాళం యివ్వాలని వచ్చాను." అన్నాడు.
ఆ మాటలకు నర్మద ముఖం వికసించింది.

" మా డైరెక్టరు స్వప్న గారు వస్తున్నారు. వారితో మీరు మాట్లాడి, మీ విరాళం ఆవిడకే అందచేయండి." అంటూ తెలుగు పేపర్లు, మేగజైన్లు అతని ముందుంచింది

పది నిమిషాల నిరీక్షణ అనంతరం, అడుగులు చప్పుడు విని , తలయెత్తి చూసాడు. స్వప్నవచ్చింది . ఆమెను చూసిన వికాస్ ఆనందానికి అంతే లేదు. లేచి నిలబడి, "స్వప్నా, గుడ్ మార్నింగ్. నేను గుర్తున్నానా "అని ఆదుర్దాగా అడిగాడు.

స్వప్న అతనికేసి చూసి, గుర్తు తెచ్చుకోవడానికి ప్రయత్నించి విఫలమై, " సారీ! గుర్తుకు రావడం లేదు. రండి. నా ఆఫీసు గదిలో కూర్చుందాం " అని అక్కడున్న గదివైపు నడిచింది. వికాస్ ఆమె వెంట వెళ్ళి, ఆమెకు అభిముఖంగా ఆశీనుడయ్యాడు.

కబుర్లు చెప్పడం ద్వారా స్నేహ భావం, కొన్ని వ్యక్తి గత విషయాలు పంచుకోవడం ద్వారా ఆత్మీయతా భావం, పెరుగుతాయన్నది స్వప్న నమ్మకం. వితరణ స్వభావమున్న అతనిలో, సంస్థ పట్ల ఆత్మీయతా భావం కలిగించాలన్న వుద్దేశ్యంతో స్వప్న సంభాషణ మొదలు పెట్టింది.

మనోహరంగా చిరునవ్వు చిందిస్తూ, " మీ రాక మాకెంతో సంతోషం కలిగిస్తోంది" అంది. .

" నా పేరు వికాస్. నేను ఒక నెల రోజుల క్రితం ఇక్కడ కేంద్ర విశ్వవిద్యాలయంలో మేనేజ్మెంట్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసరుగా చేరాను. నా మొదటి జీతంలో పాతిక వేలు విరాళంగా యివ్వాలని వచ్చాను" అని వికాస్ బదులిచ్చాడు.



"చాల సంతోషం. ఇంతకు ముందు యెక్కడ పని చేసారు?.

" నేను ఆరు సంవత్సరాల క్రితం అమెరికా వెళ్ళాను. అక్కడ పీహెచ్. డీ చేసి కొన్నాళ్ళు వుద్యోగం చేసాను. మా అమ్మ కిచ్చిన మాటకు కట్టుబడి, రెండు నెలల క్రితం ఇండియాకి వచ్చేసాను."

" ఓహ్! మీరు నా లాగే అన్నమాట. నేను పదేళ్ళ వయసులో అమ్మా, నాన్నతో అమెరికా వెళ్ళాను. అక్కడే చదువు పూర్తి చేసాను. సరిగ్గా ఆరు సంవత్సరాల క్రితం నా పెళ్ళి, విడాకులు, వెంట వెంటనే జరిగాయి. అమెరికా వెళ్ళకుండా ఇక్కడే వుండి, స్నేహితులు, బంధువుల సహకారంతో ఈ సంస్థ స్థాపించాను. "

" నేనొక విషయం చెప్తాను. మీరు నన్ను క్షమించాలి." అని గంభీర వదనంతో అడిగాడు వికాస్.
స్వప్న ఆశ్చర్య పోతూ, " చెప్పండి. ఎటువంటి సంకోచంలేకుండా మీరు నాతో మాట్లాడవచ్చు." అంది.
" నేను భగవాన్ స్నేహితుడిని. అమెరికా వెళ్ళే ముందు, మీ పెళ్ళికి నేను హాజరయ్యాను."

" అనుకున్నాను కానీ ఒక నిర్ధారణకు రాలేక పోయాను. మీరు చెప్పి నా అనుమానం తీర్చారు."




" నా స్నేహితుడిలా చేస్తాడని అనుకోలేదు. ఐ యాం సారీ!"

"మనిషి జీవితం ఒక వరమని అంటారు, కానీ వాస్తవానికి అదొక శాపం. చూడండి. శాపవశాత్తు జన్మించిన హిరణ్య కశిపుడు, రావణుడు, శిశుపాలుడులాగా, యెందరో మానవులు తప్పులు, పాపాలు చేస్తున్నారు దుఃఖాన్ని అనుభవిస్తున్నారు పాపాలు మూట కట్టుకుంటున్నారు. అదే వరవడిలో మీ స్నేహితుడు భగవాన్... మమ్మల్ని మోసం చేసాడు. అతను నన్ను అమెరికన్ వీసాకోసం పెళ్ళి చేసుకున్నాడు".

" మరి వీసా రాకముందే యెందుకు విడాకులిచ్చాడు"

"భర్తలుగా మారిన మగవాళ్ళు విచిత్రంగా ప్రవర్తిస్తారు. వారికి భార్య అందం గావుంటే లేచిపోతుందని భయం, అందంగా లేకుంటే, చూడాలంటే అసహ్యం. లావుగా వుంటే, యేనుగు, సన్నగా వుంటే గడకర్ర. ఎక్కువ చదువుంటే పొగరుబోతు, తక్కువ చదువుంటే వెర్రి పీనుగ. ఇలా ఎన్నో వంకలు, శంకలు, విచిత్ర వేదనలు. పెళ్ళినాడే, గడ కర్రను కోరుకుని తప్పు చేసానా అన్న ఆత్మ విమర్శ మీ స్నేహితుడిలో మొదలైంది. ఆ వూగిసలాటలోనే తాళి కట్టాడు. శోభనం నాడు, మనసులో వున్న దుగ్గను వెళ్ళగక్కాడు. కేజీ కండలేని నీతో యెలా సంసారం చేసేది, అని రుస రుసలాడాడు. నాకు అతడి మీద జాలి వేసింది. నా మనసు, నా బుద్ధి పట్ల గౌరవం లేని ఈ చిల్లర మనిషి నా కెందుకని వెంటనే విడాకులిచ్చేసాను. అతను యెంతో సంతోషంతో, నా జీవితంలోంచి వెళ్ళిపోయాడు. "

"మీ వాళ్ళు మీ నిర్ణయాన్ని సమర్ధించారా?"

" లేదు. నాది తొందరపాటు చర్య అని విమర్శించారు. కేశ ఖండన, తెల్ల చీరలు, సహగమనం పోయాయి , దాస భావం దాదాపు నశించినట్లే , కానీ భర్తలేని జీవితం శూన్యమన్న వాదన ఇంకా బలం కోల్పోలేదు. ఎలాగో ఒకలాగ, భర్త, అతని కుటుంబంతో సర్దుకు పోవాలి, అన్న పిరికి వాదం మా వాళ్ళలో పోలేదు.
నావరకు యిది ఒక పునర్జన్మ. చిన్నతనం నించి, నా శరీరం, తద్వారా నేను, అవహేళనకు గురయ్యాం. ఆ రోజుల్లో, నేను అంటే నా శరీరం కాదని అంతకు మించి ఇంకేదో వుందని, చెప్పాలని వుండేది. కానీ చిన్న వారి మాటలెవరు వింటారు?
ఇప్పుడు నాకు అవకాశం వచ్చింది. నేను అమెరికా రాను, ఇండియాలో వుంటాను. నాకు కుటుంబం వద్దు. ఒక సేవా సంస్థ ద్వారా సమాజ సేవ చేస్తానని. అమ్మా, నాన్నలకు చెప్పి ఒప్పించాను. అలా యిక్కడ స్థిరపడ్డాను."

ఎంతో నిబ్బరంగా తన విషయాలు చెప్పాలని స్వప్న భావించినా, అది సాధ్యం

కాలేదు. ఆమె స్వరం గద్గదికమైంది. వికాస్ సంభాషణకు ముగింపు తెచ్చే వుద్దేశ్యంతో, " మిమ్మల్ని ఎంతగానో అభినందిస్తున్నాను. నేను నా విరాళం జీపే చేస్తున్నాను. ఇది నా కార్డు. మీకు ఎటువంటి సహాయం కావాలన్నా నాకు ఫోన్ చేయండి" అని లేచాడు.

స్వప్న తేరుకుని " పాత విషయాలు చెపుతూంటే ,అమ్మా నాన్నా గుర్తుకొచ్చారు. ఇంతకీ మీరు ఆశ్రమం చూడకుండా వెళ్ళిపోతారా?" అని అడిగింది.

" ఇంకొక సారి. మీరు విశ్రాంతిగా వున్నప్పుడు ఫోన్ చేయ్యండి. వస్తాను" అని వికాస్ ఆమె దగ్గర సెలవు తీసుకుని వెళ్ళిపోయాడు.

@@@

స్వప్నని కలిసి వచ్చిన తర్వాత, వికాస్ మనసు మనసులో లేదు. అతడి ఆలోచనలన్నీ ఆమె చుట్టే పరిభ్రమిస్తున్నాయి. శరీరాన్ని మించిన నేను, అన్న ఆమె ఆలోచన అతడికి నచ్చింది. మన ఋషులు చెప్పనే చెప్పారు. "మనిషీ! అంతర్ముఖుడివి కా! బాహ్య ప్రపంచం ఒక మాయ. నీ శరీరం ఒక తొడుగు. నీ ఆత్మను నువ్వు దర్శించు. ఆత్మకు అనుచరులైన బుద్ధిని, మనసుని నియంత్రిస్తూ, వాటి వికాసానికి కృషి చేసి, భగవంతుని చేరుకో" అని వుద్భోధించారు. కానీ మనిషి చేస్తున్నదేమిటి? కాలిపోయే కట్టెకు అలంకారాలు, బ్రహ్మరథాలు, ఆ కట్టెపై మోహావేశాలు.ఆ కట్టెతో అనుభవానికి మాన భంగాలు, మారణ హోమాలు. ఏం మనిషివి రా నువ్వు?

స్వప్న కరకట్టుగా చెప్పింది, మనిషి జీవితం ఒక శాపమని. దేవుడు మనిషి జన్మని వరంగా యిస్తే, దానిని సద్వినియోగం చేసుకోవాలని ఎవ్వడికీ లేదు. అరిషడ్వర్గాలకు బానిసై, బ్రతకునీ నరకంగా మారుస్తున్నాడు. ఆలోచనలద్వారా స్వప్న, వికాస్ మనసుకు చేరువైంది. ఒక ప్రజ్ఞావంతురాలు భార్యగా వుంటే, జీవితాన్ని అర్ధవంతం చేసుకోవచ్చు అని అతనికి అనిపించసాగింది.ఆ వూహ, రోజులు గడుస్తున్న కొద్దీ, ఒక కోరికగా రూపాంతరం చెందసాగింది.

వికాస్ రాక స్వప్నకి గతాన్ని గుర్తుచేసింది. నిజానికి మర్చిపోయే జ్ఞాపకాలా అవి? పెళ్ళికి ముందు భగవాన్ ఆడిన నాటకాలు గుర్తుకొచ్చి ఆమె విరక్తితో నవ్వుకుంది. అపకారం చేసే వాడు కూడా మనిషే. తోటి మనిషిని ప్రేమించు, అపకారికి వుపకారం చెయ్యి అన్న పెద్దల సూక్తులు, వినబుద్ధికాని సందేశాలు. కానీ అవే మనిషి జన్మకి భాష్యం చెప్పే జీవన సూత్రాలు. నరక లోక సృష్టిని నిలువరించి, అమరలోకం వునికిని కాపాడే ఆయుధాలు.
వికాస్ మాటలు, చర్యలు గుర్తుకు వచ్చినప్పుడల్లా ఆమె మనసు సంతోష భరితమవుతోంది. తల్లి కోసం ఇండియా వచ్చాడు. మొదటి జీతంలో కొంత విరాళమిచ్చాడు. భగవాన్ చేసినది తప్పని అన్నాడు. అతడిని మళ్ళీ కలవాలి. సజ్జన సాంగత్యం సంతోషదాయకం కదా అని ఆమె అతడికి ఫోన్ చేసింది.

దాదాపు రెండు వారాల తర్వాత, స్వప్న మాట చెవిన బడగానే వినగానే వికాస్ సంతోషంతో వుక్కిరి బిక్కిరి అయ్యాడు. ఆమె కోరినట్లు, ఆమెను కలవడానికి ఆశ్రమానికి వెళ్ళాడు.

@@@

వికాస్ వస్తున్నాడని స్వప్న కాస్త ప్రత్యేకంగా తయారైంది. అలా తయారయ్యేముందు, ఆమె తన బలహీనతను ప్రశ్నించుకుంది. ఒక పురుషుని మెప్పు కోసం నేను వెంపర్లాడుతున్నానా? అతడు నన్ను ప్రేమించాలని ఆశ పడుతున్నానా? కుటుంబం వద్దని తను చెప్పిన మాట వట్టిదేనా ? ఆడ పిల్లలందరిలా ఒక మగవాడితో కలిసి బ్రతకాలన్న కోరిక తనలో నిగూఢంగా వుందా? నా విషయంలో అది అత్యాశ కాదా? భగవాన్ వద్దనుకున్న స్త్రీని, అందులో ఆకర్షణ లోపించిన, ఇరవైయెనిమిదేళ్ళ అమ్మాయిని అతడు జీవిత భాగస్వామిగా

కోరుకుంటాడా? తర్క వితర్కాల మధ్య కొద్ది సేపు నలిగిన తర్వాత, ఆమె, ఒక స్నేహితుడిని కలుస్తున్న సందర్భంలో ఆ మాత్రం వుత్సాహం వుండటంలో తప్పు లేదని భావించి అలంకరించుకుంది.
ఎంతో హుషారుగా స్వప్నని కలవడానికి వచ్చిన వికాస్, ఆమెను చూసి సంతోష భరితుడయ్యాడు. మొదటి సారి పూర్తిగా ఒక ప్రొఫెషనల్ లా కనబడ్డ ఆమె, ఈ రోజు అతని కళ్ళకు ఒక ఆత్మీయ సుందరిలా కనబడింది. అతను చనువుగా, " ఈ రోజు యేదైనా మంచి వార్త విన్నావా? ఎంతో వుల్లాసంగా కనబడుతున్నావు" అని స్వప్న నడిగాడు.

" మంచి వార్త నువ్వు రావడమే! మాకు ఒక మంచి దాత లభించడం , అతని అండ మాకుంటుందని మేము నమ్మడం. ఇంతకన్న మంచి యేంకావాలి?

తెలియకుండా యిద్దరూ ఏకవచనంలో సంభాషణ మొదలు పెట్టి అదే కొనసాగించారు.

స్వప్న, వికాస్ కి ఆశ్రమం చూపించింది. మూడు అంతస్తుల భవనం. చెట్లు, పూల మొక్కలతో ఒక వుద్యానవనం. దాని చుట్టూ నడక దారి. ఒక ధ్యాన మందిరం. దాదాపు యేభై మంది వృద్ధ స్త్రీలు నివాసముంటున్నారు. వారి ఆలనా పాలనా చూడడానికి పది మంది సేవికలు.

వికాస్ కి వుద్యానవనం, ధ్యానమందిరం బాగా నచ్చాయి. ధ్యాన మందిరం దగ్గర కొద్ది సేపు నిలబడి, భజన గీతాలు వింటూ పరవశించాడు. " స్వప్నా! విశాలంగా, ప్రశాంతంగా, చాలా బాగుంది ఈ ఆశ్రమం. నీ కృషి అభినందనీయం." అని మనస్పూర్తిగా స్వప్నని అభినందించాడు.

అతని మాటలకు ఆనందపడుతూ, స్వప్న యిలా అంది.

" చూసావుగా, ఇక్కడ వున్న మహిళలను. వారి సంధ్యాసంవత్సరాలు, వీలైనంత సౌకర్యవంతంగా మరియు గౌరవప్రదంగా వుండేలా చేయడమే మా లక్ష్యం. ఒకప్పుడు అత్త మామలకి, భర్తకి పగలూ రాత్రి సేవ చేసిన పతివ్రతలు, పిల్లల మల మూత్రాలు యెత్తి, వారి ఆకలితీర్చి, వారి సంతోషానికి తన శక్తిని ధారపోసి, జీవచ్ఛవాలైన మాతృమూర్తులు, వీరిలో వున్నారు. కుటుంబంలో అందరికి సంతొషాన్నిచ్చిన వీరీ రోజు, ఒంటరులై, ఆకలికి అలమటిస్తున్నారు. ఇంటి గుమ్మాలముందు, రోడ్ల పైన, రైల్వే స్టేషన్లలో, బస్ స్టాండ్లలో.. అందరకీ వండివార్చి అన్నం పెట్టిన అన్నపూర్ణలు. ఒక్క ముద్ద కోసం చేయి చాచి యాచించలేక. నిర్భాగ్యులుగా కనిపిస్తూంటే, మనసు కోపంతో కుతకుత లాడిపోతుంది. మనిషి ఎంత నీచ, నికృష్ట జీవి. స్వార్ధంతో అతడు స్వర్గమని, పొరబడి పాపకూపాల్లో భోగిస్తున్నాడు. అందుకే అన్నాను మనిషి జీవితమొక శాపమని. నేనన్న మాట నిజం కాదా?"

స్వప్న వుద్వేగంతో చెప్పిన తీరు, వినే వారి గుండెను కరిగించేలా వుంది. వికాస్ బరువెక్కిన మనసుతో ఒక్కనిమిషం మౌనంగా వుండిపోయాడు. నీ వేదనలో, నీ ప్రయత్నంలో నీకు నేను తోడుగా వుంటానని అర్ధం వచ్చేలా అతడు ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని, మృదువుగా నిమిరాడు. అతని కరస్పర్శ ఆమెకు కొంత వుపశమనం కలిగించింది. ఆమె సాధారణ స్థితికి వచ్చి, చిరునవ్వుతో, " ఈ చేయి, మాకు అభయమిచ్చే చేయి, అని అనుకోవచ్చా?" అంది.
"తప్పకుండా. నన్ను నీ సేవకునిగా స్వీకరించి పనులు పురమాయించు " అని బదులిచ్చాడు వికాస్. నీ సేవకుడిని అని వికాస్ అన్న తీరుకు, స్వప్న మనసు చలించింది. ఆమె తెల్లటి బుగ్గలు యెరుపెక్కాయి. ఆమెకు మాట్లాడడానికి మాటలు దొరకలేదు. వికాస్ కి పరిస్థితి అర్ధమై, ఆమె దగ్గర సెలవు తీసుకున్నాడు.

ఆ రోజు రాత్రి, మునుపెన్నడు వారి మనసెరుగని మధుర రాత్రి. వలపు చింతతో నిదుర దూరమైన రాత్రి. "నా మనసు నిజాయితీగా చెప్పిన మాటకు స్వప్న యిష్ట పడి సిగ్గుపడిందా, లేదా మగ వాడి చిత్త చాంచల్యమని కొట్టిపారేసిందా?" అని వికాస్ ఆలోచనలు. "నేను నీ సేవకుడిని అన్నమాట యాదృచ్ఛికంగా అన్నాడా, లేక నా పట్ల తన ప్రేమ తెలియ చేయడానికి

అన్నాడా? "అని స్వప్న తలంపులు. నిద్రపోయే ముందు ఇద్దరికి ఒక్క సంగతి అర్థమైంది. బీజం ఎప్పుడుపడిందో కాని, ప్రేమ మొలకెత్తింది.

@@@

లుగు రోజులపాటు వికాస్, స్వప్నల మధ్య మౌనం రాజ్యమేలింది. ఎవరికి వారే, అవతలి వారు ఫోన్ చేస్తారని ఆశించి భంగ పడ్డారు. వికాస్ మాటల ధోరణి గుర్తు తెచ్చుకున్న స్వప్నకి, వికాస్ ఫోన్ చెయ్యడానికి సంకోచిస్తున్నాడని అర్థమైంది. ఆమె వెంటనే ఫోన్ చేసింది. వికాస్ ఆనందంతో, "చెప్పు స్వప్నా! నీ ఫోన్ కోసమే నా నిరీక్షణ" అన్నాడు.
" సేవకులు గారికి ఒక విజ్ఞప్తి. ఇవాళ సాయంత్రం ప్రభుత్వ బాలికల పాఠశాలలో నా వుపన్యాసముంది. తోడు వస్తారా?"

"విజ్ఞప్తి కాదు ఆజ్ఞ. వస్తాను." అని బదులిచ్చాడు వికాస్.

సాయంత్రం వికాస్ తోడు రాగా స్వప్న పాఠ శాలకు వెళ్ళింది. వ్యక్తిత్వ వికాస శిక్షణలో భాగంగా సమాజ సేవా దృక్పథం విద్యార్థినులలో కలిగించాలని ఈ వుపన్యాసం యేర్పాటు చేసామని చెప్పి, వుపాధ్యాయురాలు స్వప్నని మాట్లాడ వలసిందిగా కోరింది. స్వప్న ప్రబోధాత్మకంగా వుపన్యసించింది. ఆమె చెప్పినదాంట్లో కొన్ని అంశాలిలా వున్నాయి.

"తొలినాళ్ళలో, అంటే కృత యుగంలో ఈ భూమి ఒక స్వర్గం. ఇక్కడ జీవించడమొక వరం. అప్పుడు బహు కొద్దిమంది రాక్షలుండేవారు. ఆ స్వర్గం మెల్లగా నరకమై బ్రతుకు శాపంగామారింది. అందుకే మీరు స్వార్థపరులు, దుర్మార్గులు, నరరూప రాక్షసులతో పోరాటం చేయగల శక్తితో ఈ సమాజంలోకి రావాలి.

మనకి ముగ్గురు దేవతలున్నారు. చదువుకి సరస్వతి, ధనార్జనకు లక్ష్మి, కుటుంబ క్షేమానికి పార్వతి. వీరిని ఆదర్శంగా తీసుకోవాలి. చదువు చెప్పే గురువులని అనుసరించండి. జ్ఞానంతో బుద్ధిని, కళలతో మనసుని వికసింపచేయండి. అలాగే మీ శరీర దారుఢ్యానికి, పోరాట పటిమకు వ్యాయామం చెయ్యండి. కరాటే వంటి విద్యలను నేర్చుకోండి. ఆర్థిక స్వావలంబన సాధించండి. ప్రేమ, పెళ్ళి, కుటుంబం విషయంలో జాగ్రత్తగా వుండండి. పార్వతీ మాతను ఆదర్శంగా తీసుకోండి. ఆమె ప్రేమించగలదు, కోపిస్తే కాళిక గా మారి శిక్షించగలదు. మీ ఆలోచనా పరిధిని పెంచి సమాజంలో మగవారి ద్రోహానికి, పిల్లల నిర్లక్ష్యానికి గురవుతున్న స్త్రీలని ఆదుకునే ప్రయత్నం చేయండి. మా ఆశ్రమాన్ని చూడడానికి మీరెప్పుడైనా రావచ్చు. మీకిదే నా ఆహ్వానం."

ఆమె వుపన్యాసాన్ని అందరూ మెచ్చుకున్నారు.

తిరిగి వచ్చేటప్పుడు, వికాస్ ఆమెను అడిగాడు

" మనిషి జీవితమొక పోరాటంగా మారిపోయిందంటావా?

" నా బ్రతుకు చూస్తే తెలియడంలా? నా లాగే ఎందరో స్త్రీలు. పెనం మీంచి పొయ్యిలో పడింది మా బ్రతుకు. స్వేచ్ఛలేక బానిసలుగా అణగారిన స్త్రీల బ్రతుకు స్వేచ్ఛ లభించాక ఎంతవరకు బాగుపడింది? పేపర్లలో, టీవీల్లో వచ్చే రోజూ వార్తలేమిటి, మానభంగాలు, హత్యల వార్తలు. మోసాలు, దగాలు."

" నిజమే. సమాజంలో, ముఖ్యంగా మగవాళ్ళ వైఖరిలో మార్పు రావాలి.

నా వరకు నేను, నా జీవితాంతం నీ సైనికుడిగా పని చేస్తా. అనుమతిస్తావా?"

"సేవకుడివా? సైనికుడివా?"
"అన్నీ కాగల నీ భర్తని కావాలన్నదే నాకోర్కె"

స్వప్న మనోహరంగా నవ్వింది. కారు నడిపేటప్పుడు, ముద్దులు

కథ

# "కోటీశ్వరుడు"

ఉప్పలూరి మధుపత్ర శైలజ

సమయం రాత్రి తొమ్మిది గంటలవుతోంది. DSP లక్ష్మణరావుగారు ఇంటికొచ్చి హాల్లోని సోఫాలో విశ్రాంతిగా చేరగిల్లారు. ఎదురుగా టెలివిజన్‌లో 'మీలో ఎవరు కోటీశ్వరులు' అనే ప్రోగ్రాం నడుస్తోంది. ఇంటిల్లిపాది కలసి చూడగలిగే ప్రోగ్రాం అది. ఈరోజు లక్ష్మణరావుగారు కాస్త లేటయ్యారు. మంచినీళ్ళగ్లాసుతో వచ్చిన భార్య సునీత, భర్త ప్రక్కన్న కూర్చుని నీళ్ళగ్లాసునందిస్తూ "బాగా లేటయ్యింది ఎక్కడికైనా క్యాంప్‌కెళ్ళారా?" అని అడిగింది.

"ఉష్" అంటూ టివి వైపు చూపిస్తూ కాసేపు మాట్లాడవద్దన్నట్లుగా సైగ చేసాడతను.

హాట్‌సీట్‌లో కూర్చున్నతనిని యాంకర్ ప్రశ్నలడుగుతున్నాడు. ఆప్రశ్నల పరంపరలో "ఒకవేళ మీరు కోటిరుపాయల ప్రైజ్‌మనీను గెలుచుకుంటే ఏంచేద్దామనుకుంటున్నారు? ప్రారంభంలో మీగురించి చూపించిన వీడియోలో, మీరు చెప్పిన అనాథ పిల్లల ఆశ్రమానికై ఖర్చుచేస్తారా?" అని అడిగాడు యాంకర్.

# సాహితి సామ్రాట్ కథలు



"సార్! జీవితమనే పోరాటంలో నేనూ ఓ అనాథనేనండి. దాతల దయతోనే చదువుకుని చిన్న ఉద్యోగాన్ని సాధించుకోగలిగాను. నా భార్యకూడా ఉద్యోగం చేస్తుంది. ఆమె సంపాదనను ఇంటి ఖర్చులకు వాడుకుంటూ, నా జీతం మొత్తాన్ని ఆశ్రమానికి ఉపయోగిస్తున్నాను.

సార్! ఈ జగమంత కుటుంబంలో తోటి అనాథలంతా నా వాళ్ళేగా" అని భావోద్వేగంతో గొంతు పూడుకుపోయి కాసేపు ఆగాడు.

"ఇప్పటి దాకా దాతలకోసం వెతుకుతూ, ఆశ్రమంలో వారికి తిండి బట్ట కల్పించుతున్నాను. ఇక్కడెక్కువ మొత్తం గెలిస్తే వారికోసమే ఖర్చు చేసి వాళ్ళ కాళ్ళమీద వారు నిలబడేలా చేస్తాను. నాలాగా వాళ్ళు కూడా చదువుకొని ప్రయోజకులై మరో నలుగురికి సాయపడేలా చేయటం నా లక్ష్యం. వారి కళ్ళలోని ఆనందపు తడి నా మనస్సును కోటీశ్వరుని చేస్తుందండి" అన్నాడు. సెట్ అంతా చప్పట్ల వర్షం కురిసింది.

ఆ జడిలో తడిసి మైమరచిన రావుగారు, "శభాష్ నాగమల్లు" అంటూ తానూ చప్పట్లు కొట్టారు.

"నాన్నాగారూ! అతని పేరు 'రఘు' అండి. మీరు నాగమల్లు అంటారేమిటి?" అంటూ టివిలో వచ్చిన బ్రేక్‌కు సౌండ్ తగ్గించింది కూతురు శిరీష.

"శిరీషా! నేను కొట్టిన చప్పట్లు ఈ 'రఘు'కు మరియు మా స్టాఫ్ 'నాగమల్లు'కు కూడా. ఎందుకంటే ఇద్దరూ చేసేది పేదల సేవే కదా. ఇద్దరి భావాలు ఒక్కటే. 'రఘు'ను అనేక మంది టివి ద్వారా పొగుడుతున్నారు. మా నాగమల్లును మనమంతా కలసి ముఖాముఖి అభినందిద్దాం" అన్నారు రావుగారు.

శిరీ! ఈ రోజు సాయంత్రం మా స్టేషన్ పరిధిలోని ఓ చౌరస్తా దగ్గర మా వాళ్ళంతా కార్లను, స్కూటర్లను ఆపి 'డ్రంక్ అండ్ డ్రైవ్' కోసం చెక్ చేస్తున్నారు. ఈలోగా రాష్‌గా డ్రైవ్ చేస్తూ ఎవరాపినా ఆగకుండా దూసుకొచ్చిందో ఆడీ కారు. "బర్త్‌డే పార్టీకు టైమయ్యిపోతోంది, మమ్మల్ని వెళ్ళనివ్వండి కావాలంటే రేపొస్తాం చెక్ చెయ్యండి" అంటూ మావాళ్ళకు నిర్లక్ష్యంగా సమాధానం చెపుతూ, వారిని ఆపటానికి విశ్వప్రయత్నం చేస్తున్న డ్యూటీలో వున్న 'నాగమల్లు' అనే ట్రాఫిక్ కానిస్టేబుల్‌ను గుద్దేసి వెళ్ళిపోయింది. అక్కడేవున్న మావాళ్ళలో కొందరతన్ని దగ్గరలోని ప్రయివేట్ హాస్పిటల్‌లో చేర్చి, మాస్టేషన్‌కు ఫోను చేసారు. నేను హుటాహుటిన నాగమల్లును చూడటానికి వెళ్ళాను.

హాస్పటల్ వెయిటింగ్ హాల్ నిండా జనం కిక్కిరిసి ఉన్నారు. వారంతా "నాగమల్లు కోసం వచ్చిన వారే" అని, వారిని లోపలకు రానీయకుండా ఆపుతున్న సెక్యూరిటీ సిబ్బంది నాకు చెప్పారు. "ఒక పోలీసు కానిస్టేబుల్ కొరకు అంతమంది ప్రజలు రావటం" నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది.

లోపలకు వెడుతున్న నన్ను ఆపి ఓ ముసలవ్వ, తనను పరిచయం చేసుకుని "సారూ మా నాగమల్లుబాబుని కాపాడమని, అదిగో రోడ్డుకవతలనున్న మాంకాళమ్మ తల్లికి దండమెట్టుకుని ఈ కుంకుమ తెచ్చానయ్యా! మమ్మల్ని లోపలకు రానీయటం లేదు. అందుకే మీరే ఈ కుంకుమ మాబాబుకు బొట్టెట్టండి. మీ పుణ్యం ఊరికేపోదు" అంటూ బ్రతిమలాడుతూ కుంకుమ పొట్లం నా చేతిలో పెట్టింది.

నాగమల్లు కోసం ఆ తల్లి తల్లడిల్లటం చూసి, "నీ కొడుకా? లేక బంధువా?" అని అడిగాను.

"ఆబాబు నాకొక్కదానికే కాదండీ, విషయం తెలిసిన వెంటనే అతనికోసమే ఇక్కడకొచ్చిన ఈ జనాలందరి బిడ్డడే! ఆ సారు మూలంగానే మా జీవితాలు ఈనాడు నిలబడ్డాయి దొరా. ఆ ధర్మప్రభువును కారు గుద్దేయటం నా కళ్ళారా చూసానయ్యా, ఆ బాబును గుద్దేసిన కారోళ్ళను మీరు జైల్లో పెట్టండయ్యా!" అంది.

"ఆ సమయంలో నువ్వక్కడెందుకు వున్నావు? ఏం చేస్తున్నావు?" అని అడిగాను.

"సారూ! ఆరోడ్డు పక్కనున్న సందులోనే మేముండేది. ఆబాబు

డ్యూటీ అయి ఇంటికెళ్ళేటప్పటికి లేటయిపోతుంది కదండి. అందుకే అతనికొరకు వేడివేడి బువ్వను వండి, రోడ్డెక్కాను. ఇంతలోనే ఆ పాపిష్టి కారు మా సారును గుద్దేసింది.

భర్తలను కోల్పోయిన నేను, నా కూతురు ఏవో పనులు చేసుకుంటూ బతికేటోళ్ళం. ఓరోజు ఈబాబు మా వీధిలో వెడుతూ, వాన రావటంతో మా గుడిసె చూరుకింద ఆగారు. ఆ సమయంలో వున్న బట్టలు, బియ్యం సంచి తడవకుండా అటూఇటూ సర్దుతున్న మమ్మల్ని చూసిన సారు, “అయ్యో గుడిసంతా కురుస్తోందే?” అంటూ మాకు సాయం చేసారు. వాన తగ్గినాక వెళ్ళిపోయాడు.

తరువాత సరిగ్గా రెండునెలలకు మా గుడిసె స్థానంలో రెండుగదుల ఇల్లు కట్టించాడా మనసున్న మా రాజు. పూర్వకాలంలో రాజులు మారువేషాలలో రాత్రిళ్ళు తిరుగుతూ ప్రజల కష్టసుఖాలను తెలుసుకుని ఆ తరువాత వాటిని తీర్చేవారని మా పెద్దోళ్ళు కథలు చెప్పేవారు, అది గుర్తుకొచ్చింది నాకు. ఏమిచ్చి మీ రుణం తీర్చుకోగలం సారూ” అంటే, “మీలా కష్టాలు పడే మరొకరికి సాయంచేస్తే నా మనసు ఆనంద పడుతుంది” అని చెప్పారు. పదిరోజుల క్రితం మా కుశలం కనుక్కోవటానికి వచ్చినప్పుడు, ఇక్కడే డ్యూటీ చేస్తున్నట్లుగా చెప్పారండి. అప్పటి నుండి రాత్రివేళ్ళల్లో బువ్వ తెచ్చిస్తున్నాను” అని చెప్పిందా అవ్వ.

ఆమె నాకివన్నీ చెపుతూండగానే, అక్కడున్న జనమంతా బిలబిలలాడుతూ నన్ను చుట్టుముట్టి తమ దగ్గరున్న డబ్బులు అయిదు, పది, వంద ఇలా ఓ కర్చీఫ్‌లో మూటకట్టి నా చేతుల్లో పెట్టి, “సారూ, నేను కాయగూరలమ్మే చిన్న వ్యాపారం చేసుకునేటోణ్ణి, మమ్మల్ని మామూలడిగే వీధిరౌడీల నుండి ఈసారు కాపాడారయ్యా” అని ఒకరు, “బాబూ మాది కిరాణా కొట్టండీ. మమ్మల్ని బెదిరించి మామూళ్ళు వసూలు చేసే వారిని అడ్డుకుని మాకా బాధలేకుండా చేసారయ్యా” అని ఇంకొకరు, “ఇలాంటి మంచోళ్ళుండబట్టే ఇంకా ధర్మం నాలుగు పాదాల మీద నడుస్తోందయ్యా” అంటున్న మరికొందరు.

చూడబోతే అక్కడున్న జనాలంతా నాగమల్లు నుండి ఏదో ఒక ఉపకారం పొందినవాళ్ళే అనిపించింది. నేనొచ్చి గంటసేపు అయినా ఇంకా నాగమల్లుని చూడలేదన్న సంగతి గ్రహించి, వారిని వారిస్తూ, “అతని వైద్యానికయ్యే ఖర్చునంతటిని మా డిపార్ట్‌మెంట్ ఇస్తుంది. మీరేమి కంగారుపడకండి. నేను లోపలకు వెళ్ళి విషయం తెలుసుకుని వస్తాను” అంటూ నాగమల్లుని చూడటానికి ICU లోనికి వెళ్ళాను.

అక్కడ నాగమల్లుకు వైద్యమందిస్తున్న డాక్టర్‌ను అతని పరిస్థితిగురించి అడిగాను. “ఏం పర్లేదండి. రక్తం బాగా పోయింది. అందువల్ల నీరసం రాకుండా, సిలైన్ ఎక్కించుతున్నాం. సమయానికి ఇక్కడకు తీసుకురావటంతో పరిస్థితి మన చేతులలోనే వుంది. అతని ‘వైటల్స్’ అన్నీ నార్మల్‌గానే ఉన్నాయి. కానీ అతనికి ఇంత ఫాలోయింగ్ ఏమిటండి? అతనిపైగల అభిమానాన్ని చాటుకుంటున్నారు బయటి జనం. లోపలికొచ్చి చూస్తామంటూ ఒకటే గొడవ. అతని దగ్గరి వారెవరైనా వస్తే ఒకరిద్దరిని చూడనిస్తాంగానీ, ఇంతమందిని..” అంటూ ఆగారా డాక్టర్.

బయట డోర్ దగ్గర కన్నీళ్ళతో నిలచున్న ఆమె, “నేను ఆయనకు భార్యనండి. మావారిని కాపాడండి. బిల్లు కట్టడానికి నా గాజులున్నాయండీ. వీటిని అమ్మేసి మీ డబ్బు చెల్లిస్తాను మావారిని రక్షించండి” అంటూ ఏడుస్తోంది.

నేనంతా విని, “తల్లీ, నీ భర్త వైద్యానికి సాయంచేయటానికి ఎంతమంది పోటీ పడుతున్నారో తెలుసునా? బయట ఉన్న జనాన్ని చూసావా? వాళ్ళంతా మీ ఆత్మీయులే! అందులో ఒకామె అప్పుడే అమ్మవారి కుంకుమ నాగమల్లుకు పెట్టమని ఇచ్చింది. ఇది తీసుకుని అతనికి బొట్టు



పెట్టు. అంతా మంచే జరుగుతుంది. డాక్టర్‌గారు భయమేమీ లేదని చెప్పారుగా. ఇంకెందుకు కంగారు?. ఈ పేదజనాలగురించి నాగమల్లు ఇంత ఖర్చు పెడుతున్నాడు కదా, మీకు ఆర్థిక ఇబ్బందులు లేవా?” అని అడిగాను.

నా ప్రశ్నకు ఆమె ముఖం పౌర్ణమినాటి చంద్రబింబంలాగా కళకళలాడింది. “సార్! మావారు చేసే సేవా కార్యక్రమాలవలన ఆపదల సంద్రాన్ని దాటిన తోటి సోదరుల దీవనలే ఆయనకు శ్రీరామరక్ష. దానివల్ల మావారు గాయాలను తగ్గించుకుని నవ్వుతూ బయటకొస్తారు. కానీ మా డబ్బంతా హాస్పటల్‌లో తన వైద్యానికి ఖర్చు కాకుంటే ఓ పది నిరుపేద కుటుంబాలకు నెల గ్రాసం వెళ్ళేది కదా అని బాధపడతారు. ఆయనెప్పుడూ ‘డబ్బును దాచుకోకూడదు. మంచితనాన్ని దాచుకోవాలి. దానినే పెట్టుబడిగా పెట్టి, సమాజానికి తిరిగి సేవలనందించాలి’ అంటూంటారు” అంది ఆమె.

“నాగమల్లుకు తగిన భార్య” అనిపించింది నాకు.
ఇంతలో ఓ నర్సు వచ్చి “డాక్టర్‌గారు, ఈ నాగమల్లు సారుకు రక్తదానం చేసిన వ్యక్తి మిమ్మల్నోసారి కలవాలని అంటున్నాడు. ఇప్పుడు కుదరదు అని చెప్పినా వినటంలేదు” అంది.

“పదమ్మా” అంటూ కదులుతూ డాక్టర్‌గారు, “రండి సార్! మీరుకూడా అతని విషయమేమిటో తెలుసుకుందురుగాని” అనటంతో ఆయన వెంట నడిచాను.

అతనో వికలాంగుడు. వీల్‌ఛైర్‌లో కూర్చుని ఉన్నాడు. డాక్టర్‌గారిని చూస్తూనే “మా సార్ ఎలా ఉన్నారండీ? సమయానికి ఆయనకు రక్తం అందించే అదృష్టం నాకు దొరికింది” అంటున్న అతని కన్నుల వెంట కన్నీరు కారుతూనే ఉంది. “డిగ్రీ పూర్తిచేసి, వీధులవెంట దేకుతూ వెళ్ళి చెప్పులుకుట్టిన సంపాదనతో జీవితం వెళ్ళబుచ్చే నాకు ఈ వీల్‌ఛైర్ కొనిచ్చి ఓ సంస్థలో మంచి ఉద్యోగం ఇప్పించారు. ఇలాంటి మనసున్న మారాజు మీ డిపార్ట్‌మెంట్‌కే కీర్తి సార్!. ఆ సార్ ఋణం ఇలా తీర్చుకునే అవకాశం నాకు రావటం నిజంగా నేను చేసుకున్న పూర్వ జన్మ సుకృతమండి” అన్నాడు.

నాగమల్లుపై అక్కడి ప్రజలు చూపిస్తున్న ప్రేమానురాగాలకు, “మనం ఎంత గొప్ప ఉద్యోగంలో ఉన్నాం?, సంఘంలో ఎంత గొప్ప స్థితిలో ఉన్నాం? అన్నది కాదు, మనకు ఎంత గొప్ప మనసుంది, మంచితనం కలిగిఉన్నాం అనేది ముఖ్యం” అన్న విషయం నాకు తెలిసివచ్చింది.

“నాగమల్లుకు వచ్చిన ఆపద ఏమీలేదని డాక్టర్‌గారినుండి తెలుసుకున్న తరువాత అక్కడి ప్రజలకు నచ్చచెప్పి, వారిని హాస్పటల్ నుండి పంపించి నేను ఇంటికి చేరుకున్నాను. అందుకనే ఆలస్యమయ్యింది” అన్నారు రావుగారు శిరీషతో.

“ఇందాక టివి కార్యక్రమంలో రఘుకు సమాజ సేవచేయటానికి కావలసిన డబ్బును తన తెలివితేటల ద్వారా సంపాదించవలసి వచ్చింది. కానీ మా నాగమల్లుకి మా డిపార్ట్‌మెంట్‌తో పాటు నా స్నేహితులు, మన బంధువులు, ఊరిపెద్దలద్వారా సహాయమందించి, అతణ్ణి మరింతగా సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడేలా ముందుకు నడుపుతాను” అన్నారు రావుగారు. “ఔనండీ! ధర్మగుణం ఉండటమే కాదు, మనిషి అవసరాలను గుర్తించి, తక్షణం స్పందించి, ఆ అవసరాలను తీర్చటం మీ నాగమల్లుగారి గొప్పతనం. ఇంతకీ అతనికి సహాయంగా మీరు ఏం చేయబోతున్నారు?” అని ఉత్సాహంగా అడిగింది సునీత.

“అవును సునీత. ఇకపై సేవా కార్యక్రమాలకై నాగమల్లు తన భార్య నగలను తాకట్టు పెట్టటం, అమ్ముకోవటం వంటివి చేయరాదు. అతని సేవానిరతి అనంతంగా సాగుతూనే ఉండాలి అంటే అతనికి ఆర్థిక సాయం తప్పనిసరిగా అందాలి. మన ఇల్లే దానికి ముందడుగు వేయాలి” అన్నారు రావుగారు.

“నా పసుపుకుంకుమల కింద ఇచ్చిన పొలం తాలుకు పంట సొమ్ము దాదాపుగా అయిదు లక్షలున్నాయండి. వాటిని మీరు

ఉపయోగించండి. మన డబ్బు సరైన వ్యక్తి చేతిలో కెళితే సమాజంలో కొందరికైనా మేలు కలుగుతుంది" అంది సునీత.

ఇంతలో శిరీష్ తాను దాచుకున్న ప్యాకెట్ మనీ తెచ్చి తండ్రి ముందు పెట్టింది. తన భార్యాబిడ్డల దాతృత్వానికి రావుగారి మనసు చలించిపోయింది.

"నాన్నా! నాగమల్లుగారు హాస్పటల్ నుండి డిస్చార్జ్ అయినాక వాళ్ళ ఫ్యామిలీను మన ఇంటికి లంచ్‌కు పిలుద్దామా?" అంది శిరీష.

"తప్పకుండా! అంతే కాదమ్మా! డిపార్ట్‌మెంట్ తరుపున రేపు జనవరిలో జరగబోయే గణతంత్రవేడుకలలో అతనిని 'ఉత్తమ సేవా పురస్కారానికి' నామినేట్ చేయబోతున్నాను. ఈలోపుగా మా డిపార్ట్‌మెంట్‌లో చర్చించి నిర్ణయం తీసుకుంటాను.

మనం సమకూర్చిన డబ్బును ఒక నిధిలాగా ఏర్పాటుచేసి దానికి మా శాఖ ఉద్యోగులను తమకు తోచినంతగా జమచేయమని అడుగుతాను. మీరుకూడా మరో వ్యక్తికి సంపదనందించి, మంచితనమనే గుణంలో అతనిని కోటీశ్వరుని చేయబోతున్నారు. మరి మంచి ఆలోచనలతో, ఆచరణలతో జీవితాన్ని సుసంపన్నం చేసుకుని, గొప్ప వ్యక్తిత్వాని సంపాదించుకున్న వాళ్ళు ధన్యజీవులేగా" అన్నారు రావుగారు.

# వైరల్




. మా అత్త త్వరగా చనిపోవాలి' అని 20 రూపాయల నోటుపై రాసి దేవుడి హుండీలో వేశారో భక్తురాలు / భక్తుడు. కర్ణాటకలోని కలబురగి జిల్లా అఫ్జలపుర తాలూకాలోని ఘత్తరగి గ్రామంలో జరిగిందీ ఘటన.

ఇక్కడ భాగ్యవంతి దేవి ఆలయంలో హుండీ లెక్కింపు సందర్భంగా ఈ నోటును సిబ్బంది గుర్తించారు. 'మా అత్త త్వరగా చనిపోవాలి' అని రాసి ఉన్న నోటు చూసి అవాక్కయిన సిబ్బంది దానిని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది.

అయితే, అత్తయ్య చనిపోవాలని కోరుకుంటున్నది ఎవరై ఉంటారన్న చర్చ మొదలైంది. అలా రాసింది అల్లుడా? కోడలా? అని స్థానికులు చర్చించుకుంటున్నారు. కాగా, ఏడాదికోసారి లెక్కించే భాగ్యవంతి ఆలయానికి ఈసారి రూ. 60 లక్షల నగదు, కిలో వెండి వస్తువులు కానుకల రూపంలో వచ్చినట్టు అధికారులు పేర్కొన్నారు.

కథ

# దేవుడున్నాడు

P.L.N. మంగారత్నం.

ఆ కాలువగట్టు ..వెంబడి ఓ వైపు పచ్చని వరిపొలాలూ ..
మరో వైపు ఆకాశాన్ని అంటేలా ఎత్తైన కొబ్బరి చెట్లూ. కాలువ
అంచున చిన్న గ్రామం.

ఇదివరకు ఎంతో దూరం నడిచి, వెళ్ళి రోడ్డు పట్టుకుంటేనే .. వాళ్లకు బస్సు. అలాంటిది ఈరోజు రోడ్లు పడడంతో, కాలేజీ బస్సులు కూడా దర్శనం ఇస్తున్నాయి.

అలా ఉదయం పూట ..ఊర్లోకి అడుగు పెట్టింది కాలేజీ బస్సు. మూల మలుపు తిరిగి కాలువగట్టు ఎక్కేటపుడే హారన్ మోగిస్తాడు డ్రైవరు. ఆ మోతకి బస్సు ఎక్కే పిల్లలందరూ అప్రమత్తం అవుతారు.

ఇంటర్మీడియట్లూ, ఇంజనీరింగ్ చదివే ఆ కాలేజీకి వెళ్లే అమ్మాయిలూ, అబ్బాయిలూ 'అంజి కిళ్ళీ కొట్టు' దగ్గర ఉన్న చెట్టు నీడలో నిలబడతారు. రెండు నిమిషాల్లో అందరినీ ఎక్కించుకొని వెళ్ళిపోతుంది.

అలా ఆ హారను వినిపించగానే, ఆ మెరక మీద ఉన్న పెంకుటింటి 'సుహాసిని'కి కంగారు పట్టుకుంటుంది. తనకు ఆలశ్యం అయిపోతుందని కాదు.
తన నెచ్చెలి, పక్కింటి 'ప్రియంవద' తెములుతుందో! లేదో!నని.

అందుకే, ఆ హారను వినిపించగానే ముందు స్నేహితురాలి ఇంటి వైపు చూస్తుంది. వీధి గుమ్మంలో, పెరట్లోనో ఎక్కడైనా కనిపిస్తే .. అలా అన్నాతొందర పెట్టవచ్చని.

తనకి చిన్నప్పటినుంచి 'పూజల ' అలవాటు ఎక్కువ. ఉదయాన్నే స్నానం చేసి .. దేవుడికి గదికి వెళ్ళిపోతుంది. ఏదో దండం పెట్టుకుని వచ్చేస్తుందిలే .. అనుకుంటే, కాదు. ఇష్టం వచ్చినంత సేపు చేసుకుంటుంది పూజ. అదీ హాలులో ఉన్న గడియారం వంక మధ్య, మధ్యలో చూసుకుంటూ. చివరికి టిఫిన్ చేసి బయలుదేరుతుంది. వాళ్ళ ఇంటికి అంజి బడ్డీ కొట్టు ఎంత దూరం కాదు. సరిగ్గా అక్కడేబస్సు ఆగడం ఆమెకు కలిసొచ్చే విషయమే అని చెప్పుకోవాలి.

అయినా అలవాటుగానే పిలిచింది సుహాసిని " ఏయ్! ప్రియా! ఊర్లోకి బస్సు వచ్చేసింది. హారన్ వినిపించిందా! త్వరగా రావాలి" అంటూ.

" ఆ. వినిపించింది. వచ్చేస్తున్నా" అంటూ పుస్తకాల సంచి తీసుకుని, చెప్పులు వేసుకుని బయటకు వచ్చింది హడావుడిగా. ఇది ఆమెకి నిత్యకృత్యమే.

ఆ రోజు శ్రావణ శుక్రవారం కావడంతో..

చక్కగా తలంటు పోసుకుని, లూజుగా అల్లుకున్న జడలో ఓ గులాబీ తురుముకుని, లంగా .. ఓణిలో అచ్చం నడిచొచ్చే లక్ష్మీదేవిలా ఉంది.

ఆమెను చూసి ఓ నిముషం కళ్ళు తిప్పుకోలేక పోయింది సుహాసిని. తనూ పూజ చేసుకున్నా ఎప్పటిలా చుడీదారే వేసుకుంది, అయితే, కాస్త కొత్తది.

ప్రత్యేక పర్వదినాల్లో కాలేజీ కొత్త అందాల్ని సంతరించుకుంది. పైగా తను చదివేది ఆడపిల్లల కాలేజీ ఏమో మరింత శోభాయమానంగా ఉంటుంది. ఈ విషయంలో ఎవరికీ ఎవరూ తీసిపోరు.

" రోజు ఆలస్యమేనా! అదిగో చూడు అప్పుడే బస్సు దగ్గరకు వచ్చేసింది " అంటూ మందలించింది సున్నితంగా.

" ఏం చెయ్యను ఒక్కోసారి 'పూజ' ఓ పట్టాన తెమలదు. అయినా, అన్నీ చదివీ చదవడంలో అన్నట్టు తెమిల్చేసాను" బస్సు ఎక్కుతూ చెప్పింది.

★★★

ఆమెకు ..
ఆ పూజలు
అన్నీ తాతగారు ' గోపాలరావు ' నుంచి వచ్చాయి.

గోపాలరావు రిటైర్డు హెడ్ మాస్టారు. ఊరి వాళ్ళ మంచితనంతో ఓ చిన్న రామాలయాన్ని నిర్మించి, పూజాదికాలు నిర్వర్తిస్తుంటాడు. ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంటాడు.

అదే భక్తి భావం మనవరాలకీ వచ్చిందని సంతోష పడేవాడు.

" మా బంగారు తల్లికి మంచి మొగుడు వస్తాడు. ఆ పూజాఫలం ఊరికే పోతుందా! " అంటూ మురిసిపోయేవాడు.

అయితే, ప్రియంవదకి పూజల మీద ఉన్నంత భక్తీ, దా, అలంకరణల మీద ఉన్న శ్రద్ధా చదువు మీద ఉండేది కాదు.

గవర్నమెంటు ఫీజు రియంబర్సుమెంటు ఇవ్వడంతో, అందరూ చదువుతున్నారని తనూ చదువుతుంది. లేకపోతే, చదువుకున్న మొగుడు దొరకడని నానమ్మ అభిప్రాయంలానే .. తనది కూడాను.

ఇంటర్ తర్వాత ఎంసెట్ రాసింది. అదృష్టవశాత్తు ఇంజనీరింగ్లో కూడా జాయిన్ అయింది.

ఆ రోజే అనుకున్నాడు తండ్రి అమరేశ్వరరావు .. ఇంక తన కూతురికి తిరుగులేదు. ఇంజనీరు అయిపోయినట్టే. బాగా చదువుకున్న అబ్బాయినే చూసి పెళ్లి చేయాలి అన్ననిశ్చయానికి వచ్చేసాడు అప్పుడే.

★★★

రోజులు గడిచి సంవత్సరాలుగా మారుతున్నా ..

ప్రియంవదలో భక్తి వీసమెత్తూ తగ్గక పోగా మరింత పెరిగిందనే చెప్పాలి.

చదివే చదువులో అక్కడక్కడ 'బాక్ లాగ్స్' ఉన్నా గాని .. ఏదో ఓ రోజు తన పూజలకి ఫలితం ఉండక పోతుందా! అన్నట్లు కష్టపడుతుంది.

అనుకున్నామని అన్నీ జరగవు కదా!

నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ కోర్సు పూర్తయినా గాని .. చివరికి మూడు సబ్జెక్టులు మిగిలిపోయాయి.

" ఇలా అయితే, ఎలా అమ్మా! " అంటూ కాస్త కోపం తెచ్చుకున్నాడు అమరేశ్వరరావు.

" ఏమో! నాన్నగారూ, నేను పరీక్షలు బాగానే రాసాను. అయినా, ఎందుకో పాస్ కాలేదు. దేవుడికి ఎన్ని మొక్కలు మొక్కుకున్నాను. ఎన్ని కొబ్బరికాయలు కొడతానని అనుకున్నా .. అయినా గాని ఇలా జరిగిపోయింది" చెప్పింది ఎంతో బాధగా తండ్రి ముఖం లోకి చూడలేక వోణీ అంచుల్ని కొన వెలికి మెలిపెట్టుకుంటూ.

ఆ బాధ అంతా పక్కింటి సుహాసిని ' డిస్టింక్షన్ ' లో పాస్ కావడమే.

ఆ రోజు అంతా భోజనం చెయ్యలేదు. అసలు లోపం ఎక్కడుందా? అని బుర్ర పగలగొట్టుకుని మరీ మథన పడుతూ కన్నీళ్ళు కార్చింది.

★★★

కష్టపడి చదువుకున్న సుహాసిని, ఆన్లైన్లో ఉద్యోగం సంపాదించుకొని ' వర్క్ ఫ్రొం హోమ్' లో పని చేస్తూ ఇంటి పట్టునే ఉండసాగింది. ఉద్యోగం ఉన్న పిల్లకు సంబంధాలు రాకపోతాయా? అవీ పరిగెత్తుకుంటూ వచ్చాయి.

ఆరు నెలలు తిరగకుండానే పెళ్లి చేసుకుని .. భర్తతో పాటు చెన్నై కూడా వెళ్ళిపోయింది. వర్క్ ఫ్రొం హోమ్ కాబట్టి, ఎక్కడైనా అదే ఉద్యోగం కావడంతో.

అదే మెరమెరలాడింది ప్రియంవదకి.

పరీక్ష ఫెయిల్ అయి ఇంట్లోనే ఉన్నందుకు కనిపించిన వాళ్ళంతా " ఏమ్మా! ఇక పప్పన్నం ఎప్పుడు పెట్టిస్తున్నావ్! నీ స్నేహితురాలు అప్పుడే ఓ ఇంటిది అయిపోయినది " అంటూ ఎకసెక్కాలు ఆడేవారే. అది తన చేతుల్లో ఏముంది? అంతా పైవాడి దయ అనుకునేది.

★★★

ఇంట్లో సంబంధాలు చూడసాగారు. అమరేశ్వరరావు చిన్నపాటి వ్యవసాయదారుడే అయినా, కూతురుకి మంచి సంభంధం చూసి చెయ్యాలని అనుకున్నాడు.

" నా కూతురుకేం. నాజూకు బొమ్మ, పైగా ఇంజనీరింగు చదివింది. ఎవడైనా కళ్ళకు అద్దుకుని ఎగరేసుకుపోతారు " అంటూ మురిసిపోతుంది తల్లి కనక మహాలక్ష్మి.

ఏడాది తిరిగేసరికి ఓ సంబంధం కుదిరింది కూడాను.

అప్పటి భక్తి శ్రుతి మించింది.

అలాగే, భక్తి సినిమాలూ చూస్తుంది. సినిమా చివరలో దేవుడు మహిమలు చూపించి భక్తులు ఏది కావాలంటే అది ప్రసాదించడం తెలుసు.

అలాగే, తనకూ పరీక్ష పాస్ అయినట్లు ఓ 'సర్టిఫికేటు' ప్రసాదిస్తే చాలనుకుంది.

అయితే, జీవితం సినిమా కాదు కదా! అలా జరగడానికి. వాస్తవంలోకి వచ్చేస్తే ..

ఓ రోజు ..

వెనుక వీధిలో ఉండే ..

మునసబు గారి కోడలు పార్వతి ఇంట్లోకి వస్తూ అన్నది " సంబంధం కుదిరిందట కదమ్మా! మీ తాతయ్య పొలానికి వెళుతూ చెప్పాడు. అబ్బాయి 'డాక్టరు' అంట కదా! కోడలు ఉద్యోగం చేయాల్సిన అవసరం లేదు అన్నారట కదా! నీకు తగిన సంభంధమే కుదిరిందిలే. ఇక వెనక విషయాలన్నీ వదిలేసి నిశ్చింతగా ఉండు. అంతా మంచే జరుగుతుంది " అంటూ ఎవరో! అడిగినట్లు ఓ నాలుగు ఊరడింపు మాటలు మాట్లాడి వెళ్ళిపోయింది.

ఆ 'వెనుక విషయాలు' అన్న మాటే వేలెత్తి చూపినట్లు అయ్యింది ప్రియంవదకి.

ఆ పార్వతికి .. ఊరు మరచిపోయిన విషయాలు కూడా బాగానే గుర్తుంటాయి

ఇంకేం మరచిపోతుంది. నిదురించిన మది తెరిచి వెళితేను.

★★★

ఇంతకుముందు తల్లి కొంత ధైర్యాన్ని ఇచ్చింది.

కూతురు భయాన్ని గమనించిన కనక మహాలక్ష్మి.

" పోనీలేవే, ఏదో యూనివర్సిటీ వాళ్ళు సర్టిఫికెట్లు అమ్ముతున్నారట .. తెలుసుకుందాం. ఆ పెద్ద తూము దగ్గర ఉండే 'సత్యంబాబు'కి వాళ్ళ నాన్న ఎంబీఏ సర్టిఫికేటు కొనిపెట్టాడట. అయితే, చాలా రహస్యం. నెమ్మదిగా తెలుసుకుంటానులే " అంటూ చెప్పింది కాస్త రహస్యంగానే. ఆమాట ఎంతో ధైర్యాన్ని ఇచ్చింది ప్రియంవదకి. నిశ్చింతగానే ఉంది.

అయితే, అది ఎన్నాళ్ళో నిలవలేదు.

ముహూర్తం దగ్గర పడుతుండడంతో " అమ్మా! " అంటూ బిక్కమొహం పెట్టింది నా సంగతి ఏం చేసావ్? అన్నట్లు.

" ఏం చెయ్యనే అదీ తెలుసుకున్నాను. ఆ దారి ఏదో మనకు చెబితే .. వాళ్ళ విషయము ఎక్కడ బయట పడుతుందోనని మాట 'దాట' వేస్తున్నారు. పైగా లక్షల్లో కావాలిట, అదీ ఎలాగో! తెలిసింది అనుకో! ఏదో మగపిల్లాడు కాబట్టి, ఎంతో అంత పెట్టి కొనేసి ఉంటారు "

" అయినా, మనకు అవన్నీ ఎందుకు? నువ్వా ఆడపిల్లవి. కట్నాలు ఇచ్చి పెళ్లి చెయ్యాలి. అదీగాక అవతలివాళ్ళు .. కోడలు ఉద్యోగం చెయ్యాల్సిన అవసరం లేనప్పుడు ఆ సర్టిఫికెట్లు కొంటే ఏమిటి? కొనకపోతే ఏంటి? అంటూ తేల్చేసింది చివరికి. అమ్మే అలా అంటే చేసేదిలేక మౌనం వహించింది ప్రియంవద.

ఏమీ తెలియని

అయోమయంలో, తాతగారి పర్యవేక్షణలో పెళ్లి అయిపోయింది.

★★★

అయినా మనస్సులో భయంగానే ఉంది.

పైగా అత్తగారు కూడా ఉద్యోగంలోనే ఉందట. ఏ రోజైనా ఏదైనా ప్రశ్న వేసిందంటే దొరికిపోతాను అన్న భయం ఆమెను వెంటాడుతూనే ఉంది.

అందుకే, ఏమైతే అయ్యిందని మొదటి రాత్రే భర్తతో చెప్పేసింది 'విషయం'.

" నేను ఇంజనీరింగ్ పాస్ కాలేదు. ఎంతో కష్టపడి చదివాను. అయినా ఎందుకు పాస్ కాలేదో నాకు తెలీదు " అంటూ బేలగా చూసింది.

ఏం చేస్తాడు ఆ మానవుడు.

పైగా కొత్త పెళ్లి కొడుకు. జీవితం కొత్తగా ప్రారంభిస్తున్న తరుణంలో ఏం మాట్లాడినా ఊళ్ళు దాటిపోతాయి.

ఇంజనీరింగ్ చదివింది అంటే 'పాస్' అయిందా! అని కూడా అడగాలని ఆలోచన రాకపోవడం తమ తెలివి తక్కువతనమే అనుకుంటూ, వెంటనే పరీక్ష కట్టించాడు క్యాలిఫికేషను

ఉండాలికదా! అన్నట్లు.

★★★

అలా భర్త ప్రోద్బలంతో ..
అతను ఇచ్చిన సహకారంతో
చదివి మిగిలిపోయిన మూడు
సబ్జక్టులూ ఒక్కసారిగా 'పాస్'
అయిపోయింది. హమ్మయ్యా!
అనుకునేలా.
అప్పట్లో ఎన్ని పూజలు చేసినా,
వ్రతాలు చేసినా చేతిలో పడని
సర్టిఫికెట్, ఇప్పుడు పడింది.
'ప్రతి దేవుడి' దయ వల్ల.
అప్పుడు నవ్వింది ప్రియంవద.
ఇప్పుడు తను ఇంజనీరు.
ఏనుగు ఎక్కినంత సంబరంగా
ఉన్నా తన ఆనందాన్ని లోపలే
ఉంచుకోవాల్సి వచ్చినది
అత్తవారింట. అయినా 'నువ్వు
ఉన్నావు స్వామీ!' అనుకుంటూ
మనసులోనే దండం పెట్టుకుంది
కనిపించని దేవుడికి.

★★★

## వేడి వేడి పుకార్లు:దేశ మంతా షికార్లు







ఈ సినిమాలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కర్ణుడిగా, రౌడీ హీరో విజయ్ దేవరకొండ అర్జునుడిగా కనిపించారు. మహాభారతంలోని సందర్భాలను ఆధారం చేసుకుని సినిమా స్టోరీని రూపొందించారు. ఇదిలాఉంటే కృష్ణుడిగా నటించిన కృష్ణకుమార్ ముఖాన్ని సిల్వర్ స్క్రీన్‌పై చూపించనప్పటికీ అతనికి సూపర్ క్రేజ్ రావడమే కాదు.. లార్డ్ కృష్ణ పాత్ర సినిమా హైలెట్స్‌లో ఒకటిగా నిలిచిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ పాత్రకు అర్జున్ దాస్ వాయిస్ ఓవర్ మరో హైలెట్ అని చెప్పొచ్చు. ఈ సినిమాలో శ్రీకృష్ణుని పాత్ర లో కృష్ణకుమార్ ముఖాన్ని సిల్వర్ స్క్రీన్‌పై చూపించినప్పటికీ అతనికి ఎనలేని క్రేజ్ వచ్చింది. అలాగే కృష్ణ పాత్ర కు అర్జున్ దాస్ వాయిస్ ఓవర్ మరో హైలెట్ అని చెప్పొచ్చు. వాస్తవానికి కల్కి 1 లో ఈ పాత్ర నిడివి తక్కువగా ఉండడంతో శ్రీకృష్ణుని పాత్రను ధరించిన వ్యక్తి ఫేస్ రిలీవ్ చేయలేదు. అయితే అందుకు కూడా ఓ కారణం ఉందట.

కల్కి పార్ట్ 2 లో శ్రీకృష్ణుని పాత్ర కాస్త నిడివి ఎక్కువగా ఉండబోతుందని, ఆ పాత్రలో స్టార్ హీరో ని నటించాలని భావిస్తున్నారట. ఆ స్టార్ హీరో ఎవరో కాదు.. తెలుగు సూపర్ స్టార్ మహేష్ బాబు. కల్కి పార్ట్ 2 లో శ్రీకృష్ణ పాత్రలో మహేష్ బాబు కనిపించబోతున్నాడని వార్తలు వస్తున్నాయి. అందుకే మొదటి భాగంలో శ్రీకృష్ణుని ముఖం స్పష్టంగా చూపించలేదని టాలీవుడ్ టాక్.





# త్రిపురాసుర వృత్తాంతం



ఆచార్య ఇరపని
మాధవి

మహాభారతంలో ఈ త్రిపురాసుర వృత్తాంతాన్ని మార్కండేయ మహర్షి ధృతరాష్ట్రుడికి చెబుతుండగా తాను విన్నానని దుర్యోధనుడు శల్యుడికి ఆ కథను వినిపించాడు. దేవతలతో జరిగిన యుద్ధంలో తారకాసురుడు మరణించాడు. ఆ తరువాత అతడి ముగ్గురు కుమారులు విద్యున్మాలి, తారకాక్షుడు, కమలాక్షుడు అనేవారు బ్రహ్మను గురించి ఇంద్రియ నిగ్రహంతోను, నియమంతోనూ భయంకరమైన తపస్సు ఎంతో నిష్ఠతో చేశారు. దానికి కరుణించిన బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరాలు కోరుకోమన్నాడు. వారు ముగ్గురు ఒకే మాటగా “మాకు ఎన్నడూ ఏ ప్రాణివలన మరణం రాకూడదు, ఈ వరం ఇవ్వ”మని అడిగారు. అప్పుడు బ్రహ్మ ‘అలాంటి పద్ధతి ఎక్కడైనా ఉందా, అది ఇవ్వడానికి గాని, పుచ్చుకోవటానికి గాని సాధ్యమా, అందుకు తగిన పద్ధతి ఏదైనా ఆలోచించండి, ప్రియంగా ఇస్తాను’ అన్నాడు. ఆ ముగ్గురు రాక్షసులు “అలా అయితే మాకు ముగ్గురికి మూడు నగరాలు ఇవ్వు, వాటిలో అన్ని సౌఖ్యాలు ఉండాలి, మేము

మనసులో అనుకుంటే చాలు ఎక్కడికైనా ప్రయాణం చెయ్యగలగాలి, వాటిని దేవతలు, దానవులు,యక్షులు,నాగులు మొదలైన జాతుల వారికి కూడా నాశనం చేయడం సాధ్యంకాకూడదు. అలా వరమివ్వు, నీ అనుగ్రహం వల్ల మేము ఏ భయమూ లేకుండా తిరుగుతాము" అన్నారు. అప్పుడు బ్రహ్మ 'ఇది మంచిది, మరి దీనికి అంతం ఇలా ఉంటుందని కూడా చెప్పి అట్టి పరిస్థితి రాకుండా ప్రవర్తించండి' చేయలేకపోవాలి" అన్నారు. అప్పుడు బ్రహ్మదేవుడు 'సరే మీరు మూడు నగరాలు కట్టించుకోండి. నేను వాటికి ఆ ప్రభావం కలిగేట్లు వరమిచ్చాను' అని చెప్పి తన లోకానికి వెళ్ళిపోయాడు. ఈ విధంగా బ్రహ్మ నుండి వరం పొందిన రాక్షసులు ముగ్గురు తమకోసం నగరాలు చేసిపెట్టమని మయుడిని ప్రార్థించారు. అతడు దానవులకు పూజనీయుడు, మహాతపశ్శాలి. కనుక వారి వెండిది, మరొకటి ఇనుపది. ఈ మూడు పురాలు ఎటుచూసినా నూరేసి యోజనాల మేర ఉండేవి. వాటిలో సువర్ణ పురం స్వర్గంలోనూ, రజితపురం ఆకాశంలోనూ, లోహపురం భూలోకంలోనూ తిరుగుతూ ఉండేవి. వాటిలో స్వర్ణపురానికి తారకాక్షుడు, రజతపురానికి కమలాక్షుడు, లోహపురానికి విద్యున్మాలి రాజులుగా ఉండేవారు. దివ్య వస్త్రాలు ధరించి, దివ్యభూషణాలు



అన్నాడు. దానికి రాక్షస రాజులు" ఆ నగరాలు ఎప్పుడు ఒకచోట కలుస్తాయో అప్పుడు బలం ఉన్నవాడు వాటిని పడగొట్ట తలుచుకుంటే పడగొట్టవచ్చు, ఇందుకు ఒప్పుకున్నాము, ఈ మూడు ఒకచోటికి చేరకపోతే మాత్రం వీటిని ఎవరు ఏమీ అభిప్రాయానికి తగిన నగరాలనే కవచాలు నిర్మించాడు.

ఆ పురాలు కూడా చుట్టు గోడలు, పుర ద్వారాలు, రాజభవనాలు మొదలైన ప్రధాన భాగాలు కలిగి ఉన్నాయి. వాటిలో ఒకటి బంగారపుది, ఇంకొకటి పెట్టుకుని, దివ్య మాల్యాలు వేసుకొని, దివ్యములైన మైపూతలు పూసుకుంటూ, ఇంకా రకరకాల ఐశ్వర్యాలతో ఒప్పి ఉండేవారు. అలా ముగ్గురు రాక్షసులు మూడుపురాల్లోనూ తిరుగుతూ, మూడు లోకాలను ఆక్రమించుకొని, ఎదురులేని ఐశ్వర్యంతో



ఉండేవారు. ఇలాంటివారు తనను ఆశ్రయించుకొని ఉన్నారనే ఆనందంతో మయాసురుడు వారి యోగక్షేమాలు చూస్తూ ఉండేవాడు. ఎవరికేది ఇష్టముంటే అది అంతా వారికి తన మాయాబలంతో సృష్టించి ఇస్తూ ఉండేవాడు. ఇలా వారు మహాసౌఖ్యాలను అనుభవిస్తూ ఉండగా ఎన్నో కోట్ల సంవత్సరాలు గడిచిపోయాయి.

తారకాక్షుడికి హరి అనే ఒక కొడుకున్నాడు. అతడు బ్రహ్మ గురించి తపస్సు చేశాడు. బ్రహ్మదేవుడు ప్రత్యక్షమై వరం కోరుకొమ్మన్నాడు. అతడు “ఈ మూడుపురాల్లోని జనము ఏమైనా ఆయుధాల వలన చనిపోయిన పక్షంలో వారి శవాలను నీటిలో ఉంచి తడిపితే ఒక శవం పదిమంది జనం కావాలి. ఆ పది మందికి ఆ చనిపోయినవాడు బ్రతికి ఉన్నప్పుడు అతనికి ఎంత బలము, ఎంత శౌర్యం ఉండేవో అవి అంతకంటే ఎక్కువ ఉండాలి, వారు సంతుష్టితో ఉండాలి. వీరిని ఇటువంటి వారిని చేయటానికి అవసరమైన నీరు చాలా కాలం ఉండే విచిత్ర ప్రభావం గల దిగుడు బావి ఒకటి ఈ త్రిపురాలలోని ప్రతి పురంలోనూ ఉండాలి” అనేసరికి ఆ మహానుభావుడు ఇచ్చాను అని చెప్పి వెళ్ళిపోయాడు. నగరానికి ఒక బావి అలాంటిది ఏర్పడింది. ఇలా మహా ప్రభావం కలిగిన బావి ఒకటి దొరికేసరికి ఆ నగరాల వారికి యుద్ధం అంటే జంకుబొంకులు లేకుండా పోయాయి. వారంటే దేవతలు భయపడేవారు. అలా వారు లోకాలన్నిటిని బాధిస్తూ పెరిగారు. లోభ మోహాలకు లొంగారు. ఇష్టం వచ్చినట్లు తిరుగసాగారు. అందువల్ల దేవస్థానాలకు, పితృస్థానాలకు, పుణ్యాశ్రమాలకు హాని పుట్టింది. కనుక ఇంద్రుడు దేవతలందరూ తన చుట్టూరాగా ఆ నగరాలపై దండెత్తి వెళ్ళాడు. కానీ వాటిని ఏమీ చేయలేక విచారగ్రస్తుడయ్యాడు.ఆ తర్వాత అతడు, దేవతలు, మునులు కలిసి బ్రహ్మ దగ్గరికి వెళ్ళారు. అందరూ ఆయనకు నమస్కారం చేసి ఆ రాక్షసుల సంగతి తెలియజేశారు. వారిని సంహరించడానికి ఉపాయం చెప్పమన్నారు. అప్పుడు ఆయన వారితో “ఆ మూడు పురాలు ఇప్పుడు చాలా బలపడ్డాయి, వాటిని ఒకే బాణంతో నశింప చేయడానికి ఆలోచిస్తే తప్ప మరే విధంగానూ అవి నశించవు. యుద్ధం చేయటానికి సిద్ధపడి రుద్రుడు వస్తే అలా కొట్టడం, అవి నశించడం సంభవిస్తుంది, ఇతరులకు ఆ ఉపాయం, సామర్థ్యం తెలియదు కనుక ఆ మహా మనస్వి దగ్గరకు వెంటనే వెళ్ళండి” అన్నాడు. బ్రహ్మ అలా చెప్పేసరికి సరే అని దేవతలు, మునులు, దేవేంద్రుడు వెయ్యి దివ్య సంవత్సరాలు మహా నిష్ఠతో అసమానమైన తపస్సు చేశారు. అందువల్ల వారి మనసులు పరిశుద్ధం అయ్యాయి. తర్వాత వారు మహేశ్వరుడి దగ్గరికి వెళ్ళే సమయంలో ఆ బ్రహ్మదేవుడిని ప్రార్థించి ఆయనను తమకు నాయకుడుగా చేసుకొని వెళ్ళారు.


శివుడు వరాలిస్తాడు, ఎవరైనా శరణు

కోరదగినవాడు, చంద్రుడు ఆయన శిరస్సున ప్రకాశిస్తూ ఉంటాడు, ఆయన సకల ప్రాణులకు ప్రభువు, ఆయన అందరికీ మంగళకరుడు, ఆయన జ్ఞాన యోగాన్ని అవలంబించే వారికి సులభుడు, ఆయన కాముడిని జయించాడు, ఆయన పరమాత్ముడు. అట్టివాడైన శివుడికి దేవతలు నొసళ్ళు నేలకు అనుకునేటట్లు సాగిలపడి నమస్కరించారు. అప్పుడు ఆ దేవుడు “లేచి నిలబడండి, ఏం పని మీద వచ్చారు” అన్నాడు. ఆ పైన వారు లేచి భక్తితో చేతులు మోడ్చి ‘నీ ప్రభావం స్తుతించదగినది, నీవు నిత్యమైన నిర్వాణమైన ఆనంద స్వరూపం, నీవు వేద శత్రువుల ఉనికిని తొలగించడానికి సదా అనుకూలుడవై ఉంటావు, నీవు జ్ఞాన స్వరూపుడవు, సత్య స్వరూపుడవు’ అంటూ ఇంకా చాలా విధాలుగా బాగా స్తోత్రం చేశారు. అప్పుడు శివుడు సంతోషించి వారిని గౌరవించాడు. మీకు భయం లేదు మీరు కోరిన విధంగానే చేస్తాను, కావాల్సిన పని ఏమిటో చెప్పండి అన్నాడు.

(ఇంకా ఉంది )

# సప్తపదులు










ప్రాయం
హేయం
చెడు అలవాట్లు ప్రాణం తీయుట ఖాయం

మాధవి మేళ్ళచెర్వు
గుంటూరు

కలిగేది!
మెలిగేది!!
సహనమనే ఆయుధముంటేనే జీవితమనే పరీక్షలో
నెగ్గగలిగేది !!!
నేమాన సుభాష్ చంద్ర బోస్
విశాఖపట్నం

నేటితరం
నాటితరం
కాలం ఏదైనా దేశానికి వెన్నెముక యువతరం

కామేశ్వరి వాడ్రేవు
హైదరాబాదు

ఫలప్రదం
శుభప్రదం
దైవానుగ్రహంతో అవుతుంది ప్రతి ప్రయత్నం
జయప్రదం.
శ్రీనివాస్ పుణ్యమూర్తుల
హైదరాబాద్

అనామకురాrలు
అమాయకురాలు
ప్రజాస్వామ్యంలో ఎవరైనా కావచ్చు దేశానికి
నాయకురాలు.
పంతుల లలిత–నీలాంజన
విశాఖపట్నం

ఆర్జితం
కష్టార్జితం
విద్యార్జన సంపద అపహారణకు గురికాని స్వార్జితం!

గోపరాజు వెంకట సూర్యనారాయణ
హైదరాబాద్ .

హితం
సహితం
మంచి మనసులను చేస్తుంది చెలిమి సన్నిహితం

శేష శైలజ(శైలి),
విశాఖపట్నం

కొలవక
పిలవక
నిరపయోగ జన్మమవుతుంది – అంత్యకాలంలో ప్రాణం
నిలవక!
వి నాగమణి
హైదరాబాద్

## సప్తపదులు

# జీవితసత్యాల ఆవిష్కరణం -సామాజిక బ్రతుకు ఘటనల వ్యాఖ్యానం: సప్తపదులు



జగపతి
అధిపతి
లోకంలోని భక్తులకు కొంగుబంగారమైనది
తిరుమల తిరుపతి

కట్టెకోల చిన నరసయ్య,
ఖమ్మం

సర్వము!
గర్వము!!
పక్కనోడికి బువ్వ పెట్టినప్పుడే నిజమైన పర్వము!!

ఎమ్మెస్సార్ షణ్ముఖ ప్రియ
విజయవాడ

తనువు
చనువు
వయసు ఆరాటములకు మేలైన మందు మనువు!

నమ్మి ఉమాపార్వతి,
చెరుకువాడ.

వేషాలు
రోషాలు
ప్రతి మనిషిలో కనిపిస్తాయి ఏవేవో దోషాలు

ఎస్.గిరిజశివకుమారి
గుంటూరు

స్థిరీకరణ
నవీకరణ
దేశాన్ని గట్టెక్కించింది పివి మన్మోహనుల
ఆర్థికసంస్కరణ.
పట్నాల ఈశ్వరరావు
విజయనగరం

రంజనం
ప్రభంజనం
జనులు అభిమాన నటీనటులకు పడతారు నీరాజనం

ద్విభాష్యం నాగలక్ష్మి
అనకాపల్లి

సీట్లు
నోట్లు
పదవుల వ్యామోహంతో చేతులు మారుతున్నాయి
కోటానుకోట్లు
డా.పద్మావతి పి
హైదరాబాద్

అనిపించాలి!
వినిపించాలి!!
హృద్యంగా చెప్పే కథలన్నీ కళ్ళకు కనిపించాలి!!!

మన్నవ సుధాకర్,కృష్ణలంక విజయవాడ



కవి/కవయిత్రి మిత్రులారా!
మీరూ సప్తపదులు రాయవచ్చు
అందుకోసం
సప్తపదులు వాట్సప్ గ్రూప్ లో
చేరేందుకు గ్రూప్ అడ్మిన్
శ్రీ జి.వి.నరసింహమూర్తి(శాంతమూర్తి)
97048 67867
నెంబర్ ను సంప్రదించండి



కొత్త సీరియల్





సీరియల్

# నయన

**శ్రీ విజయదుర్గ**

రాగిణి బస్టాప్ కి వచ్చేసరికి నయన అక్కడ కనపడలేదు. ‘ఎలా వెళ్ళింది అబ్బా!?’ అనుకుంటూ... ‘మళ్లీ నాకెందుకులే! ఈ అనవసరపు గోల’ అని తన మరో ఫ్రెండ్ రావడంతో తనతో మాట్లాడుతూ ఉండిపోయింది.

రాగిణికి కనపడకుండా... స్పీడ్ స్పీడ్ గా కాలేజ్ బయటికి వచ్చి బస్టాండ్ కి వచ్చిన నయనకి, అప్పటికే బైక్ తో సిద్ధంగా ఉన్న సుభాన్ కనపడడంతో, పరుగున సుభాన్ దగ్గరికి వచ్చి,

“త్వరగా బైక్ స్టార్ట్ చేయ్యండి” అంటూ బైక్ ఎక్కి కూర్చుంది.

సుభాన్ ఏమైందో! అని కంగారుగా, బైక్ స్టార్ట్ చేసి కాస్త ముందుకు తీసుకు వచ్చిన తర్వాత, బైక్ స్లో చేస్తూ...

“ఏమైంది నాయన? ఎందుకంత కంగారుగా బైక్ తీయి అన్నావు? ఏమైనా ఇబ్బందా!” అన్నాడు.

అప్పటి వరకూ కంగారుగా ఉన్న నాయన, తేలికగా ఊపిరి వదలతూ... “ఎక్కడ మా ఫ్రెండ్స్ చూస్తారా అని భయం! అంతకుమించి

ఏం కాదు" అంటూ చిన్నగా నవ్వింది.

సుభాన్ కూడా నవ్వుతూ... "అంత భయపడాల్సిందేముంది! మనం ఏమి తప్పు చేయడం లేదుగా! ఫ్రెండ్స్ విషయంలో కూడా భయపడితే ఎలా? సరేలే, ఎంతకంతా జాగ్రత్తగా ఉండడమే మంచిది" అంటూ బైక్ ముందుకు నడుపుతూ... ఐస్క్రీమ్ పార్లర్ కనపడడంతో,

"నయన! ఐస్ క్రీమ్ తిందామా!" అన్నాడు.

సుభాన్ అలా అడగడమే, నయనకి గుండె వేగం పెరిగినట్టు అయ్యి! "వద్దు! నన్ను త్వరగా తీసుకుని వెళ్ళు, నాకు కంగారుగా ఉంది" అంది.

సుభాన్ చిన్నగా నవ్వుకుంటూ... నయన ఇబ్బంది పడుతుందని,

"సరే సరే, నీకు ఇష్టం లేకుండా నేనేమీ చేయనులే కానీ," పద అంటూ నయన దిగే బస్టాండ్ వరకూ తీసుకుని వెళ్లి, నయనను దింపగానే,

"మాట ఇచ్చావు! రోజూ నాతో వస్తానని, తప్పవుగా!" అన్నాడు.

'నాకు ఉన్న ఈ చిన్ని సంతోషాన్ని, నిన్ను దూరం చేసుకోను' అని మనసులోనే అనుకుంటూ...

"తప్పక ఇక పై నీతోనే వస్తాను. ఇంక ఉంటాను బాయ్!" అంటూ అక్కడి నుంచి నడుచుకుంటూ... సుభాన్ తో బైక్ మీద వస్తూ ఉన్నప్పుడు సంభాన్ బైక్ కి ఎడమ వైపున అమర్చి ఉన్న అద్దంలో నుంచి, సుభాన్ కళ్ళనే చూస్తూ ఉండడం గుర్తుకు వచ్చి, పెదవుల పైకి చిరునవ్వు రాగా సంతోషంగా ఇంటికి చేరుకుంది. ఇంటికి వస్తూనే, తన ముఖం పై ఉన్న ముసుగుని తీసి, ఒక పక్కగా విసిరేసి... చిన్నగా పాటు పాడుకుంటూ తన గదికి వెళ్లిపోయింది.

తలుపు చప్పుడికే వంట గదిలో నుంచి హాల్లోకి వచ్చిన జయంతి, కూతురు సంతోషంగా లోపలికి వచ్చి ముసుగు విసిగిపారేస్తూ... చిన్నగా పాట పాడుకుంటూ తన గదికి వెళ్లడం చూసి ఆశ్చర్యపోయింది. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టుగా... వయసుకు మించిన భారాన్ని మనసులో మోస్తూ, ముభావంగా ఉండే కూతురు మొహంలో స్వచ్ఛమైన చిరునవ్వును చూసి జయంతి చాలా సంతోషించింది.

నయన తన గదికి వెళ్లి మొహం కడుక్కుని, తన కాలేజ్ యూనిఫామ్ మార్చుకుని చక్కగా లంగా వోణి వేసుకుని బయటికి వచ్చింది.

హాల్ లో బొమ్మలా నిలబడిపోయిన తల్లిని చూసి, "అమ్మ! ఏంటలా ఉన్నావ్?" అంది.

జయంతి ఆలోచనల నుంచి బయటకు వచ్చి, చక్కగా నవ్వుతూ ఉన్న నయన ముఖాన్ని చేతుల్లోకి తీసుకుని, "నా బంగారు తల్లి! నీ ముఖంలో ఇంత నిండైన సంతోషాన్ని చూసి ఎన్నాళ్లైందమ్మా! ఎప్పుడో చిన్నతనంలో నీ అమాయకమైన నవ్వులను చూశాను. ఈ సంతోషాన్ని నీ మొహం పై నుంచి చెదరనివ్వకమ్మ! ఈ సంతోషానికి కారణమైనది ఏదైనా సరే నువ్వు దూరం చేసుకోకు. అది ఎవరికి కష్టంగా అయినా సరే" అని, "ఉండు నీకు కాఫీ కలిపి తీసుకొస్తాను" అని వంటగదికి వెళ్ళిపోయింది.

తల్లి తన సంతోషానికి అంత సపోర్టుగా మాట్లాడేసరికి, నయనకి సుభాన్ తో ఉన్నప్పుడు మనసులో ఉన్న చిన్న గిల్టీ ఫీలింగ్ కూడా పక్కకు పోయి,

'అవును నేను సంతోషంగా ఉండాలి. సుభాన్ తోటి కలిసి ఉన్న, ఆ కొద్ది సమయంలోనైనా నేను మనస్ఫూర్తిగా సంతోషంగా ఉండాలి. ఏ బెరుకు లేకుండా పూర్తి సంతోషాన్ని నేను ఆస్వాదించాలి' అనుకుని పెరటిలోకి పరుగున వెళ్ళి, తాను నాటిన మొక్కలకు విరిసిన పువ్వులతో పోటీపడుతూ... నవ్వులు చిందించింది.

కూతురి ఆనందానికి కారణం ఏమిటి? అని అడగాలి అనుకున్నా... కూతురు ముఖంలోని అంతటి ఆనందం ఆ ప్రశ్నను పెదవి దాటడం ఇవ్వలేదు.

కూతురికి కాఫీ అందించి, పెరటి మెట్ల మీద కూర్చుంది జయంతి.



నయన కాఫీ తాగుతూ ఆ పక్కనే ఉన్న పూల మొక్కలకి ఉన్న పూలను తాకుతూ... కాఫీని ఆస్వాదించింది.

కొత్తగా కనిపిస్తున్న కూతుర్ని చేస్తూ ఉన్న జయంతి,

"చాలా కొత్తగా కనిపిస్తున్నావు? నువ్వు ఎప్పుడూ ఇలాగే సంతోషంగా నవ్వుతూ తెల్లుతూ ఉండమ్మా! నాకు అంతకంటే ఏమీ వద్దు" అంది.

"అలాగే అమ్మ! ఇక పై ఇలాగే ఉంటాను" అని కాఫీ తాగడం పూర్తయిన తర్వాత, "పరీక్షల దగ్గర పడుతున్నాయి చదువుకోవాలి" అంటూ... గదిలోకి వెళ్లి బుక్స్ తీసుకుని దేవుడు ముందు కూర్చుని చదువుకోవడం ప్రారంభించింది.

సంధ్య సమయం పూజ ముగించుకుని, ఇంటికి వచ్చిన రామాచారికి కూతురు దేవుడు గది ముందు కూర్చుని చదువుకోవడం చూసి, పద్దు పుస్తకాలను పట్టుకుని ఆయన గదిలోకి వెళ్లిపోయారు.

ఎప్పుడూ తనే లెక్కలు చూసి ఇచ్చే పుస్తకాలను, తండ్రి గదిలోకి తీసుకుని వెళ్ళిపోవడంతో, నయన చిన్నగా నిట్టూర్పు విడిచి, తిరిగి తన చదువులో పడిపోయింది.

అలా రోజులు నెమ్మదిగా గడిచాయి. సుబాన్ నయన మధ్యన స్నేహం, చనువు పెరిగింది.

క రోజు సుభాన్...

"నయన! ఇన్ని రోజులూ పరీక్షలు అని ఇద్దరం శ్రద్ధగా చదువుకున్నాము. చిన్న చేంజ్ కోసం, సరదాగా ఎక్కడికైనా వెళ్దామా!" అన్నాడు.

నయన భయంగా... "అమ్మో! బయటకా? వద్దు నాకు భయం" అంది.

"అబ్బా! భయం ఎందుకు? నేను ఉన్నానుగా! కాలేజ్ క్లాసులు ఏమి ఎగ్గొట్టాల్సిన అవసరం లేదు. మనకి క్లాసులు ఎప్పుడు జరగకుండా ఉంటాయో ఆ రోజు వెళ్దాం. నాకైతే, ఈ శనివారం క్లాసులు జరగవు. మరి నీ సంగతి చెప్పు" అన్నాడు.

నయన ఆలోచించి, నాకూ ఈ శనివారం క్లాసులు జరగవు. కల్చరల్ యాక్టివిటీస్ ఉన్నాయి" అంది.

"ఓ అవునా? అయితే ఆ రోజే మనం సరదాగా ఎటైనా వెళ్దాం. ఆస్తమాను చదువు చదువు అన్నా... మన బుర్రలు పాడైపోతాయి" అన్నాడు.

నయన పైకి "ఓకే!" అని చెప్పినా... లోపల చిన్న భయం వెంటాడింది.

ఓకే, అని చెప్పి సైలెంట్ అయిపోయిన నయనని కదుపుతూ...

"ఏంటి ఇంకా భయమా!" అన్నాడు.

"ఉంటుందిగా! ఇంతకీ ఎక్కడికి వెళ్దాం. ఇక్కడ ఎక్కడికి వెళ్ళినా తెలిసిన వాళ్ళే ఉంటారు. ఎవరైనా చూస్తే ప్రమాదం. కాలేజ్ కాబట్టి అంత ఇబ్బంది అవడం లేదు" అంది.

"సరే, ఆ సంగతి నేను చూసుకుంటాను ఇంకా రెండు రోజులు ఉందిగా" అన్నాడు.

"సరే" అని నయన మౌనంగా ఉండిపోయింది.

తను దిగే బస్టాప్ రావడంతో నయన దిగి, బాయ్ అని చెప్పి నెమ్మదిగా నడుచుకుంటూ... తనలో తనే చిన్నగా నవ్వుకుంటూ ఇంటికి వెళ్లిపోయింది.

★★★ ★★★ ★★★

నయన ఎలా వెళ్తుందో తెలుసుకుందాం అని, వరుసగా రెండు రోజుల పాటు నయననే కనిపెట్టుకుంటూ ఉన్న రాగిణికి, నయన ఒక అతనితో బైక్ మీద వెళ్లడం చూసి షాక్ అయ్యి, 'కలా! నిజమా!' నమ్మలేకపోయింది. ఎంతో పద్ధతిగా... దించిన తల ఎత్తి కుండా ఉండే నయన! ఇంకా ముఖ్యంగా... తండ్రి అంటే అమితమైన భయం కలిగిన నాయన! అలా ఒక పరాయి వ్యక్తి బైక్ ఎక్కి, ఎటువంటి బిడియం లేకుండా వెళ్లడం చూసి, గుండెల మీద చేతులు వేసుకుని,

'అమ్మ! ఎంతకి బెరదగించింది! నంగనాచి లాగా ఏమీ తెలియనట్టు అమాయకంగా... మా ముందు తండ్రి అంటే ఎంతో భయం ఉన్నట్టుగా నటించేది. ఇప్పుడు చూస్తే ఒక అబ్బాయి బైక్ ఎక్కి చక్కగా షికారులు తిరుగుతుంది.

# సీరియల్

అమ్మ! అమ్మ!' అని నయనని తప్పుగా అనుకుంటూ... 'ఇలాంటి దానితో నాకు స్నేహం ఎందుకులే, దూరంగానే ఉండడం మంచిది' అని నిర్ణయించుకుని, ఆ రోజు నుంచి నయనని పట్టించుకోవడం మానేసింది

★★★ ★★★ ★★★

రెండు రోజులు గడిచాక, చివరి రోజు సాయంత్రం సుభాన్ నయనతో,

"రేపు నేను ఒక మంచి ప్లేస్ కి తీసుకెళ్తాను. నువ్వు ఇలా ఈ కాలేజీ యూనిఫామ్ కాకుండా మామూలు డ్రెస్ లో కానీ, వీలైతే చీరలో గానీ రాగలవా?" అని నయన మొహం చూస్తూ చెప్పి, చప్పును తలదించేస్తున్నాడు.

నయన తన కళ్ళని ఆశ్చర్యంగా పెద్దవి చేసి, అంతలోనే సిగ్గుతో కళ్ళను వాల్చేసి, సరే అని చెప్పి బైక్ దిగి వెళ్ళిపోయింది.

సుభాన్ వెళుతున్న నయననే చూస్తూ... 'రేపు నీకు ఎలా అయినా నా మనసులో మాట చెప్తాను. వీలైతే నిన్ను ఒకసారి నా కళ్ళారా చూసుకుని, నా మనసంతా నిప్పుకుంటాను. ఇంత అందమైన నయనాలను కలిగి ఉన్న నువ్వు! ఇంకెంత అందమైన మోమును కలిగి ఉంటావో! అని తెలుసుకోవాలి అని నా మనసు ఎంతో కోవిళ్ళూరుతుంది. రేపు మీ జీవితంలో మర్చిపోని రోజుని చేస్తాను' అంటూ రేపటి రోజున గురించి ఎన్నో ఊహించుకుంటూ ఇంటికి వెళ్లిపోయాడు.

నయన ఇంటికి వెళ్లి, రేపు ఎలా కాలేజ్ యూనిఫామ్ కాకుండా... సుభాన్ అడిగినట్టుగా చీరలో వెళ్లాలి అని ఆలోచిస్తూ,

తల్లితో, "అమ్మ! రేపు మా ఫ్రెండ్స్ తో ఒక గుడికి వెళుతున్నాను కాస్త నాన్నకు చెప్పమ్మా!" అంది.

"సరే తల్లి! అలాగే, గుడికిగా నాన్న ఏమి అనరు ఒప్పుకుంటారు లే" అంది.

నయన 'హమ్మయ్య!' అని తేలికగా ఊపిరి తీసుకుని, తన గదికి వెళ్ళిపోయింది.

సాయంత్రం గుడి నుంచి వచ్చిన తండ్రితో తల్లి మాట్లాడడం విని, గది గుమ్మం వరకు వచ్చి కర్టెన్ చాటుగా నిలబడి తండ్రి ఏమంటారు అని చూసింది.

జయంతి రామాచారితో,

"ఏమండి! రేపు నయన వాళ్ళ కాలేజీ స్నేహితులతో కలిసి ఎక్కడికో గుడికి వెళుతుందంట, మిమ్మల్ని వెళ్ళమంటారా! అని అడగమంది" అన్నారు.

పడక కుర్చీలో కూర్చుని ఉన్న రామాచారి, కళ్ళు మూసుకుని కాసేపు మౌనంగా ఉండి,

"సరే,
గుడికిగా
వెళ్ళమను.
వెళ్ళేది గుడికి కాబట్టి కాస్త పద్ధతిగా చీర కట్టుకుని వెళ్ళమని చెప్పు" అన్నారు.

తండ్రి చీర కట్టుకుని వెళ్ళమనడం విన్న నయన అమితమైన సంతోషంతో తనకి మార్గం సులువైనందుకు, 'హమ్మయ్య! దేవుడా! నువ్వు ఉన్నావ్, రేపు సుభాన్ తో కలిసి నీ దర్శనం చేసుకుంటాను. సుభాన్ ముస్లిం కదా! తను రావడానికి ఇష్టపడతాడో లేదో! నువ్వే తన మనసు మార్చి నాతో గుడికి వచ్చేలా చేయి' అని మనసులోనే మొక్కుకుని రేపు సుభాన్ తో ఒంటరిగా గడుపుతాను అనే విషయాన్ని తలుచుకుంటూ... గదిలోనే ఉండిపోయి ఊహల్లో విహరిస్తూ ఆ రాత్రిని గడిపింది.

తర్వాత రోజు ఉదయమే తలార స్నానం చేసి, తన పొడవాటి జుట్టుని ఆరబెట్టుకుని తల్లితో వాలు జడ వేయించుకుని, పెరట్లో కనకాంబరాలను మల్లెలను మాల కట్టుకుని, పొడవుగా తల నిండా అలంకరించుకుని, తన పుట్టినరోజుకి తండ్రి కొనిచ్చిన కుంకుమ రంగు చిన్న అంచు ఉన్న బిన్నీ సిల్క్ సారీ ని చక్కగా కట్టుకుని, ఎప్పుడూ లేనిది ఎంతో ఇదిగా అద్దం ముందు నిలబడి తనని తాను చూసుకుంటూ... నుదుటి పై ఎర్రని కంది గింజంత బొట్టు రెండు కనుబొమ్మల మధ్యన పెట్టుకుని, కలువ రేకుల లాంటి

తన విశాలమైన కన్నులకు ఒత్తుగా కాటుకని పెట్టుకుని, కనురెప్పలను టపటపలాడిస్తూ తనను తానే చూసుకుని మురిసిపోయింది.

గుమ్మం దగ్గర నిలబడి కూతురిని చూస్తున్న జయంతి, ఆశ్చర్యంగా గడ్డం కింద చేయి పెట్టుకుని చూస్తూ... నయన తన వైపు తిరగ గానే,

"ఏంటి తల్లి! ఎప్పుడూ లేనిది. ఇంత శ్రద్ధగా తయారవుతున్నావు?" అంటూ కూతురు ముందుకు వచ్చి, కూతురి అందానికి రెండు చేతులూ తిప్పి దిష్టి తీసి,

"ఎంత ముద్దుగా ఉన్నావో తల్లి" అంటూ నుదుటిమీద ముద్దు పెట్టుకుంది.

నయన సిగ్గుతో తలదించుకుని,

"ఈ చీర ఎలా ఉందమ్మా నాకు!" అంది.

"నీకేం తల్లి! బంగారు బొమ్మలా ఉన్నావ్! కానీ, ఏం లాభం ఆ మూసుగు వేసుకుని వెళ్తావు. నువ్వు ఏ చీర కట్టుకుని, ఎంత ముద్దుగా తయారైతే వెళ్ళినా... నిన్ను ముచ్చటగా మెచ్చుకునే వాళ్ళే ఉండరుగా!" అని నిరాశగా మొహం దిగులుగా పెట్టుకున్నారు.

"ఏం పర్వాలేదు అమ్మ! నాకు అలాగే నచ్చింది" అంటూ... తను ఎప్పుడు వేసుకునే ముసుగు వేసుకుని, "సరే అమ్మ! ఇంక నేను బయలుదేరుతాను" అంటూ కాలేజ్ బ్యాక్ తీసుకుని బయటికి వచ్చింది.

జయంతి తన వెనకే వస్తూ...

"అదేంటమ్మా! గుడికి వెళ్తాను అన్నావుగా! ఇవేమీ పట్టుకెళ్ళవా?" అంటూ అప్పటికే తను సిద్ధం చేసిన పూల సజ్జ బుట్టను చేతికి అందించింది.

నయన తల్లి వైపు చూసి, "వద్దులే అమ్మ! గుడి దగ్గర బయటనే కావాల్సినవి తీసుకుంటాను. ఇక్కడి నుంచి అంటే ఇబ్బంది అవుతుంది కదా! బస్సులో అదీ కుదరదు" అంది.

"సరేలే ఇబ్బంది పడడం ఎందుకు? అలాగే దేవుడికి కావాల్సినవన్నీ అక్కడే కొనుక్కుని దైవదర్శనం చేసుకో, జాగ్రత్త అమ్మ" అని పంపించారు.

నయన "సరే" అని చెప్పి, ఇంటి నుంచి బయటికి వచ్చింది.

సుభాన్ అడిగినట్టుగా తను చీరలో తయారయ్యి, సుభాన్ ముందుకు వెళుతున్నందుకు ఎప్పుడూ లేనిది తన అడుగు తడబడింది. సుభాన్ తన ముఖం చూడడు అని తెలిసినా... సిగ్గుతో బుగ్గల్లో మందారాలు పూసాయి. నెమ్మదిగా అడుగులో అడుగు వేసుకుంటూ బస్ స్టాప్ కి చేరుకున్న నయనకి అప్పటికే బైక్ పై సిద్ధంగా ఉన్న సుభాన్! కళ్ళు ఇంత చేసుకుని తననే చూడడం చూసి, సిగ్గుగా కళ్ళు వాల్చేసింది.

నయన బైక్ పక్కకు వెళ్ళి, "సుభాన్ వెళ్దామా!" అంది.

నయన మాటకి మైకం నుంచి బయటికి వచ్చినట్టుగా సుభాన్ తుల్లిపడి,

"నయిన! చాలా బాగున్నావ్! థాంక్స్ చీరలో వచ్చినందుకు" అంటూ బైక్ స్టార్ట్ చేసి, నయనను ఎక్కించుకుని ముందుకు పోనిచ్చాడు.

నయనకు ఎక్కడికి తీసుకుని వెళ్తున్నావ్! అని అడగాలనున్నా.. తన నోటి నుంచి మాట బయటికి రాలేదు. ఏదో తెలియని సిగ్గు తన బుగ్గల్లో చేరి, బుగ్గలు బరువు ఎక్కగా పెదవులు వణికి మాట బయటకు రాలేదు. ఇటు సుభాన్ పరిస్థితి కూడా అలానే ఉంది. రోజు తనతో వచ్చే నయనే అయినా... ఈ రోజు తను అడిగినట్టుగా చీరలో రావడం, ఇద్దరూ కాలేజీకి కాకుండా ఒంటరిగా బయటికి వెళ్లడం తలుచుకుంటూ ఉంటే, తన హృదయ స్పందన వేగం పెరిగింది. ఏదో తెలియని ఇది మనసును కమ్మేసింది. వేగంగా బైక్ ని నడుపుతూ... హైవే పైకి ఎక్కించాడు.

విశాలమైన హైవేలో బైక్ నడుపుతూ... "నయన!" అంటూ ఎంతో ప్రేమగా పిలిచాడు.

అప్పటి వరకూ ఇద్దరి మధ్య ఎటువంటి మాట లేకుండా ఉండి, హఠాత్తుగా! సుభాన్ తన పేరు పిలిచేసరికి, నయన ఉలిక్కిపడి "హా!" అని సమాధానం ఇచ్చింది.



"ఇప్పుడు మనం ఎక్కడికి వెళ్తున్నాము చెప్పగలవా?" అన్నాడు.

నయన సమాధానం చెప్పలేక తల అడ్డంగా ఊపింది.

సుభాన్ నవ్వుతూ... "నేను ఏమైనా నీ ముందు కూర్చుని ఉన్నానా? తల అడ్డంగా ఊపితే తెలియడానికి" అన్నాడు.

నయన నవ్వి, "అయినా తెలుసుకున్నావుగా!" అంది.

సుభాన్ నవ్వుతూ... "నాకు అలా తెలిసిపోతాయిలే" అంటూ... "ఇక్కడికి ఇరవై కిలోమీటర్ల దూరంలో, కొండపైన ఒక గుడి ఉంది. గుడికి అవతలి వైపుగా ఒక పార్కు లాగా ఉండి, పక్షులు చిన్న చిన్న జంతువులతో చాలా బాగుంటుంది అంట. ఇప్పుడు మనం అక్కడికే వెళ్తున్నాం" అన్నాడు.

నయన తను ఆడకుండానే సుభాన్ గుడికి తీసుకెళ్తున్నందుకు ఎంతో సంతోషంగా...

"సుభాన్! నిజంగా మనం గుడికి వెళుతున్నామా!" అని అడిగింది.

సుభాన్ నయనకి గుడికి రావడం ఇష్టం లేదేమో! అని, "నీకు ఇష్టం లేకపోతే గుడికి వద్దులే నయన! మనం గుడి వెనక పార్క్ కి వెళ్దాం లే" అన్నాడు.

"అయ్యో! నాకు గుడికి వెళ్లడం ఎందుకు ఇష్టం ఉండదు. అలాంటిది ఏమీ లేదు. నీతో పాటు గుడికి వెళ్లాలని నా మనసులోనూ ఉంది" అంది.

"అవునా! నిజమా!" అని ఎంతో సంతోషంగా బైక్ స్పీడ్ పెంచి వేగంగా పోనిచ్చాడు.

బైక్ స్పీడ్ పెరగడంతో, నయనకు వెనక హ్యాండిల్ పట్టుకుని కూర్చోవడం కష్టమైంది. అనుకోకుండా సడన్ బ్రేక్ వేయడంతో, అమాంతం సుభాన్ భుజం మీద వాలి రెండు చేతులతో సుభాన్ని గట్టిగా పట్టుకుంది.

నయన స్పర్శకి సుభాన్ ఒక్కసారిగా షాక్ తగిలినట్టు అయ్యి, బైక్ స్లో చేసి కళ్ళు మూసుకుని ఉండిపోయాడు. హఠాత్తుగా! జరిగిన దానికి నయన కూడా షాక్ అయ్యి! ఒక్క క్షణం తర్వాత సుభాన్ కి దూరం జరిగి సిగ్గుతో ముడుచుకుపోయి, చేతులు రెండు నలుపుకుంది.

సుభాన్ తన గుండె మీద చెయ్యి వేసుకుని, తన గుండె వేగం పెరగకుండా అదుపు చేసుకుంటూ... భారంగా ఊపిరి తీసుకుని వదిలి, తిరిగి బైక్ స్టార్ట్ చేసి మరి ఏమి మాట్లాడకుండా కొండ పైన గుడికి వెళ్లడానికి ఘాట్ రోడ్ వైపు బయట తిప్పాడు. ఘాట్ రోడ్డ్ లో బైక్ మీద కూర్చోవడం నయనకు మరింత కష్టం అవడంతో, నయన ఇబ్బందిని గమనించిన సుభాన్! తన చేతిని వెనక్కి పెట్టి, నాయన చేతిని తన చేతిలోకి తీసుకుని తన నడుము చుట్టూ వేసుకున్నాడు.

నయనకి గుండె వేగం పెరిగిపోయి, ఏదో మైకం కమ్మినట్టుగా ఉండే సరికి తనకే తెలియకుండా తన తలని సుభాన్ వీపు పై వాల్చింది. సుభాన్ నయన తనని అంగీకరిస్తుంది అని చిన్న నమ్మకం వచ్చి, బైక్ స్పీడ్ పెంచి గుడికి చేరగానే గుడి ముందు ఆపాడు.

బైక్ ఆగగానే, నయన ముందుగా దిగి ఒక పక్కగా నిలబడింది. సుభాన్ చిన్నగా నవ్వి, ఆ పక్కనే ఉన్న అంగడిలో పూజకు కావాల్సిన సామాగ్రిని కొని నయన చేతికి అందించాడు. నయన వాటిని అందుకుని సుభాన్ తో పాటు సుమారు వంద వరకు ఉన్న మెట్లను ఒక్కొక్కటిగా ఎక్కి, కొండ పై ఉన్న దేవుణ్ణి చేరుకుని, పూజారి గారికి అవి అందించి దేవుడికి దండం పెట్టుకున్నారు.

ముసుగులో ఉండడంతో, నయనను కూడా అన్యమతస్తురాలు అనుకున్నారు పూజారి గారు. అన్యమతస్తులైనా... పద్ధతిగా గుడికి వచ్చి దేవుడికి పూజ చేస్తున్నందుకు సంతోషపడి పూజను ముగించి ఇద్దరికీ

ప్రసాదాన్ని అందించి,
"దీర్ఘాయుష్మాన్ భవ!" అని
దీవించారు.

గుడి నుంచి బయటికి వచ్చేస్తూ ఉంటే, నయన సుభాన్ ని పిలిచి,

"దేవుడి దర్శనం అయిన వెంటనే అలా వెళ్ళిపోకూడదు. కాసేపు మండపంలో కూర్చోవాలి" అంటూ తను ఓ పక్కగా కూర్చుని సుభాన్ ని కూడా కూర్చోమని చెప్పింది.

నయన చెప్పినట్టుగానే సుభాన్ ఒక పక్కగా కూర్చున్నాడు.

నయన దేవుడు ప్రసాదాన్ని సుభాన్ కి అందించింది. తను కూడా ప్రసాదం ముసుగు కొద్దిగా తప్పించి నోట్లో వేసుకుంది.

సుభాన్ నయన వైపే కన్నార్పకుండా చూస్తూ... "నా ముందు కూడా నీకు ఆ ముసుగు ఇంకా అవసరమా! ఒక్కసారి ఆ ముసుగు తీస్తే, నిన్ను చూడాలని ఉంది" అన్నాడు.

సుభాన్ అలా అనగానే, నయన సిగ్గుతో అక్కడి నుంచి లేచి పరుగున మెట్లు దిగి బైక్ దగ్గరికి వచ్చి నిలబడింది.

సుభాన్ తన చేతిలో ఇంకా మిగిలి ఉన్న ప్రసాదాన్ని నోట్లో వేసుకుని, చిన్నగా నవ్వుకుంటూ మెట్లు దిగి వచ్చి బైక్ స్టార్ట్ చేసి, గుడి వెనక వైపు ఉన్న పార్క్ వైపుకి పోనిచ్చాడు. శనివారం అవడంతో, అప్పటికే అక్కడ చాలా మంది వచ్చి ఉన్నారు. కౌంటర్లో టికెట్ తీసుకుని సుభాన్! నయనతో కలిసి పచ్చని చెట్లను, ఆ చెట్ల మధ్యలో పెద్ద పెద్ద పంజరాలలో ఉన్న పక్షులను చూస్తూ... కబుర్లు చెప్పుకుంటూ, ఆ పార్క్ మధ్యకి చేరుకున్నాడు.

అక్కడ ఒక పెద్ద చెట్టు చుట్టూ చిన్న అరుగులాగా కట్టి ఉండి కూర్చోవడానికి ఉండడంతో, ఇద్దరు అక్కడ కూర్చున్నారు. సుభాన్ ఏమీ మాట్లాడకుండా నయన కళ్ళ వైపే చూస్తూ...

"నయన నిన్ను ఒక్కసారి చూడొచ్చా!" అన్నాడు.

సుభాన్ పదేపదే అడగడంతో, నయన కాదు అని అనలేక, అలా అని ఇంత వరకు ఎవరికీ చూపించలేని తన మొహాన్ని సుభాన్ కి చూపించడానికి ఏదో తెలియని సిగ్గుగా అనిపించింది. తను వద్దు అంటే ఎక్కడ మనసునొచ్చుకుంటాడో అని, "సరే" అని తల ఊపి కళ్ళు మూసుకుంది.

సుభాన్ నయన తనని ఆ ముసుగు తీయమంది అని తెలుసుకుని కాస్త ముందుకు వచ్చి, వెనక వైపుగా కట్టుకున్న తాడును విప్పి, ముసుగుని నెమ్మదిగా తొలగించాడు. తన చేతిలోకి వచ్చిన ముసుగుని తీసి పక్కకు పెట్టి, అదురుతున్న గుండెలతో నయన ముఖాన్ని చూస్తూ పరవశించిపోయాడు.

విరిసిన కమలంలా లేత గులాబీ వర్ణంలో మెరిసిపోతున్న నయన ముఖాన్ని చూసి, "అద్భుతం" అనే మాట తనకి తెలియకుండానే తన పెదవుల నుంచి బయటికి వచ్చింది.

నయన ఎంతచ బిడియంగా కళ్ళు ఎత్తి సుభాన్ వైపు చూసింది. సుభాన్ ఎంతో ఆరాధనగా నయన వైపే చూస్తూ... తన రెండు చేతుల్ని నాయన చెంపల పై ఉంచి, నయన కళ్ళల్లోకి చూస్తూ...

(ఇంకా ఉంది )

కథ

# "ఎవరు ఎక్కువ..

# ... ఎవరు తక్కువ"

ఈదర శ్రీనివాస రెడ్డి

" కారు కొనడానికి నేను మా ఆఫీస్ లో లోన్ పెడతాను సరే దాన్ని మెయింటైన్ చేయడానికైనా మీ దగ్గర డబ్బులు ఉన్నాయా లేవా?" భర్త అవినాష్ ను అనుమానంగా అడిగింది ఆకాంక్ష కాఫీ అందిస్తూ

" మెయింటినెన్స్ కూడా మీ ఆఫీసు వాళ్ళు నెల ఇంత అని ఇస్తారుఅనుకుంటాను" కాఫీ అందుకుంటూ ప్రశ్నించాడు అవినాష్

" అన్ని నేనే ఖర్చు పెడితే మీ జీవితం మీరు ఏం చేస్తున్నట్టు" ప్రశ్నించింది భర్తను గట్టిగా

" మీ నాన్న నాకు కారు కొని పెడతానని మాటిచ్చాడు. ఆయన ఆ కార్ ఏదో ఒకటి కొని ఉంటె ఇప్పుడు గొడవ ఉండేది కాదు కదా" అంటూ న్యూస్ పేపర్ తెరిచాడు అవినాష్

" అందుకేగా నేను కొంటుంది. అయినా ఎవరు కొంటే ఏమిటి మీకు? మీకు కావాల్సింది కారు. అంతేగాని కారు పెట్రోలు రిపేరు ఖర్చుల కూడా డబ్బులు ఇస్తాను అని చెప్పలేదు కదా మా నాన్నగారు"



తండ్రి విషయం తీసుకు వచ్చేటప్పటికి  ఆకాంక్షకు ఎక్కడ లేని కోపం వచ్చింది

" పెళ్ళయి ఆర్నెల్లు అయింది. ఓ ముద్దు ముచ్చట లేదు. ఎక్కడికైనా తీసుకెళ్లాలంటే కారు లేదు అంటారు అసలు మీ జీవితం అంతా ఏం చేస్తున్నారు?" భర్తను నిలదీసింది

"ఇంటి అద్దె, కూరగాయలు, పాలు ,సరుకులు అన్నిటికి నేను ఖర్చు పెడుతుంది" పేపర్ లో నుండి తలెత్తకుండా జవాబిచ్చాడు అవినాష్

"అన్నీ కలిపిన 20000 కావు. మిగిలిన జీవితం ఏం చేస్తున్నారు. దాదాపు నాకు ఎంత జీతం వస్తుందో మీకు అంతే వస్తుంది" లెక్కలు బయటికి తీసింది ఆకాంక్ష

వినీ విననట్లు చదువుతున్న పేపర్ ని మడిచి టీపాయ్ మీదకు విసిరి స్నానానికి అన్నట్లు బాత్రూం లో దూరాడు అవినాష్

అవినాష్ బాత్రూంలోనుండి బయటకు వచ్చే వరకు ఇంట్లో కూరగాయలు పెరుగుతూ అవినాష్ కోసం బెడ్ రూమ్ లోకి వెళ్ళింది ఆకాంక్ష

అప్పటికే బెడ్ రూమ్ లో బట్టలు మార్చుకుంటున్న అవినాష్ ని చూస్తూ

" నా మానాన నేను మాట్లాడుతుంటే మీరు ఎలా వెళ్ళిపోతే ఏమిటి అర్థం. పిచ్చిది వాగు తుంది లే అనే నా "స్వరం పెంచి అడిగింది ఆకాంక్ష

"ఇప్పుడు నీకేం కావాలో చెప్పు. పొద్దున్నే ఎందుకు గొడవలు "అంటూ డైనింగ్ టేబుల్ వైపు నడిచాడు అవినాష్ బ్రేక్ఫాస్ట్ చేయటానికి

అప్పటికే హాట్ ప్యాక్ లో రెడీగా ఉంచిన ఉప్మాను భర్తకు వడ్డిస్తూ

" మీరు కారు కావాలని ఎలా కోరుకుంటున్నారు. మొగుడు అనే వాడు కాస్త అలా బయటకు తీసి పెడితే బాగుంటుందని ప్రతి భార్య కోరుకుంటుంది .ఎక్కడికి వెళ్దాం అన్నా డబ్బులు లేవు అంటారు ఇంతకీ మీ జీవితం అంతా ఏం చేస్తున్నారు చెప్పరా" అడిగింది ఆకాంక్ష

సమాధానం చెప్పకపోతే వదిలే లేదని ,"మిగిలిన జీవితంతో అప్పు తీరుస్తున్నా "అంటూ  పొడిపొడిగా సమాధానమిచ్చాడు అవినాష్

" అప్పు ఎందుకు చేశారు ఈ సారి ఆశ్చర్యపోవడం ఆకాంక్ష వంతయింది

" నేను చేయలేదు, నా చదువు కోసం నాన్నగారు బ్యాంకు లోను తీసుకున్నారు. ఆ లోను తీరుస్తున్న ఇప్పుడు "అంటూ టిఫిన్ తినడం లో నిమగ్నమయ్యాడు

"మీ నాన్నగారికి పెద్ద వ్యాపారమే కదా?? బాగానే సంపాదించాడు కదా? ను మరి అప్పుడు చేయడం ఎందుకు అనుమానం నివృత్తి చేసుకోవడానికి అడిగింది

" మా నాన్నగారు మొదటి నుండి చాలా ఖచ్చితమైన మనిషి. ఎవరి కష్టంతో వాళ్లుపైకి రావాలనే రకం.. అందుకనే నన్ను మా తమ్ముని ఇద్దరిని బ్యాంకులో నుతోనే చదివించి ఉద్యోగాలు వచ్చిన తర్వాత ఆ లోను మమ్మల్ని తీర్చుకోమన్నారు" అసలు విషయం చెప్పాడు అవినాష్

" ఎవరైనా డబ్బులు లేక లోన్లు తీసుకుంటారు .మీ నాన్న ఏమిటి డబ్బులు  ఉండి కూడా లోను తీసుకుంటున్నారు "అంటే ఇందులో ఏదో తిరకాసు ఉండి ఉండాలి అంటూ ఆలోచనలో పడింది ఆకాంక్ష

"ఇందులో  తిరకాసు ఏముంది సమయానికి డబ్బులు అందలేదు ఏమో ""టిఫిన్ ముగించి మళ్ళీ న్యూస్ పేపర్ తీసుకుని సోఫాలో కూలబడ్డాడు అవినాష్

"అదేమీ కాదు, ఎడ్యుకేషన్ లోన్ మీద చదువు పూర్తయ్యేంతవరకు వడ్డీ ఉండదు ఉద్యోగం వచ్చిన ఏడాది నుండి అసలు వడ్డీ కలిపి కట్టాలి. అందుకే మీ నాన్న అనవసరంగా ఆయన డబ్బు ఖర్చు పెట్టడం ఎందుకని లోను తీసుకుని ఆపు మీకు అంటగట్టారు "లోగుట్టు బయట  పెట్టిన దానికి గర్వంగా భర్త వంక చూసింది ఆకాంక్ష

" అంటే మా నాన్న వడ్డీ లెక్కలు వేసే అ వాడు అనే నా నీ అంతరార్థం" భార్య తెలివితేటలకు విష్ణు పోటు అన్నాడు అవినాష్

"డబ్బులు ఉన్న ఏ తల్లిదండ్రులు అయినా ముందు పిల్లల చదువులకే ఖర్చుపెడతారు. అంతేగాని తమ డబ్బు తీసుకుని పిల్లల చదువులకు లోన్లు తీసుకొని ఆ లోన్లు పిల్లలకు అంటగట్టారు "మామగారి పీనాసితనాన్ని ఎత్తిచూపింది ఆకాంక్ష

" మా నాన్న పీనాసి వాడుఅయితే నిన్ను కట్నం లేకుండా పెళ్లి చేసుకో ఇచ్చేవాడు కాదు?" లాజిక్ లేవనెత్తాడు అవినాష్

"అసలు కట్నం ఎందుకు ఇవ్వాలి అండి. మీకు లాగా నేను ఎంబీఏ చేశాను, మీకు లాగా నేను మేనేజర్ గా పని చేస్తున్నాను , ఇంకా చెప్పాలంటే నాది ప్రభుత్వ ఉద్యోగం మీది ప్రైవేట్ కంపెనీ పైపెచ్చు ఇంటిపని వంటపని అన్ని నేనే చేస్తున్నాను "అంటూ తానేమీ తక్కువ కానట్లు మాట్లాడింది ఆకాంక్ష

ఆకాంక్ష మాటలకు ఏ సమాధానం చెప్పాలో అర్థం కాలేదు అవినాష్ కి

"ఇక తప్పదన్నట్లు నువ్వు చెప్పేవన్నీ నిజమే ,ఇప్పుడు ఎవరు కాదన్నారు "అంటూ సర్ది చెప్పబోయాడు

" సంపాదించే పనిమనిషి దొరికిందని కట్నం లేకుండా చేసుకున్నారు .అందుకనే గా మా నాన్న కారు కొన్న పెడతానంది. కట్నం బదులు తీసుకుంటున్నారు కదా "ఎత్తు పొడిచింది

"ఇస్తాను అన్నారు కానీ ఇంతవరకు ఇవ్వలేదు గా ,అందుకే ఇప్పుడు ఈ గొడవ" అసలు గొడవ కారు వల్లే వచ్చిందని అర్థమయ్యేలా చెప్పబోయాడు అవినాష్

"మీ నాన్నగారి లా మా నాన్నగారు కూడా తన డబ్బు ఖర్చు పెట్టకుండా మమ్మల్ని కూడా లోన్ లు పెట్టి అలా చదివిన చితే ఆ కార్ ఏదో ఎప్పుడో కొనేవాళ్ళు. ఇంతకాలం మీతో మాటలు పడేవాడు కాదు" ఉక్రోషం గా భర్త మాటలకు అడ్డుతగిలింది ఆకాంక్ష

" మీ నాన్న కూడా నీ చదువు కోసం లోను తీసుకుని ఉండాల్సింది ,అప్పుడు ఆ డబ్బుతో నాకు కారు కొని కలిగే వాళ్లు "వ్యంగ్యంగా అన్నాడు అవినాష్

" ఈ దేశంలో పెద్ద పెద్ద వ్యాపారస్తులకు లోన్లు ఇవ్వడానికి వాళ్ళ ముందు క్యూ లు కడతారు బ్యాంకులు వాళ్ళు. కానీ రైతులకు రుణం అడిగితే మాత్రం వంద సాకులుచెబుతారు ఇక మా నాన్నకు ఎడ్యుకేషన్ లోన్ ఎవరు ఇస్తారు ..,అందుకనే ఉన్న నాలుగు ఎకరాల్లో రెండు ఎకరాలు నా చదువుకు పెళ్లికి అమ్మేశారు .మా చెల్లెలు చదువు పూర్తయి పెళ్లి చేసే నాటికి మిగిలిన రెండు ఎకరాలు కూడా కరిగిపోతాయి .అప్పుడు వాళ్ళు ఎలా బతకాలో తలుచుకుంటేనే బాధగా ఉంది "అంటూ కన్నీళ్లు పెట్టుకుంది ఆకాంక్ష

"అంతగా అవసరమైతే అప్పుడు నీ జీవితం మీ ఇంటికి పంపితే సరిపోతుంది లే ఇప్పటినుంచే దిగులెందుకు. ఆఫీస్ టైం అవుతోంది వెళ్దాం పద" అంటూ ఆకాంక్షను లేవదీసాడు అవినాష్ ఆఫీస్ కి వెళ్లడానికి

★★★

ఒక నెల రోజుల పాటు మళ్ళీ కారు ప్రస్తావన రాలేదు ఇద్దరిమధ్య నెల తర్వాత అవినాష్

" కారులోను పెట్టాను అన్నావు ఇంకా ఇంకా శాంక్షన్ కాలేదా" అడిగాడు భార్యని కారు సంగతి ఏమైంది అన్నట్టు

"నేనే లోనూ క్యాన్సిల్ చేసుకున్నాను " ముక్తసరిగా

" ఎందుకని?" అర్థం కాక అడిగాడు అవినాష్

" మీ చదువుకి మీ నాన్నగారు పెట్టిన లోనూ మీరు ఎలా తీరుస్తున్నారు నేను కూడా నా చదువు కి మా నాన్నగారు చేసిన అప్పు తీర్చాలి అనుకుంటున్నా. అప్పు తీరిస్తే కారులోనూ కట్టడం కష్టం అందుకని వద్దనుకున్న "తన నిర్ణయాన్ని చెప్పింది ఆకాంక్ష

" మీ నాన్నగారు ఎప్పుడు అప్పు చేశారు,, పొలం అమ్మి కదా నిన్ను చదివించింది "అర్థం కానట్లు అడిగాడు అవినాష్

"అవును పొలం అమ్మి చదువు చెప్పించారు .అదే పొలం ఇప్పుడు ఉండి ఉంటే మీరు అడిగినట్లు కారు కొనే వాళ్ళు "అంది కాస్త బాధగా



ఆకాంక్ష

"అందుకే గా మీ నాన్న కు బదులు నువ్వు కారు కొనాలనుకుంటున్నావు "తెలివిగా సమాధానమిచ్చాడు అవినాష్

" నేను మీకోసం కారు కొన్న ,అది మా నాన్న కొన్నట్లు అవ్వదు.పొద్దస్తమానం దేప్పుతూనేఉంటారు డు" అవినాష్ మనస్తత్వాన్ని బయటపెట్టింది ఆకాంక్ష

"అందుకని......" అవినాష్ మాటపూర్తిచేసే లోపే

" మీ. చదువుకు ఖర్చు మీరు మీ నాన్నకు తీర్చినట్లు నేను మా నాన్నకు తీరుస్తాను ఆయన డబ్బుతో మళ్లీ కొనుక్కుని వ్యవసాయం చేస్తారు దానిపై వచ్చే ఆదాయంతో మీకు మీ కారు కొనిపెడతారు " ఆకాంక్ష తన నిర్ణయాన్ని చెప్పింది

" అంటే నువ్వు నాతో పందాలు వేసుకున్నావా" కోపంతో అన్నాడు అవినాష్

"ఇందులో పందాలు వేయడానికి ఏముంది .ఎవరికైనా ఒకటే మీరు మీ నాన్నగారు ఇబ్బంది పడకూడదని ఆయన చేసిన అప్పు మీరు తీరుస్తున్నారు. నేను నా వల్ల మా నాన్నగారు పడ్డ ఇబ్బందిని తొలగించాలని ఉద్దేశంతో ఆయన పొలం ఆయనకు తిరిగి ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" సౌమ్యంగా తన నిర్ణయాన్ని చెప్పింది ఆకాంక్ష

" నువ్వు నేను ఒకటే నా? అలాంటప్పుడు పెళ్లి చేసుకోకుండా కూర్చోవాల్సిందే "అహందెబ్బతిన్న మగాడిలా అరిచాడు అవినాష్

"పెళ్లికి ముందు ఆడ మగ ఒకటే ఇద్దరూ సమానమే. ఒకరు ఎక్కువ ఏమిటి మరొకరు తక్కువ ఏమిటి అని ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తే మీరేదో అభ్యుదయ భావాలున్న గొప్ప వ్యక్తి అనుకున్నా కానీ మీరు కూడా అందరి మగాళ్ళ ఇలాంటి వారే "అవినాష్ అసలు స్వరూపాన్ని బయటపెట్టింది ఆకాంక్ష

" అభ్యుదయ భావాలు ఉండబట్టే కానీ కట్నం లేకుండా నిన్ను చూసుకున్నా "ఘనకార్యం చేసినట్టు కొట్టాడు అవినాష్

" నాకే గనక ఉద్యోగం లేకపోతే కట్నం లేకుండా పెళ్లి చేసుకునే వాళ్ళ" సూటిగా ప్రశ్నించింది ఆకాంక్ష

ఆ ప్రశ్నకు ఏం సమాధానం చెప్పాలో తెలియక అప్పటిదాకా ఆవేశం తో మాట్లాడిన అవినాష్ ఒక్కసారిగా మిన్నకుండి పోయాడు

"ఇద్దరం ఒకటే చదువు చదివాము ,ఇద్దరం ఒకే స్థాయి ఉద్యోగం చేస్తున్నా ,ఇద్దరు జీవితం ఒకటే అయినప్పుడు ఇద్దరం ఒకటి కాక మరేమిటి ఇంకా చెప్పాలంటే ఇంటి పనులు మీ వంటి పనులు చేసే నేనే ఎక్కువ. రేపు మీకు పిల్లలు పుడితే పెంచి పెద్ద చేయాల్సిన బాధ్యత కూడా నాదే. ఇప్పుడు చెప్పండి మనలో ఎవరు గొప్పో "అవినాష్ కి క్లాసు పీకింది ఆకాంక్ష

ఏ మూలన నేను మగాడిని నేను గొప్ప అనే భావన అది కూడా ఆకాంక్ష మనోధైర్యం ముందు ఓడిపోయింది ఏమో కానీ, అవినాష్ మారు మాట్లాడకుండా సెల్ ఫోన్ తీసుకుని బెడ్ రూం నుండి బయటకు వెళ్లాడు

" నాన్న బండి మీద ఇద్దరం తిరగడం ఇబ్బందిగా ఉంది కారు కొనాలనుకుంటున్నాను. వచ్చే నెల నుండి మీకు పంపే డబ్బు నేను పంపలేను" అంటూ వాళ్ళ నాన్న తో మాట్లాడే మాటలు వినబడడం తో సంతోషంగా లేచి ఆకాంక్ష బాత్రూం వైపు నడిచింది ,మొహం కడుక్కోవడానికి పెద్ద భారం దిగిపోయినట్టు.

★★★

# ధర్మ సందేహాలు

సహస్ర వ్యాస కవి

## స్వర్గం ,నరకం ఉన్నాయా ?





ఇప్పుడు మనం చచ్చిపోయామనుకో... అప్పుడు ఏమవుతుందంటావ్?"

"ఆ చావులో నన్నెందుకూ కలపడం? నాకింకా బతకాలనే ఉంది."

"సరే, పోనీ... నేనే చచ్చిపోయాననుకో... అప్పుడు ఏమవుతుందంటావ్?"

"ఏమీ అవ్వదు... నిన్ను ఇష్టపడేవాళ్ళు ఓ రెండు రోజులు ఏడుస్తారు. స్విగ్గీవాడూ, డొమినోస్‌వాడూ. 'అయ్యో, మంచి బేరం పోయిందే... సారు మంచిగా టిప్పులిచ్చేవాడు' అని బాధపడతారు."

"అలాక్కాదు... అంటే... పుణ్యం గట్రా బాగానే చేశాను కదా... స్వర్గానికి పోతానంటావా?"

"స్వర్గం అంటే ఏమిటో?"

"అదే... ఇంద్రుడూ మునులూ కూచునుంటే రంభా, మేనకా డాన్సాడుతుంటారూ..."

"నీకసలే డాన్సులంటే బోరు కదా... మరి నువ్వెళ్ళి ఏం చేస్తావు?"

"పుణ్యం చేస్తే అక్కడ మనకోసం రంభా, మేనకా వెయిటింగన్నారు?"

"రంభా, మేనకా ఏమైనా కామపిశాచులేంటీ? పైకొచ్చే మగ వెధవలందరి కోసం కాచుక్కూచోవడానికి? అయినా, నువ్వు పుణ్యం చేసేది– ఎవరో తెలీని ఆడదానితో సరసాలాడటానికా."

"మరి పుణ్యం చేసి ప్రయోజనమేంటీ అని?"

"సరే, మీ ఆవిడ పుణ్యం చేసిందనుకో... ఆవిడ కోసం ఇంద్రుడూ, వరుణ దేవుడూ కాచుక్కూచునుంటారా?"

"ఛఛ... మా ఆవిడ పతివ్రత."

"అంటే, నువ్వు వెధవ్వన్నమాట."

"సర్లే. నువ్వు మరీ పచ్చిగా మాట్లాడేస్తున్నావు. స్వర్గం సంగతి పక్కనెడదాం... పోనీ పాపం చేసి పోయాననుకో... యమధర్మరాజు నన్ను నూనెలో వేయిస్తాడా?"

"నువ్వేమైనా పకోడీవా బజ్జీవా నూనెలో వేయించడానికి?

పోనీ, వేయించాడే అనుకో... వేయించి ఏం చేస్తాడూ... ఇదిగో తినండ్రా అంటూ నిన్ను తలో పీసూ కింకరులకివ్వడానికి నువ్వేమీ మటనూ కాదు, చికెనూ కాదు."


"అంటే వేయించడంటావా?"

"ఆ యముడుగారేమైనా వంటల మాస్టరా? చచ్చి వచ్చినాళ్ళందరినీ వేయించడానికి? అయినా పాపులందర్నీ వేయించడానికి సరిపడా నూనె సప్లై చేయడానికి... పైనేమైనా నూనె సముద్రముందా?"

"అంటే... స్వర్గం, నరకం లేవంటావా?"

"ఎందుకు లేవూ... స్వర్గం, నరకం చచ్చాక కాదు, బతికుండగానే ఉంటాయి. ఎవర్నీ ఇబ్బంది పెట్టకుండా, నీ పని నువ్వు చేసుకున్నావనుకో... ఆ రాత్రి హాయిగా నిద్రపడుతుంది– అది స్వర్గం. అలా కాకుండా, ఎవర్నో ఏదో ఇబ్బంది పెట్టాలనే వెధవాలోచన చేశావనుకో... అదే ఆలోచన నిన్ను నిద్రలో కూడా తినేస్తుంది– అది నరకం

★★★






, గిరి, హరి కవలలు. వీరి చెల్లి మారి.

వీళ్ల తండ్రి రామారావు. ఇతను ఆ గ్రామ పంచాయితీ గుమస్తా.

ఆ గ్రామ పాఠశాలలో.. గిరి, హరి ఐదవ.. మారి మూడవ తరగతులు చదువుతున్నారు.

రామారావు కొత్త పోకడలు ఆస్వాదించే మనిషి. ఆ గుణం మూలంగా అతను తన పిల్లల మధ్య ఆదివారం, సెలవు రోజులలో వివిధ పోటీలు నిర్వహిస్తూ తన అభిరుచులను నెరవేర్చు కుంటుంటాడు.

ఆదివారం వచ్చింది. తన పిల్లలు ముగ్గురును తమ ఇంటి పెరటిలోని ఖాళీ ప్రదేశంలో పోగేసుకు కూర్చున్నాడు రామారావు.

ముగ్గురు పిల్లలకు చెరో బత్తాయి పండును ఇచ్చాడు. అలానే ముగ్గురు ముందు చెరో గాజు బౌల్ ను పెట్టాడు.

"పండు ఒలిచి.. తొనల తొక్కలను.. గింజలను తీసి, తొనల గుజ్జుని మీ ముందు ఉంచిన బౌల్ లో వేయాలి. కానీ రెండు షరతులు.. ఒకటి.. ఐదు నిముషాలు టైంలో

పూర్తి చేయాలి. రెండు.. పండు నుండి రసం రాకూడదు." చెప్పాడు.

పిల్లలు తమ చేతుల్లోని పండ్లను తిప్పి తిప్పి చూసుకుంటున్నారు.

"మీరు ఈ పనిని ఎవరు ముందు చేస్తే వారికి ప్రథమ బహుమతిగా గంట సేపు నా ఫోన్ లో గేమ్ ఆడుకునే అవకాశం ఇస్తాను. ఆ తర్వాత వారికి ద్వితీయ బహుమతిగా అర గంట సేపు నా ఫోన్ లో గేమ్ ఆడుకునే అవకాశం ఇస్తాను. చివరి వారికి ఏమీ ఉండదు." పిల్లలకు ఆశ చూపాడు రామారావు తన ఇచ్ఛ మేరకు.

తమ మొరలు.. తమ తండ్రి ముందు సాగవని ఎఱిగిన ఆ ముగ్గురు పిల్లలు తప్పదన్నట్టు తలలు ఆడించేసారు.

రామారావు చేతి వాచీని చూసుకుంటూ.. మొదటి మూడు అంకెలు లెక్కించి.. పోటీని ప్రారంభించాడు.

ఐదు నిముషాలు ముగియక మునుపే ఆ పోటీ ఆపేయడం జరిగింది.

మారి తొక్కలు ఒలుస్తుండగానే తన పండు నుండి రసం వచ్చేసింది. హరి తొనల తొక్కలు ఒలుస్తుండగా తన పండు నుండి రసం వచ్చేసింది. గిరి ఐదవ తొన గుజ్జు తీస్తుండగా తన పండు నుండి రసం వచ్చేసింది.

దాంతో ఆ పోటీ అర్ధంతరంగా ఆగిపోయింది.

తర్వాత మరో పోటీకి రామారావు సంసిద్ధం అవుతుండగా.. తమ ఇంటికి ఏడాదికోమారు పై దేశం నుండి వచ్చే తన భార్య అన్న కృష్ణారావు అప్పుడే అక్కడికి వచ్చాడు.

పలకరింపులయ్యేక.. "ఏం బావగారూ.. ఇంకా మీకు ఈ పోటీల గోల పోలేదా.. హు. ముఖం మొత్తులేదా." అంటూనే అక్కడి కర్ర బల్ల మీద కూర్చున్నాడు కృష్ణారావు.

రామారావు తన చేష్టను సమర్థించుకోబోయాడు.

అంతలోనే.. "చాల్లెండి బావగారూ. మీవి మరీ వింత పోకడలు." అనేసాడు కృష్ణారావు.

అప్పుడే అన్న వెనుకే అక్కడికి వచ్చి ఉన్న రామారావు భార్య కిసుక్కున నవ్వేసింది.

రామారావుకు మండుతోంది. ఏదో చెప్పబోయాడు.

కానీ కృష్ణారావు కలగచేసుకుంటూ.. "పిల్లల మధ్య పోటీలు వాళ్ల వయస్సులు బట్టి.. వాళ్ల స్తోమతలు బట్టి పెట్టాలి. ఇచ్చే బహుమతులు కూడా వాళ్లని ప్రోత్సహించేవై ఉండాలి తప్పా.. వాళ్లని జంజాటంలో పడేసేవిగా ఉండకూడదు. మరొక మాట.. తోబుట్టువుల మధ్య గెలుపోటములతో భేద భావం రేకెత్తించుట తగదు. తోబుట్టువుల మధ్య సమాన స్థాయిలో ప్రేమానురాగ బంధం అమరేలా ప్రోత్సాహించాలి. ఇలా మళ్లీ మళ్లీ చెప్తూతున్నానని నన్ను ఏమనుకున్నా.. మీరు మాత్రం తప్పక మారాలి బావగారూ." ఏక బిగిన మళ్లీ చెప్పాడు.


రామారావు.. పిల్లల ముఖాలు చూసాడు. వాళ్లు తలలు దించుకుంటున్నారు.

అప్పుడే.. "మీది పిచ్చితనమండీ. మా మాటలు ఆలకించరు. ఛ." రామారావు భార్య కూడా మళ్లీ చీదరించుకుంటుంది.

రామారావు తల విదిలించుకున్నాడు. తను ఈ మారు 'మారితీరాలి' అనుకున్నాడు గట్టిగానే.


★★★

# బొమ్మలు చేద్దాం రండి







దారి కనిపెట్టటానికి సహాయం చెయ్యండి



బొమ్మకు రంగులు వెయ్యండి




## తేడాలు కనిపెట్టండి



# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....





కొలుకుల చంద్ర శేఖర్




విద్యార్థులకు అనుకూల సమయం. ఫలితాలు ఉత్సాహాన్ని రేకెత్తిస్తాయి. సమయానుకూల నిర్ణయాలతో విజయాలు సాధిస్తారు. పారిశ్రామికవేత్తలకు సిబ్బంది కారణంగా సమస్యలు ఎదురుకావొచ్చు




ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఖర్చులు పెరుగుతాయి. బంధు మిత్రు లతో పనులు కలిసి వస్తాయి. వాహన, భూ లావాదేవీలు అనుకూలం. వ్యాపారు లకు భాగస్వాములతో అవగాహన పెరుగుతుంది. ఆరోగ్యం నిలకడగా ఉంటుంది. సంయమనంతో పనులు సాధిస్తారు




విద్యార్థులు శ్రమకు తగిన ఫలితం పొందుతారు. కుటుంబ పెద్దల సహ కారం లభిస్తుంది. అనుభవజ్ఞుల సలహాలు, సూచనలు తీసుకుంటూ ఆలోచించి పనిచేయడం మంచిది.




ఈ మాసంలో ఫలితాలు మిశ్రమంగా ఉంటాయి. ఆదాయం సంతృప్తిక రంగా ఉంటుంది. అయితే రాబడిని దృష్టిలో పెట్టుకొని ఖర్చులను నియంత్రించడం అవసరం. నిరుద్యోగులకు ఉద్యోగ యోగం.




: ఇంటా బయటా ప్రోత్సాహకరమైన వాతావరణం ఉంటుంది. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తారు. నెలాఖ రులో నిర్మాణాది పనులు చేపడతారు.





ఉద్యోగంలో రాణిస్తారు. ఆదాయం పెరుగుతుంది. కుటుంబంలో అను కూల వాతావరణం ఉంటుంది. పనిచేసే చోట అనవసరమైన వివాదాలు తలెత్త వచ్చు. సమయానికి భోజనం చేయకపోవడం వల్ల అనారోగ్య సమస్యలు

# రాశి ఫలాలు

## ఈ నెల మీ అదృష్టం....








ఈ నెలలో గ్రహస్థితి సామాన్యంగా ఉంది. అనవసరమైన ఖర్చులు ఉంటాయి. మానసికంగా ప్రశాంతత లోపిస్తుంది. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. బాధ్యతలు నిర్వర్తించడంలో శ్రమ అధికం అవుతుంది. విద్యార్థులకు అనుకూల సమయం.




ఆత్మీయులు, స్నేహితులతో పనులు నెరవేరినప్పటికీ, ఖర్చులు పెరుగు తాయి. వివాదాలకు దూరంగా ఉంటారు. కుటుంబ పెద్దల సహకారం లభిస్తుంది. నలుగురికి సాయపడే పనులు చేస్తారు. ఆరోగ్యంపై శ్రద్ధ నిలుపుతారు. ఆర్థిక స్థితి మెరుగవుతుంది.




: రావలసిన డబ్బు చేతికి అందుతుంది. కొన్ని పనులు వాయిదా పడ తాయి. ఇంటా, బయటా సంతృప్తికరమైన వాతావరణం ఉంటుంది. సంఘంలో మంచి గుర్తింపు లభిస్తుంది. ప్రారంభించిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు.




అనుకున్న పనులు సంతృప్తిగా పూర్తవుతాయి. ఉద్యోగులకు పరపతి పెరుగు తుంది. సంఘంలో గుర్తింపు లభిస్తుంది. పిల్లల విషయంలో మంచి నిర్ణయాలు తీసుకుం టారు. ఆదాయం స్థిరంగా ఉంటుంది. ఆత్మీయుల రాకతో ఇంటిలో పండుగ వాతావరణం నెలకొంటుంది.





ప్రారంభించిన పనులు పూర్తి చేయడానికి చిత్తశుద్ధి అవసరం. భార్యాపిల్ల లతో చర్చించి నిర్ణయాలు తీసుకోండి. విద్యార్థులకు ఏకాగ్రత అవసరం. ఒప్పందాల విషయంలో సంయమనంతో వ్యవహరించండి.




ప్రయాణాలు అనుకూలిస్తాయి. సంఘంలో సత్కీర్తి పొందుతారు. రావలసిన డబ్బు చేతికి అందుతుంది. వివాదాలకు దూరంగా ఉంటారు. నలు గురికి సాయపడతారు.

# కొత్త సినిమాలు – కథా కమీషు






**గేమ్ చెంజర్ కథ:**.. రాం నందన్ (రామ్ చరణ్) ఐపీఎస్ నుంచి ఐఏఎస్ గా మారిన సివిల్ సర్వెంట్. రాష్ట్ర ముఖ్యమంత్రి బొబ్బిలి సత్యమూర్తి (శ్రీకాంత్) పెంపుడు కొడుకులు మోపిదేవి (ఎస్ జె సూర్య), మాణిక్యం (జయరాం) గోతికాడ నక్కల్లా ముఖ్యమంత్రి కుర్చీని ఎప్పుడు లాక్కోవాలా అని చూస్తుంటారు. ముఖ్యమంత్రి తనయులు తమ రాజకీయ పొగరుని చూపిస్తుంటే, ఒక ఐఏఎస్ గా తనకున్న పవర్ ని రాం నందన్ చూపిస్తుంటాడు. ఇదిలా ఉంటే గతంలో రాం నందన్ ప్రేయసి (కియారా) ఒక మెడికల్ స్టూడెంట్. స్వతహాగా కంట్రోల్ లేనంత కోపిష్టి అయిన రాం ని తన కోపాన్ని కంట్రోల్ చేసుకోవడానికి డ్రైవింగ్ ఫ్యాక్టర్ అవుతుంది. అంతకు మించి అసలు కథతో పెద్దగా సంబంధంలేని లవ్ స్టోరీ వీళ్లది. ఇక ప్రస్తుతానికి వస్తే ఒక వృద్ధ మహిళ (అంజలి) ముఖ్యమంత్రి బహిరంగ సభలోకి ప్రవేశించి కొన్ని అంశాల మీద నిలదీస్తుంది. ఆమెని ఎదుర్కొన్న కాసేపటికి ముఖ్యమంత్రి ఏదో గతం గుర్తొచ్చి మూర్చబోతాడు. ఏమిటా గతం? ఎవరామె? ఆమెకి, హీరోకి సంబంధమేంటి? అసలీ చిత్రంలో గేం ఏంటి.. దాని చేంజ్ ఏంటి అనేది తెరమీద చూడాలి.

ఐఏఎస్ ఆఫీసర్ల పవరేంటో, ఎలక్షన్ ఆఫీసర్ శక్తేంటో చెబుతూనే రాజకీయ ఎత్తుగడలు ఎలా ఉంటాయో చూపిస్తూ నడిపిన చిత్రం ఇది. విషయం అర్థమైనా వినోదం కానీ, విశేషం లేకుండా ముగిసింది. శంకర్ మీద అంచనాలు పెట్టుకుని వెళ్లితే భంగపడక తప్పదు. కాస్త పాజిటివ్ గా చెప్పుకోవాలంటే, . కంటి ముందు అన్ని హంగులూ ఉన్నా ఏదీ మనసుకి తాకకుండా తేలిపోయింది. ఆర్డినరీగా మొదలయ్యి, ప్రెడిక్టబుల్ గా ఇంటర్వల్ పడి, పేలవంగా ముగిసి డేంజర్లో పడేసింది.

# డాకు మహారాజ్




**కథ:** మదనపల్లిలో 1996లో మొదలవుతుంది. అక్కడొక గురుకుల్ స్కూల్ యజమాని కృష్ణమూర్తి (శరద్ ఖేడేకర్). ఆయనకొక పెద్ద టీ ఎస్టేట్. అదే ఊరి సిట్టింగ్ ఎమ్మెల్యే త్రిమూర్తులు నాయుడు (రవికిషన్) అత్యంత క్రూరుడు. అతనికి, కృష్ణమూర్తికి మధ్య ఒక గొడవ మొదలై మాట మాట పెరిగి పెద్దదవుతుంది. దాంతో అతని మనవరాలిని టార్గెట్ చేస్తాడు. ప్రమాదాన్ని గమనించి ఒక వ్యక్తి (మకరంద్ దేశ్ పాండే) పాప ప్రాణాపాయంలో ఉందని మహారాజ్ కి కబురుపెడతాడు. ఉత్తర భారతదేశంలో కరడు కట్టిన ఖైదీగా ఉన్న మహారాజ్ (బాలకృష్ణ) ని పోలీస్ కస్టడీలోంచి ఆయుధాలతో దాడి చేసి విడిపిస్తారు అతని అనుచరులు. అక్కడి నుంచి నానాజి పేరుతో పాపకి రక్షణ కోసం డ్రైవరుగా చేరతాడు మదనపల్లిలోని కృష్ణమూర్తి ఇంటిలో. ఇదిలా ఉంటే స్టీఫెన్ (చక్కో) అనే పోలీసాఫీసర్ మహారాజ్ జాడని పట్టుకునే పనిలో ఉంటాడు. ఇంతకీ మహారాజ్ ఎవరు? ఆ పాప ఎవరు? స్టీఫెన్ మహారాజ్ ని పట్టుకుంటాడా? వెనుక జరిగిన కథ ఏంటి? కథాగమనంలో వచ్చే బల్వంత్ సింగ్ (బాబీ డియోల్) ఎవరు? అతను ఏ స్థాయి క్రూరుడు.. వంటివన్నీ ఒక్కొక్కొటిగా తెరపై పరిచయమవుతాయి.

ఈ కథ వినడానికి, చదవడానికి, చూడడానికి కూడా కొత్తగా అనిపించదు. ఇలాంటి కథనాలు తెలుగు తెరపై గత పాతికేళ్లగా చాలానే వచ్చాయి. రొటీన్ కథే అయినా, ప్రెడిక్టెబుల్ గా సాగుతున్నా ప్రేక్షకులకి బోర్ కొట్టనీయకుండా నడపాలంటే కంటెంట్ కంటే ట్రీట్మెంట్, టెక్నికాలిటీ మీద దృష్టి పెట్టాలి. ఈ చిత్రంలో మూడు విభాగాలు చక్కగా పని చేసి సాధారణ కథా కథనాలని కూడా ఆసక్తిగా కూర్చోబెట్టగలిగాయి – అవి.. బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్, పంచ్ డైలాగ్స్, ఎడిటింగ్. ఆ తర్వాత కెమెరా వర్క్ గురించి చెప్పుకోవచ్చు. "ఆదిత్య 369" లో పాస్ట్ ఎపిసోడ్ లో చివరి సీన్లో శ్రీకృష్ణదేవరాయలు గెటప్ ని ఇందులో డాకు మహారాజ్ పాత్రకి వాడారు. అయితే ఆ గెటప్ కి ఒరిజినల్ స్ఫూర్తి "సర్దార్ పాపారాయుడు". ఒక సాధారణ సివిల్ ఇంజనీర్ ఆయుధం పట్టేసుకుని యోధుడైపోతాడా అంటే.. అది సినిమాటిక్ లిబర్టీ మాత్రమే అని పూర్తిగా కొట్టిపారేయలేం. ఎందరో టీచర్లు, చదువుకున్న వాళ్లల్లో కూడా అణగారిన జనాల తరపున నిలబడి పోరాడడానికి ఆయుధాలు పట్టుకున్నవాళ్లున్నారు గతంలో. పైగా ఇది పీరియడ్ బ్యాక్ డ్రాప్ చిత్రం కూడా కాబట్టి అన్-కన్విన్సింగ్ గా ఉందని కొట్టిపారేసే పాయింట్ కాదు.

చివరిగా చెప్పేదేంటంటే.. కొత్తదనం లేని కథే అయినా విసిగించదు, ప్రెడిక్టబుల్ గా సాగుతున్నా బోర్ కొట్టదు. ఊచకోతలు, హింసాత్మక పొయెటిక్ జస్టిస్, దుష్టశిక్షణ కలగల్సిన చిత్రమిది. పండగ రిలీజ్ కనుక ఏదో వినోదం, ఫ్యామిలీ సెంటిమెంట్ లాంటివి ఉంటాయని ఆశించకుండా.. బాలకృష్ణ నటించిన పక్కు కమర్షియల్ యాక్షన్ సినిమా చూస్తున్నామని చూస్తే అంచనాలు ఏమాత్రం వమ్ము కావు.

# సుమతి

అంతర్జాల సమగ్ర కుటుంబ మాసపత్రిక

## సుమతి ఇప్పుడు ఆన్లైన్లో

**సుమతి** అంతర్జాల కుటుంబ మాసపత్రిక ఇప్పుడు ఆన్లైన్ లో వెలువడుతోంది . మీ మొబైల్ నుండి కాని లేదా మీ కంప్యూటర్ నుండి ఆన్లైన్ లో హాయిగా చదువుకోండి .
www.sumathimasapathrika.com


**సుమతి** మాసపత్రిక అంతర్జాల పత్రిక విడి ప్రతి వెల.


**రూ. 25 /-** రూపాయలు

సంవత్సర చందా కి కేవలం **రూ. 250/-**

ఐదు సంవత్సరాల చందా కేవలం **రూ. 1,200/-**

ఐదు సంవత్సరాలు చందా కట్టిన వారిక
రూ.200 విలువచేసే పుస్తకాలను
ఉచితంగా పంపబడును




చందా కట్టదలచిన వారు కింది
నెంబరుకు గూగుల్ పే లేదా ఫోన్ పే
చెయ్యండి
7 8 9 3 1 1 1 9 8 5
చందా కట్టిన వారికి ప్రతి నెల
flip బుక్ పాస్ వర్డ్ తో
పంపబడును

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

సుమతి" సాహితి సామ్రాట్ " పోటీలు

## సుమతి సాహితి సామ్రాట్ పోటీలు

జనవరి 2024 నుండి డిసెంబర్ 2024 వరకు
ఒక సంవత్సరం పాటు దిగ్విజయంగా ప్రతి నెల కథలు, కవితల పోటి
నిర్వహించబడింది . బహుశా తెలుగు సాహిత్య చరిత్రలో ఇటువంటి పోటీలు
ఒక యజ్ఞం లా నిర్వహించటం ఇదేప్రథమం. అది సుమతి కే చెల్లింది
ఈ పోటిలో పాల్గొన్న రచయతలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు
ఈ పోటిలో గెలిచిన విజేతలను ,పాల్గొన్న ప్రతి ఒక్కరిని తగు రీతిగ రాబోయే
ఉగాది(30-03-2025 ) రోజున
సన్మానించ దలిచాము
విజేతల వివరాలు జనవరి 25 సంచికలో

## 2025 సాహితి సామ్రాట్ పోటీలు ఉగాది నుండి ప్రారంభం

సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి
# ఉగాది కథల పోటీలు

**చివరి తేది :30-01-2025**

## ఉగాది కథల పోటీల వివరాలు

**1. కథలు యుని కోడ్ లో డిటిపి  చేసి పంపవలెను**

**2 .డిటిపి చేసిన కథలు  కనీసం 4-6 పేజీలు ఉండవలెను**

**3. కథలు ఎక్కడా ప్రచురితం కాలేదని హామీపత్రం తప్పని సరి**

**4. వాట్స్ ప్ లో  పంపిన కథలు స్వీకరించబడవు**

**5.కథల పైన ఉగాది పోటికి అని వ్రాయవలెను**

**6. హాస్యం , శృంగారం ,సస్పెన్స్ కథలకు ప్రాధాన్యం ఇవ్వబడును**

**7. మొదటి 12 ఉత్తమ కథలకు రూ 500 బహుమతి**

**8. రెండవ 12 ఉత్తమ కథలకు రూ250 బహుమతి**

**9.మూడవ 12 ఉత్తమ కథలకు సంవత్సరం పాటు సుమతి పత్రిక ఉచితం**

**10. సాధారణ ప్రచురణకు మరో 12 కథలు ఎంపిక చేయబడును**

కథలు పంపవలసిన మెయిల్ అడ్రస్

sumathi.kathalu2023@gmail.com

సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి
# ఉగాది నవలల పోటీలు

**చివరి తేది :30-01-2025**

## ఉగాది నవలల పోటీల వివరాలు

**1. నవలలు యుని కోడ్ లో డిటిపి చేసి పంపవలెను**
**2 .డిటిపి చేసిన నవలలు కనీసం 80-100 పేజీలు ఉండవలెను**
**3. నవలలు ఎక్కడా ప్రచురితం కాలేదని హామీపత్రం తప్పని సరి**
**4. వాట్స్ ప్ లో పంపిన నవలలు స్వీకరించబడవు**
**5.నవలల పైన ఉగాది పోటికి అని వ్రాయవలెను**
**6. హాస్యం , శృంగారం ,సస్పెన్స్ నవలలకు ప్రాధాన్యం ఇవ్వబడును**
**7. మొదటి 6 ఉత్తమ నవలలకు రూ .3000 బహుమతి**
**8. రెండవ 6 ఉత్తమ నవలలకు రూ 2000 బహుమతి**
**9.మూడవ 6 ఉత్తమ నవలలకు రూ1000**
**10. సాధారణ ప్రచురణకు మరో 6 నవలలు ఎంపిక చేయబడును**

నవలలు పంపవలసిన మెయిల్ అడ్రస్
sumathi.navalalu2023@gmail.com

# సుమతి

అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

## సుమతి
## ఉగాది కార్టూన్ల పోటీలు

చివరి తేది :30-01-2025

# ఉగాది కార్టూన్ల పోటీల వివరాలు

1.కార్టూన్లు A4 సైజు లో ఉండాలి

2 .ఒకరు ఎన్ని కార్టూన్లు అయినా పంపవచ్చు

3. కార్టూన్లు ఎక్కడా ప్రచురితం కాలేదని హామీపత్రం తప్పని సరి

4. వాట్స్ ప్ లో  పంపిన కార్టూన్లు స్వీకరించబడవు

5. కార్టూన్ల పైన ఉగాది పోటీకి అని వ్రాయవలెను

6. రాజకీయ కార్టూన్లను పంపవద్దు

7. మొదటి 12 ఉత్తమ కార్టూన్లకు రూ .250 బహుమతి

8. రెండవ 12 ఉత్తమ కార్టూన్లకు రూ125 బహుమతి

9.మూడవ 12 ఉత్తమ కార్టూన్లకు సంవత్సరం పాటు సుమతి పత్రిక ఉచితం

10. సాధారణ ప్రచురణకు మరో 12 కార్టూన్లను ఎంపిక చేయబడును

కార్టూన్లు పంపవలసిన మెయిల్ అడ్రస్
sumathi.cartoons2023@gmail.com

సుమతి
అంతర్జాల సకుటుంబ మాస పత్రిక

# సుమతి
# ఉగాది కవితల పోటీలు

**చివరి తేది :30-01-2025**

# ఉగాది కవితల పోటీల వివరాలు

**1.కవితలు 24 లైన్లు మించి ఉండరాదు**
**2 .ఒకరు ఎన్ని కవితలు అయినా పంపవచ్చు**
**3. కవితలు ఎక్కడా ప్రచురితం కాలేదని హామీపత్రం తప్పని సరి**
**4. వాట్స్ ప్ లో పంపిన కవితలు స్వీకరించబడవు**
**5. కవితలు పైన ఉగాది పోటికి అని వ్రాయవలెను**
**6.సమకాలీన సమస్యల పైన రాసే కవితలకు ప్రాధాన్యం**
**7. మొదటి 12 ఉత్తమ కవితలకు రూ .250 బహుమతి**
**8. రెండవ 12 ఉత్తమ కవితలకు రూ125 బహుమతి**
**9.మూడవ 12 ఉత్తమ కవితలకు సంవత్సరం పాటు సుమతి పత్రిక ఉచితం**
**10. సాధారణ ప్రచురణకు మరో 12 కవితలు ఎంపిక చేయబడును**

**కవితలు** పంపవలసిన మెయిల్ అడ్రస్
sumathi.kavithalu2023@gmail.com

